ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

#

***ÝùÐèþ$ÐéÆæÿ…, Ðèþ*Ça 12, 2001***

వాల్యూం -- **III** నంబరు -- **3**

శకసంవత్సరము - **1922,** ఫాల్గుణ **-21**

***MONDAY, THE 12TH MARCH, 2001***

VOL-- III No. 3

21 - PHALGUN , 1922 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT

PUBLIC GARDENS

HYDERABAD

500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము : పదిహేనవ రోజు )

## సోమవారము, మార్చి 12, 2001

## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

### విషయసూచిక


1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల అనుమతి గురించి

2. నక్షత్రపుగుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
4. స్వల్ప వ్యవధి ప్రశ్న
5. ప్రకటన

    బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

6. సభాసమక్షంలో ఉంచిన పత్రము

7. జీరో అవర్

8. అర్జీల సమర్పణ

9. ప్రభుత్వ తీర్మానము

ఆల్ ఇంగ్లాండ్ బాడ్‌మెంట్ టైటిల్‌ను సాధించిన శ్రీ  పుల్లెల గోపీచంద్‌ను అభినందిస్తూ

10. హోం శాఖామంత్రి స్టేట్‌మెంట్

గుంటూరు జిల్లాలోని దుర్గిలో 10-3-2001వ తేదీన  జరిగిన  హత్యల గురించి

11. చట్టబద్ధ తీర్మానం

1. 2000, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల సవరణ) ఆర్డినెన్సును  నిరాకరిస్తూ

12. ప్రభుత్వ బిల్లు

1. 2001,  ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 1/2001)

13. చట్టబద్ధ తీర్మానం

2. 2000, క్రిమినల్ ప్రక్రియా నియమావళి (ఆంధ్రప్రదేశ్  సవరణ) ఆర్డినెన్స్

14. ప్రభుత్వ బిల్లులు

2. 2001,  క్రిమినల్ ప్రక్రియా నియమావళి (ఆంధ్రప్రదేశ్  సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 7/2001)

3. 2001, ఆంధ్రప్రదేశ్ బొర్‌స్టల్ పాఠశాలల (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 8/2001)

15. ప్రకటన

బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

16. 2001-2002 సం . నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

వ్యవసాయం మరియు తదితర అభ్యర్థనలపై చర్చ (కొనసాగింపు)

--------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ డి . నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : అధ్యక్షా, సర్వేజనా సుఖినోభవంతు – కాని కాంగ్రెసువారు మాత్రమే చనిపోతున్నారు .

డా . కె . లక్ష్మణ్ (ముషీరాబాద్) ః అధ్యక్షా, పాతబస్తీలో 3 రోజుల క్రింద దుర్ఘటన జరిగింది . ఈనాడు దినపత్రిక ఫొటొగ్రాఫర్‌మీద కూడా దాడి జరిగింది . దానిని ఖండిస్తూ మేము అడ్జరన్‌మెంటు మోషన్ ఇవ్వడం జరిగింది

(కాంగ్రెసు పార్టీ శాసనసభ్యులందరూ, బిజెపి శాసనసభ్యులందరూ, ఎంఐఎం సభ్యులందరూ, మరియు కమ్యూనిస్టు పార్టీ సభ్యులందరు కూడా తమ స్థానాల్లో లేచి నిలబడ్డారు . )

మేడమ్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి ...

శ్రీ డి. నాగేందర్ః రాష్ట్రంలో కాంగ్రెసు కార్యకర్తలను ఎక్కడ చూసినా నిర్దాక్షిణ్యంగా తెలుగుదేశం గూండాలు పొట్టన పెట్టుకుంటున్నారు . దీనిపై మేము ఎడ్జరన్‌మెంటు మోషన్ ఇచ్చాము . అసలు ఈ రాష్ట్రంలో కాంగ్రెసు కార్యకర్తలు వుండాలా లేదా? వారిని ఎలిమెనేట్‌చేయడానికి .........

మేడమ్ స్పీకర్ ః దయచేసి కూర్చోండి ...

శ్రీ డి . నాగేందర్ ః పోలీసు వ్యవస్థ రాష్ట్రంలో పని చేస్తున్నదా లేదా?

డా . కె . లక్ష్మణ్ ః జాతి వ్యతిరేక శక్తులు ఇక్కడపనిచేస్తున్నాయి . కావున అక్కడ పీస్ ప్రివేల్ కావడానికి ఇబ్బందిగా వుంది . హోం మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటున్నారు? .......

( ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

MADAM SPEAKER: Let me read out. There is an adjournment motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding seven Congress workers brutally hacked to death on Saturday the 10th March,2001 and equal number seriously injured by Telugu Desam activitists near Durgi Police Station, Guntur District and law and order situation in the State deteriorated.

There is another adjournment motion given notice of by Sri N.Indrasena Reddy regardig destruction of public properties on 9.3.2001 in a particular part of City deliberately with baseless reasons by some religious fundamentalist institutions thereby terrorising the people of the Old City.

There is also another adjournment motion given notice of by Sri N.Narsimhulu and another regarding brutal murder of seven Congress workers in Palnadu area of Guntur district and injuring several Congress workers by TDP miscreants thereby deteriorating law ad order situation in the State due to factionism.

There is also another adjournment motion given notice of by Sri Asaduddin Owaisi regarding murder of seven Congress activists at Macherla, thereby causing a grave law and order problem.

All the adjournment motions are disallowed.

**(Interruption)**

శ్రీ టి . దేవేందర్ గౌడ్ః మేడమ్ స్పీకరుగారూ, జరిగిన సంఘటన గురించి ప్రభుత్వం తరఫున తమరు ఎప్పుడు పర్మిషన్ ఇస్తే అప్పుడు స్టేట్మెంటు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము .

MADAM SPEAKER: After Question Hour, Minister for Home will make a statement.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) ః దేని విషయంలో స్టేటుమెంటు ఇస్తారు?

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః ఇప్పుడు తమరు చదివిన ఫస్టు ఎడ్జర్న్‌మెంటు మోషన్‌పైన అంటె, కాంగ్రెసు సభ్యులు ఇచ్చిన దానిపైన ఇవ్వడానికి రెడిగా వున్నాం .

SRI N.INDRASENA REDDY: What about Old City? మొత్తం ఐఎస్ఐ ఏజెంట్సు వచ్చి వున్నారు . ఎట్లా అండి? ..

మేడమ్ స్పీకర్ ః ఇంకో ఫొరమ్‌లో రండి . I will allow you to discuss.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః దాని గురించి కూడా స్టేట్‌మెంటు ఇవ్వమనండి?

శ్రీ టి . దేవేందర్ గౌడ్ ః అది కూడా ఇవ్వడానికి సిద్ధంగా వున్నాం . కాని ఫ్యూ అవర్స్ మాత్రం ఇవ్వండి . ఎప్పుడు అయినా సరె స్పీకరుగారు అవకాశం ఇస్తే .....

మేడమ్ స్పీకర్ – ఐవిల్ లుక్ ఇన్‌టు ఇట్ ..

డా. వై .ఎస్ . రాజశేఖరరెడ్డి (పులివెందల) ః హోంశాఖ మంత్రిగారు స్టేట్‌మెంటు ఇస్తామన్నారు . రెడిగా వుంటె వెంటనే ఇవ్వమనండి? ఇది చాలా గంభీరమైని సమస్య . రాష్ట్రం అంతా అట్టుడికిపోతున్నది . ఇది కేవలం స్టే ఇన్‌సిడెంటు కూడా కాదు . స్టేట్‌మెంటు ఇవ్వండి – డిస్కషన్‌కు కూడా ఎలౌ చేయండి?

MADAM SPEAKER: Yes, I will let you know. Let the Question Hour be over. మినిస్టరుగారు ఆన్సర్ ఇస్తారు ..

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### ఉమ్మడి కుటుంబాల నుంచి వేరుపడిన సభ్యులకు కొత్త రేషన్ కార్డుల జారీ

ప్రశ్న నెం **.131(1641-Y )**

Sarvasri Prem Singh Rathore (Maharajgunj) , M.Dharma Rao (Hanamkonda) , Asaduddin Owaisi (Charminar) , Syed Sajjad (Karwan) , Mumtaz Ahmed Khan (Yakutpura) and M.S.Parthasarathi (Kadiri) : Will the Minister for Food and Civil Supplies be pleased to state:-

(a) whether it is a fact that ration cards are not being issued in twin cities for the families who separated from joint families, and

b) if so, when such cases will be considered?

**MINISTER FOR FOOD AND CIVIL SUPPLIES (Dr.N.JANARDHAN REDDY):**

a) Yes, Sir.

b) After completing thorough verification of Multi Purpose Household Supply Data (MPHS), the issue of new ration cards will be taken up in twin cities.

سری پریم سنگھ راتھوڑ- ادھیکش مہادیو قریب نوسال پہلے نئے کارڈس دیئے گئے تھے جو پریوار کہ لوگ اسوقت 20 ورش کی آیو
تھی آج ان کی عمر 30 ورش کی ہوگئی ہے اور دوسری اُور ادھیکش مہادیو جو کارڈس وہائٹ کارڈس ایک کارڈ ہے اور پینک
کارڈس ایک ہے- قریب ساٹھ لاکھ لوگ پینک کارڈس والے ہیں، جن کو شکر نہیں دی جاتی ہے جن کو چاول نہیں دیا جاتا ہے
اور گیہوں جو ہے وہ تو بازار میں مل رہا ہے - ایسے لوگوں کو صرف یہ ایک Identity Card کے
ماتر رہ گیا ہے- اسمیں یہاں منتری جی نہ کہا ہے-

Thorough verification of multipurpose house hold card supplies.

రేషన్ ఇచ్చేది లేదు . ప్రభుత్వం మీద ఏమీ భారం లేదు . కేవలం ఐడెంటిటి కార్డుగా మాత్రమే వుంటుంది . దయచేసి, కార్డులు ఇవ్వండి? రెండవది – సుమారు 40520 షాపులున్నాయి . పిడిఎస్‌కింద డీలర్స్ వున్నారు . కార్డ్సు ద్వారా షక్కర్, గోధుమ, రైసు ఇవ్వడం లేదు . అప్పుడు ఈ షాప్సు యుటిలైజేషన్ అవసరం ఏమి లేదు . చాలా మంది డీలర్స్ ఈ షాప్సు వద్దు అంటున్నారు . ఈరకంగా ...

سری پریم سنگھ راتھوڑ- یہ لوگاں جو ہے دوکان ہی نہیں ہونا بول کر چھوڑ کر چلے جا رہے ہیں- میڈم اسپیکر یہ لوگوں کہ
لئے Alternative کیا کر رہے ہیں آپ لوگ؟ آج جو سن 1962 سے یہ کاروبار میں ہیں یہ لوگوں کہ بھوش کے
بارے میں آپ کیا سوچے- یہ لوگ کیوں Resign کر رہے ہیں یہ سوچنے جیسی بات ہے- مہربانی کر کہ منتری جی سے
یہ پوچھنا چاہتا ہوں جب شکر نہیں دے رہے ہیں، چاول نہیں دے رہے ہیں اور یہ کارڈ کا کوئی استعمال نہیں ہے،
تو کیا Identity Cards آپ جلد سے جلد دے کر جنتا کہ لئے مدد کریں گے یا نہیں-

SRI N.JANARDHAN REDDY: This is in relation to the issue of ration cards to the families which are divided. There are 25000 applications for the issue of new ration cards in the twin cities. We are examining that. After completion of multi-purpose household survey, we will examine and we will try to give ration cards.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్ : మల్టిపర్పస్ హౌసు సర్వే 11వ జన్మభూమిలో ఇస్తామన్నారు . 14వ జన్మభూమి కూడా అయిపోయింది . రేషన్‌కార్డుల వల్ల ఏమీ పర్పస్ లేదు . సర్వే అవసరం లేది . కేవలం ఐడెంటిటి కార్డులు ఇవ్వండి? రేషన్‌కార్డులు ఇస్తే ఏమి చేసుకుంటారు? వాటికి ఇచ్చినా పర్పస్‌లేదు . రేషన్ లేదు . కాబట్టి ఐడెంటిటి కార్డు ఇవ్వండి? గౌరవంగా పెట్టుకుంటారు .

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, through you I would like to know one thing from the Hon'be Minister. As it is pink cards have no value because recently Central Government has stopped giving sugar on pink cards. Will the Hon'ble Minister be kind enough to say as to when the household survey will be completed. Can he give any time-frame? Is it one month or two months or three months?

Secondly, 15th January was the last date for taking of rice coupons. People have not taken the coupons for white cards. They have not been given kerosene. Will the Hon'ble Minister be kind enough to extend time limit? In twin cities in each Circle about 10% to 15% people have not taken coupons for rice. The Civil Supplies Department is not giving them kerosene and other things.

Thirdly, there was a Cabinet Sub-Committee formed on this matter. What are the recommendations of the Cabinet Sub-Committee? Will the Hon'ble Minister be kind enough to place the recommendations of the report of the said Committee on the Table of the House?

ఉ.8.40

డా. కె. లక్ష్మణ్ః ట్విన్ సిటీస్‌లో 11వ జన్మభూమి వరకూ దాదాపు 25 వేల మంది రేషన్ కార్డ్స్ కావాలని అప్లికేషన్స్ పెట్టుకున్నారు. వాటిని పరిశీలిస్తామని అంటున్నారే కానీ ఇంత వరకూ ప్రభుత్వం ఏ చర్యా తీసుకోలేదు. ఇంకా జంట నగరాలలో 20 వేలకు పైగా వైట్ కార్డ్స్‌కు కానీ వేరే కార్డ్స్‌కు కానీ అర్హత గల కుటుంబాల వారు దరఖాస్తు చేసుకోడానికి సిద్ధంగా ఉన్నా కూడా వారి అప్లికేషన్స్ తీసుకోవడం లేదు. కనీసం అప్లికేషన్స్ అయినా తీసుకుంటారా, లేదా? ఛేంజ్ ఆఫ్ నేమ్‌కు పెట్టుకుంటే, వైట్ కార్డ్స్‌ను పింక్‌గా మార్చేసి,సభ్యుల పేర్లను కూడా తీసేస్తున్నారు. ఇప్పటి వరకూ జంట నగరాలలో వైట్ కార్డ్స్ కూపన్స్ ఎంత మందికి ఇచ్చారు? బోగస్ కార్డ్స్ పేరుతో ఎంత మందికి కార్డ్స్‌ను తీసేశారు? క్రొత్త కార్డ్స్‌ను ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఉంటే ఎప్పటిలోగా పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్స్‌ను కన్సిడర్ చేస్తారు?

శ్రీ డి. నాగేందర్ః మంత్రిగారు 25 వేల అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రిగారు చెబుతున్నారు బిలో పావర్టీ లైన్‌లో గల వారికి ఈ వైట్ కార్డ్స్ మీద మెడికల్ ఫెసిలిటీ లభ్యమయ్యేది. కిరోసిన్,షుగర్, రైస్ కంటే ముఖ్యంగా నిమ్స్, ఇతర గవర్నమెంట్ హాస్పటల్స్‌లో వైద్యం లభ్యమయ్యేది. ఈ ప్రభుత్వ పుణ్యమా అని ఆ సదుపాయం పోయింది. మంత్రిగారు కూపన్స్ ఇస్తాము, పాస్‌బుక్స్ ఇస్తాము అంటున్నారు. మంత్రిగారు డక్కన్ క్రానికల్‌లో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. No kerosene for poor అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఒక లేడీ చెబుతోంది. "We are leading miserable life. We are getting neither rice nor kerosene on ration cards." 25 వేలే అప్లికేషన్స్ పెండింగ్ అంటున్నారు. లక్ష్మీపతిగారు క్రానికల్ పేపర్‌లో వ్రాశారు. 1.86 కోట్ల రేషన్ కార్డ్స్ ప్రిపేర్ చేశారని తెలిసింది. ఎందుకు చేసినట్లు? ఎన్ని కోట్ల రూపాయలతో పని? రేషన్ కార్డ్స్‌ను ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి లేదు. 25 వేల కార్డ్స్ విషయం పెండింగ్‌లో ఉండగా 1.86 కోట్ల కార్డ్స్ ముద్రణకు ఎందుకు ఇచ్చినట్లు? ఆ ప్రింటర్స్‌తో ఏం లాలూచీ పడ్డారు.? ఈ విధంగా ప్రభుత్వ ధనం దుర్వినియోగం చెయ్యడం భావ్యమేనా? హైదరాబాద్ సిటీ ప్రజలకు ఇంత వరకూ క్రొత్తగా రేషన్ కార్డ్స్ ఎవరికీ ఇవ్వలేదు. నిన్ననో, మొన్ననో ఎ.ఎస్.వొ ఒక లెటర్ నాకు పంపారు. కిరోసిన్, షుగర్‌లకు ఐడింటిటీ కార్డ్స్ ఇష్యూ చేస్తున్నాము, రమ్మని అంటే వెళ్లాను. ఒక గంట కార్యక్రమం పెట్టారు. ఒక ఏరియాలో రెండు ఇచ్చారు. మిగతా వారు మా మీద పడ్డారు. మిగతా వారి సంగతేమిటని అడిగారు. ఏరియాను ఐడింటిఫై చెయ్యండి. సర్వే చేసి, బిలో పావర్టీ లైన్‌లో అర్హులైన వారికే ఇవ్వండి. అంతకు మించి డిమాండ్ చెయ్యడం లేదు. రేపు ప్రోగ్రాం అయితే ఈ రోజున ఎ.ఎస్.వొ సమాచారం ఇస్తే ఎట్లా? ఏ విధంగా వ్యవస్థ నడుస్తుంది?

Dr. N. JANARDHAN REDDY: Madam Speaker, Mr.Asaduddin Owaisi asked about the supply of sugar on pink cards. Actually there was 28000 MT of sugar allotted by the Government of India. Now it is reduced to only 9000 MT. We are only giving one kilogram for each of the white card. We have withdrawn sugar for pink card holders and others.

About the coupons, we have given three months  time to get the coupons on white cards.  If any such persone did not get them, let them apply to MROs or even to AROs.  We will see that they are given.  We will consider it.  It is only related to Twin Cities.

About kerosene, we are giving keroene. We have issued separate coupons for kerosene.  There is no problem.

లక్ష్మణ్ గారు అడిగారు.  ఎన్ని వైట్ కార్డ్స్‌కు కూపన్స్ ఇచ్చారని అడిగారు. వైట్ కార్డ్స్ 2,22,150 ఉంటే 1,96,445 కూపన్స్‌ను ఇష్యూ చేయడం జరిగింది. మిగతా కార్డ్స్‌కు 25 వేల కూపన్స్‌కు ఎవరూ రాలేదు. ఎలిజిబుల్ పర్సన్స్ వస్తే ఇవ్వడానికి అభ్యంతరం లేదు.  నాగేందర్‌గారు అడగారు. కార్డ్స్ మీద మెడికల్ ఫెసిలిటీ ఉండేదని అన్నారు. దానికీ, కార్డ్స్‌కు సంబంధం లేదు. మెడికల్ ఫెసిలిటీస్ అందిస్తారు. కిరోసిన్ లేదు అంటే కార్డ్స్ లేని వారికి ఉండదు. అందుకే మల్టీపర్పస్ హౌస్‌హోల్డ్ సర్వే ఆధరంగా పేదలకు కార్డ్స్ ఇచ్చే ఆలోచన ఉంది. కార్డ్స్ ప్రింట్ చేశారు, ఇంతవరకూ డిస్ట్రిబ్యూట్ చెయ్యలేదని అంటున్నారు. ప్రింట్ చేసిన మాట వాస్తవమే. 3 సంవత్సరాల క్రితం గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రింట్ చేశాము. గౌరవ సభ్యులు తెలుసుకుంటే మంచిది.

SRI ASADUDDIN OWAISI:  Madam Speaker, through you I would like to ask the Hon'ble Minister whether he can give us any specific time limit as to when the multi-purpose household survey will be completed.  What are the guidelines framed by the Government regarding changing of white cards to pink cards?  The officials are doing whatever they want to do.  They are going to the houses and asking the people whether they have colour T.V. or washing machine.  Based on that they are changing the cards. What are the guidelines issued by the Government for this?
E.8.50

డా. కె. లక్ష్మణ్ ః 25 వేల కూపన్స్‌ను ఇంత వరకూ తీసుకోలేదని అన్నారు. అది కాకుండా అంత్యోదయ అన్నయోజన అనే స్కీము క్రింద 13 వేల కార్డ్స్ సిటీలో ఇస్తున్నారు. 13 వేల మందికి అదనంగా వైట్ కార్డ్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా? లేకపోతే బ్లూకార్డ్స్ ఇచ్చి, వాటిని టోటల్‌గా రిమూవ్ చేస్తారా? వైట్ కార్డ్స్‌ను డిలీట్ చేసే ఆలోచన ఉందా?

శ్రీ డి. నాగేందర్ః మంత్రిగారు గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రింట్ చేసినట్లుచెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు  ఒక ఆర్డర్ ఇచ్చారు. ఎంక్వయిరీ చెయ్యమన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌ను ఎంక్వయిరీ చెయ్యమని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. డెప్యూటీ డైరెక్టర్ ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందని ఎంక్వయిరీలో వస్తే ,అందులో సస్పెండ్ చెయ్యాలని చెప్పినా అక్కడే కంటిన్యూ అవుతున్నాడు.

(అధికార  పార్టీ నుండి అంతరాయం)

ప్రసాద్ ప్రింటర్స్ ఎవరు? మంత్రిగారు గవర్నమెంట్ ప్రెస్ అన్నారు. వారు వినాలి. ప్రసాద్ ప్రింటర్స్,కాచిగుడా ఎవరు చెప్పండి? బాధ్యత గల మంత్రిగా అవాస్తవాలు చెప్పకూడదు. ముఖ్యమంత్రిగారు ఎంక్వయిరీ వేశారా, లేదా? కాదని చెప్పమనండి. క్షమాపణ చెబుతాను.

మేడమ్ స్పీకర్ః ప్లీజ్. నాగేందర్‌గారూ కూర్చోండి. ఇన్ఫర్మేషన్ పంపండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః  మేడమ్, నాగేందర్‌గారు అడిగారు డేటా ఎప్పటికి పూర్తి చేస్తారని అ్నరు. ఏప్రిల్ నుంచి అమలులోకి వస్తుందని భావిస్తున్నాము. రాగానే మా వద్ద గల సమాచారాన్ని బట్టి, రెవెన్యూ రికార్డ్స్‌ను పరిశీలించి, ఎలిజిబిలిటీ ప్రకారం కార్డ్స్ ఇవ్వాలని ప్రభుత్వ ఆలోచన. లక్ష్మణ్ గారు అడిగారు. బ్లూ కార్డ్స్ అంత్యోదయ కార్డ్స్ 6,02,800 మాత్రమే ఈ

రాష్ట్రానికి ఉన్నాయి. వైట్ కార్డ్స్ స్థానంలో బ్లూ కార్డ్స్ ఇస్తున్నారు. బిలో పావర్టీ లైన్‌లో వారికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 40 లక్షల కార్డ్స్ ఇస్తున్నారు. దాని నుంచి 6 లక్షలు తగ్గించి, వారికి మాత్రమే ఇస్తున్నారు. అది కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం బిలో పావర్టీ లైన్ వారిని గుర్తించి, వైట్ కార్డ్స్ ఇచ్చాము. వారి ఆదేశాల ప్రకారమే వైట్ కార్డ్స్ రీప్లేస్ చేస్తున్నాము. రేషన్ కార్డ్స్‌ను ప్రింట్ కోసం గవర్నమెంట్ ప్రెస్‌కు ఇచ్చాము. ముఖ్యమంత్రిగారు ఆర్డర్ వేసి ఉంటే ఉండవచ్చు. దాని మీద సెపరేట్ ఫారమ్‌లో వస్తే, సమాధానం చెప్పడానికి అభ్యంతరం లేదు.

శ్రీ డి. నాగేందర్ః ప్రక్కనే అఫిషియల్స్ ఉన్నారు కదా, అడగమనండి.

## ˆపదవీ విరమణ చేసిన ఆర్.టి.సి. ఉద్యోగులకు, వారి జీవిత భాగస్వాములకు ఉచిత బస్సు పాసులు

పశ్న నెం. 132 (1644-జె)

శ్రీ అల్లు వెంకట సత్యనారాయణ (పాలకొల్లు) ః- గౌరవనీయులైన రవాణా శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థ, ఆ సంస్థలో పని చేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, వారి భార్య లేక భర్తకు ఉచిత బస్ పాస్‌లను ఏర్పాటు చేయడం లేదన్న మాట వాస్తవమేనా?B. C™èþÆæÿ Æ>Úë‰ËÌZ çÜ§æþÆæÿ$

సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్న మాట కూడా వాస్తవమేనా?ఇ. అయితే సంస్థలో పని చేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు/భార్య, లేదా భర్తకు సదరు అవకాశాన్ని విస్తరించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ. ఇతర రాష్ట్రాలలో సదరు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్న మాట కూడా వాస్తవమేనా?ఇ. అయితే సంస్థలో పని చేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు/భార్య, లేదా భర్తకు సదరు అవకాశాన్ని విస్తరించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఇ. అయితే సంస్థలో పని చేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు/భార్య, లేదా భర్తకు సదరు అవకాశాన్ని విస్తరించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ బి.వి. మోహన రెడ్డి)**

A. AÐèþ#¯èþ…yîþ.ఆ. మహారాష్ట్ర, రాజస్థాన్ వంటి కొన్ని రాష్ట్రాలలో మాత్రమే పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వారి భార్య లేక భర్తకు కొన్ని పరిమితులలో ఉచిత బస్‌పాస్‌లను ఏర్పాటు చేస్తున్నాయి.C. Ìôý§æþ…yìþ. B…{«§æþ ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పని చేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వారి భార్య లేక భర్తకు ఉచిత బస్‌పాస్‌ల సౌకర్యాన్ని విస్తరించే ప్రతిపాదన ప్రస్తుతానికి లేదు.

అ. అవునండీ.ఆ. మహారాష్ట్ర, రాజస్థాన్ వంటి కొన్ని రాష్ట్రాలలో మాత్రమే పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వారి భార్య లేక భర్తకు కొన్ని పరిమితులలో ఉచిత బస్‌పాస్‌లను ఏర్పాటు చేస్తున్నాయి.C. Ìôý§æþ…yìþ. B…{«§æþ {ç³§óÔŒý రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పని చేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వారి భార్య లేక భర్తకు ఉచిత బస్‌పాస్‌ల సౌకర్యాన్ని విస్తరించే ప్రతిపాదన ప్రస్తుతానికి లేదు.

ఆ. మహారాష్ట్ర, రాజస్థాన్ వంటి కొన్ని రాష్ట్రాలలో మాత్రమే పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వారి భార్య లేక భర్తకు కొన్ని పరిమితులలో ఉచిత బస్‌పాస్‌లను ఏర్పాటు చేస్తున్నాయి.C. Ìôý§æþ…yìþ. B…{«§æþ {ç³§óÔŒý Æ>çÙ‰ రోడ్డు రవాణా సంస్థలో పని చేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వారి భార్య లేక భర్తకు ఉచిత బస్‌పాస్‌ల సౌకర్యాన్ని విస్తరించే ప్రతిపాదన ప్రస్తుతానికి లేదు.

ఇ. లేదండి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పని చేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వారి భార్య లేక భర్తకు ఉచిత బస్‌పాస్‌ల సౌకర్యాన్ని విస్తరించే ప్రతిపాదన ప్రస్తుతానికి లేదు.

## నెల్లూరు పట్టణంలో బైపాస్ రోడ్డును వేయుట

ప్రశ్న నెం. 133 (2077)

సర్వశ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు) , ఆనం రామనారాయణ రెడ్డి (రాపూర్) : గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) నెల్లూరు పట్టణంలో బై-పాస్ రోడ్డు వేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?
(ఆ) అయితే, ప్రస్తుతం అది ఏ దశలో ఉంది?
(ఇ) ఇందు కోసం ఏమేని నిధులను కేటాయించారా?

**రోడ్లు,భవనాల,రేవులశాఖమంత్రి(శ్రీకె. విజయరామారావు)**

(అ) అవునండీ.భూసేకరణ పని పూర్తయినది. భారత జాతీయ రహదారుల సంస్థ ఖరారు చేసి, పనిని 2001 ఏప్రిల్ మొదటి వారంలో అప్పగించవలసి ఉంది. రెండు లేనులను ఏర్పాటు చేసి 1 వ దశ పనులను 21 నెలల్లో పూర్తి చేయవలసి ఉంది. ఈ పనికి 30 సంవత్సరాల రాయితీ కాలాన్ని ఇవ్వడం జరుగుతుంది. మరో రెండు లైనులను ఏర్పాటు చేసే 2 వ దశ పనులను 5 సంవత్సరాల తరువాత చేపట్టవలసి ఉంది. నిధులను కేటాయించే విషయాన్ని భారత జాతీయ రహదారుల సంస్థ చూసుకుంటున్నది.
(ఆ) భూసేకరణ పని పూర్తయినది. భారత జాతీయ రహదారుల సంస్థ ఖరారు చేసి, పనిని 2001 ఏప్రిల్ మొదటి వారంలో అప్పగించవలసి ఉంది. రెండు లేనులను ఏర్పాటు చేసి 1 వ దశ పనులను 21 నెలల్లో పూర్తి చేయవలసి ఉంది. ఈ పనికి 30 సంవత్సరాల రాయితీ కాలాన్ని ఇవ్వడం జరుగుతుంది. మరో రెండు లైనులను ఏర్పాటు చేసే 2 వ దశ పనులను 5 సంవత్సరాల తరువాత చేపట్టవలసి ఉంది. నిధులను కేటాయించే విషయాన్ని భారత జాతీయ రహదారుల సంస్థ చూసుకుంటున్నది.
(ఇ) నిధులను కేటాయించే విషయాన్ని భారత జాతీయ రహదారుల సంస్థ చూసుకుంటున్నది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః మేడమ్ స్పీకర్, బైపాస్ రోడ్డు దాదాపు మెడ్రాస్ నుంచి కలకత్తా వరకూ ఉంటే, బహుశా హైవే మీద బైపాస్ రోడ్డు లేని మహా పట్టణం నెల్లూరు మాత్రమే. దశాబ్దాలుగా ఇది పెండింగ్‌లో ఉంది. దాదాపు 1987లో సర్వే పూర్తి చేశారు. 1988లో కేంద్ర ఉపరితల రవాణా శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నెల్లూరు పట్టణానికి తూర్పున వెంకటేశపురం, హరినాధపురం, బుజబుజనెల్లూరులలో 17.6 కి.మి పొడుగున గల రోడ్డులోనే కాకుండా పెన్నా నది మీద 840 కి. మి పొడుగున సెకెండ్ బ్రిడ్జి ఉంది. ఈ భూమి సర్వే చేసి, ల్యాండ్ ఎక్విజిషన్ ప్రపోజల్ కూడా 193.6 ఎకరాలకు చేశారు.

మేడమ్ స్పీకర్: ప్రశ్న స్పెసిఫిక్‌గా అడగండి.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: స్పెసిఫిక్‌గానే అడుగుతానమ్మా. ఇవన్నీ చెప్పకుండా కాదు. దాదాపు 193.6 ఎకరాలకు భూసేకరణ అన్నారు. ఎప్పటికి చేస్తారు? చేశారా, లేదా చెప్పమనండి. వేదాయిపాలెం వద్ద ఫ్లై ఓవర్ ఉంది. దానికీ, అక్కడుండే కల్లురుపల్లి హవుసింగ్ కాలనీకి ఫ్లైఓవర్ నుంచి కనెక్షన్ ఇచ్చారా లేదా, ఈ బైపాస్ రోడ్డు నుంచి. దీనికి ఎలక్ట్రికల్, టెలిఫోన్ క్లియరెన్స్‌లు తీసుకున్నారా, లేదా? పెన్న బ్రిడ్జి కూడా దీనిలో భాగమే. దీని మీద 1956లో బ్రిడ్జి నిర్మించారు. దీనికి కనీసం 6.63 లక్షల క్యూసెక్స్ వాటర్ మాత్రమే పోయే సామర్ధ్యం ఉంది. ఈ మధ్యన వచ్చిన వరదలకు బ్రిడ్జి వీక్ అయింది. పంజాబ్ నుంచి కేరళ నుంచి మొత్తం ట్రాఫిక్ వస్తుంది. సెకెండ్ బ్రిడ్జి ఎప్పుడు నిర్మిస్తారు?

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ ఏమిటి?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: బైపాస్ కావాలి. ఈ బ్రిడ్జి మీదనే బైపాస్ కావాలి. నేను ఎప్పుడూ నిజమే చెబుతానమ్మా. అబద్ధం కాదు. సెకెండ్ బ్రిడ్జి ఉంది. అది పడిపోయే స్థితిలో ఉంది. నెల్లూరు నుంచి ఇచ్ఛాపురం వరకూ గల బ్రిడ్జిలు పడిపోగా, పడిపోగా, ఇదొకటే మిగిలింది. 1956లో కట్టారు. రాజీవ్ రహదారి ఆల్‌రెడీ మినీ బైపాస్, ఇంటర్‌కనెక్టెడ్. దాదాపు 1995లో ప్రారంభించారు. ఈ రోజుకీ పనులు పూర్తి కాలేదు. ఒక వైపున ట్రాఫిక్ వదలుతున్నారు. మరొక వైపున పనులు జరుగుతున్నాయి. మంత్రిగారు డి.ఒ.టి అన్నారు. దాని గురించి చెప్పాలి. మెడ్రాస్ నుంచి నెల్లూరుకు వచ్చేలోగా ఎన్ని చెక్ పోస్టులు ఉన్నాయో తెలియదు. అన్నీ కలెక్షన్ పోస్టులే. రోడ్డు పూర్తి కాలేదు. టోల్ గేట్స్‌లో ప్రజల డబ్బులు లూటీ చేస్తున్నారు. ఆ రోడ్డు పూర్తి కాలేదు. నాయుడు పేట–ఓగేరు రోడ్డు పూర్తి కాలేదు. అన్నీ గతుకులే.

ఉ. 9.00

శ్రీ కె.విజయ రామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలు నెల్లూరు బైపాస్‌కు సంబందించినంత వరకు రాజీవ్ రహదారి గురించి వేరే ప్రశ్న వేస్తే చెబుతాను. అది కరీంనగర్‌కు వెళ్లే రోడ్డుఅది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: రాజీవ్ రహదారి ఖచ్చితంగా ఉంది. మీరు అక్కడ ఎస్‌పిగా కూడా చేశారు.

శ్రీ కె.విజయ రామారావు: గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నిటికీ సమాధానం చెబుతాను. మొదటి ప్రశ్న ల్యాండ్ అక్విజిషన్ పూర్తి అయిందా? ఎంత అని అడిగారు. ల్యాండ్ అక్విజిషన్ కంప్లీట్ చేయడం , 176 ఎకరాల ల్యాండ్‌ను ఎన్‌హెచ్‌ఎఐకి అప్పగించడం జరిగింది. రెండవ ప్రశ్న, ఇది చాలా రోజుల నుంచి ఉంది. 17.6 కిలోమీటర్లు ఉంది. దీనిలో ఎలక్ట్రికల్ క్లియరెన్సు అయిందా అని అడిగారు? పూర్తి చేయడం అయింది. పెన్నా బ్రిడ్జికి ఎక్కువ వరద వస్తే,పోయే విధంగా ఉందన్నారు. కాని ఎంత వరద వచ్చినా కొట్టుకుపోకుండా నిర్మాణం చేపడతాము. బిఒటి ప్రాజెక్టు క్రింద యునైటెడ్ కన్‌స్ట్రక్షన్ అనే సంస్థకు అప్పచెప్పడం జరిగింది. దీని పనులు మొదటి వారంలో మొదలౌతాయని, వాటిని 2003 వరకు పూర్తి చేయాలని మైల్ స్టోన్ ఫిక్స్ చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. అంతే కాకుండా , దీనిలో మూడు రోడ్లు ఉన్నాయి. పైన ఫ్లై ఓవర్ నిర్మించడం జరుగుతుంది. అన్నిటికీ కనెక్షన్ ఉంటుంది. బ్రిడ్జెస్ ఆరవది వేదాయపాలెం దగ్గర ఒకటి కడుతున్నారు. పెన్నా బ్రిడ్జి ఉంది. మైనర్ బ్రిడ్జెస్ ఐదు ఉన్నాయి. కల్‌వర్ట్స్ 86 ఉన్నాయి. ఇవన్ని 2003కు పూర్తి అవుతాయని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః మంత్రిగారు బైపాస్ గురించి సమాధానం చెబుతూ ఐదవ నెంబరు జాతీయ రహదారి పైన నెల్లూరు బైపాస్ గురించి అడిగినప్పుడు మొదటి వారంలో పనులు ప్రారంభించి, 2003వరకు పూర్తి చేస్తామన్నారు. రాజీవ్ రహదారి గురించి అడిగితే అది నెల్లూరు జిల్లాకు సంబంధించింది కాదు, నెల్లూరు మినీ బైపాస్ రోడ్ విచ్ కనెక్ట్స్ ది నేషనల్ హైవే. నెం .5 మెయిన్ బైపాస్‌కు కనెక్ట్ చేసి రాజీవ్ రహదారి మార్గం ఉంది. మినీ బైపాస్ ఉంది. అది పది సంవత్సరాలు అయింది ప్రారంభించి, ఇంతవరకు పూర్తి కాలేదు. వేలాది వాహనాలు కలకత్తా నుంచి చెన్నై వరకు వెళ్లే వాహనాలు అదే రహదారి నుంచి వెళుతున్నాయి. నెల్లూరు టౌన్ లో వాహనాలు ప్రతిరోజు గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అయిపోతుంది. తమరికి కూడా తెలుసమ్మా. రైల్వే లెవెల్ క్రాసింగ్ పొట్టి శ్రీరాములు స్టాచ్యూ దగ్గర గౌరవ ముఖ్యమంత్రిగారు పౌండేషన్ వేసి ఆరు సంవత్సరాలు అయింది. అది కూడా ప్రారంభించలేదు. ఇవి ప్రారంభించడానికి ఎప్పుడు చర్యలు తీసుకుంటారు? ఈ పనులు ప్రారంభించడానికి అవకాశం ఉందా? తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డి (సర్వేపల్లి) : నెల్లూరు ఇంటర్నల్ బైపాస్ రోడ్డు గురించి గౌరవ సభ్యులు అడిగారు. అది ఈ రోజు మద్రాసు, కలకత్తా రోడ్డులో అత్యంత హెవీ ట్రాఫిక్‌లో ఉన్న రోడ్డు. అది పది సంవత్సరాలనుంచి పూర్తి కాలేదు. అది ఎప్పుడు పూర్తి చేస్తారు? నెల్లూరు టౌన్‌లో ఆత్మకూరు బస్టాండ్ దగ్గర గౌరవ ముఖ్యమంత్రిగారు పౌండేషన్ వేసిన విషయం గత అసెంబ్లీలో నేను అడిగాను. అప్పుడు మంత్రిగారు సమాధానం చెబుతూ ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో టెండర్సు కాల్‌ఫర్ చేసి, చేస్తామని అన్నారు.. కాని ఇంతవరకు సాయిల్ టెస్టింగ్ కూడాపూర్తి చేయలేదు. ఎప్పుడు టెండర్సు పిలుస్తారు?

శ్రీ కె.విజయరామారావుః ఈ ప్రశ్న నెల్లూరు నేషనల్ హైవేకి సంబంధించిన ప్రశ్న. మినీ బైపాస్ గురించి చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. గతంలో ఈ ప్రశ్న గురించి అసెంబ్లీలో వచ్చినపుడు నేను సమాధానం చెప్పాను. మరల అదే ప్రశ్న రేపు, ఎల్లుండి కూడా ఉంది. అది చెబితే మరల పోస్ట్‌పోన్ చేయవలసి వస్తుంది. అది మినీ బైపాస్ రాష్ట్ర రోడ్స్ సంస్థ క్రింద ఉంది. మినీ బైపాస్ గురించి ఒక బ్రిడ్జి ఆత్మకూరులో నిర్మించవలసి ఉంది. అది సిఆర్ఎఫ్‌లో ఇంక్లూడ్ చేయడం జరిగింది. గత రెండు, మూడు నెలలలోనే ఆ నిర్మాణ కార్యక్రమం కూడా టేకప్ చేయడం జరిగింది. ఈ ప్రశ్న రేపు, ఎల్లుండి ఉన్నప్పటికీ చెబుతున్నాను. అన్ని వివరాలు చెబుతాను. రెండు బైపాస్‌లలో ఒకటి రాష్ట్ర ఆధీనంలో ఉంది, రెండవది నేషనల్ హైవే అథారిటీ అధీనంలో ఉంది. ఈ రెండూ త్వరలోనే పూర్తి అవుతాయి. నేషనల్ హైవే పైన ఉన్నటువంటి రహదారి బైపాస్ 2003కి పూర్తి అవుతుంది. రెండవది ఆత్మకూరు బస్టాండు నుంచి కొవ్వూరు వరకు ఉండే ఫ్లై ఓవర్‌తో సహ నిర్మాణం వెంటనే టేకప్ చేస్తాము. దానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్ స్టోన్ వేశారు. దానినే రాజీవ్ రహదారి అంటున్నారు. I stand corrected that there is second Rajiv Rahadaari also in Nellore.

MADAM SPEAKER: The Question No., 134(1644-F) is postponed at the request of the Member.

## నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రిందగల ఎత్తిపోతల ప్రాజెక్టుల నిర్వహణ

ప్రశ్న నెం .135(1448)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్), సున్నం రాజయ్య (భద్రాచలం) : గౌరవనీయులైన భారీ మధ్యతరహా సాగునీటి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. నాగార్జునసాగరు ప్రాజెక్టుల క్రింద నాగార్జున సాగరు ఎడమ కాలువ క్రింది ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టును శ్రీబాగ్‌ప్యాక్ ఉన్నప్పటికీ, ఆ ప్రాజెక్టులో భాగంగా ప్రభుత్వం నిర్వహించని విషయం నిజమేనా? ఇది కుడికాలువ వ్యవస్థ క్రింద ఉన్న విధానానికి విరుద్ధంగా ఉన్నదా?

ఆ. ఈ విషయంలో నెరవేర్చవలసిన పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందా?

**భారీ మధ్యతరహా సాగునీటి శాఖామంత్రి (శ్రీ ఎం. వెంకటేశ్వరరావు)**

అ.నాగార్జునసాగరు ఎడమ కాలువల క్రింద గల ఎత్తిపోతల పథకాలను, ఆ పథకం ప్రకారం సహకార సంఘాలు, లబ్ధిదారుల కమిటీలు నిర్వహిస్తున్నాయి. నీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

ఆ. అయినప్పటికీ, నాగార్జున సాగరు ఎడమ కాలువ ప్రాంతంలోని ఎత్తిపోతల సాగునీటి పథకాల మరమ్మత్తుల నిర్వహణ కోసం గత మూడు సంవత్సరాలలో ప్రభుత్వం రు.319.14 లక్షల మొత్తాన్ని విడుదల చేసింది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సమాధానంలో నేను అడిగిన ప్రత్యేకమైన అంశం ఏమిటంటే, నాగార్జునసాగర్‌కు సంబంధించినటువంటి ఎడమ కాలువ క్రింద ఉన్న భూములలో అంతర్భాగంగా ఒక లక్ష ఎకరాలకు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం, హైదరాబాదు రాష్ట్రం రెండూ తెలంగాణా ప్రాంతానికి లక్షల ఎకరాలకు ఇరిగేట్ అవుతుందని చెప్పి, ఈ లక్ష ఎకరాలు అంతర్భాగంగా ఉంచాలని నిర్ణయించింది, నిజమా, కాదా? ఇది 47వ బోర్డు మీటింగులో డిసైడ్ చేయబడింది. 1964లో లిఫ్టులన్నీ సర్వే చేసి 72వ కిలోమీటరు వరకు ఎడమ కాలువ క్రింద ఖచ్చితంగా లిఫ్టుల ద్వారా నీరు ఇవ్వాలని నిర్ణయం చేసిన విషయం వాస్తవమా, కాదా? ప్రభుత్వం జి.ఒ.194, 1968వ సంవత్సరంలో , 1969వ సంవత్సరంలో 1405 జిఒ ప్రకారం ఈ లక్ష ఎకరాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగు చేయడానికి ఇచ్చిన విషయం వాస్తవమా, కాదా? దీనికి సంబంధించి కుడి, ఎడమ కాలవలకు సంబంధించిన నీటి మట్టంలో కుడి కాలువకు డెప్త్‌లో, ఎడమ కాలువకు పైన ఉంది కాబట్టి నిర్ణయించిన మాట నిజమా, కాదా? దీనికి సంబంధించి అప్పుడున్న పరిస్థితులలో ప్రభుత్వం నిర్వహించడం కోసం ఇ.వి.రామిరెడ్డి, ఐఎఎస్ అధికారి ద్వారా హై పవర్ కమిటీని 1979-80వ సంవత్సరంలో గవర్నమెంట్ నియమించింది. దీని ప్రకారం తరచుగా కరువు కాటకాలు వస్తున్నాయి కాబట్టి ఈ స్కీమ్‌ను గవర్నమెంట్ నిర్ణయించాలని తెలియచేసింది, నిజమా, కాదా?

ఉ.9.10

మరొక విషయం అధ్యక్షా, 1982లో భవనం వెంకట్రామ్‌గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాస్తవంగా దీనిని టేకోవర్ చేయాలని చెప్పి, లిఫ్టుల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వమే నిర్వహించాలని అని నిర్ణయించిన మాట వాస్తవమా, కాదా? ఈ వివరాలన్నీ తమరి ద్వారా మంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను. ప్రత్యేకంగా ఇది ఈ సమస్య 10 వేల కుటుంబాలు, కరవుతో కొట్టుమిట్టాడుతున్న 80 గ్రామాలకు సంబంధించినది.

శ్రీ ఎం. వేంకటేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో అంతర్భాగమా కాదా అని అడిగారు. దానికి సంబంధించి రిఫరెన్స్ ఎక్కడా లేదు. అయినప్పటికీ, 1954లో దాదాపు 74వ మైలు వరకు , అలాగే మిగతా దాంట్లో 70 వేల ఎకరాలు, అలాగే పై భాగంలో చూస్తే, 30 వేల ఎకరాల వరకు అలా మొత్తం లక్ష ఎకరాల వరకు నీటిని అందించాలని రిఫరెన్స్ ఆ రోజున కుదుర్చుకున్న అగ్రిమెంట్‌లో ఉంది. తరువాత 1968లో ఈ స్కీమ్స్ అన్నింటిని ఫార్ములేట్ చేసే సందర్భంలో వారు చెప్పినట్లుగా నాగార్జునసాగర్ ప్రాజెక్టునుండి రూపొందించిన లిఫ్టులకు సంబంధించి వాటర్ ఛార్జెస్ గాని, మేయిన్‌టెనెన్స్ గాని ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా రైతులను భాగస్వాములను చేయాలని చెప్పి 1968లో జారీ చేసిన జి.ఓ.లోస్పష్టంగా ఉంది. తరువాత 1969లో దానికి కొన్ని మార్పులు,చేర్పులు చేయడం జరిగింది. చాల సందర్భాల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఒకసారి రైతులను భాగస్వాములను చేయడం ద్వారా, కొన్ని సందర్భాల్లో ఏపిఐడిసి ద్వారా కూడ తీసుకోవడం జరిగింది. తరువాత పేమెంట్స్ విషయానికి వస్తే, సొసైటీ పేమెంటలను గవర్నమెంటే సెటిల్ చేసిన సందర్భాలు కూడ ఉన్నాయి. ఆల్‌రెడీ లోకలైజ్డ్ ఆయకట్టు రైట్ బ్రాంచ్ కెనాల్ క్రింద ఉంది. దానికి అడిషనల్‌గా మరికొంత ఆయకట్టును సప్లిమెంట్ స్కీమ్ క్రింద తీసుకోవడం జరిగింది. అయినప్పటికీ, రైతుల రిక్వెస్టు మీద, అక్కడక్కడ ఉన్న తేడాలను సమం చేయాలని చెప్పి ప్రభుత్వం, ఇప్పటి వరకు 6 కోట్ల 25 లక్షల రూ.ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, మొన్ననే వారందరికీ కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. రైతులు, ప్రజాప్రతినిధులు అందరూ కూడ రెగ్యులరైజ్ చేయమని చెప్పి కోరగా, దానికనుగుణంగా, విద్యుత్ కనెక్షన్స్ ఇచ్చి, క్రాప్‌ను కాపాడటం జరిగింది. అతి తొందరలోనే అన్ని ప్రాంతాల రైతులను కూర్చోబెట్టి వ్యత్యాసాలు లేకుండా, రెండు కెనాల్స్‌కు ఇరువైపులా ఉన్న రైతుల సమస్యలను సమదృష్టితో చూసి పరిష్కరించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : ప్రత్యేకించి తమరి ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే, ఆయకట్టులో లిఫ్ట్ ఇరిగేషన్ అంతర్భాగామా, కాదా? అంతర్భాగం అయినప్పుడు ప్రభుత్వానికి దీని విషయమై ప్రత్యేకమైన బాధ్యత ఉంటుంది. లిఫ్టుల మేయిన్‌టెనెన్స్‌కు సంబంధించి, దానిని ఇప్పటి వరకు ప్రభుత్వమే నిర్వహిస్తు న్నది. 1996లో ముఖ్యమంత్రి గారు లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొంటామన్నారు. ప్రత్యేకించి నేను కోరేది, ఆ రోజున ఉన్నటువంటి ప్రాంతీయ అసమానతల్ని దృష్టిలో ఉంచుకొని, తెలంగాణాకు అన్యాయం జరుగుతున్నదని చెప్పి ఒక లక్ష ఎకరాలకు నీరు ఇవ్వాలని చెప్పి ఆనాటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రాలు ఒప్పందాలు చేసుకున్న మాట వాస్తవమేనా? ఆ పరిస్థితులు గమనించకుండా, ఓడ దాటే వరకు ఓడమల్లన్న, ఓడ దాటాక బోడి మల్లన్న అన్న చందంగా కాకుండా, ప్రాంతీయ అసమానతల్ని రూపుమాపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా?

శ్రీ ఎం. వేంకటేశ్వరరావు: అధ్యక్షా, ఏ విధంగా అయినా మాట్లాడవచ్చు అనుకొంటే, గౌరవ సభ్యులకు నేను ఎక్కువుగా చెప్పనవసరం లేదు. నేను స్పష్టంగా చెప్పాను. 1954 నుంచి జరిగిన విషయాలన్నీ వివరంగా చెప్పాను. ఈ ప్రాజెక్టు ఫార్ములేషన్ సందర్భంలో పెట్టిన కండీషన్స్ అన్నీ వారికి చెప్పడం జరిగింది. నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింది ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టులో అంతర్భాగం అయినప్పటికీ, లిఫ్ట్ స్కీమ్స్ యొక్క వాటర్ ఛార్జెస్‌ను రైతులే పెట్టుకోవాలని, అలాగే దానికయ్యే ఓ అండ్ ఎం ఖర్చులను కూడ రైతులే భరించాలని చెప్పి కండిషన్స్ ఉన్నాయి. గత మీటింగ్‌లో ఈ వివరాలన్నింటిని గౌరవ సభ్యులకు చెప్పడం జరిగింది. అయినప్పటికీ, వచ్చిన మార్పులను దృష్టిలో పెట్టుకొని, రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో రైతులకు యుద్ధ ప్రాతిపదిక మీద కనెక్షన్స్ ఇచ్చాం . రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేసుకొంటున్నాను.

MADAM SPEAKER: Question No. 576 postponed at the request of the Members. Question No.137(1640-P ) is also postponed at the request of the ..........

(INTERRUPTIONS)

SRI K.R.SURESH REDDY: Question No. 576 may be taken up Madam.

మేడమ్ స్పీకర్ : రామకృష్ణారెడ్డిగారు క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయమని అంటూ ఫ్యాక్స్ పంపారు. అయితే ఇందులో మీరు కూడ సిగ్నటరీస్ కాబట్టి, మీరు టేకప్ చేయమని అంటే వేస్తాను. I don't have any objection.

## ఎయిడ్స్ వ్యాధి నివారణ

ప్రశ్న నెం.136( 576)

S/Sri Challa Ramakrishna Reddy (Koilkuntla) , K.R.Suresh Reddy (Balkonda , P.Shankar Rao (shadnagar) and Indrakaran Reddy (Nirmal) : Will the Minister for Medical, Health and Family Welfare be pleased to state:

1) whether it is a fact that there is no proper awareness in the public on the disease of AIDS which is a dangerous one;

2) whether the Government will conduct a special drive to identify HIV infected patients; and

3) the nature of steps being taken by the Government to prevent the dreadful disease of AIDS which has no cure but prevention?

MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE (Dr. S. ARUNA):

1) No Sir. All attempt are being made to create awareness.
2) No Sir. Since testing is only on a voluntary basis.
3) a) Blood Transfusion is streamlined.
   b) 58 NGOs are selected for targeted interventions and is under process.
   c) Family Health Awareness Campaigns being conducted every year.
   d) Intensification of IEC through electronic and print media and other methods.
   e) Convergent community action through Intersectoral Collaboration.
   f) 28 STD clinics are functioning in the State for treating Sexually Transmitted Diseases.

SRI K.R.SURESH REDDY: Madam Speaker, AIDS is as we are all aware, the most dreaded disease. What I would like to know from the Hon'ble Minister is whether it is a fact that Andhra Pradesh is the second highest AIDS reported State in our country. If so, what are the steps the Government is taking to control and contain it. How many cases are identified by the Government so far? What is the amount of grant which the State Government received from the Government of India and other NGOs for the last financial year and the amount spent so far to control the disease? Whether it is also a fact that most of the people who are leaving this country for job opportunities in Gulf and other developing countries are not aware of this disease? If so, is there any counselling for people leaving the country and is there a system to test the people who are coming from abroad into our country. Whether there is any free treatment for the AIDS patients identified?

డా. ఎస్. అరుణ : రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, సురేష్‌రెడ్డిగారు చెప్పినట్లుగా, భారతదేశంలో మహారాష్ట్ర తరువాత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే ఏయిడ్స్ వ్యాధి బారిన పడి, రెండవ స్థానాన్ని ఆక్రమించిన మాట వాస్తవం . ఆంధ్రప్రదేశ్‌లో ఏయిడ్స్ కంట్రోల్ చేయడం కోసం చాల విస్తృతమైనటువంటి స్థాయిలో చాల వరకు స్టెప్స్ తీసుకోవడం జరిగింది.

ఉ. 9.20

దీనిలో ప్రివెన్షన్‌కి ముఖ్యంగా ఇంపార్టెన్సు. అట్లాగే కేర్ అండ్ సపోర్ట్ కి రెండవ ఇంపార్టెన్సు. తర్వాత అవేర్‌నెస్ మూడవ పాయింటు. ఈ వ్యాధి గురించి ఇండియాలో చూస్తే 76,481 మంది హెచ్‌ఐవి పాజిటివ్ పేషంట్సు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 7,974 మంది ఎయిడ్స్ పేషంట్సుగా నమోదు కావడం జరిగింది. అట్లాగే ఎస్టిమేటెడ్ పీపుల్ చూస్తే 3.5 మిలియన్ మంది ఇండియాలో నమోద యితే, ఎ.పి.లో 3 లక్షల మంది పీపుల్ ఉన్నట్లు ఎస్టిమేషన్ వేయడం జరిగింది. ఎయిడ్స్ కేసులు చూస్తే దేశంలో 5,209 ఉండగా ఏ.పి.లో 180 మండి ఎయిడ్స్ డెవలప్ అయిన కేసులు నమోదు అయ్యాయి. అట్లాగే దేశంలో ఎస్టిమేటెడ్ అమౌంటు ఒక మిలియన్ ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో ఎస్టిమేటెడ్ వాల్యూస్ ఇంకా కరెక్టు చేయలేదు. ఇతర దేశాలకు, ముఖ్యంగా అరబ్ కంట్రీస్‌కు వెళ్లి వచ్చేవారు ఈ వ్యాధిని కాంటాక్టు చేసుకుని వస్తున్నారు. వారికి కౌన్సిలింగ్ చేయడానికి ఎస్.టి.డి. క్లినిక్స్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. రాబోయే ఏప్రిల్ నుండి ఫ్రీ టెస్టింగ్ సెంటర్సు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కౌన్సిలింగ్ సెంటర్సుకు టెలిఫోన్ నెంబర్సున్నాయి. ఈ టెలిఫోన్ సెంటర్సును లెప్రసీ విభాగం వారు నిర్వహిస్తున్నారు. నెంబరు 1097 కు టెలిఫోన్ చేస్తే మనకు సమాచారం ఈజీగా అందిస్తారు. మన ఐడెంటిఫికేషను లేకుండానే మనకు కావలసిన పరిజ్ఞానాన్ని మనం తీసుకోవచ్చును. అట్లా అందరికీ ప్రతి డిస్ట్రిక్టులో ఈ సౌకర్యం కల్పించడం జరిగింది. అయితే ఫ్రీ ట్రీట్‌మెంటు ఎక్కడా చేయడం లేదు except anti-natal mothers in Nayapool Hospital, 300 మిల్లీ గ్రామ్స్ బి.డి. 36 వీక్స్ నుంచి డెలివరీ అయ్యేంత వరకు. డెలివరీ పెయిన్స్ స్టార్ట్ అయినప్పటి నుంచి 3 డోసుల చొప్పున 300 ఎంజి చొప్పున ఇవ్వడం జరుగుతుంది.

డా . పి. శంకరరావుః– అధ్యక్షా, answer 3(b) says, ' 58 NGOs are selected'. What are those NGOs? And what are those places? రెండవది, ఎఫ్‌లో '28 STD clinics are functioning in the State' అని చెప్పారు. ఎక్కడెక్కడ ఇవి ఉన్నాయో ప్రజలకు తెలియాలి. ఇదే కాకుండా ఈ వ్యాధి చాలా భయంకరమైనది. ప్రజలలో చాలా ఆందోళన ఉంది. ఇంతవరకూ గత 3 సంవత్సరాలలో ఎ.పి.లో ఎయిడ్స్ వ్యాధి వల్ల ఎన్ని డెత్స్ జరిగాయి? రెండవది, దీనిని గురించి ప్రత్యేకమైన ఆసుపత్రి పెట్టే ఆలోచన ఏదైనా ఉందా? Like Cancer hospital, Communicable Diseases hospital. గతంలో వీటికి ప్రత్యేకంగా ఆసుపత్రులు స్థాపించడం జరిగింది. ఇది భయంకరమైన వ్యాధి కనుక దీనికి ప్రత్యేకంగా ఆసుపత్రి పెట్టే ప్రతిపాదన ప్రభుత్వానికి ఉందా? తరువాత, దీనికి ప్రివెన్షనే గాని క్యూర్ లేదు. కాబట్టి దీనిపై రీసెర్చి చేయడానికి యూనాని, ఆయుర్వేదం, హోమియో, అల్లోపతి లలో ఎవరైనా ముందుకు వస్తే గవర్నమెంటు ఫ్రీగా వారికి ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ప్రొవైడ్ చేసి, ఎంకరేజ్ చేసి, ఈ వ్యాధి నయం కావడానికి మందు కనుక్కోడానికి ప్రోత్సాహం కల్పిస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) ః– అధ్యక్షా, ఈ ఎయిడ్స్ వ్యాధి పట్ల చాలా మందికి సరైన అవగాహన లేదన్నది వాస్తవం. దీని కోసం ప్రభుత్వం కల్చరల్ ప్రోగ్రామ్సు పెట్టి ఇన్‌ఫర్మేషను డిపార్టుమెంటు ద్వారా, కలెక్టర్సు ద్వారా ఎడ్యుకేట్ చేస్తున్నారు. ఐతే అది చాలా తక్కువ రోజులలో మాత్రమే జాతరలలోనూ, జన్మభూమి కార్యక్రమాలలోనూ చేస్తున్నారు. దీని వల్ల ఉపయోగం ఉంది. కాబట్టి ఎక్కువసార్లు ఇటువంటి కల్చరల్ ప్రోగ్రామ్సు పెట్టి అవగాహన పెంచడానికి అవకాశం ఉందా? రెండవది, ఈ వ్యాధి ఉన్నవారిని గుర్తించేక, ఆ వ్యాధి ఉన్నట్లు వారికి చెప్పకూడదని ఒక జీఓ ఇష్యూ చేశారని తెలిసింది. వ్యాధి ఉన్నవారికి ఆ వ్యాధి ఉన్నట్లు చెప్పకపోవడం వల్ల మరింత ప్రమాదం ఉందేమో ఆలోచించి, తగు చర్యలు తీసుకుంటారా? మూడవది, ఈ వ్యాధి వచ్చిన వారు ఎక్కువగా కామెంట్సు చేయడం, ఒకరు చెప్పింది వినకపోవడం వంటివి ఉంటే వాటిని నివారించడానికి తగు చర్యలు తీసుకుంటారా?

డా. ఆర్. రవీంద్రనాధ్‌రెడ్డి (అలంపూర్) :- అధ్యక్షా, ADIS is spreading like wild-fire. దీనిని గురించి ఎవేర్‌నెస్ క్రియేట్ చేయడమే కాకుండా విదేశీ ఏజెన్సీలు కొన్ని గ్రాంట్సు ఇస్తున్నాయి. ఇంతవరకూ మన రాష్ట్రానికి ఆ విధంగా ఎంత గ్రాంట్సు వచ్చాయి? ఫుల్ బ్లోన్ కేసెస్‌కు ట్రీట్‌మెంటు కొరకు శాన్స్ మెడిసిన్ ఇంటర్నేషనల్ అనే మల్టీనేషనల్ సంస్థ ప్రతి పేషంటుకు 500 నుంచి 600 వరకూ డాలర్లను ఇస్తూ, మందులు ఇస్తున్నారు. ప్రభుత్వం ఈ మందులను కొని ఫుల్‌బ్లోన్ పేషంట్సుకు సప్లయి చేస్తారా? ట్రిపుల్ డ్రగ్స్ వాళ్లు సప్లయి చేస్తారు. రిట్రోవైరల్ డ్రగ్స్ అని వీటికి పేరు. ప్రభుత్వం దీనిపై తగు చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి :- అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని కోరేది, గ్రామాలలో ఈ వ్యాధి పట్ల అవగాహన లేదు. పట్టణాలలో పత్రికల ద్వారా, మీడియా ద్వారా కొంత అవగాహన వస్తోంది. గ్రామీణ ప్రాంతాలలో అవగాహన పెంచి, ఎయిడ్స్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడే పరిజ్ఞానం వారికి కల్పించాలి. హెచ్‌ఐవి టెస్టులు చేయడానికి డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్సులోను, తాలూకా హెడ్ క్వార్టర్సులోనూ సౌకర్యం లేదు. కాబట్టి ఈ వ్యాధిని గుర్తించడానికి తాలూకా హెడ్‌క్వార్టర్సులోనూ, జిల్లా హెడ్ క్వార్టర్సులోనూ ఉచితంగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉందా?

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల) :- అధ్యక్షా, ఎయిడ్స్ నివారణ గురించి ప్రభుత్వం చేసేదంతా ప్రచారానికే పరిమిత మవుతోంది. వ్యాధి నివారణకు సంబంధించి, ప్రభుత్వ పరంగా ఆసుపత్రులలో ఏ విధమైన సౌకర్యాలూ లేకపోవడంతో సాధారణ కుటుంబాల వారిపై ఎంతో ఆర్థిక భారం పడుతోంది. బ్లడ్ ట్రాన్స్‌మిషన్ అవసరపడే ఏ ఆపరేషనుకైనా హెచ్‌ఐవి టెస్టు తప్పనిసరి అవుతోంది. ఇవి బయటి నర్సింగ్‌హోమ్సులో టెస్టుకి రూ.300 చొప్పున ఖర్చు అవుతోంది. ప్రభుత్వ ఆసుపత్రులలో కనీసం ఏరియా ఆసుపత్రుల స్థాయిలో ప్రభుత్వం హెచ్‌ఐవి టెస్టులను ప్రభుత్వపరంగా చేస్తే, ఎంతోమంది రోగులను ఆదుకోవచ్చును. ఎయిడ్స్‌కు నివారణే గాని, చికిత్స లేదని మనకు తెలుసు. రోగులు వీటిపై లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఈనాడు వ్యాధికి గురైన వారు సమాజపరంగా వెలివేయబడటమే కాకుండా కుటుంబ సభ్యులకు కూడా సోకే అవకాశం ఉందని వారిని బయటపెడుతున్నారు. గతంలో క్షయ వంటి వ్యాధులు వచ్చినపుడు ప్రభుత్వ పరంగా శానిటోరియములను ఏర్పాటు చేసి రక్షణ కల్పించారు. కాబట్టి ఈ ఎయిడ్స్‌కు కూడా ప్రభుత్వ పరంగాచికిత్స చేయడానికి అవకాశం ఇస్తే, శానిటోరియంలలో ఉండి, వారు స్వయంగా జీవనం సాగించడానికి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి దోహదం కలుగుతుంది. కాబట్టి మంత్రి గారు ఈ రెండు విషయాలకు స్పెసిఫిక్‌గా జవాబు చెప్పాలని కోరుతున్నాను.

ఉ. 9 . 30

శ్రీ జి . అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) : అధ్యక్షా, ఎయిడ్స్ వ్యాధి విషయంలో క్యూర్ కంటే ప్రివెన్షన్ అవసరమని చాలా మ్యాగజైన్స్‌లో రాయడం జరిగింది . ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో ఎయిడ్స్ ఎక్కువగా ఉండడానికి గల కారణాలను కూడా ఐడెంటిఫై చేశారు . మన రాష్ట్రంలో లారిలకు సెక్యూరిటీ ఎక్కువగా ఉన్నందున వాటిని ఎక్కువగా ఇక్కడ స్టాప్ చేస్తుంటారు . అటువంటి పరిస్థితిలో ఆ ప్రాంతాలలో ఇల్లీగల్ థింగ్స్ జరగడం వలన ఎయిడ్స్ వస్తున్నదని కొన్ని మ్యాగజైన్స్ రాశాయి . వీటిని అరికట్టడం కోసం మీ డిపార్ట్‌మెంట్, పోలీసు డిపార్ట్‌మెంట్‌తో కలిసి ఎటువంటి చర్యలు చేపడుతున్నారు .

శ్రీ వి . వరదా రామారావు (తెర్లాం) : అధ్యక్షా, నా నియోజకవర్గంలోని ఉత్తరాపల్లి గ్రామంలో ఎయిడ్స్‌వ్యాధి సోకినట్లు తెలిసింది . ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా ? ఆ గ్రామంలో ఒక గర్భిణీ మహిళకు వస్తే గర్భసంచి తీసివేయడం జరిగింది . ఇది ఎక్కువగా ఉందని తెలిసింది . దీనిని నివారించడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తారా ?

డా . ఎస్ అరుణ : అధ్యక్షా, గౌరవసభ్యులు శంకరరావుగారు అడిగినదానికి సెకండ్‌ఫేజులో రు 8 కోట్లు ఖర్చుచేయడం జరుగుతోంది . ముఖ్యంగా ఐ ఇసి బడ్ సేఫ్టీకి రు 378 లక్షల 99 వేలు, ఎస్ఎఫ్‌టికి రు 262 లక్షల 38 వేలు, కేర్ అండ్ సపోర్ట్‌కు రు 15 లక్షలు, ఇంటెన్సిటి స్ట్రెంగ్తెనింగ్ కోసం రు 138 .63 లక్షలు, ఇంటర్ సెక్టోరియల్ కొలాబరేషన్ కు రు 10 లక్షలు మొత్తం రు 8 కోట్లు 2000 – 2001 బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది . ఇది చాలా ప్రమాదకరమైన వ్యాధి . ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 1 . 12 శాతం ఉంది . ఇది 98–99 లో కొంతవరకు తగ్గుముఖం పడుతున్నట్లు కనిపించినా 98 లో 2 . 43 ఉండగా 99 లో 2 శాతానికి వచ్చింది . ఎస్‌టిడిలో చూచినప్పుడు రాష్ట్రంలో 29 .05 నుండి 28 .25 కు తగ్గినట్లు సూచిస్తున్నది . అలాగే జీరో పాజిటివ్ 99 లో 1 .06 ఉంటే 2000 కు 1 శాతానికి వచ్చింది . మనం తీసుకున్న కొని చర్యల వలన ఈ విధమయిన ఫలితాలు రావడం జరిగింది . డెత్ రేటు చెప్పడం చాలా కష్టం, అయినా ఇప్పటివరకు నమోదయిన కేసులు 184 . గద్దె బాబూరావుగారు ఐఇసి కార్యక్రమం క్రింద బుర్రకథల రూపంగా ప్రచారం చేయించాలని అన్నారు . వీటిని ప్రస్తుతం చేపట్టి ఇంకా ముమ్మరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము . గ్రామీణ ప్రాంతాలలో జన్మభూమి కార్యక్రమం ద్వారా రేడియోలు, దూరదర్శన్‌లలో ఫోక్‌టెయిల్స్ ద్వారా చాలావరకు ప్రజలలోకి తీసుకొని వెళుతున్నాము . ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా జన్మభూమి కార్యక్రమంలో దీనిని గురించి ఎవేర్‌నెస్ కలిగించడం జరుగుతోంది . ప్రజాప్రతినిధులు జన్మభూమి కార్యక్రమంలో అడిగితే వారి నియోజకవర్గాలలో ఎయిడ్స్ అంటే తెలిసేవిధంగా నిరక్షరాస్యులకు కూడా అవగాహన కల్పించడం జరుగుతుంది . రవీంద్రనాథ్ రెడ్డిగారు అడిగిన దానికి ప్రస్తుతం 42 మంది ఎన్‌జిఓలు టార్గెట్ ఇంటర్‌వెన్షన్‌తో ముందుకుపోతున్నారు . ఇంద్రకరణ్ రెడ్డిగారు ఫ్రీ ఎయిడ్స్ టెస్టింగ్ చేస్తారా అని అడిగారు . జిల్లా ఆసుపత్రులలో ఫేజ్‌వైజ్ కార్యక్రమం ఏర్పాటుచేయాలని నిర్ణయించడం జరిగింది . ప్రస్తుతం ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్టణం, ఉస్మానియా మెడికల్ కాలేజి, హైదరాబాదు, ఎస్‌వి మెడికల్ కాలేజి, తిరుపతి, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, హైదరాబాదు, గాంధీ మెడికల్ కాలేజి, హైదరాబాదు , రంగరాయ మెడికల్ కాలేజి, కాకినాడ, గుంటూరు మెడికల్ కాలేజి, గుంటూరు, కాకతీయ మెడికల్ కాలేజి, వరంగల్, కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు లలో బ్లడ్ టెస్టింగ్ చేసే చోట ఫ్రీగా చేస్తున్నారు . మిగతా జిల్లాలో ఉచితంగా చేసేదానికి ఏప్రిల్ చివరినుండి చర్యలు చేపట్టడం జరుగుతోంది . ముందు జిల్లా ఆసుపత్రులు అయిన తరువాత ఏరియా ఆసుపత్రులకు ఈ సౌకర్యం విస్తరింపజేయడం జరుగుతుంది .

డా . పి . శంకర రావు : ప్రత్యేకించి హాస్పిటల్స్ ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదయినా ఉందా ?

మేడమ్ స్పీకర్ : శంకర రావుగారూ, మీరంతా ఒకటేసారి లేచి అడిగితే అష్టావధానం చేయాలా ? How is it possible?

డా ఎస్ అరుణ : వ్యాధి చాలా జాగ్రత్తగా చేయాల్సిన వ్యాధి . కౌన్సిలింగ్ చేసి గాని ఈ వ్యాధి నిర్ధారితం చేయడానికి లేదు . దీనికి మందు కూడా లేదు . ఒకసారి చెప్పినప్పుడు they will go into depression and they will commit suicide నిన్నిటికి నిన్న అనంతపూర్‌లో ఒక పేషెంటు ఎయిడ్స్‌తో చనిపోయారని పేపర్లో వచ్చిన తరువాత చాలామంది నామీద యుద్ధానికి వచ్చారు . మీరు టెస్టింగ్ చేయకుండా ఎలా చెప్పారు ? మా ఇంట్లో ఆడపిల్లలకు పెండ్లిళ్లు కావని వారు అనడం జరిగింది . వారిని సర్దుబాటు చేయడం చాలా కష్టమయింది . so we are very carefully telling them about that. బ్లడ్‌బ్యాంకుల గురించి అడిగారు . 132 లైసెన్సుడు బ్లడ్‌బ్యాంకులు ప్రస్తుతం ఉన్నాయి . ఇది బ్లడ్ ట్రాన్స్‌మిషన్ వలన కూడా వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున ఆవిధంగా 7 . 5 శాతం వ్యాప్తి చెందేదానిని కంప్లీట్‌గా కంట్రోల్ చేయగలిగాము . దీనిని కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది . హోర్డింగులు కూడా చాలా చోట్ల పెట్టడం జరిగింది . ఉచితంగా చికిత్స చేస్తారా అని అడిగారు . ఇది చాలా ఖరీదయిన

చికిత్స కాబట్టి ఇప్పటివరకు ఎక్కడా విదేశాలలో కూడా ఉచితంగా చేయడంలేదు . దీనిపై ఇప్పటివరకు ఎటువంటి ఆలోచన లేదు . ప్రతి గవర్నమెంటు హాస్పిటల్లో కూడా డాక్టర్లు పూర్తి సేవాభావంతో హెచ్ ఐవి ట్రీట్మెంట్ చేయడం జరుగుతోంది .

MADAM SPEAKER: Now onwards, single supplementaries. Question No. 137(1640) is postponed at the request of the Member.

## ఖమ్మం ఏజెన్సీ ప్రాంతాలలో కొత్త రోడ్లను వేయుట

ప్రశ్న నెం .138(2017)

సర్వశ్రీ తాటి వెంకటేశ్వర్లు (బూర్గంపహడ్) , వంకా శ్రీనివాస రావు (పోలవరం) ః గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ . ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో పెరుగుతున్న నక్సలైట్ల ప్రభావాన్ని అరికట్టేందుకు ఆ ఏజెన్సీ ప్రాంతాలలో కొత్తరోడ్లను వే యడానికి ఏదేని ప్రతిపాదనలు ఉన్నాయా ?

ఆ . అయితే, ప్రస్తుతం అవి ఏ దశలో వశన్నాయి ?

**రోడ్లు భవనాలు శాఖ మంత్రి (శ్రీ కె . విజయ రామారావు)**

అ . ఖమ్మంజిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో కొత్తరోడ్లను వే యడానికి ప్రస్తుతం ప్రతిపాదన ఏదీ లేదు .

ఆ . ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

## ఆగస్టు 15, జనవరి 26లను జరుపశకొనుటకై పాఠశాలలకు సొమ్ము కేటాయించుట

ప్రశ్న నెం . 139(1593)

సర్వశ్రీ డా . పి . శంకర రావు, ఏ ఇంద్రకరణ్ రెడ్డిః గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. ప్రభుత్వ పాఠశాలల్లో ఆగస్టు 15, జనవరి 26వ తేదీల్లో వేడుకలు జరుపుకోడానికి గాను, విద్యార్థులకు రిఫ్రెష్మెంట్ చార్జిల క్రింద 1952 సంవత్సరం నుండి ప్రతి పాఠశాలకు కొంత మొత్తాన్ని కేటాయిస్తున్న మాట వాస్తవమేనా ?

ఆ . అయితే, విద్యార్థుల దామాషాను అనుసరించి ప్రతిసంవత్సరం ప్రభుత్వ పాఠశాలలకు కేటాయించిన మొత్తం ఎంత ?

ఇ . ధరలు విపరీతంగా పెరిగిపోయి, రూపాయి విలువ పడిపోయినందున ఆ మొత్తాన్ని పెంచే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా ?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి)**

అ.	లేదండీ
ఆ, ఇ . ఈ ప్రశలకు తావు లేదు .

డా . పి . శంకర రావు : అధ్యక్షా, చాలామంది గవర్నమెంట్ స్కూల్స్‌లో పేద విద్యార్థి విద్యార్థినులు చదువుకొంటూ వుంటారు . 1952 నుండి 26 జనవరి, ఆగష్టు 15 లకు రిఫ్రెష్‌మెంట్స్ వారికి ఇవ్వడానికి కేవలం ఒక్కొక్కరికీ ఒక్కరూపాయి కేటాయించారు .
ఉ.9.40

అది కూడా పే చేయలేదని చెబుతున్నారు. ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా వుందో నాకు తెలియదు కాని, మొన్న జనవరి 26 న పిల్లలకు కనీసం రిఫ్రెష్‌మెంట్స్ కూడా ఇవ్వలేదు. తమ ద్వారా మంత్రిగారిని నేను కోరేదేమిటంటే, గ్రామీణ ప్రాంతాలలో చదువుకునే వారికి, పేద విద్యార్థులకైనా రిఫ్రెష్‌మెంట్స్ ఇవ్వాలనే విషయాన్ని కన్‌సిడర్ చేయాలి.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, పాఠశాలలకు కన్‌టిన్‌జెన్సీ నిధులను ఇస్తున్నాము. ఆ కన్‌టిన్‌జెన్సీ నిధుల నుంచి జనవరి 26 సెలబ్రేషన్స్‌కు కాని, ఆగష్టు 15 సెలబ్రేషన్స్‌కు కాని అవసరమైన మొత్తాన్ని ఖర్చు చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు సూచించిన విధంగా జనవరి 26 సెలబ్రేషన్స్, ఆగష్టు 15 సెలబ్రేషన్స్ ఇక ముందు చాలా పెద్దఎత్తున జరిపే విధంగా ఎక్కువ నిధులను కన్‌టిన్‌జెన్సీ నుంచి ఇచ్చే ఏర్పాటు చేస్తామని గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Question No. 140 (1911) is postponed at the request of the Member.

## మహబూబ్‌నగర్ జిల్లా, అమరచింత నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.140(2783-ఏ)

శ్రీ కె.దయాకర రెడ్డి (అమరచింత) : గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ)	మహబూబ్‌నగర్ జిల్లా, అమరచింత నియోజకవర్గంలో నాబార్డ్ ఆర్థిక సహాయంతో మూడు ఎత్తిపోతల సాగునీటి పథకాలు మంజూరైన మాట నిజమేనా?
(ఆ)	ప్రస్తుతం ఈ విషయం ఏ దశలో వుంది?

**చిన్న తరహా సాగునీరు, భూగర్భ జలశాఖ మంత్రి (శ్రీ కె.ఇ.ప్రభాకర్)**

(అ)	అవునండి
(ఆ)	మంజూరైన మూడు ఎత్తిపోతల పథకాలకు గాను, రెండు ఎత్తిపోతల సాగునీటి పథకాలు (1) అమరచింత 2000, జూన్‌లోను, (2) కొండదొడ్డి ఎత్తిపోతల సాగునీటి పథకం 2000 నవంబరులోనూ పనిచేయడం ప్రారంభించాయి. కురుమూర్తి ఎత్తిపోతల సాగునీటి పథకం, 2001, ఖరీఫ్ నాటికి పనిచేయడం ఆరంభిస్తుందని ప్రతిపాదించడమైంది.

## కడప జిల్లా అనావృష్టి సహాయక పనుల బిల్లుల పరిష్కారము

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 140-B(2784-Y)

DR. M.V. MYSURA REDDY (Kamalapuram) : Will the Minister for Revenue pleased to state:

a) Whether it is a fact that Bills pertaining to drought relief works for the year 2000-2001 have not been paid even after completion of works in Cuddapah District.
b) If so, the reasons therefor, and
c) When the payments will be made?

**MINISTER FOR REVENUE (SRI P. ASHOK GAJAPATHI RAJU):**

a) An amount of Rs. 500.00 lakhs have been released to Collector, Cuddapah. A proposal for release of an additional amount of Rs. 110.00 lakhs has been received from the Collector, Cuddapah, over and above the amount released by the Government.
b) The matter is under examination.
c) After taking a decision by the Government, the decision will be communicated to the Collector.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : మేడమ్ స్పీకర్, అసలే అది కరువు ప్రాంతం. ఆ కరువు ప్రాంతంలో పనులు చేసిన లేబర్‌కు ఇప్పటికైనా వేజెస్ ఇవ్వకపోతే ఎట్లా? పనులు పూర్తయి దాదాపు ఆరు మాసాలవుతోంది. అయినప్పటికీ వారికి ఇంకా డబ్బులు ఇవ్వడం లేదు. ఏమైనా అంటే, కరువు నిధులు లేవని అంటున్నారు. మీరు నిధులు ఇస్తే కదా, అక్కడ వారికి బిల్స్ చెల్లించేది. మీరు ఎప్పటిలోగా చెల్లిస్తారు? మండలాలను ప్రకటించడంలో కూడా అట్లానే చేసారు. మళ్లీ కరువు వచ్చిందని కడప జిల్లాలో మొత్తుకుంటున్నారు. పాత కరువు పనులు చేసిన దానికి కూడా డబ్బులు ఇవ్వడం లేదు.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు : అధ్యక్షా, డబ్బులు ఇవ్వలేదు అనేది వాస్తవం కాదు, రు.5.00 కోట్లు ఇవ్వడం జరిగింది. రు.5.00 కోట్ల కంటె ఎక్కువ వారు ఖర్చు పెట్టినట్లుగా వుంది. దానికి అసలు పర్మిషనే గవర్నమెంట్‌నుంచి లేదని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పటికే 1286 వర్క్సుకు రు.4,99,96,000.00 ఖర్చు పెట్టారు. గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవం కాదు.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : పనులు చేసి అల్లాడుతుంటే, వాస్తవం కాదని మంత్రిగారు అంటున్నారు. పనులు పూర్తి చేసారు, వారికి బిల్స్ రాలేదు. కనీసం బిల్స్ చెల్లించే ఏర్పాటు చెయ్యమని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి (మడకశిర) : మేడమ్, మంత్రిగారికి సరియైన సమాధానం అధికారుల నుంచి వచ్చిందో లేదో తెలియదు, వారికి కో-ఆర్డినేషన్ వుందో లేదో తెలియదు కాని, లాస్ట్ ఇయర్ చాలా జిల్లాలలో, చాలా మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. అనంతపురం జిల్లాలో .......

MADAM SPEAKER: This question pertains to Cuddapah district.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : గతంలో అనంతపురం జిల్లాలో డ్రౌట్ వచ్చిన సందర్భంగా, డ్రింకింగ్ వాటర్ కోసం చెల్లించవలసిన బిల్స్ రు.2.20 కోట్లు మేరకు పెండింగ్‌లో వున్నాయి. ఇంకా వాటిని మీరు ఇవ్వలేదు. రు.1.00 కోటి రిలీజ్ చేసినట్లుగా మొన్న మీరు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. కరువు పనులు ఏవైతే వున్నాయో, .............

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, కరువు మండలాలలో వర్క్స్ గురించి వారు చెప్పారు. ఈ సంవత్సరం కూడా మళ్లీ కొత్తగా కరువు మండలాలను డిక్లేర్ చేసారు. చాలా మండలాలలో కరువు విలయ తాండవం చేస్తోంది. 142 మండలాలను మాత్రం కరువు మండలాలుగా డిక్లేర్ చేసారు. మిగతా వాటిని కూడా వెంటనే పర్స్యూ చేసి, డిక్లేర్ చేసి, వాటికి డబ్బులు ఇచ్చే ఏర్పాటు చేస్తారా, లేకపోతే కేవలం మేము డిక్లేర్ చేసాము కాబట్టి ఆటోమేటిక్‌గా వారే బాగుపడతారనే ఆలోచనలో ప్రభుత్వం వుందా అనేది చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు : అధ్యక్షా, ప్రశ్న కడప జిల్లాకు సంబంధించింది. అనంతపురం జిల్లా గురించి సప్లిమెంటరీ అడిగారు. అది వేరే ప్రశ్న వేస్తే, ఆన్సర్ చేస్తాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : రిలవెంట్ ప్రశ్నలు అడగవద్దని అంటే మేము అడగము, చెప్పండి. డ్రౌట్ గురించి మాట్లాడితే this is the concern of the total state. If the Chair feels that my question is an irrelevant question, I will withdraw myself.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు : అధ్యక్షా, డ్రౌట్ ఎలా డిక్లేర్ అవుతుందో, ఆ మాన్యువల్‌ను మనం టెంత్ హౌజ్‌లో, గౌరవ సభ సమక్షంలో వుంచబడింది. I don't mind sending in a copy to my good friend, Sri N. Indrasena Reddy garu, so that he would know as to what guidelines will be adopted while declaring drought prone areas.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : మేడమ్, వారు డబ్బు ఇస్తామని చెప్పలేదు. లాస్ట్ టైమ్ వర్క్స్‌కు ఇవ్వవలసిన రు.2.20 కోట్లను వెంటనే ఇవ్వమని చెప్పండి. ఫైనాన్స్ మినిస్టర్‌గారు లేదని చేతులు ఊపుతున్నారు చూడండి.

MADAM SPEAKER: Question Hour is over.

## ప్రకటన

## బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

MADAM SPEAKER: I am to announce to the House that the amendments to the following Bills will be received upto 2.00 p.m., 12th March, 2001:

1) The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2001 (L.A. Bill No. 1 of 2001)

2) The Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill , 2001 (L.A.Bill No.7 of 2001)

3) The Andhra Pradesh Borstal Schools (Amendment) Bill, 2001. (L.A. Bill No. 8 of 2001)

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

MADAM SPEAKER: The papers included in to-day's agenda are deemed to have been laid on the Table of the House.

A copy of the Annual Report of Andhra Pradesh Women's Commission for the year 1999-2000, as required under Section 18 of the A.P. Women's Commission Act, 1998.

## జీ రో అ వ ర్

శ్రీ పి. కిష్టారెడ్డి (నారాయణ్‌ఖేడ్) ః మేడమ్ స్పీకర్, ఇది మెదక్ జిల్లా ప్రజలకు సంబంధించిన సమస్య, మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు ఆన్సర్ ఇవ్వవలసింది. 1976లో 69 గ్రామాలలో, 34,000 ఎకరాలను ముంపుకు గురి చేసి హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలకు త్రాగు నీటిని ఇవ్వగా, ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ, మంత్రిగారు భూములు, ఇళ్లు కోల్పోయిన వారికి కంపెన్సేషన్ ఇస్తామని చెప్పారు కాని ఇంతవరకూ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. అందువల్ల ప్రజలు రోడ్ల మీదకు వచ్చే పరిస్థితి ఏర్పడింది, ఆడ పిల్లలకు లగ్నాలు చేయని పరిస్థితి ఏర్పడింది.

ఇప్పుడు మరలా హైదరాబాదుకు నిజాం సాగర్ నుంచి గణపూర్ ఆయకట్టను దెబ్బతీసే విధంగా ప్రభుత్వం 5వ లైన్ వేయడానికి ప్రయత్నాలు చేస్తోంది. దీనిని మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము. కోట్లాది రూపాయలు కంపెన్సేషన్‌గా ఇవ్వాల్సింది ఇవ్వకపోవడంవల్ల అక్కడ ప్రజలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 5వ పైప్‌లైన్ వేయడంవల్ల నిజాంసాగర్ ఆయకట్టులో లక్ష ఎకరాలు డ్రై అయిపోతాయి. గణపూర్‌లో 40,000 ఎకరాల ఆయకట్ట దెబ్బ తింటుంది. అందువల్ల 5వ పైప్‌లైన్ పనులను ఆపివేయాలి. దానికి మేము నిరసన వ్యక్తం చేస్తున్నాము. సింగూరు ప్రాజక్ట్‌కు బ్యాలన్సింగ్ రిజర్వాయర్ కట్టారు. నిజాంసాగర్ ఆయకట్ట దెబ్బ తినకూడదు, గణపూర్ ఆయకట్ట దెబ్బ తినకూడదు. 1988లో రాజయ్యగారు ఎస్టిమేట్స్ కమిటీ ఛైర్మన్‌గా వుండగా సాగునీరు ఇస్తామని రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. ఆ విధంగా ప్రభుత్వం ఇవ్వాలని కోరుతున్నాము. భూములు, ఇళ్లు కోల్పోయిన వారికి పునరావాసం కల్పిస్తామని, గత సెప్టెంబరు నెలలో మంత్రిగారు ఇదే సభలో చేసిన వాగ్దానాన్ని అమలు చేయాలని కోరుతున్నాను. బెల్లాపూర్ గ్రామానికి మాత్రమే పునరావాసం కల్పిస్తామని మంత్రిగారు గతంలో చెప్పినప్పటికీ, ఆ గ్రామానికి కూడా డబ్బులు ఇవ్వలేదు, కోట్లాది రూపాయలను ఇవ్వాల్సి వుంది. మొన్న క్వశ్చన్ వచ్చినపుడు నాకు అవకాశం ఇవ్వలేదు.

ఉ. 9 . 50

కోట్ల రూపాయలు బకాయిలు వున్నారు . చాలామంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు . ఉరి వేసుకుంటున్నారు . తమ ఆడపిల్లలకు లగ్నాలు చేయలేని పరిస్థితి మెదక్‌జిల్లాలో ఉంది . మీరు కొత్తలైన్ నుండి కృష్ణావాటర్ హైదరాబాద్‌కు తీసుకుంటున్నారని తెలిసింది . ఆ విధంగా కాకుండా మంజీరా నది నుండి తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ ఎం. వెంకటేశ్వర రా వు ః గౌరవసభ్యులు ప్రస్తావించిన అంశం నోట్ చేసుకోవడం జరిగింది . ప్రభుత్వం దీనిని తీవ్రంగా పరిశీలిస్తుంది .

డా . ఆర్ రవీంద్రనాథ రెడ్డి : అధ్యక్షా, జీరో అవర్లో రెయిజ్ చేయబడే ఈ అంశానికి మంత్రి శ్రీ మండవ వెంకటేశ్వర రావుగారు సమాధానం చెబితే బాగుంటుంది . మా గద్వాల, ఆలంపూర్ తాలూకాలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడం మాకు వరమా, శాపమా మాకు అర్థం కావడంలేదు . ఆరిడియస్ కెనాల్‌మీద మాకు ఇద్దరు మాస్టర్లు ఉన్నారు . మేము నౌకర్లుగా వున్నాము ఎగువ తుంగభద్ర డ్యాం కంట్రోల్ చేస్తుంది . ఇది కర్ణాటక కంట్రోలు . ఇటువైపు రాయలసీమ సోదరులు మాకు నీళ్లు రాకుండా కెసి కెనాల్ మోడరనైజేషన్ పేరుతో ఎస్ఇ గారు ఇండెంట్ చేయడంలేదు . మా ఏరియాలో 20వేల ఎకరాల రబీ లోకలైజ్ చేశారు . అది మొత్తం కెసి కెనాల్ నుండి నీళ్లు రాకపోవడం వలన ఎండిపోయే ప్రమాదం ఉంది . గత 15 రోజుల నుండి నీళ్లు రావడంలేదు . ప్రభుత్వం తక్షణమే రెస్పాండయి తుంగభద్ర డ్యాంనుండి 12 వందల క్యూసెక్కుల నీళ్ళు విడుదల చేస్తేగాని ఆడియస్‌లో లోకలైజ్ అయిన ఆ పంటలను కాపాడలేము . మీకు దానిపై పూర్తి అవగాహన ఉంది . మీరు టెలిఫోన్ చేస్తారో, టెలి కాన్ఫరెన్స్ పెడతారో మాకు సమాధానం చెప్పాలి . మాకు కనీసం ఏప్రిల్ 10 వరకు వాటర్‌వస్తే ఇంకొ వెట్టింగ్‌కు 1/2 టిఎంసి కెసి కెనాల్ నుండి ఎల్ఎంసి నుండి ఇచ్చేవిధంగా హామి ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ ఎం. వెంకటేశ్వర రావు : ఆరిడియస్ కెనాల్ గురించి, రైతుల సమస్యల గురించి చెప్పారు . తక్షణమే దానిమీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది .

**جناب سید سجاد-** میڈم اسپیکر صاحبہ حیدر آباد شہر میں ہر جگہ Water pollution ہے- واٹر ورکس ڈپارٹمنٹ کے پاس Pollution کا جو پانی ہے شہریانِ حیدر آباد کو پلایا جارہا ہے اس سے ان کی صحت تباہ و برباد ہو رہی ہے- ہم آپکے ذریعہ حکومت سے مطالبہ کرتے ہیں کہ واٹر ورکس کو شہر حیدر آباد کے ارکان اسمبلی کے لئے کوئی فنڈس اگر حکومت فراہم کرے گی تب بھی ہم پانچ، دس ہزار روپیے کا کام ہم ایم ایل ایز اپنے لیٹر پر نہیں کرا سکتے- اس طریقہ سے شہر حیدر آباد کی جو روڈیں ہیں ہر جگہ کھود کر ڈرینج کا کام کہ نام پر روڈوں کو کھلا چھوڑ دیا جارہا ہے اور جگہ جگہ ڈرینج کا پانی بہہ رہا ہے، کوئی دیکھنے والا نہیں ہے- میری Constituency قلعہ گولکنڈہ اور حکیم پیٹ میں عوام پینے کے پانی کے لئے ترس رہی ہے، لیکن پانی مہیا نہیں کیا جاتا ہے- ہر بار یہ کہا جاتا کہ کہ شہر حیدر آباد کے لئے کرشنا واٹر کی میٹنگ (Meeting) بلائی جائے گی- لیکن نہ پانی دیا جاتا ہے نہ فنڈس دیا جاتا ہے - میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرتا ہوں کم سے کم گندے پانی کو عوام پی رہی ہے اس کو صاف اور ستھرا پانی مہیا کریئے- میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کرتا ہوں-

**محترمہ اسپیکر صاحبہ** - منسٹر فار لیبر

**جناب کرشنا یادو**-سید سجاد صاحب نے جو Pollution water کے بارے میں بولے جلدی سے جلدی اسکے (متعلقہ منسٹر) Concerned Minister کو بول کروہ Problem solve کرنے کی کوشش کریں گے-

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ప్రత్యేకించి ఆంధ్రదేశంలో గొర్రెల పెంపకందార్లు ఎదుర్కొంటున్న సమస్యలను మీద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను . గతంలోనే 1016 జివో ప్రకారం గొర్రెల పెంపకందార్లు గొర్రెలకు తుమ్మచెట్లు మేపుకోడానికి ఆదేశాలు ఇచ్చారు . అది సరిగా అమలుజరగడంలేదు, కొంత అస్పష్టత ఉందనే అభిప్రాయంతో మరల జివో నెం 432 ప్రకారం కూడా గొర్రెల పెంపకందార్లు తుమ్మచెట్లు వాటికి మేపుకునేందుకు అవకాశం ఇచ్చినా, స్థానిక వాటర్ యూజర్ అసోసియేషన్ అద్యక్షులు, సర్పంచులు వారిని ఇబ్బంది పెడుతున్నారు . దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది . జూలై 7వ తేదీన కూడా ఆంధ్రప్రదేశ్ గొర్రెల పెంపకందార్లకు ఒక ప్రాజెక్టు రు 83 కోట్లతో ఏర్పాటుచేస్తామని అన్నారు . ఈ బడ్జెట్‌లో దాని ప్రస్తావన లేదు . పిపిఆర్‌జబ్బువచ్చి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో గొర్రెలు చనిపోతున్నాయి . వాటి మందు గురించి విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదు . ఉన్న క్షేత్రాలు తీసివేసుకుంటున్నారు . గొర్రెల పెంపకందార్లు నాదన్నా నాకివ్వు, రాజన్నదేవుడా అనే పరిస్థితిలో వున్నా పట్టించుకోని దయనీయమైన పరిస్థితి వుంది . దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని తమరిద్వారా కోరుతున్నాను .

శ్రీ ఎన్ నర్సింహా రావు : వారు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను . తక్షణమే చర్య తీసుకుంటాము .

శ్రీ గద్దె బాబూరావు : అధ్యక్షా, వెనుకబడిన జిల్లాలయిన విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో తూర్పుకాపులు ఎక్కువగా ఉన్నారు . ఈ మధ్య తూర్పు కాపుల కులాన్ని ఒసిల జాబితాలో చేరుస్తున్నారని వచ్చిన వార్తవలన వారంతా భయాందోళనకు గురైతున్న మాట వాస్తవం . అందువలన ఆ మూడు జిల్లాలోని తూర్పుకాపులు విశాఖపట్టణంలో ఇటీవల మీటింగ్ పెట్టి శ్రీ పుత్తుస్వామి కమిటీలో ఆ విధమయిన సూచన ఉన్నట్లయితే ఆందోళన కార్యక్రమం చేపట్టాని నిర్ణయించడం జరిగింది . ఆ విధంగా వారు ఒక తీర్మానం కూడా పాస్ చేయడం జరిగింది . మండలాల్లో కూడా మీటింగ్ పెట్టుకుంటున్నారు . వారు ఎంత వెనుకబడిన వారు, ఎంత అనాగకరికంగా ఉన్నారంటే ఆర్థికంగా చాలా అధ్వాన్నస్థితిలో వున్న కుటుంబాలు కొన్ని వేలు ఉన్నాయి . వారిని ఒసిల జాబితాలో చేర్చడం చాలా దారుణమయిన విషయమని తమద్వారా మనివిచేస్తూ, పుత్తుస్వామి కమిటీలో ఆ విధమయిన సూచన ఉందా ? అని బిసి మంత్రిగారిని అడుగుతున్నాను . ఆ కమిటీ రిపోర్టు ఎప్పుడు వస్తుంది ? ప్రిలిమినరీ రిపోర్టు వచ్చిందా ? అందులో తూర్పు కాపులను ఒసిల జాబితాలో చేర్చుతున్నారా లేదా అనే విషయాలతో ఒక నివేదిక విడుదల చేస్తే బాగుంటుంది . గత 10 రోజులుగా ఆ మూడు జిల్లాల్లోని యువత చాలా భయాందోళనలకు గురౌతున్నారు . అక్కడ విషయమ్మై చాలా గందరగోళం నెలకొని వుంది . ఈనాటికీ కూడా వారిలో మారుమనువు కనిపిస్తుంది అంటే వారు ఎంత వెనుకబడి వున్నారో ఆలోచించాలని కోరుతున్నాను . వెంటనే మంత్రిగారు స్పందించి ఈ కులాన్ని ఓసిల జాబితాలో చెర్చే విషయంపై ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్ నర్సింహా రావు : గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది . తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది .

డా . పి . సుభద్ర (ఆసిఫాబాద్) : అధ్యక్షా, ఇది హోంమంత్రిగారికి సంబంధించిన అంశం . నా కానిస్టిట్యుయెన్సీలోని తాండూరు మండలంలో మాధవరావుపురం టౌన్‌షిప్ దగ్గరవున్న పోలీసుస్టేషన్‌ను అక్కడనుండి తరలించడం జరిగింది . అక్కడ సింగరేణి కార్మికులతో పాటు చుట్టుప్రక్కల 10 గ్రామాలు వున్నాయి . అది 10 వేల పైన జనాభా కలిగిన టౌన్‌షిప్ . అటువంటి చోట నుండి పోలీస్‌స్టేషన్‌ను మార్చడం వలన అక్కడి ప్రజలు చాలా ఇన్‌సెక్యూర్డ్‌గా ఉన్నారు . ఈ మధ్యన అక్కడ టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఏర్పాటు చేయడం జరిగింది . లక్షలు విలువచేసే పరికరాలు అందులో వున్నాయి . స్టేట్‌బ్యాంకు కూడా అక్కడ ఉంది . అంతేకాకుండా ఎఫెక్టెడ్ ఏరియా కాబట్టి పోలీస్‌స్టేషన్‌ను తిరిగి మాధవపురం టౌన్‌షిప్‌కు తరలించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎన్ నర్సింహా రావు : గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది . తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది .

డా . పి . సుభద్ర (ఆసిఫాబాద్) : అధ్యక్షా, ఇది హోంమంత్రిగారికి సంబంధించిన అంశం . నా కానిస్టిట్యుయెన్సీలోని తాండూరు మండలంలో మాధవరావుపురం టౌన్‌షిప్ దగ్గరవున్న పోలీసుస్టేషన్‌ను అక్కడనుండి తరలించడం జరిగింది . అక్కడ సింగరేణి కార్మికులతో పాటు చుట్టుప్రక్కల 10 గ్రామాలు వున్నాయి . అది 10 వేల పైన జనాభా కలిగిన టౌన్‌షిప్ . అటువంటి చోట నుండి పోలీస్‌స్టేషన్‌ను మార్చడం వలన అక్కడి ప్రజలు చాలా ఇన్‌సెక్యూర్డ్‌గా ఉన్నారు . ఈ మధ్యన అక్కడ టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఏర్పాటు చేయడం జరిగింది . లక్షలు విలువచేసే పరికరాలు అందులో వున్నాయి . స్టేట్‌బ్యాంకు కూడా అక్కడ ఉంది . అంతేకాకుండా ఎఫెక్టెడ్ ఏరియా కాబట్టి పోలీస్‌స్టేషన్‌ను తిరిగి మాధవపురం టౌన్‌షిప్‌కు తరలించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

డా . పి . సుభద్ర (ఆసిఫాబాద్) : అధ్యక్షా, ఇది హోంమంత్రిగారికి సంబంధించిన అంశం . నా కానిస్టిట్యుయెన్సీలోని తాండూరు మండలంలో మాధవరావుపురం టౌన్‌షిప్ దగ్గరవున్న పోలీసుస్టేషన్‌ను అక్కడనుండి తరలించడం జరిగింది . అక్కడ సింగరేణి కార్మికులతో పాటు చుట్టుప్రక్కల 10 గ్రామాలు వున్నాయి . అది 10 వేల

పైన జనాభా కలిగిన టౌన్‌షిప్ . అటువంటి చోట నుండి పోలీస్‌స్టేషన్‌ను మార్చడం వలన అక్కడి ప్రజలు చాలా ఇన్‌సెక్యూర్డ్‌గా ఉన్నారు . ఈ మధ్యన అక్కడ టెలిఫోన్ ఎక్స్చేంజి ఏర్పాటు చేయడం జరిగింది . లక్షలు విలువచేసే పరికరాలు అందులో వున్నాయి . స్టేట్‌బ్యాంకు కూడా అక్కడ ఉంది . అంతేకాకుండా ఎఫెక్టెడ్ ఏరియా కాబట్టి పోలీస్‌స్టేషన్‌ను తిరిగి మాధవపురం టౌన్‌షిప్‌కు తరలించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

ఉ.10.00

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :– అధ్యక్షా, నేను దానిపైన సరి అయిన విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి :– అధ్యక్షా, నా నియోజక వర్గంలో , తిరుపతిలో రమణ, విద్యాసాగర్ అనే వాళ్లు బోగస్ సొసైటీలు, బోగస్ స్కీములు ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. దాని ద్వారా నా నియోజక వర్గానికి చెందిన కుళాయప్ప అనే ఒక టీచరు వద్ద నుంచి లక్షలాది రూపాయలను తీసుకోవడం జరిగింది. ఈ విషయమై తిరుపతిలో ఎఫ్.ఐ.ఆర్ 246/2000 లో ఒక కేసు రిజిష్టర్ చేయబడింది. కానీ యింతవరకూ డబ్బు పోగొట్టుకున్న అతనికి , పోలీసులు రమణ, విద్యాసాగరుల నుంచి డబ్బును రికవర్ చేసి యిప్పించలేదు. ఆ అమౌంటును దయచేసి వారి నుంచి రికవర్ చేసి యిప్పించవలసిందిగా తమ ద్వారా హోమ్ మంత్రిగారిని కోరుతున్నాను.

(గౌ. సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు )

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి :– స్పీకర్ గారూ, నిన్న ఇంగ్లండ్‌లోని Brimingham‌లో All England Badminton Championship‌లో ' పుల్లెల గోపీచంద్ ' ఛాంపియన్ షిప్ గెలవడం జరిగింది. ఆయన మన రాష్ట్రానికి సంబంధించిన వాడు .

మేడమ్ స్పీకర్ :– రాజశేఖర్‌రెడ్డి గారూ, ముఖ్య మంత్రి గారు దానిని గూర్చి పంపించారు. He wants to move a Resolution in this regard.

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :– అమ్మా, ఆయనను యివ్వమనండి . మేము స్పెషల్ మెన్షన్ చేస్తున్నాము. Let him come and give. The House should congratulate Mr.Gopichand. ఇంతకు ముందు ఇక్కడ కరణం మల్లేశ్వరి గారికి యిచ్చిన విధంగా అన్ని రకాల బెనిఫిట్స్ వీరికి కూడా యివ్వాలి. ఫెలిసిటేషన్ సభ ఏర్పాటు చేయాలి. అలా చేస్తే బాగుంటుంది. It is a great recognition for the State of Andhra Pradesh.

మేడమ్ స్పీకర్ :– ముఖ్య మంత్రి గారు ఆల్‌రెడీ దీనిని గూర్చి పంపించారు.

SRI Y.RAMAKRISHNUDU: From the Government side, we have already informed the Hon'ble Speaker. The Government is likely to give a statement and make some announcement so far as the sportsman is concerned.

MADAM SPEAKER: Now, tea break for fifteen minutes.

(Then the House was adjourned at 10.02 a.m. for a tea break.)

----

(సభ తిరిగి 10.40 నిముషములకు సమావేశమైనది)

( గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## ప్రభుత్వ తీర్మానం

## ఆల్ ఇంగ్లాండ్ బాడ్‌మెంట్ టైటిల్‌ను సాధించిన శ్రీ పుల్లెల గోపీచంద్‌ను అభినందిస్తూ

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇటీవల ఒలిపింక్స్‌లో శ్రీమతి కరణం మల్లేశ్వరీ ఎగరవేసినటువంటి విజయకేతనం, ఆనందం లో మనందరం భాగం పంచుకున్నాము. ఆ విధంగా దేశానికి, రాష్ట్రానికి కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టారు. ఈ రాష్ట్రానికి మంచి పేరు తెచ్చిపెట్టి వారు ముందుకు పోతే మరొక తెలుగు తేజం, తెలుగు బిడ్డ పుల్లెల గోపీచంద్ ఈ రోజు మన రాష్ట్రానికి మళ్లీ మంచి పేరు తెచ్చిపెట్టారు. ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఈ సారి గెల్చి తీరుతానని , గెల్చితిరిగి వస్తానని కాన్ఫిడెన్సుతో పట్టుదలతో గోపీచంద్ ఇక్కడ నుంచి వెళ్లాడు. ఆ స్ఫూర్తితోనే ఆయన ఆడడం అనుకున్నదానిని సాధించగలగడం మనకు ఎంతో ఆనందంగా ఉన్నదని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. గోపీచంద్ ప్రకాశం జిల్లాలో పుట్టాడు, కొన్ని రోజులు ఆర్.టి.సిలో ఉద్యో గం చేయడం, దాని తరువాత ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో ఉద్యోగం చేస్తూ ఈ రోజు అంతర్జాతీయ టైటిల్‌తోబాటు 5 జాతీయ ఛాంపియన్‌షిప్ టైటిల్స్‌ను సాధించడం మనందరికి గర్వకారణం .ఆ విధంగా ఇతన్ని చూస్తే చాలా బాగా ఆడుతూ భారతదేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చినటువంటి గోపీచంద్‌ను ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అతను ఒక పట్టుదలతో , నిరంతర కృషితో ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లారు. ఆ విధంగా పోవడమే కాకుండా అతని కోచ్‌లు చాలా బాగా కోచ్ చేశారు, వారిని కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కూడా చాలా ఎంకరేజ్‌మెంటు ఇచ్చారు. వారిని కూడా మనందరి తరుపున మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. రాష్ట్రంలో ఉండే యువతకు అంతా కూడా గోపీచంద్ ఒక స్ఫూర్తి. శ్రీమతి మల్లేశ్వరీ ఒకస్ఫూర్తి. వీళ్లు ఇద్దరు కూడా మన రాష్ట్రానికి మంచి పేరు తేవడమే కాకుండా దేశానికి మంచి పేరు తెచ్చారు. రాబోయే రోజుల్లో స్పోర్ట్సు పర్సన్సు అందరికి కూడా ఒక స్ఫూర్తిదాయకంగా వారు ముందుకు పోయారు. చాలా ఉత్సాహాన్ని ఇచ్చారు వారి ఇద్దరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. 2000 సంవత్సరంలో క్రీడా విధానంలో ప్రభుత్వం ఒక పాలసీ తీసుకొచ్చింది . ఆ పాలసీలో చాలా స్పష్టంగా రాష్ట్రంలో స్పోర్ట్సును ఏవిధంగా ముందుకు తీసుకుపోవాలనీ కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

ఆ పాలసీలో ఒలిపింక్‌లో గోల్డుమెడల్ వస్తే 25 లక్షల రూపాయాలు నగదు, సిల్వర్ మెడల్ వస్తే 16 లక్షల రూపాయలు, బ్రౌంజ్ మెడల్ వస్తే 10 లక్షల రూపాయలు ఇస్తాము. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో గోల్డు మెడల్ వస్తే 16 లక్షల రూపాయలు, సిల్వర్ మెడల్ వస్తే 7.5 లక్షల రూపాయలు, బ్రౌంజ్ మెడల్ వస్తే 5 లక్షల రూపాయాలు ఇస్తాము. ఏషియాడ్ గేమ్స్‌లో గోల్డు మెడల్ వస్తే 10 లక్షల రూపాయలు, సిల్వర్ మెడల్ వస్తే 7.5 లక్షల రూపాయలు, బ్రౌంజ్ మెడల్ వస్తే 5 లక్షల రూపాయలు ఇస్తాము. నేషనల్ గేమ్స్‌లో గోల్డు మెడల్ వస్తే 3 లక్షల రూపాయలు, సిల్వర్ మెడల్ వస్తే 2 లక్షల రూపాయలు, బ్రౌంజ్ మెడల్ వస్తే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుంచి స్పోర్ట్సు పర్సన్సు ఒలిపింక్స్, వరల్డు చాంపియన్‌షిప్‌కు వెళితే ప్రభుత్వంలో రూల్సు ఎగ్జెమ్ట్ చేసి ఫస్టు గ్రేడ్ గజిటెడ్ ఆఫీసరుగా ఉద్యోగం ఇస్తున్నాము. ఏషియాడ్‌లో గోల్డు మెడల్ వస్తే

అలాంటి వ్యక్తులందరికి ఫస్టు ప్రమోషన్ లెవెల్లో బిలో గజిటెడ్ ఆఫీసర్సు క్రింద రూల్సు అన్నీ ఎగ్జెంప్టు చేసి ఉద్యోగాలు ఇస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ నుంచి వన్ ఏషియాడ్ మెడల్ వస్తే పోలీస్ డిపార్టుమెంటులో రూల్సు అన్నీ ఎగ్జెంప్టు చేసి వారికి ఎస్.ఐ. ఉద్యోగాలు

ఇస్తున్నాము. ఎవరైనా టీమ్ ఏషియాడ్, కామన్‌వెల్తు, ఎస్.ఐ.ఎఫ్ గేమ్స్‌లో ని వారికి హైస్కూల్‌లో క్లాస్ 3 పిఇటి పోస్టు కూడా ఇవ్వాలని అనుకున్నాము. ఇది కాకుండా ఆంధ్రప్రదేశ్ సీనియర్ నేషనల్ లెవెల్లో ఒక మెడల్ వస్తే వారిని ఎంకరేజ్ చేయడం కోసం భవిష్యత్తులో బిల్డ్‌అప్ చేయడం కోసం ఇండస్ట్రీస్ సెక్రటరీ ద్వారా ప్రయివేటు ఇండస్ట్రీస్‌లో అది టేకప్ చేశాము. ఇవే కాకుండా రెండు శాతం ఉద్యోగాలు వీరికోసం రిజర్వు చేశామని మీకు తెలియచేస్తున్నాను. నగదు, ఫైనాన్స్ ఇన్‌సెంటీవ్స్ కాకుండా వారు జీవితంలో సెటిల్ కావడానికి ఉద్యోగాలు కూడా రిజర్వు చేశాము. కొత్త పాలసీ క్రింద 6 నుంచి 16 సంవత్సరాలు వయస్సు వారికి 3 రీజినల్ స్పోర్ట్స్ రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టి అందులో వీరందరినీ అడ్మిట్ చేస్తున్నాము. రాబోయే అకడమిక్ సంవత్సరం నుంచి మూడు ప్రాంతాలలో మూడు రెసిడెన్షియల్ స్కూల్సు ఏర్పాటు చేయడం అక్కడ ఎడ్యుకేషన్‌తో సమానంగా స్పోర్ట్స్‌కి తర్ఫీదు ఇవ్వడం, ఎడ్యుకేషన్ మీద కూడా కాన్‌సెంట్రేట్ చేస్తామని మీకు తెలియచేసుకుంటున్నాను. అకాడమీస్‌ని కొన్ని ఎస్టాబ్లిష్‌మెంటు చేశాము. ఆ అకాడమీస్‌కు అందరిని పంపిస్తున్నాము. ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా శ్రీకాకుళంలో అథలటిక్ అకాడమీ, విశాఖపట్టణంలో వాలిబాల్ అకాడమీ, స్విమ్మింగ్ అకాడమీ.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, గోపీచంద్‌కు లిమిట్ చేయండి. వారిని బడ్జెట్ డిమాండ్సు మీద మాట్లాడుకోమనండి మాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, రాష్ట్రంలో ఏ విధంగా స్ఫూర్తిదాయకంగా ముందుకుపోవాలని చెబుతున్నాను ఇంకొటి కాదు. ఇటీవల భారత దేశానికి మన వాళ్లు ప్రతిష్టతెచ్చారు. ఆల్ ఇండియా లెవెల్లో మీరు చూస్తే 21 సంవత్సరాల తరువాత వచ్చింది. అలాంటివి వచ్చినప్పుడు రాష్ట్రంలో కూడా స్ఫూర్తిదాయకంగా అందరిని ఎంకరేజ్ చేయడం కోసం మాట్లాడుకోవడంలో తప్పులేదు అని నా అభిప్రాయం . నేను చాలా తక్కువ సమయం తీసుకొని ఇవి అన్నీ చెబుతున్నాను.
తూర్పు గోదవరి జిల్లాలో కోక్కో అకాడమీ, కబాడీ అకాడమీ, కృష్ణా జిల్లాలో బ్యాడ్మింటెన్ అకాడమీ, మెదక్‌లో బాక్సింగ్ అకాడమీ, అథ్లెటిక్ అకాడమీ, నిజామాబాద్‌లో ఆర్చరీ అకాడమీ, కరీంమ్‌నగర్‌లో సైక్లింగ్ అకాడమీ, వరంగల్‌లో జిమ్నాస్టిక్స్ అకాడమీ, హైద్రాబాద్‌లో హాకీ అకాడమీ, కడపలో హ్యాండ్‌బాల్ అకాడమీ పెడుతున్నాము. మొత్తం 13 అకాడమీలు పెడుతున్నాము. మనకు 2002 సంవత్సరంలో నేషనల్ గేమ్స్ వస్తున్నాయి హడ్కో ద్వారా 150 కోట్ల రూపాయలు లోన్ తీసుకున్నాము. 125 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కొత్త స్టేడియంస్ కాని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌చేస్తున్నాము. 25 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఇప్పుడు ఉన్నటువంటి వాటిని స్ట్రెంథన్ చేస్తున్నాము. పనులు అన్నీ ముమ్మరంగా జరుగుతున్నాయి. శ్రీమతి కరణం మల్లేశ్వరీ స్టార్ట్ చేశారు, ఈ రోజు గోపీచంద్ బలపర్చారు. ఇంకా రాబోయే రోజుల్లో బ్రహ్మాండంగా ముందుకు పోయే అవకాశలు ఉన్నాయి. శ్రీమతి కరణం మల్లేశ్వరికి సిడ్నీలో ఒలంపిక్స్‌లో 2000 సంవత్సరంలో బ్రౌంజ్ మెడల్ వచ్చింది. నేషనల్ ఉమెన్స్ వాలీబాల్‌లో ఫిబ్రవరి, 2001లో గోల్డ్‌మెడల్ వచ్చింది. జాతీయ మహిళా డబుల్స్ విజేతలు మిస్ శ్రుతి, మిస్ జ్వాల ఫిబ్రవరి, 2001లో మెడల్సు వచ్చాయి. మనం చాలా వరకు ముందుకు రావడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా 35 కోట్లరూపాయలు బడ్జెటు కేటాయించాము.

ఉ.10 .50

నా ఉద్దేశ్యం ఒక్కటే . ఈరోజు కనుక ప్రయత్నం చేస్తే, 10 – 15 సంవత్సరాలు ట్రయినింగు ఇస్తే వీరందరు అంతా ఒలంపిక్స్‌లో గెలిచే అవకాశం వుంటుంది . రాబోయే 15 సంవత్సరాలలో ఒలంపిక్సిలో ఆంధ్రప్రదేశ్ కు గర్వకారణంగా

ఇలాంటి వ్యక్తులు చాలా మంది రావాలని ఇప్పటినుంచే ప్రయత్నం చేస్తున్నామని తెలియచేసుకుంటున్నాను . శ్రీ గోపీచంద్‌కు రు . 5 లక్షలు ఒలంపిక్స్‌కులో పార్టిసిపేట్‌చేసిందుకు ఇచ్చారు . శ్రీ ముఖేష్‌కు – మూడుసార్లు పార్టిసిపేట్‌చేసినందుకు రు . 5 లక్షలు ఇచ్చాము . హైదరాబాదులో నేషనల్ ఎకాడమి కావాలని అడిగితే గవర్నమెంటు ఆఫ్ ఇండియా సుముఖంగా వుంది . రీజినల్ సెంటర్సు ఫర్ స్పోర్ట్సు ఎక్సులెంట్స్ కింద ఒక 50 ఎకరాలు ఇచ్చాము . దీనికి కూడా సెంట్రల్ గవర్నమెంటు సుముఖంగా వుంది . కొంత మంది మన రాష్ట్రం నుంచి వేరే రాష్ట్రానికి పోయి అక్కడ ఉద్యోగాలు చేసుకుని వుంటున్నారు . ఇక్కడ డిఫరెంటు డిసిప్లిన్సులో నేషనల్, ఇంటర్‌నేషనల్ మెడల్ విన్నర్స్ ఎవరు అయితే వున్నారో వారందరిని తిరిగి ఇక్కడికి రమ్మని అడుగుతున్నాము . పిలిపించడానికి అవసరం అయితే ఎంప్లాయిమెంటు ఇస్తున్నామని తెలియచేసుకుంటున్నాను . నేను ఎందుకు ఇది చెప్పాను అంటె, – ఇది నాంది మాత్రమే . చాలా సంతోషం – కరణం మల్లీశ్వరి, గోపీచంద్‌గాని, ఈరోజు ఆంధ్ర రాష్ట్రానికి ప్రతిష్ట తెచ్చారు – భారతదేశానికి పేరు ప్రతిష్టలు పెంచారు . ప్రపంచం మొత్తం లో మనకు కీర్తి ప్రతిష్టలు తెచ్చారు – వారికి మనస్పూర్తిగా అభినందిస్తున్నాను .

(అంతరాయం )

ఈరోజు కరణం మల్లీశ్వరి –– మామూలుగా పాలసి ప్రకారం అయితే ఒలంపిక్ లో ప్రపంచ మెడల్ వస్తే రు . 10 లక్షలు చేశాము . కాని రు . 25 లక్షలు ఇచ్చాము . మొదటిసారిగా 10 లక్షలు ఇచ్చాము . తరువాత 25 లక్షలు ఇచ్చాము . ఈరోజు గోపీచంద్ మన యొక్క పేరు ప్రతిష్టలు పెంచినందుకు రు . 25 లక్షలరూపాయలు క్యాష్ ఇస్తున్నాము . అదేమాదిరిగా, ప్రభుత్వం ఇంతకు ముందు చెప్పినట్లుగా ఎక్కడ అయినా వారు కోరుకుంటె అక్కడ మంచి హౌసు సైట్‌ను వాంకి అప్పచెప్పుతున్నామని మీకు తెలియచేసుకుంటున్నాను . బాడ్మింటన్ క్రీడలో ఇన్‌ఫ్రాస్ట్రక్చరు క్రియేట్ చేసి , శ్రీ గోపీ చంద్‌తో మాట్లాడి వారి సలహాలు తీసుకుని ఎకాడమికి వారిని ఆనరరి క్రింద, వారి అధ్వర్యంలో దీనిని ప్రమోట్ చేయాలని, అనుకుంటున్నాము . ఇక్కడ మంచి స్పోర్ట్సు అవకాశాలు లేకుంటె, కర్ణాటకుకు పోయే పరిస్థితి కి వచ్చారు. రాబోయే రోజుల్లో ఇక్కడ ప్రాక్టీసు చేయడానికి ఏవిధంగా చేయాలో వారితో మాట్లాడతాము . మెయిన్‌టెనెన్సు వారికి అప్పచెప్పి , ఏ విధంగా చేయాలో ఏక్షన్ ప్లాను తయారు చేస్తామని మీకు తెలియచేసుకుంటున్నాను . ఇంకా వారి సూచనలు తీసుకుని, ఆంధ్రరాష్ట్రంలో ఏ విధంగా ముందుకు పోవాలనో, స్పోర్ట్సు గురించి ఆలోచిస్తామని తెలియచేసుకుంటున్నాను . కాబట్టి, అధ్యక్షా, అసాధారణ ప్రతిభతో ఆల్ ఇంగ్లండు బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ శ్రీ పుల్లెల గోపీచంద్‌గారు స్వంతం చేసుకున్నారు . భారత బాడ్మింటన్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగింది – తెలుగుతేజం గోపీచంద్ అనుకున్నది సాధించారు . తద్వారా భారతదేశం కాకుండా, ప్రపంచంలో, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలుగు తేజాన్ని ఎగుర వేయగలిగారు . అసాధారణ ప్రతిభ చూపిన శ్రీ పుల్లెల గోపీచంద్‌కు ఈ సభ మనస్పూర్తిగా అభినంధిస్తూ ఈ క్రింది తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను. ఏకగ్రీవంగా ఈ తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా మిమ్మల్నందరిని కోరుతున్నా ను అధ్యక్షా .

> ''అసాధారణ ప్రతిభచూపి ఆల్ ఇంగ్లండ్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను కైవసం చేసుకొని అంతర్జాతీయ స్థాయిలో తెలుగు తేజాన్ని ఎగుర వేసిన శ్రీ పుల్లెల గోపీచంద్‌ను ఈ సభ మనస్పూర్తిగా అభినందిస్తున్నది''

మేడమ్ స్పీకర్ః తీర్మానం ప్రతిపాదించబడినది.

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి : శ్రీ గోపీచంద్‌గారు అసాధారణ ప్రతిభను చూపి, ప్రపంచంలోనే మేటి ఛాంపియన్‌గా గెలుపొందిన ఈ సందర్భంలో ఆయనను అభినందిస్తున్నాను .. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా మేటి క్రీడాకారుడు కావడానికి ఇక్కడ అవకాశం లేక – ట్రయినింగు ఫెసిలిటిస్ లేక కర్ణాటకకు పోయి ట్రయినింగు తీసుకున్న విషయానికి

సిగ్గుతో చాలా బాధపడుతున్నాను . ( కాంగ్రెసు సభ్యులందరూ షేమ్ షేమ్ అన్నారు .) అందుకు మనమందరం బాధ పడాలి . 1983 వ సంవత్సరం నుంచి ఇప్పటివరకూ 17 సంవత్సరాలలో 5 సంవత్సరాలు మినహా 12 సంవత్సరాలు అధికారంలో వున్నది తమరు . ఈరోజు సిగ్గుతో తలవంచుకోవలసిన అవసరం వుంది . ఈ రాష్ట్రంలో ఎటువంటి ఫెసిలిటీస్ లేక ఆయనగారు కర్ణాటకకు పోయి ట్రయినింగు పొందవలసిన అ వసరం వచ్చింది .ఇటువంటి పరిస్థితులు ఇంకొకరికి రాకూడదు . కేవలం – ఎక్కడో ఒక కరణం మల్లీశ్వరికి ఒక బ్రాంజి మెడల్ వచ్చింది . మొత్తం భారతదేశంలో – ప్రపంచంలో ఒకేఒక బ్రాంజి మెడల్ – మన ఆంధ్రప్రదేశ్‌కు రావడం మన గొప్పతనం అయినా మొత్తం భారతదేశంలో క్రీడల్లో తప్పనిసరిగా మనం వెనుకబడి చాలా ఇబ్బంధులకు గుర్రైన పరిస్థితుల్లో వున్నాం . అమెరికా, రష్యా, చైనాకు వచ్చిన గోల్డు మెడల్స్ తో పోల్చుతే మనకు అస్సలు గోల్డు మెడల్స్ లేవు . సిల్వర్ మెడల్స్ లేవు . కేవలం ఒక్క బ్రాంజి మెడల్ వచ్చింది మొత్తం దేశంలో . అధ్యక్షా, విజన్ 2020 లో – 20 సంవత్సరాలులో వచ్చే ఏర్పాట్లు చేస్తారట .ఇప్పుడు అయితే రాలేదని ఒప్పుకుంటున్నారు . ముఖ్యమంత్రిగారు కలల వ్యాపారి – మన ముఖ్యమంత్రిగారు కలలను అమ్మడం – స్వప్నాల్లో విషయాలు చాలా గొప్పగా చెపుతారు . తమరిని తమరే పొగడే వ్యవహారం కాకుండా వుండాలని, ఇప్పటికైనా గోపీచంద్‌గారు ప్రపంచంలో మొదటి ఛాంపియన్ షిప్‌ను గెలుపొందడంలో మన రాష్ట్రం అతనికి చేసింది ఏమి లేదని, రాష్ట్రం చాలా సిగ్గుతో వుంది . అది మళ్లీ పునరావృత్తం కాకుండా, వుండాలని కోరుతూ, సభ ఏకగ్రీవంగా అభినంధించే విషయంలో మేము పూర్తిగా ఏకగ్రీవంగా అభినందిస్తున్నామని తెలియచేసుకుంటున్నాను .

(అంతరాయం )

శ్రీ ఎన్ . చంద్రబాబునాయుడు : నేను సభకు విజ్ఞప్తిచేస్తున్నాను . ఎందుకంటె, ఈరోజు గోపీ చంద్‌గారు బాగా ఆడి పేరుప్రతిష్టలు తెస్తే దానిని కూడా కాంట్రొవర్సి చేయడం కరెక్టు కాదు . పాజిటివ్‌గా అందరూ అభినంధించాలి . రాష్ట్రంలో వుండె సోర్ట్సు పీపుల్ – యూత్ వారికి ఒక స్పూర్తిని ఇవ్వవలసిందిగా నేను కోరుకుంటున్నాను .

శ్రీ టి. సీతారామ్ : అధ్యక్షా, ఇది ఒక అభినంధించవలసిన మంచి సమయం . జాతి గర్వించదగిన విషయం ఇది . ఇక్కడ గతంలో ఏమి జరిగిందీ, ప్రస్తుతం ఏమి జరుగుతుంది అని చర్చించడానికి ఇది సమయం కాదు . అలాగే, వారు చెప్పినట్లు స్పోర్ట్సు దాని మీద డిమాండ్సు ఉన్నాయి . గతంలో బడ్జెట్ ఎంత? ఇప్పుడు ఎంత ? ఈ ఒకటిన్నర ఏడాదిలో జతీయ అంతార్జాతీయ స్థాయిలో ఎన్ని మెడల్స్ తీసుకున్నాము – టాప్ సీడ్స్‌లో ఎంత మందిని ప్రొడ్యూస్ చేశాము – ఇన్‌సెంటివ్స్ ఎంత ఇచ్చాము – పాలసి ఏమిటి అనేదానికి బిన్నంగా వుంది . దయచేసి, ఇది వన్ ఆఫ్‌ది ఏరియా, మనమందరం కూడా కలిసి ప్రోత్సహించి, దీనిని స్టీప్ డైరెక్షన్‌లో, స్పోర్ట్సు డైరెక్షన్స్‌లో ప్రమోట్ జరగాలి . కొంత కాలం నుంచి క్రీడల్లో వెనుకబడిని మాట వాస్తవం . దేశం వెనుకబడి పోయింది . అందుకు ఒక ప్రత్యేకమైన ఏరియాను ఇన్‌క్లూడ్ చేసుకోవాలి . ప్రమోట్ చేయాలి . అందరు కలిసి ప్రొజెక్టు చేయాలి . మేమందరం వెనుకబడి వున్నాం . ముందుకు పోవాలని ఒక మాట చెప్పగలిగితే క్రీడాకారులకు ఇంతకన్నా గొప్పవిషయం వుండదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, ఈరోజు గోపీ చంద్ గారు ఆల్ ఇంగ్లండు బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ గెల్చుకోవడం మన అందరికి ప్రముఖంగా తెలుగు మాట్లాడే ఆంధ్ర ప్రాంతవాసులందరికి కూడా గర్వకారణం . అందుకు వారికి నేను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను . ఆంధ్ర ప్రాంత ప్రజలయొక్క గౌరవాన్ని నిలబెట్టినందుకు వారిని అభినంధిస్తున్నాను .

ఉ.11–00

అయితే అధ్యక్షా, నేను కొంచెం స్వార్థపరుణ్ణి. ఎందుకంటే వారు తెలుగువారు కాబట్టి ఎక్కడ ట్రెయినింగ్ అయినప్పటికీ గెలిచి తెలుగుజాతికి వన్నె తెచ్చారు కాబట్టి అందుకు నేను గర్విస్తున్నాను. అయితే దానిని అటువైపు వారు, ఇటువైపు వారు వ్యక్తిగతంగా తీసుకొని కాంట్రవర్సీ చేయకుండా మనందరం కూడా వారికి యునానిమస్‌గా హౌస్ ద్వారా అభినందనలు తెలియజేయాలని తద్వారా స్కూళ్లలో చదువుకుంటూ ఆటల్లో కూడా పాల్గొంటున్న విద్యార్థులకు క్రీడల పట్ల ఉత్సాహాన్ని, ప్రోత్సాహాన్ని కలిగించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే తల్లిదండ్రులు వారి పిల్లలు చదువుకోకుండా ఆటల్లో పాల్గొంటున్నారని, ఆ ఆటలు తిండి పెడతాయా, ఉద్యోగాలు తెచ్చి పెడతాయా అని వారిని క్రీడల్లో ప్రోత్సహించని వాతావరణం ఉంది. ఆ రకంగా క్రీడల్లో రాణించే వారికి ఉద్యోగాలు కల్పించడానికి ప్రభుత్వం ముందుకొస్తున్నదనే వాతావరణం ప్రభుత్వం కల్పించవలసిన అవసరముంది. అదే రకంగా ఈనాడు చదువుకోవడమే కాస్ట్లీ అవుతున్నదంటే అంతకంటే ఖర్చుతో కూడుకున్నవి ఈ క్రీడలు అన్న విషయాన్ని గుర్తించి బీదవారు, అట్టడుగున ఉన్నవారు కూడా ఈ స్పోర్ట్స్‌లో పాల్గొనే విధంగా ఎంకరేజ్ చేసి అలాంటి వారిని పైకి తీసుకురావలసిన అవసరమెంతైనా ఉంది. కాబట్టి మనం కేవలం ఇక్కడ మాట్లాడ్డమే కాదు ఆ దిశలో మన మన ప్రాంతాల్లో ఉన్నటువంటి అర్హులైన పేద విద్యార్థులను ఎంకరేజ్ చేయాలి. ఇప్పుడు వేసిన సీడ్స్ రిజల్ట్స్ రావడానికి టైం పడుతుంది కాబట్టి మనం ఇప్పుడు మంచి విత్తనాలు వేసే విధంగా ఆలోచన చేయడానికి ఒక కరణం మల్లీశ్వరిని గాని, ఒక గోపీచంద్‌ను గాని ఆదర్శంగా తీసుకునే విధంగా మిగతా యువతీ, యువకులను స్కూళ్ల స్థాయిలోనే ఎంకరేజ్ చేయడానికి వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మా పార్టీ తరఫున గోపీచంద్ గారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసుకుంటూ ఈ రిజల్యూషన్‌ను బలపరుస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I take this opportunity in congratulating Mr.Gopichand for winning "All England Badminton Championship". After Prakash Padukone, he is the second Indian to win the title after twenty-one long years. He has not only defeated the world number one from Denmark but also defeated the Olympic Champion. He has made the whole country proud. I also wish to congratulate his coach Mr.S.M.Arif.

The Hon'ble Chief Minister has just now announced the steps which the State Government is going to take to promote the sports in the State. Through you, I would like to remind him that through out the world and also in South Asia, the Hyderabad is known for its Football game. Now, what is the fate of Football game in our city? Our State has produced highest number of champions as far as our country is concerned. I request the Chief Minister to kindly look into it.

Secondly, National Games are going to be held in Hyderabad in about two years time. In this regard, a meeting is also being held. I want to know from the Hon'ble Chief Minister, as to what steps is he going to take to ensure proper infrastructure. The Government is going to construct three stadia in the new city. What is the share of Old City? The Government is going to construct an Indoor Stadium at Madapur. Why don't they promote sports in the Old City? We have to give the people living in the Old City a direction and the purpose of living but that is not being done.

What is the status of Cricket in our State now? Irregularities are going on in the Hyderabad Cricket Association. It is a controversy. I request the Hon'ble Chief Minister to order for an enquiry. The Hyderabad Cricket Association does not have stadium. The Hon'ble Minister for Sports is present here. He has announced that the Fatemaidan Lalbahadur Stadium will be given to the Hyderabad Cricket Association and in turn the authorities will take over the Zymkhana Grounds. What has happened to that proposal? I request the Hon'ble Chief Minister to look into it.

Ms.Karanam Malleshwari has won the medal because of her own hard work. Where is she living? She is living in Haryana. Mr.Gopichand received training from Prakash Padukone Training Institute, Karnataka. Both of them belong to Andhra Pradesh and they have enhanced the prestige of

our country. The Government cannot take credit for this. In the beginning, let them create infrastructure then they can take credit. These people have won because of their own efforts.

(Interruptions from treasury benches)

Don't get excited. My request to the Government is that kindly create infrastructure as the Hockey Stadium has their own infrastructure viz., Astro Turf. Infrastructure needs to be created for the forthcoming National Games. I also request the Government to allot atleast one Stadium in the Old city and we will show that we can also produce world-class players from our Old city. Further, I also request the Hon'ble Chief Minister to order for an enquiry to elicit about the irregularities taking place in the Hyderabad Cricket Association. Kindly, look into all these issues.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, ఆల్ ఇంగ్లాండ్ బాడ్మింటన్ క్రీడలో మన ఆంధ్రుడైన శ్రీ గోపీచంద్ ఛాంపియన్‌షిప్ సాధించడం నిజంగా మనకు గర్వకారణం. ఈ క్రీడ ద్వారా వారు మన రాష్ట్రానికి పేరుప్రతిష్టలు తీసుకురావడం జరిగినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. మన రాష్ట్రంలో క్రీడలకు సంబంధించినంతవరకు పాఠశాలల స్థాయిలో చాలా చోట్ల పి.ఇ.టి. పోస్టులు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని చిన్నప్పటి నుండే కలిగించే అవకాశముంది. ఆంధ్ర రాష్ట్రం కానివ్వండి, భారత దేశం కాని వ్వండి ముఖ్యంగా గ్రామీణ వ్యవస్థతో కూడుకున్నటువంటిది కాబట్టి ఆ స్థాయిల్లోని పాఠశాలల్లో పి.ఇ.టి. పోస్టులను తప్పనిసరిగా భర్తీ చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని, ఉత్సాహాన్ని కల్పించి వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే వీలుంటుంది. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లు విద్యార్థులలో చిన్నప్పట్నుంచే క్రీడా స్ఫూర్తిని కలిగించడానికి మొదటి మెట్టుగా గ్రామీణ వ్యవస్థలోనే పునాది పడవలసిన అవసరముంది. ఆ దిశలో మనం ఎంతైనా చర్యలు తీసుకోవలసిన అవసరముంది.

మా నల్గొండ జిల్లాలో స్టేడియం నిర్మాణం చేయడం జరిగింది. ఆ స్టేడియం గౌ.ముఖ్యమంత్రి గారు ప్రారంభించిన సందర్భంలో వారి ఆదేశాల మేరకు అదనపు నిర్మాణం పనులు కూడా చేపట్టడం జరిగింది. కాని వాటికి సంబంధించిన బిల్లులు ఇంకా చెల్లించవలసివుంది. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలనుఅభి వృద్ధి చేయడానికి, క్రీడాకారులను ప్రోత్సహించడానికి కట్టుబడి వుందని చెబుతున్నందుకు చాలా సంతోషం . అయితే మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలంటే గ్రామీణ స్థాయిల్లో క్రీడలను ప్రోత్సహించవలసిన అవసరముంది. అందుకు గాను మండల స్థాయిల్లో స్టేడియం నిర్మాణాల కోసం ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలి. మా నకిరేకల్ లో స్టేడియం నిర్మాణం కోసం ల్యాండ్‌ను కూడా సమకూర్చడం జరిగినప్పటికీ ప్రభుత్వం వైపు నుండి సరియైన స్పందన లేకపోవడం వల్ల అది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుంది. కాబట్టి గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి, అదేవిధంగా మండల స్థాయిల్లో స్టేడియంల నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఖాళీగా ఉన్న పి.ఇ.టి. పోస్టులను భర్తీ చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీ గోపీచంద్‌ను అభినందిస్తున్నాను.

ఉ 11.10

శ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల) : మేడమ్ స్పీకర్, ఈనాడు గోపీచంద్ గురించి మాట్లాడడం నాకు చాలా ఆనందంగానూ, గర్వంగానూ వుంది. ఈసందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ''గోపీచంద్ అభినందన తీర్మానం'' ను నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. గత ఇరవై సంవత్సరాలు శాసనసభ్యునిగా వున్నప్పటి నుంచి కూడా నేను షటిల్ ఆడుతూ వున్నాను. ఆ సందర్భంలో నేను అనేక పర్యాయాలు గోపీచంద్‌ను స్టేడియంలో కలిసి అభినందించిన సంగతి నాకు జ్ఞాపకం వుంది. ఇంతకు ముందు గౌరవసభ్యులు మాట్లాడుతూ, గోపీచంద్ ఇక్కడ ప్రాక్టీస్ చేయలేదు, కర్ణాటకలో చేశారని అన్నారు. చాలా వరకు వీళ్లంతా గోపీ చంద్‌ను బహుశా చూసివుండరు. గత ఇరవై సంవత్సరాలనుంచి లాల్‌బహుదూర్ స్టేడియంలో గోపీచంద్ ఆట తీరును నేను చూస్తున్నాను, నేను కూడా ఆస్టేడియంలోనే షటిల్ ఆడుతున్న విషయం అందరికీ

విదితమే . ఇరవై సంవత్సరాల తర్వాత చరిత్ర పునరావృతం అయింది. ఇరభై సంవత్సరాల క్రితం ప్రకాశ్ పడకొనే భారతదేశం గర్వపడేలా ఈ ఛాంపియన్‌షిప్‌ను సాధించిపెట్టారు. మళ్లీ ఈనాడు భారతదేశమే కాకుండా ఆంధ్రరాష్ట్రం గర్వపడే విధంగా గోపీచంద్ ఈ ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్‌మింటన్ ఛాంపియన్‌షిప్‌ను సాధించారు. 27 సంవత్సరాల అతి పిన్న వయసులోనే భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా బ్యాడ్‌మింటన్‌లో మేటి క్రీడాకారుడుగా పేరుపొందడం సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈనాడు అభివృద్ధి చెందుతున్న దేశాలలో చైనా గొప్ప దేశమని అంటున్నాం . అయితే అటువంటి దేశానికి చెందిన చెన్ హాంగ్ అనే క్రీడాకారున్ని ఫైనల్స్‌లో ఓడించిన గోపీచంద్ ఆంధ్రదేశానికి చెందిన వాడేనని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను. 1994లో గోపీచంద్‌కు మోకాలి గాయానికి సంబంధించి ఆపరేషన్ అయినపుడు దాదాపు ఆయన ఆరు నెలల పాటు షటిల్ ఆడలేదు, ఇక ఆయన షటిల్ ఆడరేమోనని అనుకున్నాం . కాని పట్టుదల, క్రమశిక్షణ, కాన్ఫిడెన్స్‌తో ఈరోజు ఆయన ఇంత స్థాయికి ఎదిగి ఆంధ్ర రాష్ట్రానికే గాకుండా భారతదేశంలోని క్రీడాకారులందరికీ కూడా ఆదర్శప్రాయమయ్యారని తెలియజేస్తున్నాను. ఆయనకు అనేకమైన సన్మానాలు జరుగుబోతున్నాయి. ముఖ్యంగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు గోపీచంద్‌కు అనేక రాయితీలు ఇస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని ఇంతకుముందు చెప్పారు, అందుకు ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అయితే కేవలం గోపీచంద్‌కు మాత్రమే గాకుండా, కోచ్ అరిఫ్ గారికి కూడా ఏదైనా సహాయం చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఎందుకంటే కోచ్ సరైన శిక్షణ ఇవ్వనిదే ఆటగాడు రాణించలేడు కాబట్టి అరిఫ్ గారికి కూడా ప్రోత్సాహకంగా ఏదైనా సహాయం చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఇకపోతే లాల్‌బహదూర్ స్టేడియం గురించి కొన్ని విషయాలు చెప్పవలసివుంది. స్టేడియంకు సెలవులు ఇస్తున్నారు, స్టేడియంకు సెలవులు ఎందుకండీ? ఆదివారాలు సెలవు ఇస్తున్నారు, ఒక్కొక్కసారి వరుసగా వారం రోజులు సెలవులు ఇస్తున్నారు . స్కూల్స్‌కు మాదిరిగా ఈ స్టేడియంలకు సెలవులు వుండడం మంచిది కాదు. కావున సెలవులు లేకుండా, లేకపోతే సెలవు దినాలు ఎక్కువగా లేకుండా , చిన్న పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆంధ్రదేశం గర్వపడే విధంగా వెయిట్ లిఫ్టింగులో కరణం మల్లీశ్వరి, బ్యాడ్మింటన్‌లో గోపీచంద్‌లు మనకు ఎనలేని కీర్తి తెచ్చిపెట్టినందుకు నేను వారిద్దరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు, ముఖ్యమంత్రిగారు ఆటలు ఆడలేకపోయినా రాజకీయ ఆటల్లో మాత్రం వారిద్దరూ దిట్ట . ముఖ్యమంత్రిగారు సభలోనే కూర్చుని వున్నారు, వారు రాజకీయ ఆటల్లోనే దిట్టే గాకుండా, ఈ విధంగా క్రీడలను ప్రోత్సహిస్తున్నందుకు వారిని నేను ప్రత్యేకంగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. నాగేందర్: మేడమ్ స్పీకర్, పుల్లెల గోపీచంద్‌గారు ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌ను సాధించి మన రాష్ట్రానికే గాకుండా ఈ భారదేశానికే వన్నె తెచ్చారు. గోపీచంద్ గారి జన్మదిన వేడుకలను మేమంతా కలిసి గత నెల ఫిబ్రవరిలో నిజాం క్లబ్‌లో సెలబ్రేట్ చేసుకోవడం జరిగింది. గోపీచంద్‌తో నాకు మంచి పరిచయం వుంది, నాకు బెస్ట్ ఫ్రెండ్ కూడా, ఈ సిటీలోనే వుంటాడు కాబట్టి ఆరోజు ఆయన నాతో ఒక మాట అన్నారు. హైదరాబాదులో వుండే ఇండోర్ స్టేడియం అన్‌ఈవెన్‌గా వుంది, అందుకని నేను ఇక్కడ ప్రాక్టీసు చేయడం లేదు, ప్రకాస్ పడకోనే అకాడమీలో ప్రాక్టీసు చేస్తున్నాను అని చెప్పారు. ప్రకాస్ పడకొనే ఈ ఛాంపియన్‌షిప్‌ను సాధించిన ఇరభై సంవత్సరాల తర్వాత, గోపీచంద్‌ను ఉద్దేశించి ఆయన ఒకమాట చెప్పారు, he (Gopichand) will become world numer one అని అన్నారు.

అదేవిధంగా మన హైదరాబాదులో బాడ్మింటన్ మంచిగా ఆడే శృతి, జ్వాల అనే ఇద్దరు అమ్మాయిలున్నారు. బహుశా ముఖ్యమంత్రిగారికి ఈవిషయం తెలిసే వుంటుంది. ఆ అమ్మాయిలు ఇద్దరూ కూడా ఈ ఆటలో మంచి టాలెంట్ వున్న వారు. ఈ అమ్మాయిలు రెండు నెలల క్రితం బ్మాడ్మింటన్ కాంపిటిషన్‌లో పార్టిసిపేట్ చేయడానికి జపాన్‌కు టూర్ వెళ్లేటపుడు, స్పోర్ట్స్ కౌన్సిల్‌లో డబ్బులు లేవని కోచ్ అరిఫ్ చాలా బాధతో చెప్పడం జరిగింది. అధ్యక్షా, నేను చెబుతున్నది నిజం . ఈ విషయం గురించి నేను మా నాయకునికి చెప్పాను. ప్రపంచ స్థాయిలో జరుగబోయే పోటీల్లో పాల్గొనడానికి మన రాష్ట్రం నుంచి వెళుతున్న ఆ అమ్మాయిలకి మా నాయకుడు రాజశేఖర్‌రెడ్డిగారు రూ.30వేలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ప్రోత్సహించి ఆదుకోకపోయినా, బాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహించిందెవరైనా వున్నారంటే, అది మా నాయకుడు డా వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారే నని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నమెంటుకు సంబంధించి నిన్న లైవ్ టెలికాస్ట్ చేశారు. ఆ లైవ్ కాస్ట్‌ను నేను కూడా చూశాను. ఫైనల్స్‌కు సంబంధించి ఫస్ట్ మ్యాచ్‌లో చైనాకు చెందిన ఆటగాడు చెన్ హాంగ్ మొదట లీడింగులో వున్నాడు, అయితే గోపీ చంద్ ఏకాగ్రతను సడలనివ్వకుండా 15-12 స్కోరుతో మొదటి మ్యాచ్‌లో గెలుపొందాడు, అదేవిధంగా 15-6 స్కోరుతో రెండో మ్యాచ్‌లో కూడా గెలుపొంది, బెస్ట్ ఆఫ్ త్రీ లో రెండు మ్యాచ్‌లు గెలిచి టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇంతకుముందు మాట్లాడుతూ చాలా విషయాలు చెప్పారు. మన దగ్గర వున్న ఇండోర్‌స్టేడియంకు సంబంధించిన విషయానిన ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. అది చాలా అన్‌ఈవెన్‌గా వుంది, అదే స్టేడియంలో మనం కూడా త్వరలో ఆటలు ఆడబోతున్నాం . గౌరవ ముఖ్యమంత్రిగార్కి నా పర్సనల్ రెక్వెస్ట్ ఏమంటే, ఎవరైతే మన రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు గెలుపొందారో, సహజంగానే ఆ క్రెడిట్‌ను మన రాష్ట్రానికి సంబంధించి తీసుకోవలసిన అవసరం వుంది, అయితే అదే సందర్భంలో వారిని ప్రమేట్ చేయడానికి మనం ఏమి చేస్తున్నాం? ఇంతవరకు మనం ఎంతమంది ప్రమోట్ చేయగలిగాం? అనే విషయాన్ని ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. గతంలో ఎంఎల్‌ఏ లకు స్పోర్ట్స్ కిట్స్‌ను యూత్ సర్వీసెస్ నుంచి ఇచ్చేవారు, ఇప్పుడు అవి కూడా ఇవ్వడం లేదు.

మేడమ్ స్పీకర్: స్పోర్ట్స్ కమిటీలో మీరు కూడా మెంబరే.

SRI D. NAGENDER: I am not talking about our Committee. I am talking about MLAs kits. తమ్మినేని సీతారాం గారు స్పోర్ట్స్ మినిస్టర్ అయిన తర్వాత ఒక్క కిట్ కూడా రాలేదు. ఎసిడిఎఫ్ క్రింద ఇచ్చే రూ. 50 లక్షలను ఏవిధంగా ఆపేశారో, అదేవిధంగా ఈ స్పోర్ట్స్ కిట్స్‌ను కూడా ఆపేశారు. మాకు ఆ స్పోర్ట్స్ కిట్స్ ఇస్తే we will promote number of sports-men and women. ఆవిధంగా క్రీడాకారులను తయారుచేయడంలో మేము కూడా భాగస్వాములం కావాలన్నదే మా తపన, ఆవేదన . Since I am also a sports-man నా పర్సనల్ రెక్వెస్ట్ ఏమంటే, మా ఫ్రెండ్ ఓవైసీగారు కూడా ఈవిషయం చెప్పారు, హైదరాబాదులోని పాత నగరంలో వుండే కలుషితమైన వాతావరణాన్ని మార్చడానికి మీరు అక్కడ స్టేడియంలు కట్టించినట్లయితే, అక్కడ వుండే వారు తమ దృష్టిని అసాంఘిక కార్యకలాపాలపై మళ్లించకుండా ఆటలు ఆడుకోవడానికి అవకాశం వుంటుంది. ఈ రెండు దేశాల(ఇండియా-పాకిస్తాన్) మధ్య సమన్వయం, శాంతి నెలకొల్పడానికి, పాత నగరంలో వుండే చెడ్డ వాతావరణాన్ని మార్చడానికి అక్కడ వీలైనన్ని ఎక్కువ స్టేడియంలు కట్టాలి. నగరంలో చాలా మంది ఫుట్‌బాల్ క్రీడాకారులు, అదేవిధంగా హాకీ క్రీడాకారులు వున్నారు, వీరిని ప్రోత్సహించడానికి, స్టేడియంలు నిర్మించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని , ఎంఎల్‌ఏ లకు ఇచ్చే స్పోర్ట్స్ కిట్స్‌ను ఎపుడు ఇస్తారో తెలియజేయాలని కోరుతున్నాను. ముందుకెళ్లే స్పోర్ట్స్‌మెన్‌కు మా ప్రోత్సాహం ఎప్పుడూ వుంటుంది. రాష్ట్రప్రభుత్వం డబ్బులు ఇవ్వలేకపోతే మా లీడర్ ఇవ్వడానికి రెడీగా వున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. చివరగా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన గోపీచంద్‌గారి అభినందన తీర్మానాన్ని

కాంగ్రెసు పార్టీ తరపున హృదయపూర్వకంగా బలపరుస్తూ, స్పోర్ట్సుమెన్ ఇంకా ముందుకు రావాలని, దానికి మా ప్రోత్సాహం ఉంటుందని, ఆ రకంగా స్పోర్ట్స్‌మెన్‌కు ప్రభుత్వం డబ్బు ఇవ్వకుంటే మా లీడర్ ఇవ్వడానికి రెడీగా ఉన్నారని తెలియచేస్తున్నాను.
ఉ. 11.20

శ్రీ డి.శ్రీనివాస్ (నిజామాబాద్) : అధ్యక్షా, గోపీచంద్‌గారు ఆల్ ఇంగ్లండ్ బాడ్మింటన్ టైటిల్ సాధించిన శుభ సందర్భంలో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈ రోజు మన ఆంధ్రప్రదేశ్‌కే కాకుండా భారతదేశానికి కూడా గర్వ కారణమైన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ రోజు క్రీడల పట్ల మనం ప్రత్యేక శ్రద్ధ చూపించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సంధర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు క్రీడలను అన్ని విధాలుగా ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో మన రాష్ట్రంలో ముందుకు పోతున్నారు. ఆ విధంగా గేమ్స్ కండక్ట్ చేస్తున్నాము. ఇంటర్నేషనల్ స్థాయిలో వివిధ దేశాలలో , వివిధ రాష్ట్రాలలో ఈ క్రీడను, అక్కడున్న ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్న సందర్భాలను మనం చూస్తున్నాము. మన రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారి ప్రోత్సాహం మేరకు సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌ను కూడా గతంలో లాల్ బహదూర్ స్టేడియంలో, ఇండోర్ స్టేడియంలో ఆర్గనైజ్ చేసినప్పుడు ముఖ్యమంత్రిగారి ప్రోత్సాహంతో భారతదేశంలోనే కాకుండా వివిధ దేశాలలో పేరు ప్రఖ్యాతులు పొందే విధంగా సీనియర్ నేషనల్ పవర్ ఛాంపియన్ షిప్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆ విధంగా క్రీడాకారులను ముందుకు తీసుకువెళ్లడానికి పాఠశాల స్థాయి నుండి ఇంట్రడ్యూస్ చేయవలసి ఉంది. వివిధ దేశాలలో ఉన్న క్రీడాకారులను, వారి స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్‌ను, వారికి ఉన్న నైపుణ్యాన్ని అనేక సందర్భాలలో మీడియా ద్వారా చూస్తున్నాము. మన రాష్ట్రంలో ఉన్న క్రీడాకారులకు అటువంటి సత్తా ఉన్న విషయాన్ని గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని గుర్తు చేస్తున్నాను. గడచిన రెండు, మూడు సంవత్సరాల నుంచి ప్రభుత్వం అనేక రంగాలలో ఎంప్లాయిమెంట్ ప్రొవైడ్ చేయడంలో కాని, క్రీడాకారులను ముందుకు తీసుకువెళ్లడంలో కాని, ఇంటర్ స్టేట్స్ కాని, నేషనల్స్ అయినప్పుడు వారికి అనేకమైన అరేంజ్‌మెంట్స్ చేసే విషయంలో ప్రభుత్వం ఈ మధ్య కాలంలో ప్రోత్సహిస్తున్న సంధర్భాలను తెలియచేస్తున్నాను. క్రీడాకారులను క్రింది స్థాయినుండి పుష్‌అప్ చేసి, ముందుకు తీసుకువెళితే ఎంతోమంది గోపీచంద్‌లు మన రాష్ట్రం నుంచి వస్తారని తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను.

శ్రీ జి.నగేష్ (భోధ్) : అధ్యక్షా, పి.గోపీచంద్‌గారు బర్మింగ్ హాంలో ఆల్ ఇంగ్లండ్ చాంపియన్ షిప్‌ను, తన స్వశక్తితో, పట్టుదలతో అంకితభావంతో కృషి చేసి తెలుగు జాతికే కాకుండా రాష్ట్రానికి, భారతదేశానికి కూడా గర్వపడే విధంగా ఛాంపియన్ షిప్‌ను గెలుచుకోవడమనేది అభినందించవలసిన విషయమని తెలియచేస్తున్నాను. చాలా రోజుల తరువాత 1980లో ప్రకాష్ పడుకొనే ఛాంపియన్ షిప్‌ను గెలిచిన తరువాత, ఈ రోజు గోపీచంద్‌గారు తీసుకోవడం జరిగింది. మన రాష్ట్రంలో కాని , దేశంలో కాని క్రీడలు చాలా నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురయ్యాయి. క్రీడకారులకు ప్రోత్సాహం లేక చాలా రంగాలలో వెనుకబడుతున్న పరిస్థితులున్నాయి. అటువంటి క్రీడారంగాన్ని అభివృద్ధి పరచాలని, క్రీడాకారులను ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో గత నాలుగైదు సంవత్సరాల నుంచి గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ప్రత్యేకమైన క్రీడా విధానాన్ని ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంతాల నుంచి, పట్టణ ప్రాంతాలవరకు ప్రత్యేకమైన వసతులు కల్పించి ప్రయత్నం చేస్తూ ఉంది. ఆ విషయంలో ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నాను. గోపీచంద్‌గారికి రు.25లక్షలతోబాటు హౌస్ సైట్సు కూడా ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు ప్రభుత్వాన్ని కూడా అభినందిస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలో పిఇటి పోస్టులలో కాని ఇతర అకామడేషన్ కల్పించడంలో ఇంకా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రత్యేకమైన క్రీడా విధానాన్ని పటిష్టపరచాలని కోరుకుంటున్నాను. ఈనాడు స్టేట్ లెవెల్‌లో కాని, జాతీయ స్థాయిలో కాని ఆడిన క్రీడాకారులకు వసతులు లేక బాధ పడుతున్న విషయం ఉంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా విధానాన్ని పటిష్టంగా, సమర్థవంతంగా నడిపించడానికి, ఆ విధంగా క్రీడాకారులను ముందుకు

తీసుకువెళ్లడానికి ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, వారికి అభినందనలు తెలియచేస్తూన్నాను.

డా.ఆర్.రవీంద్రనాథ్ రెడ్డిః అధ్యక్షా, కరణం మల్లీశ్వరి విజయ పరంపరతో మొదలై గోపీ చంద్‌తో కంటిన్యూ కావాలి. క్రీడాకారులు మన రాష్ట్రం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించి, ఆంధ్ర రాష్ట్రం యొక్క, దేశం యొక్క కీర్తి ప్రతిష్టలు ద్విగుణీకృతం చేయలనే ఉద్దేశ్యంతో, ఆ విధంగా పాటు పడాలని ముఖ్యమంత్రిగారు వారి రిపోర్టులో చెప్పడం చాలా సంతోషించదగ్గ విషయం . నూరు కోట్ల దేశ జనాభా, ఏడు కోట్లు పై చిలుకు ఆంధ్ర రాష్ట్ర జనాభా మెడల్ టాలీ చూస్తే చాలా నిరాశాజనకంగా ఉంది. మిగతా చిన్న చిన్న కంట్రీలైనా ఇథియోపియాలాంటి దేశాలు చాలా గోల్డ్ మెడల్స్ సంపాదిస్తే, మన దేశానికంతటికీ ఒక బ్రాంజ్ మెండల్ మాత్రమే సంపాదించడం జరిగింది. అదే విధంగా జనాభా నిష్పత్తి ప్రకారం చూస్తే చాలా గోల్డ్ మెడల్స్ పొందవలసిన అవసరం ఉంది. టాలెంట్సును పైకి తీసుకొచ్చి వారికి తగిన ప్రోత్సాహం ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రధానంగా There is an adage called 'Too many politics in sports and too little sports in politics' circulating in Andhra Pradesh. అంటే వాస్తవంగా రాజకీయాలు స్పోర్ట్స్‌లో ఎక్కువ ఉన్నాయి. పాలిటిక్స్‌లో స్పోర్ట్స్ తక్కువ ఉన్నాయి. పాలిటిక్స్ స్పోర్ట్స్ నుంచి తీసివేయండి. అదే విధంగా పాలిటిక్స్‌లో స్పోర్ట్స్ ఇంట్రడ్యూస్ చేయండి. స్పోర్టివ్ స్పిరిట్‌తో తెచ్చేట్టు చేయండి. ఆ విధంగా చేస్తేనే పాలిటిక్స్ బాగుపడతాయి. స్పోర్టివ్ స్పిరిట్‌తో స్పోర్ట్సు, పాలిటిక్స్‌లో లేకపోవడం వల్ల ఈ విధంగా జరుగుతుంది. కనుక ఆ విధంగా ఈస్పోర్ట్సులో పాలిటిక్సు ను తొలగించండి. ఈనాడు ఆ విధంగా స్టేడియమ్స్ , స్పోర్ట్స్ గ్రౌండ్సు సింక్ అవుతున్నాయి. ఉదాహరణకు గోషామహల్ స్టేడియమ్ దగ్గర పోలీస్ కాలనీస్ వచ్చాయి.
ఉ.11.30

అక్కడ స్పోర్ట్స్ ఆడుకోవటం తగ్గిపోతోంది. మిగిలిన హేబిటేషన్స్‌లో ఎలాట్‌మెంట్స్ ఇస్తున్నట్లు కన్పిస్తోంది. గోషామహల్‌ను యథావిధంగా ఉంచండి. స్పోర్ట్స్‌ను కేటాయించి అభివృద్ధి చేయండి. అకాడమీలు ఏర్పాటుచేస్తున్నారు. Don't confine to one or two academies . ఈ స్పోర్ట్స్‌మేన్స్ సర్వీసెస్ మన దేశానికి ఎంతో అవసరం కాబట్టి వారిని రాజ్యసభ మెంబర్స్‌గా నామినేట్ చేయండి. ఆవిధంగా చేసినట్లయితే వారు దేశానికి ఎంతగానో ఉపయోగపడతారు. వారిని చూసి మనకు కూడా స్పోర్ట్స్‌మేన్ స్పిరిట్ వస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీమతి జె. లక్ష్మీపద్మావతి: అధ్యాక్షా, ఈనాడు ప్రకాశం జిల్లానుండి, కొంచెం ట్ఛజూజబీటజిగా మాట్లాడాలంటే, ప్రకాశం జిల్లాలోని నా నియోజకవర్గమైన పర్చూరులోని ఒక మారుమూల కుగ్రామమైన నాదెండ్ల గ్రామంలో జన్మించిన గోపీచంద్ ఈ ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్‌మింటన్ ఛాంపియన్‌షిప్ గెలుపొందడం మనందరకూ గర్వకారణం. వీరు 5 నేషనల్స్ ఆడారు. అవి, సార్క్ ఓపెన్, ఏషియన్ సెటిలైట్, టోలస్ ఓపెన్, స్కాటిష్ ఓపెన్ మరియు థామస్ కప్‌లో ఇండియాను ఫైనల్స్‌కు తీసుకెళ్లారు. 2000 సంవత్సరంలో 30 ర్యాంకింగ్స్ సంపాదించారు. ఇదే 2000 సంవత్సరంలో అర్జున్ అవార్డ్ కూడా పొందారు. అర్జున అవార్డ్ వచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రిగారిని గోపీచంద్ కలిసినప్పుడు ముఖ్యమంత్రిగారు అతనిని ఆశీర్వదించి అతనికి కావలసిన అన్ని సహాయసహకారాలు అందిస్తామని, మరెన్నో పతకాలను రాష్ట్రానికి తీసుకురావాలని అన్నారు. అదే సమయంలో వారు ఓలింపిక్స్‌లో పార్టిసిపేట్ చేయటానికి రూ.5 లక్షలు ఇచ్చారు. అంతేకాకుండా పర్చూరు నియోజకవర్గంలోని ఇంకొల్లులో అఖండమైన సన్మానం చేసి పంపటం జరిగింది. వారు మన ఆశలను వమ్ముచేయకుండా ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్‌మింటన్ ఛాంపియన్‌షిప్ గెలుపొందిరావటం మా ప్రకాశం జిల్లాకేకాక ఆంధ్రదేశానికి, మొత్తం భారతదేశానికే గర్వకారణం. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ అభినందన తీర్మానాన్ని మనస్పూర్తిగా బలపరుస్తున్నాను.

డా. జి. కుతూహలమ్మ (వెపంజరి) : అధ్యక్షా, క్రీడారంగంలో మన ఆంధ్రరాష్ట్ర ఖ్యాతి నిలిపే విధంగా సోదరీమణి కరణం మల్లేశ్వరి వెయిట్ లిఫ్టింగ్‌లో పతకం సాధించినప్పుడు ఈవిధంగా అభినందన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఏ కార్యక్రమమైనా మహిళతో ప్రారంభమైతే అది శుభారంభంగా ఉంటుంది. కరణం మల్లేశ్వరి శ్రీకాకుళం జిల్లా నివాసి అని అప్పుడు చెప్పారు. కాని ఇటీవల కాలంలో మాకు తెలిసిందేమంటే ఆమె మా చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలానికి చెందిన గ్రామస్తురాలని, అక్కడ ఆమె తాతగారు, తాతగారి పూర్వీకులు ఉండేవారని తెలిసిన తరువాత ఈ ఘనత కూడా మా చిత్తూరు జిల్లాకు దక్కుతుందని అనుకుంటున్నాను. ఈరోజు ప్రకాశం జిల్లాకు చెందిన సోదరుడు గోపీచంద్ బ్యాడ్‌మింటన్‌లో పతకం సాధించాడని తెలిసినప్పుడు కూడా ఎంతో సంతోషం వేసింది. ఎందుకంటే నేను పుట్టిన ఊరు ప్రకాశం జిల్లాలోనే ఉన్నది. అది కూడా ఈనాడు నాకు గర్వకారణంగా ఉన్నది. ఈ స్పోర్ట్స్ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక ప్రోత్సాహకాలు ప్రకటించారు. ఇద్దరితోటే ఇది ఆగకుండా భవిష్యత్తులో అనేకమంది పతకాలు సాధించేవిధంగా క్రీడాకారులకు తగిన శిక్షణ, ఆర్థికపరమైన ప్రోత్సాహకాలు కల్పించాలి.

పాఠశాల స్థాయినుండే ఈ క్రీడాస్ఫూర్తి కలిగించాలి. నరసింహయ్యగారు చెప్పినట్లు పి.ఇ.టి. పోస్ట్స్ కొన్ని ఖాళీగా ఉన్నాయి, అవి భర్తీచేయాలి. అనేక పాఠశాలల్లో క్రీడలకొరకు ఉద్దేశించబడిన ఆటస్థలాలు కూడా లేవు, అవి ఏర్పాటుచేయాలి. గతంలో మేము పాఠశాలల్లో చదువుకునేప్పుడు ప్రతి పాఠశాలకు ఆటస్థలం ఉండేది. సాయంత్రం నాలుగు గంటలకు అందరం గ్రౌండ్‌కు వెళ్లేవారము. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. సాయంత్రం నాలుగైతే ఏ బస్సు పట్టుకుని ఇంటికి పోదామనే తాపత్రయంలో ఉంటున్నారుగాని ఆటలు నేర్చుకుందామని, శిక్షణ తీసుకుందామని ఆలోచించే పరిస్థితులే కన్పించటంలేదు. ఎలక్షన్స్‌కు ముందు స్పోర్ట్ కిట్స్ ఇచ్చారు. ఎన్నికల్లో అప్పుడు ప్రభుత్వంలో ఉన్న ఎమ్.ఎల్.ఎ.లు పోటీచేసినా, పోటీచేయకపోయినా వారికి ఈ కిట్స్ ఇచ్చారు. మరలా మేము పోటీచేసి గెలుపొంది వచ్చిన తరువాత ఇంతవరకు ఆ కిట్స్ ఇవ్వలేదు. దీనిని పూర్తిగా నిలిపివేశారా లేక ఆర్థిక ఇబ్బందులవల్ల ఇవ్వలేకపోతున్నారా లేక ఎక్కువమంది కాంగ్రెస్‌వారు గెలిచారనే ఉద్దేశ్యంతో ఇవ్వటంలేదో మాకు తెలియటంలేదు. క్రింది స్థాయినుండి అభివృద్ధి చెందితేనే ఏదైనా మంచి ఫలితాన్ని ఇస్తుంది. అందువల్ల ఈ స్పోర్ట్స్ కిట్స్ అందచేయాలని కోరుతున్నాను. ''ముదితల్ నేర్వని విద్యగలదే ముద్దార నేర్పించినన్'' అనే ఆర్యసూక్తిని అనుసరించి మహిళలను ప్రోత్సహించేవిధంగా మహిళా పి.ఇ.టి.లను, మహిళా కోచ్‌లను కూడా ఏర్పాటుచేయాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఈవిధంగా చేసినట్లయితే మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. ఇది కూడా గమనించాలి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ బి. జనార్దన్ (చిన్నూరు) : మన రాష్ట్రంనుండి, ముఖ్యంగా ప్రకాశంజిల్లానుండి పుల్లెల గోపీచంద్ ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్‌మింటన్ ఛాంపియన్‌షిప్ గెలుపొంది మన రాష్ట్రానికేకాదు, మొత్తం దేశానికే వన్నె తెచ్చిన సందర్భం పురస్కరించుకుని ఈ సభ ద్వారా వారిని అభినందించటానికి మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం తరపున వారికి అన్నివిధాల సహాయసహకారాలు అందచేసి ముందుకు తీసుకువెళ్లాలని కోరుతున్నాను. ఈనాడు రాష్ట్రంలో అనేకమంది క్రీడాకారులు పతకాలు సాధించటంద్వారా రాష్ట్రానికి వన్నెతెస్తూ ముందుకువెళుతున్నారు. ఈ తీర్మానంవల్ల ఈ రాష్ట్రంలో ఉన్న అందరు క్రీడాకారులు మరింత ధైర్యం తెచ్చుకుంటారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు తమ వెనుక ఉన్నారనే విశ్వాసంతో వారు ముందుకువెళుతున్నారు. గతంనుండి గ్రామీణ స్థాయినుండి జిల్లా స్థాయివరకు, రాష్ట్ర స్థాయివరకు ఎంతోమంది క్రీడాకారులు వచ్చారు. వారందరినీ మన రాష్ట్ర ప్రభుత్వం అభినందించవలసిన అవసరం ఉన్నది. గ్రామీణ స్థాయినుండి జిల్లా స్థాయివరకు, రాష్ట్ర స్థాయివరకు ఎదిగిన క్రీడకారులు ఎవరైతే ఉన్నారో వారికి రెవెన్యూ హెడ్‌క్వార్టర్‌లో కోరుకున్నచోట హౌస్‌సైట్స్ ఇస్తే బాగుంటుందని నేను ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. ఆవిధంగా గ్రామీణస్థాయి క్రీడాకారులను మనం ప్రోత్సహించినట్లయితే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఈనాడు మన రాష్ట్రంలో

కాన్‌స్టిట్యుయెన్సీ లెవెల్లో కూడా స్టేడియమ్స్ లేక క్రీడాకరులు చాలా ఇబ్బందులుపడుతున్నారు. కాబట్టి ప్రతి కాన్‌స్టిట్యుయెన్సీకి ఒక స్టేడియం శాంక్షన్ చేసినట్లయితే బాగుంటుంది.

ఉ. 11.40

ఎందుకంటే కొన్ని జిల్లా హెడ్‌క్వార్టర్స్, రెవెన్యూ డివిజన్ హెడ్‌క్వార్టర్స్‌లో స్టేడియంలు ఉన్నాయి కానీ మిగతా చోట్ల లేనందున ఇబ్బంది ఉంది. రాష్ట్రంలో నేషనల్ లెవెల్‌లో, స్టేట్ లెవెల్‌లో టోర్న్‌మెంట్స్ కండక్ట్ చేస్తున్నారు. కొన్ని మేము కూడా కండక్ట్ చేస్తున్నాము. వాటికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం అందడం లేదు. ఈ విషయం ఆలోచించాలని కోరుతున్నాను. రాష్ట్రప్రభుత్వం కూడా కొంత ఆర్థిక సహాయం అందచేస్తే బాగుంటుంది. చాలా మంది సభ్యులు చెప్పారు. ఈనాడు హైస్కూల్ స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. పి.ఇ.టిల కొరత స్కూల్స్‌లో ఉంది. పి.ఇ.టిలను నియామకం చేసి, క్రింది స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను.

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి (పెద్దపల్లి) : అధ్యక్షా,గోపీచంద్ టైటిల్ గెలవడం చాలా అభినందించవలసిన విషయం. చాలా మంది చెప్పారు. క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. కానీ ఇప్పుడున్న స్కూల్స్‌లో ముఖ్యంగా ప్రైవేట్ స్కూల్స్‌లో క్రీడలకు అరగంట కూడా కేటయించలేకపోతున్నారు. క్రీడా మైదానాలు గవర్నమెంట్ స్కూల్స్‌లో కూడా ఉండడం లేదు. క్రీడా మైదానాలను అభివృ ద్ధిచెయ్యవలసిన అవసరం ఉంది. హైస్కూల్ స్థాయి నుంచీ కూడా పిల్లలలో క్రీడాభిమానాన్ని ప్రోత్సహించాలి. చాలా స్కూల్స్‌లో పి.ఇ.టి టీచర్స్ లేరు. ఫిలప్ చెయ్యడంలో శ్రద్ధ వహించాలి. క్రీడారంగంలో అభివృద్ధికి చర్య తీసుకోవాలి. ప్రైవేట్ స్కూల్స్‌లో కనీసం గంట కూడా కేటాయించడం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, చాలా మంది సూచనలు ఇచ్చారు. ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ ఇక్కడ అవకాశం లేక ట్రెయినింగ్‌కు బెంగుళూరు వెళ్లారని, బాధాకరమని అన్నారు. ఇక్కడ ఇన్‌డోర్ స్టేడియంలో ప్రాక్టీస్ చేస్తూనే, బెటర్ ఫెసిలిటీస్ కోసం అక్కడకు వెళ్లారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్టేడియంలో ప్రాక్టీస్ చేశారు. ఆ విధంగా వారు ముందుకు పోవడం జరిగింది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః వెస్ట్ జర్మనీకి కూడా వెళ్లారు. ప్రకాష్ పడ్‌కొనే స్పోర్ట్స్ అకాడమీలో కూడా పూర్తిగా సౌకర్యాలు లేవు. వారే ఆయనను రికమెండ్ చేసి నెలా, నెలా పది హేను రోజుల పాటు వెస్ట్ జర్మనీకి పంపారు.

SRI N. CHANDRA BABU NAIDU: Nothing wrong. అక్కడ కూడా ప్రాక్టీస్ చేశారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్టేడియంలో ప్రాక్టీస్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతి పొందడానికి, స్కిల్ పెంచుకోడానికి పోతే తప్పు లేదు. ఒలంపిక్స్‌లో యు.ఎస్.ఎ గోల్డ్ మెడల్స్ 50 తెచ్చుకుంది. ఆస్ట్రేలియా 40 వరకూ తెచ్చుకుని రెండవ స్థానంలో ఉంది. చైనా 30 వరకూ తెచ్చుకుని 3వ స్థానంలో ఉంది. ఇండియా విషయానికి వస్తే, ఇండివిడ్యువల్‌గా మెడల్స్ వచ్చింది మూడే. ఒకిటి, 1952లో వాకింగ్‌లో గోల్డ్‌మెడల్ వచ్చింది. 1996లో టెన్నిస్‌కు బ్రాంజ్ మెడల్ వచ్చింది. మూడవది వెయిట్ లిఫ్టింగ్‌లో బ్రాంజ్ వచ్చింది. ఇండియా చాలా వెనుకబడి ఉంది. కాంగ్రెస్ పార్టీ ఇన్ని సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలించింది. ఎప్పుడూ మమ్మల్ని తప్పు పట్టాలని వారు చూస్తున్నారే తప్ప, అందరం కలసి ఏ రకంగా చెయ్యాలి అనేది ఇప్పటికీ లేకపోవడం చాలా బాధాకరం. మంచి విషయంపై అంతా పాజిటివ్‌గా రెస్పాండ్ అవుతారని అనుకున్నాను. దాని గురించి మాట్లాడడం లేదు. రాజశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ ''కలల వ్యాపారి'' అన్నారు. మనిషి ఆలోచిస్తేనే, కల కంటేనే, ఇది జరగాలి అనుకుంటేనే, కాంపిటీషన్‌కు వచ్చే పరిస్థితి ఉంటుంది. గోపీచంద్ '' తప్పకుండా గెలుస్తాను'' అనే ఆత్మస్థైర్యంతో వెళ్లాడు. బాగా కష్టపడ్డారు. మనో ధైర్యంతో ముందుకు పోయి

గెలిచారు. ఆంధ్ర ప్రదేశ్‌లో అందరూ ఆ ధైర్యంతోనే ముందుకు పోవాలి. విజన్ 2020లో చాలా స్పష్టంగా చెప్పాము. ధైర్యంగా, సమిష్టిగా కష్టపడదాము. గోపీచంద్ ఎట్లా ప్రాక్టీస్ చేశారో అదే విధంగా రాజకీయాలలో అందరం కష్టపడి పని చేస్తే, రాబోయే సంవత్సరాలలో మన రాష్ట్రం ఆదర్శవంతంగా మారి, ప్రపంచంలో అందరి కంటే ముందుకు మనం పోయే పరిస్థితి ఉంటుంది. ఇదొక ఉదాహరణగా తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల విషయంలో ఈ ప్రభుత్వం పాలసీ పెట్టలేదన్నారు. నేను గర్వంగా చెబుతున్నాను. 3, 4 సంవత్సరాల నుంచి పాలసీ పెట్టాము. చాలా క్లియర్‌కట్‌గా గైడ్‌లైన్స్ ఇచ్చాము. సురేష్ కల్మాడీ, ఇండియన్ ఒలంపిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆల్ ఇండియా గేమ్స్ ఎక్కడ జరపాలి అంటే నేను వెంటనే చెప్పాను. నేషనల్ గేమ్స్ వస్తే, మేము ఆఫర్ చేస్తున్నాము అని అంటే వెంటనే అతను అంగీకరించడం జరిగింది. మూడు సంవత్సరాల క్రితమే ఆలోచించి, హైదరాబాదులో నేషనల్ గేమ్స్ వస్తే, ఊపు వస్తుందని అడగగానే యాక్సెప్ట్ చేశారు. రు. 150 కోట్లు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఖర్చు చేస్తున్నాము. రు. 150 కోట్లు ఖర్చు చెయ్యడమే కాదు, నేషనల్ క్యాంప్స్ కండక్ట్ చెయ్యడానికి రు. 10 కోట్లు అవుతుంది, అది కూడా ఖర్చు చేస్తున్నాము. నేను గర్వంగా చెబుతున్నాను. రు. 140 కోట్లు స్పోర్ట్స్‌కు ఆల్ ఇండియా బడ్జెట్ అయితే, రు. 35 కోట్లు కేవలం మన రాష్ట్ర బడ్జెట్‌లో ఖర్చు చేస్తున్నాము. ఉమాభారతిగారితో " మా రాష్ట్రంలో స్పోర్ట్స్‌కు రు. 35 కోట్లు పెడుతున్నాము, అవసరమయితే ఇంకా పెంచుతాము" అంటే ఆమె అన్నారు, " ప్రధాన మంత్రిగారితో చెప్పండి, ఆల్ ఇండియా బడ్జెట్ ఇంకా పెంచి, ఇంకా ముందుకు పోవాలి" అన్నారు. భారతదేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా మన రాష్ట్రం స్పోర్ట్స్‌కు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. ఎక్కువ డబ్బును ఖర్చు చేస్తున్నాము. చాలా మంది చెప్పారు. మొదటిసారిగా రు. 35 కోట్లు పెట్టడమే కాకుండా కేంద్రం ఇచ్చే డబ్బు మ్యాచింగ్‌గా చేస్తున్నాము. 16 డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌లో రు. 25 కోట్ల ఖర్చుతో స్టేడియంలను అభివృద్ధి చేస్తున్నాము. అన్ని జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో కాన్‌సెన్‌ట్రేట్ చేసి, స్టేడియంలకు మరొక రు. 25 కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ కె. వెంకట రెడ్డి (నల్గొండ) : మా వద్ద స్టేడియం నిర్మించారు. 2 సంవత్సరాలయింది, పేమెంట్ చెయ్యలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: ఇస్తారు. ఓ.కె. తప్పకుండా కన్సిడర్ చేస్తాము. రెవెన్యూ డివిజన్స్‌కు నెక్స్ట్ స్టేజ్‌లో పోతున్నాము. మూడవ దశలో మండల స్థాయిలో నిర్మించడానికి గాను విలేజ్ కమిటీలు వేశాము. అన్ని గ్రామాలలో అటువంటివి తీసుకుంటున్నాము. ఈ విధంగా ఆలోచిస్తే, మొదటిసారిగా జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల స్థాయిలలో – దాని కంటే ముందు కాన్‌స్టిట్యుయెన్సీ హెడ్‌క్వార్టర్స్‌లో పద్ధతి ప్రకారం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మొత్తం క్రియేట్ చేస్తున్నాము. కొందరు మాట్లాడారు. స్కూల్స్‌లో పెట్టాలని అడిగారు. స్కూల్స్‌లో కూడా ఎంకరేజ్ చెయ్యడానికి అన్ని స్కూల్స్‌లో యాక్టివైజ్ చేసి, మండల వారీగా, జిల్లావారీగా స్పోర్ట్స్ అకాడమీలను పెడుతున్నాము. నేర్పరి అయిన వారు వస్తే, వారిని స్పోర్ట్స్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పెడుతున్నాము. అక్కడ బాగా పైకి వచ్చిన వారిని అవసరమయితే అకాడమీలలో పెట్టబోతున్నాము. ఇంద్రసేనా రెడ్డిగారు ఒక మాట అన్నారు. విత్తనం వేస్తే, 4, 5 సంవత్సరాలలో ఫలం వస్తుందని, మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. వాస్తవమే. ఒలంపిక్ గేమ్స్‌లో కాన్‌సెన్‌ట్రేట్ చెయ్యాలంటే కనీసం 15 సంవత్సరాల చిన్న వయసు నుంచీ ఐడింటిఫై చేసి, వారిలో టాలెంట్ పెంచినట్లయితే, 15 సంవత్సరాలు కష్టపడితే, తప్పకుండా ఒలంపిక్స్‌లో విజయం సాధించే అవకాశం ఉంటుంది. రాబోయే 10,15 సంవత్సరాలలో ఒలంపిక్స్ గేమ్స్‌లో మనం పార్టిసిపేట్ చేసి, భారతదేశానికి పేరు తేవాలని, ఇప్పటి నుంచీ ఈ కార్యక్రమాల గురించి ఆలోచిస్తున్నాము.

ఉ. 11.50

అధ్యక్షా, రెండవ విషయం – గేమ్స్ వల్ల చాలా లాభాలు ఉన్నాయి. ఎవరైతే యూత్ ఉన్నారో వారు చెడు మార్గాన పడకుండా సాయంత్రం అయితే ఒక యాక్టివిటీ పెట్టి వారు గ్రౌండ్ కావడం, వారు ఆడుకోవడం కాంపిటీషన్‌లో పోవడం , వారు

కూడా ప్రతిష్టగా తీసుకోవడం ఇవి కాకుండా వారి ఆరోగ్యం కూడా బాగుపడడం జరుగుతుంది. ఎవరైతే స్పోర్ట్స్‌మన్ ఉన్నారో వారి వారి ఫీల్డ్‌లో వారికి ఇవి అన్ని తప్పకుండా చాలా వరకు ఉపయోగ పడతాయి అని కూడా మీ అందరికీ తెలియజేస్తున్నాను.

ఇంద్రసేనా రెడ్డి గారు మాట్లాడుతూ గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో ఎంకరేజ్ చేయాలని చెప్పారు. తప్పకుండా అన్ని స్కూల్స్‌లో చేయాలి అనుకుంటున్నాము. ఒక పద్ధతి ప్రకారం పోవాలి అనుకుంటున్నాము. ఒవైసీ గారు మాట్లాడుతూ ఇతను సెకండ్ ఇండియన్, ఇంతకు ముందు కర్నాటకలో ఫస్ట్ టైం ప్రకాష్‌పడ్‌కొనే చేశారు అన్నారు. రెండవ సారి 21 సంవత్సరాల తరువాత ఇతను వచ్చాడు అన్నారు. ఇది వాస్తవం అని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. హైదరాబాదు గురించి మాట్లాడుతూ వారు అంటున్నారు. హైదరాబాదు ఫుట్‌బాల్‌కు చాలావరకు బాగుంటుంది – ఒలింపిక్స్‌కు పార్టిసిపేట్ చేసిన వారిలో 5 మంది హైదరాబాదు పోలీసులే పార్టిసిపేట్ చేశారు అన్నారు. ఆ విధంగా హైదరాబాదు పోలీసులు చాలా స్ట్రాంగ్. ఒలింపిక్స్‌లో పార్టిసిపేట్ చేశారు. ఓల్డ్ సిటీ గురించి మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. స్విమ్మింగ్ పూల్ బహదూర్‌పురాలో పెట్టాము. గోషామహల్‌లో ఫుట్‌బాల్ గ్రౌండ్ ఉంది. నేను చాలా కీన్‌గా ఉన్నాను. మొన్ననే కమీషనర్ స్పోర్ట్స్ వీరంతా వచ్చారు. ఓల్డ్ సిటీ అంతా చూశారు. అక్కడ లేవు అంటున్నారు.

శ్రీ డి. నాగేందర్:– గోషామహల్‌లో ఫుట్‌బాల్ గ్రౌండ్ పోలీసుల కొరకు స్టేడియం ఉంది. అక్కడ కామన్ మ్యాన్‌ని రానివ్వడం లేదు. They are not allowing outsiders.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ఓ.కె. పోలీసు స్టేడియం కాబట్టి ఆ ప్రాబ్లమ్ ఉండవచ్చు. దానిని ఎట్లా చేయాలో మనం ఆలోచన చేద్దాము. కులీ కుతుబ్‌షా స్టేడియం మనం ఉపయోగించుకుంటున్నాము. ఓల్డ్ సిటీలో ఇంకా రెండు, మూడు స్టేడియంలు రాగలిగితే మీరు ప్లేసెస్ చూపిస్తే I am prepared to start immediately.

SRI ASADUDDIN OWAISI :– We have shown him the places.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ఓ.కె. నేను మినిస్టర్ గారిని చూడమని పంపిస్తాను. ఇవి అనువుగా ఉంటే కనుక ఇమీడియట్‌గా చేస్తాము అని కూడా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి (మునుగోడె) :– నారాయణగూడలో మొత్తం అమ్మేస్తున్నారు. ముషీరాబాద్ జైలుకు గాంధీ హాస్పిటల్ మార్చాలి అనుకుంటున్నారు కాబట్టి అక్కడ ప్లే గ్రౌండ్స్ పెట్టడానికి ఆలోచన చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ప్రతిదీ కలిపేసి మాట్లాడడం మనకు అలవాటు అయిపోయింది కాబట్టి నేను సమాధానం చెప్పలేకపోతున్నాను. దానికీ దీనికీ అన్నీ కలిపి మాట్లాడుతున్నారు. అదే మాదిరిగా క్రికెట్ స్టేడియం గురించి మాట్లాడారు. క్రికెట్ స్టేడియం మనకు సంబంధం లేదు. క్రికెట్ బోర్డు ఉంది. దాని ద్వారా కండక్ట్ చేస్తున్నారు. అయినా వారితో కూడా కోఆర్డినేట్ చేస్తాము అని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. నర్సింహయ్య గారు మాట్లాడుతూ స్కూల్స్‌లో పిఇటి లు కావాలి అన్నారు. నల్గొండ స్టేడియం గురిం, నకిరెకల్ గురించి మాట్లాడారు. అందుకనే నేను ఇందాక చెప్పాను. స్టేట్ లెవల్లో ముందు ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. తరువాత జిల్లా లెవల్‌కి వెళుతున్నాము. రెవిన్యూ డివిజన్స్‌కు వెళుతున్నాము. కాన్స్టిట్యుయన్సీ లెవల్లో కూడా ఇది స్టార్ట్ చేస్తున్నాము అని కూడా తెలియజేసుకుంటున్నాను. రెడ్డి సత్యనారాయణ గారు అప్రిషియేట్ చేస్తూ మట్లాడారు. నాగేందర్ గారు మాట్లాడుతూ గోపీచంద్ నా ఫ్రెండ్ – ఇక్కడ కాదు అని అక్కడకు పోయారు అని అన్నారు. మీకు అనుమానం అవసరం లేదు. మనం చేయవలసింది చేశాము. ఇంకా బెటర్ కోచింగ్ కోసం అని వెళ్లారు

తప్ప వేరే కాదు. మీరు దానిని వక్రీకరించి చెబుతున్నారు తప్ప ఇంకొకటి కాదు. మీరు చెప్పింది వాస్తవం కాదు అని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. నేను ఇంతకు ముందు అందుకే చెప్పాను. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తిగా మన ఆంధ్ర రాష్ట్రంలో లేదు. ఇప్పుడిప్పుడే మనం ఇంప్రూవ్ చేసుకుంటున్నాము. రాబోయే 3, 4 సంవత్సరాలలో మీరే చూడబోతున్నారు. At par International standards కి మనం ఇంప్రూవ్ చేస్తాము అని కూడా మీకు తెలియజేస్తున్నాను. అదే మాదిరిగా వారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. జ్వాల కాని, శృతి కాని వీరు ఇద్దరూ డబ్బు లేకుండా చేశారు అన్నారు. మీరు ఇచ్చి ఉంటే మంచిదే. నేను అభినందిస్తున్నాను. కాని ఎవరైతే నేషనల్ బ్యాట్‌మింటన్ అసోసియేషన్ వారు రు.5 లక్షలు ఇవ్వమన్నారు. ఆ రు. 5 లక్షలు ఇవ్వడానికి ఒప్పుకున్నాము. వారు మిగిలినవి ఆర్గనైజ్ చేశారు. ఇది వాస్తవం. ఇవి పెట్టుకుని మేము డబ్బులు ఇచ్చాము కాబట్టి వారు వెళ్లారు లేకపోతే లేదు అని మాట్లాడడం భావ్యం కాదు.

శ్రీ డి. నాగేందర్:- నేను అట్లా అనలేదు. ఉడతా భక్తిగా చేశాము అని చెప్పాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నీవు చెప్పింది నేను చెప్పాను.

SRI D. NAGENDER :- I am very sorry. మేమే ఇచ్చాము అనలేదు. ఉడతా భక్తి సహాయం చేశాము అన్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఆ మాట చెబితే చాలా బాగుండేది. I will appreciate. మీరు చెప్పింది రికార్డులలో ఉంది. I am very happy. I am appealing everybody. మిమ్ములను అందరినీ అభినందిస్తున్నాను. స్పోర్ట్స్ కోసం ఎవరైతే ముందుకు వస్తున్నారో వారిని ప్రభుత్వం తరఫున, వ్యక్తిగతంగా కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. దానిలో తప్పు లేదు. మేము ఇచ్చాము. ప్రభుత్వం ఏమీ ఇవ్వలేదు అంటే బాధాకరంగా చెప్పాను తప్ప ఇంకొకటి కాదు.

SRI D. NAGENDER:- Right now they are representing India. Right now they are abroad.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అదే మాదిరిగా కరణం మల్లీశ్వరి సన్మాన సభకు ఆల్ పార్టీస్‌ను పిలిచాము. మీరు అందరూ ఉన్నారు. అందరమూ భాగస్వాములం అయ్యాం. ఆ మీటింగుకు పిసిసి ప్రెసిడెంట్ సత్యనారాయణ గారు కూడా వచ్చారు. రేపు కూడా గోపీచంద్ అకేషన్‌లో కాని అలాంటి అకేషన్స్‌లో అందరూ కలసి మాట్లాడాలి. రేపు పాలసీ ఉంది. ఏమి చేయాలో మీరు చెప్పండి. చేస్తాము అని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. శ్రీనివాస్ యాదవ్ గారు మాట్లాడుతూ క్రింది స్థాయి నుంచి ఇవన్నీ ఎంకరేజ్ చేస్తే బాగుంటుంది అన్నారు. నగేష్ స్పోర్ట్స్ గురించి పిఇటి పోస్టులు ఫిలప్ చేయడం గురించి మాట్లాడారు. రవీంద్రనాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ చాలా వరకు స్పోర్ట్స్ లో రాజకీయాలు వద్దు – రాజకీయాలు స్పోర్టివ్‌గా నడపాలి అని చాలా స్పష్టంగా చెప్పారు. ఎప్పుడూ నేను చెబుతున్నాను. రాజకీయాలలో చాలా స్పోర్టివ్‌గా ఉండాలి. ఎన్నికలలో తప్ప మిగిలిన సమయం అంతా మనం అభివృద్ధి కార్యక్రమాలలో కాన్‌సన్‌ట్రేట్ చేయాలి. అందరి సహకారం కావాలి అని చాలా సార్లు చెప్పాను. కాని మీరు రాజకీయాలు లేకపోతే సమస్యలు వస్తాయి అని ప్రతి ఒక్క విషయం రాజకీయం చేస్తున్నారు. కాని ప్రభుత్వం వీలయినంత వరకు పాలిటిక్స్ తగ్గించి అభివృద్ధి కార్యక్రమాలను ఆలోచిస్తున్నాము. గోషామహల్ ప్రొటెక్షన్ కాని అవన్నీ మేము ఆలోచన చేస్తున్నాము. బయట వారిని రానివ్వడం లేదు అన్నారు. ఇది ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. అదే మాదిరిగా రవీంద్రనాథ్ రెడ్డిగారు మాట్లాడుతూ ఎవరైతే ఇలాంటి ఈవెంట్స్‌లో పైకి వస్తారో వారిని రాజ్యసభకు పంపిస్తే బాగుంటుంది అన్నారు. ప్రెసిడెంట్ నామినేషన్స్ ఉన్నాయి. మీకు తెలుసో, తెలియదో కాని ప్రెసిడెంట్ నామినేషన్స్ ఇందుకే

మనం పెట్టుకున్నాము. ఈ సభలో అందరమూ కూడా రికమెండ్ చేద్దాము. కరణం మల్లీశ్వరిని, గోపీచంద్‌ని రికమెండ్ చేస్తే ఇది ఒక స్పూర్తి అవుతుంది. తప్పకుండా అందరమూ ఏకగ్రీవంగా రికమెండ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- గవర్నమెంట్ రికమెండ్ చేయాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఇప్పుడే ఈ తీర్మానంలో ఎమెండ్‌మెంట్ పెడదాము. ఎవరైనా సరే ఇంటర్‌నేషనల్ ఈవెంట్స్‌లో బాగా చేసిన వారిని రాజ్యసభకు నామినేట్ చేయాలని చెప్పి ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేద్దాము. పంపుదాము అని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయలపాడు) :- మీరు మర్చిపోయినట్లు ఉన్నారు. రాజ్యసభ మెంబర్ కావాలి అంటే 35 సంవత్సరాలు ఆ పైన ఉండాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- 35 సంవత్సరాలా? 30 సంవత్సరాలా? ఏదైనా కాని ఆ కాంట్రవర్సీ అవసరం లేదు. చాలా మంది 30 సంవత్సరాల పైన వస్తున్నారు. ఆ తరువాత అయినా వారికి ఇవ్వడానికి అవకాశాలు ఉంటాయి. ఇది ఒక మంచి ఇంటరెస్టింగ్ సబ్జెక్టు. కుతూహలమ్మ గారు మాట్లాడుతూ నేను కూడా ప్రకాశం జిల్లాలో పుట్టాను అన్నారు. పద్మావతి గారు మాట్లాడుతూ నా కాన్‌స్టిట్యుయన్సీ లో ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చారని మాట్లాడారు. ఇవన్నీ కూడా ఎవరైనా సరే ప్రపంచలో మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తే అందరూ షేర్ చేసుకోవడం ఇది ఒక ఎక్జాంపుల్. ఆ విధంగా వీరు అందరూ కూడా ఒక మంచిని ప్రోత్సహిస్తున్నారు. వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇంకా మంచిని ప్రోత్సహించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

ఈ రోజు గోపీచంద్ ఒక మారుమూల గ్రామంలో ప్రకాశం జిల్లాలో పరుచూరు నియోజక వర్గంలో పుట్టి వారు చెప్పినట్లు ఎంతో ఆత్మవిశ్వాశంతో పైకి వచ్చారు. అంచలంచెలుగా ఎదిగి ఈరోజు కీర్తిప్రతిష్టలు తెచ్చారు. వారిని మనస్ఫూర్తిగా అభినందించవలసిన అవసరం ఉంది. అదే మాదిరిగా జనార్ధన్ గారు కాని, రామకృష్ణారెడ్డి గారు కాని స్కూల్స్ విషయం మాట్లాడారు. ఫైనల్‌గా చాలా మంది ఎమ్ఎల్ఏలు ఇవన్నీ ప్రోత్సహిస్తూ, అభినందిస్తూ మాట్లాడడం జరిగింది. స్కూల్స్ లెవల్లో వీలయినంత వరకు పిఇటి లను పెట్టాలని, కాంపిటీషన్స్ రెగ్యులర్‌గా పెట్టాలని కాబట్టి బాగా ప్రాధాన్యతను ఇవ్వాలని ఆ విధంగా రాబోయే రోజులలో ఆంధ్ర రాష్ట్రం నుంచి ఆల్ ఇండియా లెవల్లో కాని, ఒలింపిక్స్‌లో కాని, ఏషియాడ్ లో కాని ఇలాంటి గేమ్స్‌లో బాగా రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. దానికి కరణం మల్లీశ్వరి, గోపీచంద్ ఒక స్పూర్తి అవుతారని తెలియజేసుకుంటున్నాను. మీరు అందరూ ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా బలపరచాలని మరొకసారి కోరుకుంటూ వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 12.00

MADAM SPEAKER: Now the question is;

"అసాధారణ ప్రతిభచూపి ఆల్ ఇంగ్లండ్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను కైవసం చేసుకొని అంతర్జాతీయ స్థాయిలో తెలుగు తేజాన్ని ఎగుర వేసిన శ్రీ పుల్లెల గోపీచంద్‌ను ఈ సభ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నది"

(Pause)

Resolution is unanimously adopted. Now, statement by Minister for Home.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా,

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఒకటే స్టేట్‌మెంట్ యిచ్చారు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్. అజెండా చాలా వుంది. లాస్ట్ టైమ్ బిఎసిలోను, హౌస్‌లోను అనుకున్నాము. 304 నిబంధన క్రింద లేవనెత్తే అంశాలకు సంబంధించి సమయం పెట్టుకోకపోతే మిగతా అజెండా, డిమాండ్స్ క్యారీఫర్వార్డ్ అవుతున్నాయి. మంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చిన తరువాత డిస్కషన్ వుంటుంది. మధ్యాహ్నం 1.30 లోపల డిస్కషన్ పూర్తి కాకపోతే క్యారీఫర్వార్డ్ చేయకూడదనేది హౌస్ అభిప్రాయం . అందువల్ల టైమ్ ఫిక్స్ చేస్తే బాగుంటుంది.

మేడమ్ స్పీకర్: మధ్యాహ్నం 1.30 లోపల పూర్తి చేద్దాము.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి:స్టేట్‌మెంట్ ఒకటే యిచ్చారు. రెండవది ఏది?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: రెండవది కూడా రెడీగా వుంది. ఇది అయ్యే లోపు యిస్తాము.

శ్రీ సయ్యద్ సజ్జద్:

سید سجاد - اردو میں اسکا ترجمہ کہاں ہے

మేడమ్ స్పీకర్: ప్లీజ్, వినండి.

SRI ASADUDDIN OWAISI: How can we understand? Urdu translation is not heard properly.

MADAM SPEAKER: There is tranlsation and it is alright.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: కష్టపడి తెలుగులో యిస్తే, ఉర్దూ కాపీస్ కూడా కావాలంటే ఎలా?

ٹی دیویندر گوڑ - ابھی تلگو میں کرنا بہت مشکل ہو گیا ہے اردو میں کیسا کر سکتے اور ایک گھنٹہ میں کیسا ہو سکتا ہے-

మేడమ్ స్పీకర్: టైమ్ చాలా తక్కువగా వుంది. దయచేసి చెప్పేది వినండి.

سید سجاد - اسمبلی میں اردو میں ٹرانسلیشن کرنے والے ہیں -

## హోమ్ శాఖమంత్రి స్టేట్‌మెంట్
## గుంటూరు జిల్లాలోని దుర్గిలోని 10-3-2001వ తేదీన జరిగిన హత్యల గురించి

శ్రీ టి. దేవేందర్ గౌడ్:10.3.2001 తేదీన జూలకంటి సాంబిరెడ్డి మరియు అతని అనుచరులు 14 మంది మాచర్ల నుండి దుర్గి పోలీసు స్టేషనుకు జీపులో వెడుతూ వుండగా , వారి ప్రత్యర్థులు 18 మంది దారికాచి, లారీతో అడ్డగించి వారిపై కత్తులతో, నాటు బాంబులతో దాడి చేశారు. ఫలితంగా ఈ క్రింది ఐదు మంది అక్కడికక్కడే మరణించారు.

1. జూలకంటి సాంబిరెడ్డి, 2. పులుసు పెదనాగిరెడ్డి, 3. కాయితి నాగిరెడ్డి, 4. కాయితి నారాయణరెడ్డి,
5. జూలకంటి కోటిరెడ్డి సన్ ఆఫ్ జూలకంటి సాంబిరెడ్డి.

మరొక యిద్దరు నందివెలుగు బాలవెంకటరెడ్డి మరియు పులుసు వెంకటరెడ్డి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. డ్రైవర్‌తో సహా ఐదుమంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

సంఘటనకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే మాచర్ల సర్కిల్ యిన్‌స్పెక్టర్ హత్యా స్థలానికి చేరుకొని , గాయపడిన వారిని ఆసుపత్రికి తన జీప్‌లో తరలించారు. గుంటూరు రేంజ్ డిఐజి మరియు గుంటూరు జిల్లా యస్‌పి సంఘటనా స్థలానికి చేరుకొని మాచెర్లలో, వెల్దుర్తిలో పోలీసు పికెట్స్‌ను ఏర్పాటు చేసి ముద్దాయిలను పట్టుకోవడానికి స్పెషల్ పార్టీలను, పోలీసు జాగిలాలను ఉపయోగించారు.

గతంలో అనగా 25. 12. 99 తేదీ నాడు జూలకంటి సాంబిరెడ్డి ( ఈ కేసులో హతుడు) మరియు అతని 9 మంది అనుచరులు మాచర్లలో జూలకంటి హనుమారెడ్డిని హతమార్చిన కేసులో నిందితులుగా వున్నారు. హతుడు జూలకంటి సాంబిరెడ్డి మరియు 28 మంది అనుచరులు కండ్లకుంట గ్రామ పొలాల్లో నాటు బాంబులు తయారు చేసే కేసులోను మరియు కొత్తకుంట వెంకటరెడ్డి బొప్పాయి తోటలో 388 నాటు బాంబుల స్వాధీనం మరియు బోరు బావుల నాశనం చేసిన 8 కేసులలోను నిందితులుగా వున్నారు.

సదరు బాంబు కేసులోను, బోరు బావుల ధ్వంసం కేసులలో మాచర్ల జెయఫ్‌సియం వారు విధించిన కండిషనల్ బెయిలు మేరకు ప్రతి శనివారం, హతుడు జూలకంటి సాంబిరెడ్డి మరియు అతని అనుచరులు దుర్గి పోలీసు స్టేషనులో హాజరు నిమిత్తం జీపులో వెడుతుండగా ఈ సంఘటన జరిగింది.

ఇప్పటివరకు ఇద్దరు ముద్దాయిలు 1. పులుసు పెదరామిరెడ్డి, 2. కుర్రి బ్రహ్మారెడ్డిలను పోలీసులు అరెస్టు చేశారు. ప్రభుత్వం ఒక్కొక్క ముద్దాయిని పట్టించిన వారికి రు. 50,000 రివార్డుగా ప్రకటించింది.

ప్రభుత్వం ఈ హత్యాకాండను తీవ్రంగా ఖండిస్తున్నది. ముద్దాయిలను కనుగొని కఠిన చర్య తీసుకొనబడుతుంది.

(డా. యం . వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు )

డా. యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, దుర్గి హత్యలకు సంబంధించి మంత్రిగారు స్టేట్‌మెంట్ యిచ్చిన సందర్భంగా, తమరు నియమనిబంధనలను సడలించి , క్లారిఫికేషన్స్ అడగడానికి అవకాశం యిచ్చినందుకు చాలా సంతోషం . ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. దాదాపు ఏడుమంది చనిపోయినట్లు మంత్రిగారు యిచ్చిన స్టేట్‌మెంట్‌లోనే వుంది. మరికొంతమందికి గాయాలు తగిలాయి. ఈ సంఘటనను చూసినట్లయితే పల్నాటి యుద్ధం తరువాత జరిగిన అతి ఘోర సంఘటనగా కనబడుతుంది. దుర్ఘటనకు సంబంధించి పూర్వాపరాలను పరిశీలించినట్లయితే 1994 వరకు ఈ గ్రామంలో అందరూ బాగానే వున్నారు. వీరంతా ఒకరికొకరు బంధువులే అనుకుంటాను. 1994 ఎన్నికల సందర్భంగా కూడా ఆ గ్రామంలో అందరూ బాగా వుండాలనే వుద్దేశంతో సహకరించుకోవడం జరిగింది. ఆనాడు పున్నారెడ్డిగారు తెలుగుదేశం అభ్యర్థిగా నిలబడ్డారు. ఆయనకు బ్రహ్మారెడ్డిగారు, ఇప్పటి శాసనసభ్యురాలు దుర్గాంబగారు, బ్రహ్మారెడ్డిగారి కుమారులు సపోర్ట్ చేశారు. నేను ముందుగానే చెప్పినట్లుగా సాంబిరెడ్డి వర్గం గ్రామ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని న్యూట్రల్‌గా వుండడం జరిగింది. బ్రహ్మారెడ్డి తన వెంట రావాలని గ్రామంలో చాలా హెరాస్ చేయడంతో సాంబిరెడ్డి, ఆయన వర్గీయులు ఆ గ్రామాన్ని వదలిపెట్టి వెళ్లడం జరిగింది. ఈ 30, 40 కుటుంబాల వారు మాచర్లలో వుండడం జరిగింది. అటువంటి పరిస్థితుల్లో 1999 ఎన్నికల్లో బ్రహ్మారెడ్డి గారి తల్లి తెలుగుదేశం పార్టీ తరఫున శాసనసభ్యురాలుగా నిలబడడం జరిగింది. 1994 ఎన్నికల్లో కూడా సాంబిరెడ్డి గారి స్వంత బావ అయిన లక్ష్మారెడ్డి గారి సోదరుడు సుందరరామిరెడ్డి గారు ఎంఎల్‌ఏగా నిలబడినప్పుడు కూడా సాంబిరెడ్డి గారు న్యూట్రల్‌గా వుండడం జరిగింది. పూర్వాపరాలను పరిశీలించినట్లయితే, హనుమారెడ్డి హత్య సంఘటన, నాగిరెడ్డిని చంపడం, మరొకరు పురుగు మందు త్రాగి చనిపోయినట్లుగా చిత్రీకరించడం, ఈ రకంగా కుటుంబాల మధ్య గొడవలు జరుగుతూ వున్నాయి. అటువంటి సంఘటనలు జరుగుతున్నప్పుడు ప్రభుత్వం శాంతిని కాపాడవలసిన అవసరం వుంది. అటువంటప్పుడు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుందని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. కనీస చర్యలైనా తీసుకున్నారా? ప్రభుత్వ వైఖరిలో పలపక్షం కనబడుతోంది. ప్రభుత్వం ప్రజలందరికీ సంబంధించింది. ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడవలసిన ప్రభుత్వం, ఆస్థులను కాపాడవలసిన ప్రభుత్వం సాచివేత వైఖరితో వున్నట్లు కనబడుతోంది. పోలీసు యంత్రాంగం ఒంటెద్దు పోకడతో, పక్షపాతంతో వ్యవహరిస్తూ, బెదిరించడం వల్ల ఈ దుర్ఘటనకు దారి తీసిందని నేను భావిస్తున్నాను.

మ.12.10

ఒక్కమారు చూసినపుడు, వర్గ వైషమ్యాలున్నప్పుడు, బ్రహ్మారెడ్డికి అయితేనేమి, సాంబిరెడ్డికి అయితేనేమి రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అయితే సాంబిరెడ్డి కాని, మాజీ శాసనసభ్యులు పున్నారెడ్డి కాని తమకు రక్షణ కల్పించమని కోరినా కల్పించలేదు. మరి బ్రహ్మారెడ్డికి ఏ విధంగా ప్రభుత్వం రక్షణ కల్పించింది? బ్రహ్మారెడ్డికి రక్షణ కల్పించి, సాంబిరెడ్డికి కల్పించకపోవడంలో అర్థం ఏమిటి? అంటే ఒక వర్గానికి ప్రభుత్వం వత్తాసు పలికినట్లు కాదా? శాంతిభద్రతలను కాపాడటంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొంటుందని మంత్రిగారు చెప్పారు. కాని అది ఆచరణలో ద్యోతకం కావడం లేదు. నిజంగా మీరు ఫ్యాక్షనిజం అరికట్టాలంటే ఇరు వర్గాలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి. కాని ఒక వర్గానికి చెందిన వారికే రక్షణ కల్పించిందంటే, అందులో ప్రభుత్వం యొక్క పక్షపాత ధోరణి కనపడుతున్నది. స్థానిక పార్లమెంట్ సభ్యులు కూడ సీనియర్ అధికారులకు చెప్పారు– అయ్యా, మీరు సాంబిరెడ్డికి, బ్రహ్మారెడ్డికి ఇద్దరికీ పక్షపాతం లేకుండా రక్షణ కల్పించండి, అప్పుడు ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు పునరుద్ధరించడానికి అవకాశం ఏర్పడుతుంది, ఆ ప్రాంతంలో మంచి జరగాలంటే ఇద్దరికీ రక్షణ కల్పించండి అని చెప్పినా గాని పెడ చెవిన పెట్టారు. కాబట్టి ఒక వర్గానికి సెక్యూరిటీ ఇచ్చి, మరో వర్గాన్నికి ఇవ్వకపోవడం అన్యాయం కాదా? ఇది ప్రభుత్వం యొక్క పక్షపాత ధోరణిని ప్రదర్శింపచేస్తున్నది. ఇక్కడే కాదు, అన్ని చోట్ల ఎవరికి సెక్యూరిటీ కల్పించాలన్నా, త్రెట్ పర్సన్స్‌కు మాత్రమే సెక్యూరిటీ కల్పిస్తున్నామని ఇంటలిజెన్స్ వర్గాలు చెపుతున్నాయి. ఇంటలిజెన్స్ డిపార్టుమెంట్ ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుంది కదండీ. ఎవరికి సెక్యూరిటీ ఇస్తున్నదీ, ఎవరికి ఇవ్వడం లేదు అనే విషయాల్ని నిజంగా ఈ ఇంటెలిజెన్స్ డిపార్టుమెంట్ చూడటం లేదు. రాజకీయ దృక్పథంతో, త్రెట్ పర్‌సెప్షన్‌తో సెక్యూరిటీ ఇవ్వమని ఇంటలిజెన్స్ వర్గాన్ని అడగటం జరుగుతున్నది. ఈ పరిస్థితులు ఒక్క ఈ ప్రాంతంలోనే కాదు, ఇతర ప్రాంతాల్లో కూడ ఉన్నాయి.

సంఘటన పూర్వాపరాల్లోకి వెళ్లితే, స్థానిక పోలీసు అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరించారు అనడానికి అనేక దృష్టాంతాలున్నాయి. అక్కడ ఉన్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గారు ఎంత పక్షపాతంతో వ్యవహరించారంటే, బ్రహ్మారెడ్డికి ప్రత్యర్థి అయిన సాంబిరెడ్డి ఇల్లు సోదా చేస్తూ, మీ దగ్గర మారణాయుధాలు ఏవీ ఉండకూడదు అని చెప్పి, కడకు, కూరగాయాలు తరుక్కొనే కత్తుల్ని కూడ తీసుకొనిపోయారు. ఇదేమి న్యాయం చెప్పండి అధ్యక్షా? ఆడవారిని అయితే నేను ఇక్కడ ఉచ్ఛరించజాలని పదజాలం ఉపయోగించి బండ బూతులు తిట్టడం జరిగింది. ' మీ వాళ్లంతా జైళ్లలో ఉన్నారు, మీరు ఇక్కడ ఖాళీగా ఉన్నారు, మా వాళ్లను పంపిస్తాం మీలో బీజం వేయడానికి ' అని నీచంగా మాట్లాడటం జరిగింది.....

(కాంగ్రెస్ సభ్యుల నుండి 'షేమ్ ' 'షేమ్ ' )

ఇంతకంటే దారుణం ఏముంటుంది చెప్పండి అధ్యక్షా? మైత్రి సంఘాలు ఏమయ్యాయి? ఫ్యాక్షనిజాన్ని అణచివేసే పద్ధతేనా ఇది? ఫ్యాక్షనిజాన్ని కఠినంగా అణిచివేస్తామని చెపుతున్న ప్రభుత్వం, ఆ పేరుతో ఒక వర్గాన్ని పూర్తిగా అణగదొక్కడం, మరొక వర్గాన్ని రెచ్చగొట్టడం, ఇది ప్రభుత్వం యొక్క పక్షపాత ధోరణి కాదా? బాంబులు లేకపోయినా, బాంబులు తెచ్చిపెట్టి, కేసులు ఫైల్ చేశారు ఈ సాంబిరెడ్డి వర్గం మీద. బ్రహ్మారెడ్డి ఇఇంట్లో బాంబులు దొరికితే, బయట దొరికాయాని తప్పుడు కేసులు పెట్టారు. ఇది ప్రభుత్వం యొక్కపక్షపాత ధోరణికి నిదర్శనం కాదా అని అడుగుతున్నాను. ఎవరు దోషులో, ఎవరు నిర్దోషులో తేల్చేందుకు న్యాయస్థానాలున్నాయి. కాబట్టి కేసుల విచారణ సందర్భంగా పోలీసు స్టేషన్స్‌ల్లో సంతకాలు పెట్టేందుకు వెళ్లేటప్పుడు కాని, కేసుల విచారణ సందర్భంగా కోర్టులకు హాజరయ్యే సందర్భంలో కాని యక్యూజుడ్‌కు ప్రొటెక్షన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. కండిషనల్ బేయిల్ కేసులు అన్నప్పుడు, పలానా టైమ్‌కు పలానా రోజున యక్యూజుడ్ పోతారని తెలిసిపోతుంది కాబట్టి, దారి కాచి ఇటువంటి హత్యలకు పాల్పడటానికి అవకాశం ఉంటుంది. అటువంటి వారికి ఒక గన్‌మ్యాన్‌ను కాని, ఎస్కార్ట్‌ను కాని ఇచ్చి పంపాలి. కాని సాంబిరెడ్డి వర్గీయులకు ఎవరికీ అటువంటి సెక్యూరిటీ కల్పించలేదు. బ్రహ్మారెడ్డి వర్గానికి అయితే,పోలీసులు ఊరిలో వారి ఇంటి వరకు దిగబెట్టి రక్షణ కల్పిస్తున్నారు. ఇది ఎక్కడి న్యాయమో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఒక వర్గానికి ఒక న్యాయం, మరొక వర్గానికి మరొక న్యాయమా? అయిన వారికి ఆకులు, కాని వారికి కంచాలు మాదిరిగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. పార్టీజాన్ యాటిట్యూడ్‌తో వ్యవహరిస్తున్నది. సాంబిరెడ్డి వర్గీయులు ఎవరైనా పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఏ ఫిర్యాదు ఇవ్వడానికి వెళ్లినా ఈ సి.ఐ. బండబూతులు తిడతారు. శాంతి భద్రతలు కాపాడవలసిన ఈ సి.ఐ., అడపాదడపా బ్రహ్మారెడ్డి ఇంటికి వెళ్లి వస్తూ ఉంటాడు. బ్రహ్మారెడ్డి ఏమైనా శాసనసభ్యుడా, డి.ఐ..జినా, ఎస్.పి.నా, ఎందుకు వెళ్ల వలసి వస్తుంది? వర్గ వైషమ్యాలు ఉన్న గ్రామంలో ఒక వర్గాన్ని అణిచివేస్తూ, మరొక వర్గాన్ని ఎంకరేజ్ చేస్తూ వ్యవహరిస్తున్న ఈ సి.ఐ. నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నాడు అనే దానికి నిదర్శనం ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. ఖచ్చితంగా ఈ సి.ఐ. ఒక వర్గానికి కొమ్ము కాస్తూ, ఈ హత్యల పరంపరకు కారణభుతుడవుతున్నాడు అనే అనుమానాలు ఆ ప్రాంతంలో వెల్లువెత్తుతున్నాయి. ఇవన్నీ చూస్తూ ఉంటే, అటువంటి అనుమానాలకు ఆస్కారం ఏర్పడుతున్నది. సాంబిరెడ్డి వర్గీయులను డిస్‌ఆర్మ్ చేసి, మరోవైపు బ్రహ్మారెడ్డి ఇటువంటి హత్యలకు పూనుకోవడానికి అనుకూలత కల్పిస్తూ, దోహదం చేస్తూ, సాంబిరెడ్డి వర్గీయులను బలిపెట్టేందుకే సి.ఐ. దోహదపడుతున్నాడు అని ఈ సంఘటనలన్నీ ఋజువు చేస్తున్నాయి. మంత్రిగారు తమ సమాధానంలో ఏమి చెప్పారు–హత్య జరిగిన వెంటనే సి.ఐ. మృతులను, గాయపడిన వారిని జీపులో ఎక్కించుకొని ఆసుపత్రికి తీసుకొని వెళ్లాడని అన్నారు. డి.ఐ.జి., గుంటూరు జిల్లా ఎస్.పి. అక్కడ ఒక పికెట్ ఏర్పాటు చేసి నిందుతులను పట్టుకోవడానికి స్పెషల్ పార్టీని ఏర్పాటు చేశారని కూడ చెప్పారు. దొంగలు పారిపోయిన ఆరు నెలలకు కుక్కులు మొరిగినట్లుగా, సంఘటన స్థలానికి కేవలం ఒకటిన్నర కిలో మీటరు దూరంలో పోలీసు స్టేషన్ ఉంది. ఇంత ఘాతుకం జరుగుతుంటే, అడవిలో జంతువులను వేటాడి చంపినట్లుగా మనుష్యులను చంపుతుంటే, ఆ విషయాన్ని గ్రామ ప్రజలు పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఈ సి.ఐ.కి చెపితే కిమ్మన కుండా కూర్చొన్నాడు. కాని గ్రామ ప్రజలు పది నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. వెంటనే పోలీసు వాళ్లు సంఘటనా స్థలానికి కనుక చేరుకొని ఉంటే,

కనీసం హత్య చేసి పారిపోతున్న వారినైనా పట్టుకోవడానికి అవకాశం ఉండేది. అటువంటి అవకాశాన్ని వదిలివేసి, చాల సమయం వృధా చేసిన తరువాత సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నాకున్న సమాచారం ప్రకారం, మాకు వచ్చిన సమాచారం ప్రకారం, ఈ సంఘటన జరిగే సమయంలో సాంబిరెడ్డి కొడుకు ఒక కిలోమీటరు దూరం పరిగెత్తుకుంటూ పారిపోతే, అక్కడ ఉన్న కూలీలు అతన్ని రక్షించాలనే ఉద్దేశ్యంతో అతని మీద ధాన్యపు బస్తాలు ఉంచడం జరిగింది. ఇంతలో నిందుతులు అక్కడకు వచ్చి సాంబిరెడ్డి కొడుకు గురించి కూలీలను విచారించగా, చిన్నపిల్లవాడు అనే అభిమానంతో సాంబిరెడ్డి కొడుకు రాలేదని కూలీలు బొంకడం జరిగింది. అయితే తండ్రి సాంబిరెడ్డిని హత్య చేశారని తెలియడంతో ఆవేశంతో ఆ పిల్లవాడు బయటకు రాగానే అతన్ని కూడ చంపడం జరిగింది. ఇదంతా సంఘటనా స్థలానికి సుమారు నాలుగు కి.మీ దూరంలో జరిగితే, ఒకటిన్నర కి.మీ. దూరంలో పోలీసు స్టేషన్‌లో ఉన్న సి.ఐ.కి తెలిసినా, సంఘటనా స్థలానికి వెళ్లకుండా, హత్య చేసిన వారు తప్పించుకొని పోయే దానికి అవకాశం కల్పిస్తే, ప్రభుత్వం తమ సమాధానంలో గాయపడిన వారిని సి.ఐ.. తన జీపులో ఎక్కించుకొని తీసుకొని వెళ్లాడని మంత్రిగారి సమాధానం చూస్తూ ఉంటే చాల బాధాకరమైన విషయం . ఇంతకంటె పక్షపాత ధోరణి మరొకటి ఉండదు. ఇక్కడ రాజకీయం అనడానికి కూడ వీల్లేదు. ఎందుకంటే వాళ్లంతా బంధువులు. కాని కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని డిస్‌ఆర్మ్ చేసి, తెలుగుదేశం పార్టీకి చెందిన వారిని ఎంకరేజ్ చేయడం అంటే ఎంత పక్షపాత ధోరణి? ఇందులో ప్రభుత్వం యొక్క ప్రమేయం ఏదీ లేదని చెప్పడం, పిల్లి కళ్లు మూసుకొని పాలు త్రాగుతూ, తనను ఎవరూ చూడటం లేదనే పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరిస్తున్నది.

అధ్యక్షా, ఇది ఎంత ఘోరమో చూడండి. హంతుకులను పట్టిచ్చిన వారికి 50 వేల రూ.ల రివార్డును ప్రభుత్వం ప్రకటించింది. హత్య చేసిన వారు కళ్లెదుటే తప్పించుకొని పారిపోతూ ఉంటే, ఇప్పుడు పట్టించిన వారికి 50 వేల రూ.లు ఇస్తారంట. ఈ మారణకాండకు పూర్తిగా కారణభూతుడయిన ఈ సి.ఐ.ను సర్వీసు నుండి డిస్‌మిస్ చేస్తే, ప్రభుత్వం యొక్క నిష్పాక్షికత బయటపడుతుంది. ఋజువు అవుతుంది.

మ.12.20

ఇటువంటి సంఘటనలు ఇక్కడే కాదు ప్రతి చోటా జరుగుతున్నాయి. పక్షపాతం వహించడం వల్ల జరుగుతున్నాయి. నూటికి నూరుపాళ్లూ కూడా ఆ ఇన్స్‌పెక్టరును డిస్‌మిస్ చేస్తేనే ఈ ప్రభుత్వం యొక్క నిష్పక్షపాత ధోరణి ఋజువవుతుంది. లేకపోతే పక్షపాతంతో వారిని ప్రొటెక్టు చేసినట్లు, వారికి వత్తాసు పలికినట్లు అవుతుంది.

మేము డిమాండు చేస్తున్నది, ఈ సంఘటనలకు కారణభూతుడవుతున్నందున ఈ ఇన్స్‌పెక్టరును వెంటనే డిస్‌మిస్ చేయాలి.

రెండవది, ఈ పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తే న్యాయం జరగదు కాబట్టి సిబిఐ ద్వారా కేసును ఇన్‌వెస్టిగేట్ చేయాలని కోరుతున్నాను.

తర్వాత, సెక్యూరిటీ విషయం మీద ఇంతకు ముందే చెప్పాను, ఒక వర్గానికి ఇవ్వడం, వేరొక వర్గానికి ఇవ్వకపోవడం వంటివి పలు చోట్ల జరుగుతున్నాయి. కాంగ్రెసు వారికైతే సెక్యూరిటీ ఇవ్వరు. తెలుగుదేశం వారికైతే ఇస్తారు. ఇదేమిటంటే ఇంటెలిజెన్స్ వారు త్రెట్ పెర్సెప్షన్ ఎవరికుందో వారికి రికమెండ్ చేస్తే, ఆ రికమెండేషను ఆధారం చేసుకుని సెక్యూరిటీ ఇస్తున్నామని చెబుతున్నారు. కాని ఇది వాస్తవ విరుద్ధమైన విషయం. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఉండాలనుకుంటే జిల్లాలలో ఆల్‌పార్టీ కమిటీలను వేసి, ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పించాలి. అంతేగాని ఒకరికి రక్షణ కల్పించి మరొకరికి కల్పించకపోవడం సమంజసం కాదు. కాబట్టి జిల్లాలలో ఆల్‌పార్టీ కమిటీలను వేయాలని కోరుతూ, ఈ మూడు డిమాండ్సు చేస్తున్నాము. కాబట్టి మంత్రి గారు వీటిని అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, మొన్న 10వ తేదీనాడు దుర్గి ప్రాంతంలో జరిగిన హత్యలను సభ్య సమాజం అంతా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ముఠా కక్షల వల్ల అది ఇంకా వెనుకబడిపోతుందే తప్ప అభివృద్ధిని మాత్రం సాధించలేదు.

డా. ఎం.వి. మైసూరారెడ్డి :- అది రాయల సీమ ప్రాంతం కాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ముఠా కక్షలు ఎక్కడ ఉన్నా వాటిని ఖండించాల్సిన అవసరం అందరిపైన ఉంది. ఇంతకు ముందు ఒక ప్రాంతంలో ఉన్నది మరొక ప్రాంతానికి పాకుతుందని నా అభిప్రాయం. నేను ఏ ప్రాంతం గురించీ చెప్పడం లేదు, వేరే దురుద్దేశంతో అనడం కాదు. వెనుకబడిన ప్రాంతాలలో ముఠా కక్షలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. వాటిని అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. శాంతి సామరస్యాలు పెరిగితేనే అభివృద్ధి ఉంటుందనే దానిలో పూర్తిగా విశ్వాసం ఉన్నవాడిని. ఈ రోజు ముఠా కక్షలున్న గ్రామాలలో ఒకసారి ఒకరిది పై చేయి అయితే, ఆ తర్వాత మరొకరిది పై చేయి అవుతుంది. ఒకసారి పై చేయి అయిన వారు, చంపబడిన వారి యొక్క ఇండ్లను ధ్వంసం చేస్తారు. వారు వేరే ఊరికి వెళ్లిపోవడం, దాక్కోవడం చేస్తారు. హైదరాబాదు చుట్టుప్రక్కల ఉన్న ఫారం హౌసులలో, ఇళ్లల్లో తల దాచుకోవడమో కూలీలు గా ఉండటమో చేస్తారు. అవకాశం వచ్చినపుడో, లేక కొంచెం పెద్దగా అయినాకనో, గుర్తు పట్టనపుడు వెళ్లి, తిరిగి ఊరిలో రివెంజ్ తీసుకుంటారు. వారు వాళ్లకున్న పొలాలలో వేరే వారిని పని చేయనివ్వరు. వ్యవసాయం చేసినపుడు తగల బెట్టడం, పశువులను నరికివేయడం, గడ్డివాములు తగలబెట్టడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. ఒకరు చనిపోతే, మరొకరు జైలుకి పోవడం లేదా ఊరు విడిచిపోవడం వంటివి నడుస్తున్నాయి. అక్కడున్న రాజకీయ పక్షాల ముఠా కక్షలను తగ్గించడం కొరకు గ్రామాలలో శాంతిని నెలకొల్పడం కొరకు ఎన్నిసార్లయినా కూర్చుని, మనస్పర్థలను తగ్గించవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. మొదట ఇండివిడ్యువల్సు మధ్య చిచ్చు రగులుతుంది. ఆ తర్వాత అటువైపు కొందరు, ఇటువైపు కొందరు మొగ్గు చూపడం, గ్రామం మొత్తం రెండు గ్రూపులుగా మారి ఎటాక్ చేయడం జరిగితే, ఏ తల్లి తన కొడుకును పోగొట్టుకుంటుందో, ఏ అమ్మ తన భర్తను పోగొట్టుకుంటుందో, ఏ చెల్లి తన అన్నను పోగొట్టుకుంటుందో తెలియని పరిస్థితి ఉంటోంది. ముఠాకక్షలతో ఈ రకంగా ముందుకు పోలేము, అభివృద్ధిని సాధించలేము. శాంతి కోసం మనందరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇవన్నీ ఎందుకు చేస్తున్నారో ప్రతివారూ ఆలోచించాలి. వీరి కి ఇంత ధైర్యం ఎలా వస్తుందీ అంటే అనేక సందర్భాలలో ఏదో ఒక రాజకీయ పార్టీ వారి వెనక ఉంటుందనే అభిప్రాయం ఈరోజు మనకు కనిపిస్తోంది. ఒకసారి రూలింగులో మనం ఉంటే, మరొకసారి వాళ్లుంటారనే పద్ధతిలో కాకుండా, మైసూరారెడ్డి గారు చెప్పినట్లు, ఆల్‌పార్టీ కమిటీస్ వేయండి. అందరినీ కూర్చోబెట్టండి. అక్కడున్న ఎలైటెడ్ పర్సన్సును, సొసైటీలో పేరున్న వారిని కమిటీ ప్రతినిధులుగా చేసి, టెన్షన్స్ తగ్గించడానికి కృషి చేసి, ఈ ముఠా కక్షలను దూరం చేయాలి. శాంతి, సామరస్యం నెలకొల్పబూనినప్పుడే ఈ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తూ, అక్కడ ఆఫీసర్సులో 'రూలింగులో ఉన్నారా, అపోజిషనులో ఉన్నారా, ఎవరు డబ్బులిస్తారు, ఎవరు ఇవ్వరు' అనేది ఉండకూడదు. డబ్బులు తీసుకుని ఒక రాజకీయ పక్షం పేరు చెబుతారు. తర్వాత మరొకరి పేరు. కాబట్టి ముందుగా ఆఫీసర్సును కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉంది. నిష్పక్షపాతంగా చూడాల్సిన బాధ్యత వారి మీద ఉంది. ఆ రకంగా నిష్పక్షపాతంగా ఉండని వారి మీద చర్య తీసుకోవాలి. ఇది ప్రత్యేకంగా ఈ కేసుకే కాదు. ఈ రకమైన అనేక సందర్భాలలో, అనేక కేసులలో ఈ రకమైన విషయాలు మన దృష్టికి వస్తున్నాయి. వాటిని మనం కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తూ, ఈ యొక్క హత్యలను తీవ్రంగా ఖండిస్తూ, దీనికి బాధ్యులయిన వారిపై వెంటనే చర్య తీసుకోవాలని, వారికి పనిష్మెంటు ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 12.30

SRI ASADUDDIN OWAISI: Sir, my Party condemns the killing of seven Congress activists, which took place at Macherla, Guntur district. This Government has formed a Cabinet Sub-Committee to deal with faction feuds. The Cabinet Sub-Committee, in their report, made some recommendations and to meet those ends this Government created an IGP exclusively for Rayalaseema. But, faction killings continue unabatedly and there is no stoppage for that. Between 1990 and 2,000 some 414 people were killed in faction feuds and the Government is unable to control all these things. I want to quote certain figures. In March, 995 eight Congress workers were killed by the TDP workers in Anantapur district when they were travelling in a Zeep. The Zeep was exploded because of a land mine put there. Eight Congress men were killed by bombs in October, 1998 in Kurnool district. Again, on 11th April, 2000 seven Congress workers were murdered in Cuddapah district. We had faction killings in Hyderabad. On 25th November,2000 some 25 innocent people lost their lives and more than 45 people were injured in the incident. Sir, our Party totally condemns these faction killings wherever they take place and whether they belong to Congress or TDP. There should be an end to it. I want to know from the Hon'ble Home Minister . . .

శ్రీ బి . జనార్ధన్ ః మేము అడిగింది ఏమిటంటే, కాంగ్రెస్‌వారిదే చెబుతున్నారు . టిడిపి వారిది కూడా చెప్పాలని చెప్పాను . వన్‌సైడ్ చెబుతున్నారు . రెండు వైపులా చెప్పాలని కోరుతున్నాను .

ఛైర్మన్ ః మీ ఛాన్స్ వచ్చినపుడు మీరు మాట్లాడండి . వారు చెబుతున్నారు కదా ?

SRI ASADUDDIN OWAISI: Sir, these faction killings also spread to the adjoining districts of Guntur and Prakasam in the Coastal Andhra. I want the Government to be very firm on this. You immediately ensure that the culprits are brought to book because we cannot continue with this sort of activities. The people who belong to various factions are creating havoc in Hyderabad. You take the examples of Jubilee Hills, Banjara Hills and Srinagar Colony. Who are these people? These are the same people who are killing people in Rayalaseema, Guntur and Prakasam districts and coming to Hyderabad with bombs and weapons in their cars. What are the Police doing? There are various examples in Jubilee Hills. From 1976 the innocent people who have owned their land cannot build their houses on their land there. They are creating legal disputes. Their goondas are going and staying on their lands. I want the Government to take action on these people. There should be an end to the activities of these people.

In the last few months 150 gun licences were issued to the TDP men. What are the grounds or reasons for issuing gun licences? There should be a policy for issuing gun licences. As the Hon'ble Member has just said that if there is a threat perception to any Members whether belonging to Congress or TDP or BJP or MIM you immediately take a note and ensure that those Members are given proper protection.

What I request the Government through you is that you order CBI enquiry and let facts come out because aspersions were cast on the integrity of this Government. It is a clear-cut fact that the people who have committed the seven murders belong to the ruling party. Therefore, let the enquiry be done by CBI. You immediately suspend the concerned C.I and let the facts come out because the Chief Minister has also condemned these killings. He has suspended one MLA's son. You are following all these things. You are a ruling party and if the enquiry is done by CB.,CID the enquiry officer works under you and your political commands and wishes will come in the process. So, the principles of natural justice demand that there is need for CBI enquiry. You suspend the concerned C.I and if the enquiry proves that he is not involved - fine - no problem and you can reinstate him. This is the demand of our Party, Sir.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, ఈ ఫ్యాక్షనిజంకు సంబంధించి దీనిని రూపుమాపాలని స్వర్ణాంధ్ర చేయాలని ప్రభుత్వం ఎంతో పట్టుదలగా ఉందని ప్రతిసారీ ప్రకటన చేస్తునే వున్నారు . ఐటిల సంఖ్య పెంచారు . ఈ ఫ్యాక్షన్‌ను కర్బ్ చేయడానికి నిష్ణాతులైన వారిని నిపుణులను అపాయింట్ చేస్తున్నాము, కర్బ్ చేస్తున్నాము

అంటున్నారు . ఇది ఒకేవైపు చేస్తున్నారా లేకపోతే రెండువైపులా చేస్తున్నారా ? అంతా ఒకరి ఫీడింగ్ అన్నారు . వారు ఎవరు ? ఈ ఉదంతానికి సంబంధించి తమరిద్వారా ప్రభుత్వాన్ని అడిగే అంశం ఏమిటంటే, బాంబులు తయారుచేస్తున్నారు అని చెప్పారు . కందికుంట్ల గ్రామంలో బొప్పాయితోటలో బాంబులు ఉన్నాయనే పేరుతో కేసు రిజిస్టర్ చేశారని ఉంది . వారి గ్రావిటి చూపించారు . దానికి గ్రేట్ సిఎం గారు కండిషనల్ బెయిలు ఇచ్చారు . వారు పోలీసుస్టేషన్‌కు వెళుతుంటే, పోలీసుస్టేషన్ సమీపంలో బాంబులతో మరణించారు . దాడి జరిగింది . ఈ బొప్పాయితోటలో తయారు కాబడిన బాంబులు వారి దగ్గరకు వెళ్లాయా ? అదర్‌సైడ్ ఏమీ చేయలేము కర్బ్ చేస్తున్నామని ప్రభుత్వం చేతులు కడుక్కున్నా గానీ కడుక్కునేవిధంగా ఉందా ఆలోచించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . మరొక విషయం . మారణకాండలో 7 మందిని చంపారు . ఆఖరుకు పిల్లవాడు కోటిరెడ్డి కొడుకును కూడా దారుణంగా చంపారు . శత్రుశేషం వుండవద్దు, మాకేమిలే, మరేదైనా శత్రుశేషం, రుణశేషం వుండకుండా మనకు సాగుబాటు ఉందని చేసుకుంటున్నారు అని గ్రామాలలో చెబుతారు . లేకపోతే ఎలా జరిగింది . 7 మందిని చంపడమంటే ఇంతకంటే దుర్మార్గమైన చర్య ఇంకా ఏముంటుంది ? ఇంతకంటే ఆలోచించవలసిన విషయం ఇంటెలిజెన్స్ ఫోర్స్ ఉంది . దానికి సంబంధించి ఏమయినా సగంవైపు మాత్రమే సెన్స్ పనిచేస్తుందా ? అపోజిషన్‌కు సంబంధించి సమాచారం ఉంటుంది, ఔట్ గోయింగ్‌కు సంబంధించి సమాచారం రావడంలేదా ? లారీని మారణాయుధాలతో పట్టుకుని పోలీసుస్టేషన్ సమీపంలో, ఎక్కడో దట్టమైన అడవులలో కాదు, ఆవిధంగా చంపుతుంటే ప్రభుత్వం గానీ ఇంటెలిజెన్స్ గానీ వారి కొమ్ము కాస్తున్నదని విజ్ఞులు అంటున్నారు . దానికివారు ఏ రకంగా మాకు మేము పునీతులం అని చెప్పుకున్నా కారు . ఎప్పుడూ గానీ రాజ్యంలో దుష్టశిక్షణ శిష్టరక్షణ జరుగుతుంది అని తలుస్తారు . కాని ఇక్కడ అది కాదు . దుష్టశిక్షణ పేరుతో ప్రతిపక్షాలు లేకుండా చేసే పరిస్థితి ఏర్పడుతుందేమో అనిపిస్తున్నది . ఒకవైపు నుండి మనం ఆలోచిస్తే మనం ఎక్కడకు పోతున్నాము ? గౌరవ హోంమంత్రిగారు ప్రతినిత్యం డైనమిక్‌గా ఎన్నోరకాల చర్యలు ఇనీషియేట్ చేస్తున్నారు . ఈ పరిస్థితి చూస్తుంటే, నేను తిట్టినట్లు తిడతాను, నువ్వు అలిగినట్లు అలుగు వచ్చిన చుట్టం తనం త తానే తప్పించుకుని వెళతాడు అనే పద్ధతిగా, తప్పించుకున్న కొద్దిసేపటికి వారిలోవారు చుట్టం వెళ్లిపోయాడని మాట్లాడుకుంటుంటే, నేను తప్పించుకుపోలేదు ఇక్కడేవున్నాను, మీరిద్దరూ పన్నిన వ్యూహం నాకు తెలుసు అని అన్నారుట . హోంమంత్రిగారు కూడా అదేవిధంగా వారిమీద చర్యలు తీసుకున్నట్లే తీసుకుని, వారు ఒణికిపోయినట్లు పోయి – అనేకరకాలుగా ఆంధ్రప్రదేశ్‌ను ప్రశాంతమైన ఆంధ్రదేశంగా చేస్తామని అన్నారు . ఇదేనా ప్రశాంతత ? అధికార పక్షానికి సంబంధించి సస్పెండ్ చేస్తే సరిపోతుందా ? పోలీసు అధికారులు పోలీసు అధికారుల మాదిరిగా వ్యవహరిస్తున్నారా ? పోలీసు స్టేషన్లను పరిశీలించండి . ప్రతిపక్ష కార్యకర్తలు, నాయకులు పోతే వారి దరఖాస్తు టేబుల్ మీద ఉంటుంది . అధికార పక్షం నుండి పోతే వెంటనే ఎఫ్ ఐ ఆర్ ఇష్యూచేసి పంపుతారు . అవునా కాదా ? ఇవన్నీ తేల్చుకోకుండా మీ పోలీసు అధికారులు ఒక స్టేట్‌మెంట్ చేసి పంపితే, దానిపై ప్రభుత్వం ఒకస్టేట్‌మెంట్ చేసి అంతా సరిగానే వ్యవహరిస్తున్నామని అంటే, ఇంతకుముందు పెద్దలు చెప్పినట్లు పిల్లికండ్లు మూసుకుని పాలు తాగుతుంది, నన్ను ఎవరూ చూడడంలేదని అనుకుంటుంది . అందరూ చూస్తారు, అయ్యో దొంగపిల్లి పాలుతాగుతుంది అని అంటారు . మీరు స్టేట్‌మెంట్ ఇచ్చినా సరిపోదు, ఒకవైపు దళితుల మీద దాడులు విపరీతంగా పెరిగాయి, దళిత మహిళల మీద అత్యాచారాలు పెరిగిపోతున్నాయి . ఏ ఒక్కరి మీద, ఏ రకంగా తీసుకుంటే ఫీడింగ్ ఏ రకంగా వర్ధిల్లుతుంది ?

మ.12.40

పచ్చని పొలాలలాగ వీరి మీద దాడులు కూడా వర్ధిల్లుతున్నాయి. మరి మనం పట్టీపట్టనట్లుగా ఎందుకు వుంటున్నాము? సరే, మన ప్రభుత్వ సామర్థ్యం వల్ల పోలీసులు తప్పుడు అలవాట్లను నేర్చుకుంటే, అందువల్ల ఈనాడు ప్రతిపక్షాలు నష్టపోతున్నాయి,

లేకపోతే మరొకరు నష్టపోతున్నారని మనం అనుకుంటే, ఈ తప్పుడు అలవాట్లనే వారు మన మీద మరొక రోజున అమలు చేస్తారు. ఆ రుచి మరిగిన తరువాత, దానిని మీనుంచే చవి చూస్తారు.

నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఒకటే. ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించదలచుకుంటే ఒకటే ఆలోచించాలి. ఆ పర్టిక్యులర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అంతా వాచ్ చేసి కేసు ఎందుకు రిజిస్టర్ చేసారు? అవతలి వారు అంత గ్రావిటీతో దాడి చేయాలని చూస్తూ వుంటే, కళ్లు అప్పగించి చూసాడా? లేకపోతే పోలీసు డ్రెస్‌ను అవమానపరిచాడా? లేకపోతే పాలకపక్షానికి సేవకుడిగా పనిచేసారా? మనం ప్రతి రోజూ చూస్తున్నాము, ఈ మధ్యన పోలీసు దుస్తులలో వచ్చి, దాడులు చేస్తున్నారు, జాగ్రత్త అని మన ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఈ విధమైన పరిస్థితి ఎందుకు వస్తోంది? ఈ పరిస్థితులన్నీ ఆలోచించి, ఇప్పటికైనా సరే సరియైన చర్యలు తీసుకోవాలి. తప్పుడుగా వ్యవహరించారు, పక్షపాతంతో వ్యవహరించి ఒక వర్గాన్ని నాశనం చేయడానికి దోహదపడ్డారని అందరూ అంటున్నారు.

సంబంధిత పోలీసు అధికారుల మీద తక్షణమే చర్య తీసుకోవలసిన అవసరం వుంది. ఈ విధమైన ఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ జరిగినా, ఎలా జరిగినా, సమాన్య ప్రజానీకం నాశనం అవుతున్నారు, అట్టడుగు వర్గాల వారు నాశనం అవుతున్నారు. దీనిని కర్బ్ చేయాలని మా సి.పి.ఐ.(ఎం) వారు అనేకసార్లు చెప్పడం జరిగింది. కాకపోతే దీనికి సంబంధించిన ఎంక్వైరీ మా అంతట మేమే వేస్తాము అని ప్రభుత్వం భావిస్తే కనుక, మీ ద్వారా జరిగే పరిశీలన అంత సక్రమంగా వుండకపోవడం వల్లనే రోజు రోజుకూ నేరాలు పెరుగుతున్నాయని చెప్పక తప్పదు. అందుకని, మీకు చిత్తశుద్ధి వుంటే నిష్పక్షపాతంగా, ఒక ఉన్నత స్థాయి న్యాయ విచారణ జరిపించండి, వాస్తవాలు బయటకు వస్తాయి. దోషుల మీద తగిన చర్యలను తీసుకోండి.

ఫాక్షనిజమ్ మీద ఉక్కు పాదం మోపుతామని అంటున్నారు, కాని ప్రభుత్వం మీద, ప్రభుత్వ పాలకుల మీద ఉక్కు పాదం పెడుతున్న పరిస్థితి వుంది, రేపు మీ పాలనను శాసించే పరిస్థితి వస్తుంది. అక్కడో, ఇక్కడో ఒక రౌడీ షీటర్‌ను కాల్చివేస్తే సరిపోదు. మీరు సరియైన పద్ధతులలో శాంతిభద్రతలను రక్షించాలనుకుంటే, ఎక్కడ ఏమి జరుగుతోందో ఆలోచించండి. మీ పోలీసు ఉన్నతాధికారుల సంపాదనను ఒకసారి చూడండి. కోట్లకు పడగలెత్తిన వారున్నారు. క్రింది స్థాయిలో ఏమీ చేయకపోతేనే అది అక్కడిదాకా పోతుందా అనే విషయం ఆలోచించినట్లయితే ఈ విషయంలో కొంత కంట్రోల్ వుంటుంది తప్ప మరొకటి కాదు. ఫాక్షనిజమ్ వైపు ఎవరు ఎక్కడ మొగ్గు చూపించినా, ముఖ్యమంత్రిగారు డైనమిక్‌గా అణచివేస్తానని అంటున్నారు. కాని అది యథాతథంగా తలెత్తుతూనే వుంది. ఈ విషయాన్ని కొంత ఆలోచించవలసిన అవసరం వుంది.

ప్రభుత్వం తక్షణమే ఈ అధికారులను సస్పెండ్ చేయాలి, న్యాయ విచారణకు ఆదేశించి, వాస్తవాలను బయటకు లాగాలి. ఈ విషయంలో ప్రభుత్వం నేనే విచారణ జరిపిస్తానని చెప్పి గతంలోలాగ ఈ ఆరోపణలను ప్రక్కకు నెట్టివేస్తే మిమ్మల్ని చరిత్ర క్షమించదని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, వాస్తవాలను ఆలోచించాలని, న్యాయ విచారణకు సిద్ధ పడాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్.ప్రకాష్‌రెడ్డి (నరసంపేట) : అధ్యక్షా, మాచర్ల – దుర్గి రహదారిలో, ఆత్మకూరు జంక్షన్ దగ్గర, 10వ తారీఖునాడు ఉదయం 10.15 గంటలకు జూలకంటి సాంబిరెడ్డి మరియు ఆరుగురు వ్యక్తులు హత్యకు గురైన విషయం చాలా దురదృష్టకరమైన సంఘటన. ఏ రాజకీయ పార్టీ సపోర్ట్ చేస్తున్నది అని కాకుండా, ఒక వ్యక్తి ప్రాణాన్ని తీయడం అనే విషయాన్ని ప్రతి పార్టీ, ప్రతి వ్యక్తీ ఖండించవలసిన అవసరం వుంది. ఈ విషయంలో మా తెలుగుదేశం పార్టీ చాలా స్పష్టమైన విధానాన్ని అనుసరిస్తూ, తమ స్పష్టమైన విధానాన్ని గురించి చెప్పడం కూడా జరిగింది, పార్టీపరంగా కూడా దీనిని ఖండించడం జరిగిందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇది జరగడానికి కారణమేమిటనేది కూడా ఆలోచించవలసిన అవసరం వుంది. ఆ గ్రామంలో రక్త సంబంధీకుల మధ్యన జరిగిన ఒక వర్గ పోరు అని సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం కూడా వుంది. ఎందుకంటే, జూలకంటి సాంబిరెడ్డి, జూలకంటి హనుమా రెడ్డి, జూలకంటి బ్రహ్మారెడ్డి అనే వారు ఒకే కుటుంబానికి సంబంధించిన అన్నదమ్ముల పిల్లలు. వర్గ ఆధిపత్యం గురించే ఈ విధంగా చేయడం జరుగుతోంది. 27-12-1999 నాడు హనుమారెడ్డిగారు కూడా హత్యకు గురి కావడం జరిగింది. మరణించిన సాంబిరెడ్డిగారు ఆ సంఘటనలో వున్నారు, వారి మీద కేసు రిజిస్టర్ చేయడం కూడా జరిగింది, అది కోర్టులో పెండింగ్‌లో వున్న విషయాన్ని కూడా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఏది ఏమైనా, రక్త సంబంధీకుల మధ్య కాని, ఫాక్షనిస్టుల మధ్య కాని, జరిగిన ఇటువంటి సంఘటనలను ప్రతి ఒక్కరూ కూడా ఖండించవలసిన అవసరం వుంది. ఇటువంటి సంఘటనలు ఆ ప్రాంతం వెనుకబాటు తనానికి ఉపయోగపడతాయి కాని, అభివృద్ధికి దోహదపడవు. అదే కాకుండా, గత 6 సంవత్సరాలుగా మీరు చూస్తున్నారు, తెలుగుదేశం ప్రభుత్వం ఫాక్షన్స్‌ను రూపు మాపాలి, అభివృద్ధి పథంలో ముందుకు పోవలసిన అవసరం వుంది అనే విధానంలో వున్నది. అందుకు సంబంధించి, ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో పనిచేస్తున్న విషయం కూడా మీకు అందరికీ తెలిసిందే. ఈ రోజు రాయలసీమకు సంబంధించి కాని, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు సంబంధించి కాని, తెలంగాణా జిల్లాలకు సంబంధించి కాని, వెనుకబాటు తనం అక్కడ వుందీ అంటే, అక్కడ ఇటువంటి ఫాక్షనిస్టు లీడర్లు, ఎక్స్‌ట్రీమిస్ట్‌లు వుండడం వల్లనే జరుగుతోంది కాబట్టి ప్రతి ఒక్కరం, ఏ రాజకీయ పార్టీ అధికారంలో వుండగా ఎంత జరిగిందీ అనేది బేరీజు వేసుకుని, మీ కంటె మేము తక్కువ చేసాము, మా కంటె మీరు ఎక్కువ చేసారు అనేది కాకుండా, అన్ని రాజకీయ పార్టీలూ దీని మీద ఆలోచించి, ఐక్యంగా ముందుకు పోయి, ఇటువంటి వాటిని రూపుమాపడానికి కృషి చేయాలి.

నా కంటె ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చేసిన సూచనలతో నేను ఏకీభవిస్తున్నాను. ఎక్కడైతే ఇటువంటి ఫాక్షనిజమ్, వర్గపోరు వున్నదో, వాటిని రూపు మాపడానికి ఆల్ పార్టీస్‌తో ఒక కమిటీని ఏర్పాటు చేసి వర్గపోరు ఎవరి మధ్యన వున్నదో, వారిని పిలిపించి మాట్లాడి, దానిద్వారా వారి కుటుంబాలు ఏ విధంగా నష్టపోతున్నాయి, ఆ కుటుంబ పెద్ద మరణించడంవల్ల వారి పిల్లలు భవిష్యత్తును ఏ విధంగా కోల్పోవడం జరుగుతోంది అనేది వారికి ఎక్స్‌ప్లెయిన్ చేసి, వారిని సక్రమమైన మార్గంలోకి తీసుకురావడానికి కృషి చేయడానికి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకొన్నప్పటికీ, ఇంకా కొన్ని చర్యలను తీసుకోవలసిన అవసరం వుంది.

పోలీసు వ్యవస్థ గురించి కొన్ని విషయాలను చెప్పారు. పోలీసు వ్యవస్థ అనేది ఈవాళ తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాత ఏర్పరచుకున్నది కాదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ వున్న వ్యవస్థ. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వుంది, తెలుగుదేశం ప్రభుత్వం వుంది. ఏ ప్రభుత్వం వున్నా ఆ అధికారులు అక్కడే వుంటున్నారు. అధికారంలో వున్నపుడు వారు న్యాయబద్ధంగా పనిచేయడానికి కృషి చేస్తున్నారు. అది మనకందరికీ తెలుసు. మనం ప్రతిపక్షంలో వున్నాము కనుక వారిని డీ-మోరలైజ్ చేసే విధంగా మాట్లాడడం కాకుండా కేసుకు సంబంధించి వారు న్యాయం చేకూర్చే దిశలో చర్యలు తీసుకునే విధంగా సూచనలను ఇవ్వవలసిన అవసరం వుంది. ఇందులో ఎటువంటి ఇన్‌వాల్వ్‌మెంట్ లేకుండా దోషులను శిక్షించడానికి పోలీసు వ్యవస్థ చర్యలు తీసుకుంటుందనే నమ్మకం కూడా మాకు వుంది.

మిత్రులు మాట్లాడుతూ దీనిని సి.బి.ఐ.కి ఇవ్వాలని అన్నారు. దీనిని సి.బి.ఐ.కి ఇవ్వవలసిన అవసరం వుందని నేను అనుకోను. మన పోలీసు వ్యవస్థ ఇంతకంటె జటిలమైన సమస్యలు వచ్చినపుడు నిర్దోషులను రక్షించడమే కాకుండా, దోషులను

శిక్షించిన సందర్భాలు కూడా మన దృష్టిలో వున్నాయి. ఎంత వీలైతే అంత తొందరలో పోలీసు అధికారులు చర్య తీసుకుని, మరణించిన కుటుంబాలకు న్యాయం చేకూర్చాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ను. 12 . 50

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ఈ యొక్క సంఘటనపైన గౌరవ శాసనసభ్యులు ప్రతిస్పందిస్తూ కొన్ని విషయాలు లేవనెత్తారు . ముఖ్యంగా మైసూరా రెడ్డిగారు కేసు వివరాలు, అక్కడి పోలీసు అధికారులు, సిఐ సరైనవిధంగా స్పందించకుండా పక్షపాత ధోరణితో వ్యవహరించారు, అదేవిధంగా ఎవరో బాంబులు తయారు చేస్తుంటే వాళ్లమీద కేసు పెట్టారు . గన్‌మ్యాన్‌లను ప్రొవైడ్ చేయడంలో కూడా పక్షపాతధోరణితో వ్యవహరించారని అన్నారు . ప్రభుత్వపరంగా ఎలాంటి పక్షపాత ంతోనూ, ఏదో ఫ్యాక్షన్‌ను పెంచాలనే ఆలోచన గాని, ఒక వర్గాని కాపాడాలనే దృక్పధంతోగాని ప్రభుత్వం ఆలోచన చేయడంలేదని గౌరవ శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను . బాంబులు తయారుచేసే కేసు పెట్టిన విషయం, వారు బాంబులు తయారుచేస్తుంటే ఇద్దరు చనిపోయారు, కోటిరెడ్డి, రమణా రెడ్డి, వెంకట రెడ్డి చనిపోవడం జరిగింది, సాంబిరెడ్డి అనే చనిపోయిన వ్యక్తికి కూడా బాంబుల తయారీలో దెబ్బలు తగిలాయి . ఆ విధంగా క్లియర్‌గా వుంటేనే కేసు పెట్టడం జరిగింది . అదేవిధంగా సి ఐ గురించి చెప్పారు . సంఘటన జరిగిన తరువాత సమాచారం అందిన అరగంటలోపలనే పోలీసు వెళ్లి గాయపడినవారిని హాస్పిటల్‌కు తీసుకొని వెళ్లారు . పోలీసులు చాలా ప్రాంప్ట్‌గా యాక్ట్‌చేసి, విషయం తెలియగానే డి ఐజి గారు బయలుదేరి వెళ్లి సంఘటనా స్థలాన్ని చూడడం జరిగింది . ఒకే సైడ్ నుండి కేసుపెట్టారని గౌరవ శాసనసభ్యులు అనడం జరిగింది. అవతలి సైడ్ నుండి వాళ్లు వెపన్స్ తీసుకుని పోతున్నప్పుడు 11 . 1 . 2000 నాడు శ్రీనివాస రెడ్డి గుంపుపై కేసు నమోదు చేశారు . ఈ సైడ్ వారిపై కూడా కేసులు పెట్టడం జరిగింది . సాంబిరెడ్డి గ్రూపుకు సంబంధించిన వ్యక్తి , బ్రహ్మారెడ్డి అనేవ్యక్తి బోర్లు పాడుచేశారని ఒకకేసు వారి మీద కూడా రిజిస్టర్ అయింది . గన్‌మ్యాన్‌లకు సంబంధించినంతవరకు లక్ష్మారెడ్డి గారికి గానీ , బ్రహ్మారెడ్డిగారికి గానీ పేమెంట్ బేసిస్‌మీద గన్‌మ్యాన్‌లను ఇవ్వడం జరిగింది . ప్రతి ఒక్కరికీ గన్‌మ్యాన్‌ను ఇవ్వాలంటే సాధ్యమయ్యేది కాదు . ఒక గన్‌మ్యాన్‌ను ప్రొవైడ్ చేయాలంటే ప్రభుత్వానికి సంవత్సరానికి ఒక లక్ష అవుతుంది . ఫ్యాక్షన్‌లో వున్న ప్రతి ఒక్కరికీ గన్‌మ్యాన్‌ను ప్రొవెడ్ చేయాలంటే సాధ్యం కాదు . ఈ మధ్యకాలంలో గన్‌మ్యాన్‌లను చాలావరకు తగ్గించాము . ఎక్స్‌ట్రీమిస్ట్ సమస్య వున్నవారికి, ఏదయితే పేపర్లో ప్రజాప్రతినిధులపైన ప్రకటనలు చేస్తున్నారో వారికి మాత్రమే గన్‌మ్యాన్‌లను ఇవ్వడం జరిగింది . ఆ ఫిగర్స్ కావాలంటే కూడా ఇవ్వడం జరుగుతుంది . ఆ విధంగా సిన్సియర్‌గా చిత్తశుద్ధితో, ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలనే ఉద్దశ్యంతో ముందుకు పోతున్నది . ఇంద్రసేనా రెడ్డిగారు, ఫ్యాక్షన్ సమస్య గురించి చెప్పడం జరిగింది . రాష్ట్రం మొత్తం ఫ్యాక్షన్ గ్రామాలు ఎన్ని వున్నాయి ? వీటిని జనరలైజ్ చేసి మాట్లాడకుండా , రాయలసీమలో ఫ్యాక్షన్ వున్నా ప్రత్యేకించి ఉన్న గ్రామాలను ఐడెంటిఫై చేశాము . 347 గ్రామాలలో ఫ్యాక్షన్ ఉందని తేలడం జరిగింది . అది కూడా ఒక్కొక్క గ్రామానికి ఒక రకమైన కారణాలు వున్నాయి. ఆ కారణాలు ఎనలైజ్ చేసి, ఇది ఏవిధంగా వస్తున్నది, మూలకారణం ఏమిటి చూచి, కొంతవరకు పోలీసులు చొరవ తీసుకుని కమిటీలను ఏర్పాటుచేసుకుని వాటిని పరిష్కరించడానికి చొరవ చూపుతున్నారు . వెపన్‌ను కూడా ఎప్పటికప్పుడు సీజ్ చేస్తు, 440 ఈ సంవత్సరం సీజ్ చేశాము . ఇప్పటివరకు 4 వేలు సీజ్ చేయడం జరిగింది . ఈ విధంగా చాలా ఎఫెక్టివ్‌గా పనిచేయడం వలన ఫ్యాక్షన్ మర్డర్స్ చాలావరకు తగ్గుముఖం పట్టడం జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . వీటిని ఇంకా తగ్గించాల్సిన అవసరం ఉంది . ఇంకా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది .

అసదుద్దీన్ ఒవైసీగారు మాట్లాడుతూ, గన్ లైసెన్సుల గురించి, ఫ్యాక్షన్‌కేసుల్లో క్రిమినల్స్ హైదరాబాదు చట్టుప్రక్కల స్థిరపడడం గురించి చెప్పారు . ఇది చాలావరకు వాస్తవం . మిగతా ప్రాంతాలకు ఈ సమస్య వ్యాపించుతూ, వారు ఈజీ మనీకి అలవాటు పడుతున్నారు . కుటుంబకక్షలతో, వ్యక్తిగత ప్రతిష్టకోసం చేసుకుంటున్నారు . ముఠాలు ఏర్పాటు

చేసుకుంటూ, కంట్రాక్టుల మాదిరిగా వీరి కార్యక్రమాలు చేసుకుంటూ, ఇల్లీగల్‌గా డబ్బులు వసూలు చేసుకుంటూ, అభివృద్ధి నిరోధక శక్తులుగా మారుతున్న పరిస్థితిలో హైదరాబాదు చుట్టుప్రక్కల ప్రాంతాలలో చేరారు . వారిపైన వాచ్ పెట్టడం జరిగింది . వారి మూవ్‌మెంట్, ఫ్యాక్షన్స్ ఏ విధంగా ఉందంటే వారు కొన్ని క్లబ్బులు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు . ఈ విధంగా ఇల్లీగల్ యాక్టివిటీస్‌ను అణచివేయడానికి ప్రయత్నం చేస్తూ చాలా పకడ్బందీగా కంట్రోల్ చేస్తున్నాము . ఏది నోటసులోకి వచ్చినా ఇమీడియట్‌గా యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని మీద్వారా గౌరవ శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను . నర్సింహయ్యగారు రూలింగ్‌పార్టీ గురించి, జరుగుతున్న కొన్ని సమస్యల గురించి ప్రస్తావించారు . ఈరోజు పార్టీ అనే పక్షపాత ధోరణితో పనిచేయాల్సిన అవసరం లేదు . ఇది కొత్తగా వచ్చింది కాదు మా పార్టీ మ్యానిఫెస్టోలోనేపెట్టాము, ఫ్యాక్షనిజం త గ్గిస్తామని చెప్పడం జరిగింది . ఇది కొన్ని సంవత్సరాలుగా జరుగుతోంది, ముఠాకక్షలను తగ్గించడానికి ఏమిచేస్తే బాగుంటుందని సీరియస్‌గా అందరూ ఆలోచన చేయాలి . దీనివలన రాజకీయంగానూ, ఆర్థికంగానూ చాలా సమస్యలు వస్తున్నాయి . ఆ యా ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందని పరిస్థితి వుంది . ఫ్యాక్షన్ కార్యక్రమాలున్న జిల్లాలకు గానీ , గ్రామాలకు గాని పరిశ్రమలు రావడంలేదు . అభివృద్ధి సరిగా సాగడంలేదు . అందువలన వీటన్నింటిని రాజకీయాలకు అతీతంగా ఆలోచించి ఎంత త్వరగా ఈ సమస్యకు పరిష్కారమార్గం కనుగొంటే ఆ ప్రాంతాలు అంతముందుకు తీసుకొని వెళ్లేదానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది . ఇంపార్షియల్‌గా ఉండాలని కూడా చెప్పడం జరిగింది . I am telling all the officers very frankly. ఎలాంటి పాలిటిక్స్‌కు పోకుండా సమస్య పరిష్కారం కావాలనే ప్రభుత్వ విధానంగా ముందుకు పోవాలని చెప్పాము . విచారణకు ఇతర ప్రాంతాల నుండి ఆఫీసర్స్‌ను వేశాము . లోకల్‌గా పనిచేసిన వారిని కాకుండా ఇతర ప్రాంతాల వారినే వేశాము . మీకు తెలుసు, మాకు తెలుసు అధికారులు ఏవిధంగా ఎఫెక్టివ్‌గా పనిచేస్తున్నారనేది . అందరూ సహకరించినపుడు ఈ సమస్య పరిష్కారం అవుతుంది, తద్వారా ఆ ప్రాంతం అభివృద్ధికి అది దోహదపడుతుందని గౌరవ శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను . డిస్ట్రిక్ట్ కమిటీలకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు . ఆల్‌పార్టీ కమిటీ కావాలంటే వేసుకుందాము, అందులో కూడా స్వచ్ఛంద సంస్థలకు చెందినసభ్యులు జాయిన్ అయితే ఎటువంటి అభ్యంతరం లేదు . ఆ విధంగా పెర్‌ఫార్మెన్స్ చేస్తే బాగుంటుందని మేము ఆశిస్తున్నాము . 1, 2 డిమాండ్లు అడిగారు, సిబి ఐ ఎంక్వయిం వేయమని డిమాండ్ చేశారు . సి ఐ పైన యాక్షన్ తీసుకోవాలని గౌరవసభ్యులు అడిగారు . నేను ఉన్నతాధికారులతో తప్పనిసరిగా ఎంక్వయిరీ చేయంచుతాను if there is any lapse on the part of the C.I. ఇందులో అధికారులు ఎలాంటి ప్రయత్నం, పార్షియాలిటీ చూపించినా అందులో వారిపైన కూడా చర్య తీసుకోవడం జరుగుతుందనీ, దీనిని ఒక సీనియర్‌మోస్ట్ అధికారితో ఎంక్వయిరీ చేయించడం దరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ఎంక్వయిరీ పొరబాటని తేలితే ఖచ్చితంగా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ ఎస్. ఎ. ఖలీల్ భాషా (కడప) : అధ్యక్షా, సిబి ఐ ఎంక్వయిరీ అవసరం లేదని చెప్పారు . ఎందుకంటే కడపలో రాయలసీమ గ్రామీణబ్యాంకు ఛైర్మన్‌ను పట్టపగలు తల్లి ఎదురుగా ఇంట్లో హత్యచేయడం జరిగింది .

మ.1.00

జిల్లాలో హత్య జరిగితే జిల్లా అంతా చాలా వణికి పోయింది. చాలా టెన్షన్‌లోకి వచ్చింది. దీనిపైన పోలీసు యంత్రాంగం పైన కూడా అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఆ రోజు ఆ కల్ప్రిట్స్‌ను పట్టుకోగలిగారు. దానికి కారణమైన ఒక బ్యాంకు మేనేజరును , తరువాత హైయ్యర్ ఎసోసియేటర్‌ను పట్టారు. ఆ విధంగా యిప్పుడు మన రాష్ట్ర పోలీసులు, పోలీసు యంత్రాంగం తప్పకుండా ఎఫెక్టివ్‌గా వుంది. మనం కొంత టైము యిస్తే తప్పకుండా ఫలితాలు చూపిస్తారు. కాబట్టి సి.బి.ఐ. ఎంక్వయిరీ వేసే అవసరం లేదు.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, నిజంగా హోమ్ మంత్రి గారూ, మీరు ఆలోచన చేస్తే జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమైనదని ఒట్టిగా అనుకోవద్దు. పోలీసు వ్యవస్థకు, పోలీసు యంత్రాంగానికి యిది అవమానకరమని మీరు చెపుతున్నారు. కేవలం ఫ్యాక్షనిస్ట్ విలేజ్‌లు 340 వున్నాయని మీరు అంటున్నారు. ఆ 340 గ్రామాలలో I am sure that they are spread over about 100 to 120 police stations. ఎందుకంటే కొన్ని ఏరియాలలోనే కాన్సంట్రేట్ అయి వున్నాయన్నారు. 100, 120 పోలీసు స్టేషన్స్‌లో పోలీసు ఆఫీసర్లు రాగద్వేషాలకు పూర్తిగా అతీతంగా వుండాలి. ఒక్కొక్క పోలీసు స్టేషనులో 4,5 సంవత్సరాలుగా లక్కవేసుకుని అతుక్కున్నట్లుగా అతుక్కున్నారు. లక్షలాది రూపాయలను సంపాదించుకుంటున్నారు. అలాంటి వారిని మీరు పట్టించు కోవడం లేదు. మీరు ఖచ్చితంగా ఈ 100, 120 పోలీసు స్టేషన్స్‌లో వీలుంటే సిక్స్ పాయింట్ ఫార్ములాను కూడా పక్కకు పెట్టి , తెలంగాణా నుంచి రాయల సీమకు పంపించండి . రాయలసీమకు ఎక్కడయితే అవసరమో అక్కడకు మంచి ఎఫెక్టివ్ ఆఫీసర్లను పంపించండి.

ఎట్టి పరిస్థితులలోనూ శాంతి భద్రతలను కాపాడవలసిన బాధ్యత, పవిత్ర కర్తవ్యం, ప్రథమ కర్తవ్యం రాష్ట్ర ప్రభుత్వానిది. Even, అనాగరిక సొసైటీలలో కూడా , కొండలలో, అడవులలో నివశించే , గూడేలకు సంబంధించిన దొరలకు కూడా అన్నిటికంటే ముఖ్యమైన కర్తవ్యం, గూడేలకు సంబంధించిన వాళ్ల ప్రాణాలను రక్షించడం. అదే ఆ గూడేనికి సంబంధించిన నాయకుని ప్రథమ కర్తవ్యం. ప్రధాన కర్తవ్యం కూడా. అలా నిర్వహించవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వుంది. ఈ విషయాలను గూర్చి దయచేసి ఒక్క క్షణం ఆలోచించండి. ఇప్పుడు స్పెసిఫిక్ ఇన్సిడెంట్స్ వస్తే, ఈ పర్టిక్యులర్ ఇన్‌స్పెక్టర్ పూర్తిగా వన్ సైడెడ్‌గా వ్యవహరిస్తున్నారనడంలో ఏ మాత్రం అనుమానం లేదు. కాంగ్రెసు వారి పైన 5, 6 కేసులు బనాయించడం జరిగితే, టి.డి.పి వారిపైన ఒక్క కేసు బనాయించడం జరుగుతోంది. అది కూడా వాళ్లకు ఏ విధంగానూ యిబ్బంది లేని వారి పైన , పూర్తిగా లెవెల్ తక్కువగా వున్న వారి పైన మాత్రమే కేసులు బనాయిస్తున్నారు.

నిన్న జరిగిన ఇన్సిడెంట్ కూడా పోలీసు స్టేషనుకు కేవలం 2 కి.మీ. దూరంలో జరిగింది. కేవలం పోలీసు స్టేషను 2 కి.మీ. దూరంలో ఈ విధమైన దారుణ మారణ కాండ జరిగింది. అయినప్పటికీ ఎవరినీ వెంటనే అరెస్టు చేయలేదు. అంతకంటే ముందు , దీనికి సంబంధించి కాంగ్రెసు పార్టీ వాళ్లను డిజానర్ చేశారు. అవతలి వారు ఎటాక్ చేయడానికి అవకాశం యిచ్చారు. ఇంత అన్యాయం జరిగితే కూడా , అలా చేసిన వారి పైన , ఆఫీసర్ల పైనా ఎటువంటి యాక్షనూ తీసుకోవలసిన పని లేదా? ఎంక్వయిరీ చేయించే పనిలేదా? మైసురారెడ్డి గారన్నట్లుగా డిస్‌మిస్ చేయడం కొంచెం కష్టం కావచ్చు. కానీ కనీసం వారిని సస్పెండ్ అయినా చేయవచ్చు కదా?

కేవలం తన పరిధిలో ఒకటిన్నర కి.మీ దూరంలో ఇంత అన్యాయం జరిగితే అటువంటి వ్యక్తిని ఎందుకు సస్పెండు చేయడం లేదని అడుగుతున్నాను. సస్పెన్షన్ అన్నది మినిమం థింగ్. మీరు ఎన్ని చెప్పినా, మీ పోలీసు వ్యవస్థతో ఎటువంటి ఎంక్వయిరీ చేయించినా న్యాయం జరగదు. సి.బి.సి.ఐ.డి.తో న్యాయం జరగదు. సి.బి.ఐ.కి అప్పచెపితే బాగుంటుంది. ఇటువంటి యిబ్బంది కరమైన పరిస్థితులలో, ఇది ఎలా వుందంటే, 100 సంవత్సరాల క్రితం పల్నాటి యుద్ధం లాగా, దారుణ మారణ కాండలా వుంది. ఇలా ఇదివరలో ఎన్నడూ జరగలేదు.

ఇలాంటి పరిస్థితులలో అయినా మీరు ప్రోపర్‌గా, రాగద్వేషాల కతీతంగా రెస్పాండ్ కావలసి వుంది. మరొకటి, త్రెట్ పర్సెప్షన్స్ వున్న చోట్ల వారి ప్రాణాలను ఏదో విధంగా రక్షించుకునే విధంగా కొంత ఏర్పాట్లు చేయాలి. అలాగే ఆ ఏర్పాట్లతో బాటు ఆ పర్టిక్యులర్ జిల్లాలలో వున్న వారికి రక్షణ యివ్వాలి . అదే విధంగా ఆయా గ్రామాలలో ఇద్దరు రక్షణ కోరుకున్నట్లయితే, యిద్దరికీ ఈక్వల్ పోలీసు రక్షణ యివ్వాలి. అయితే టి.డి.పి.కి సంబంధించిన వారికి పోలీసు రక్షణ యిస్తున్నారు. కాంగ్రెసు

పార్టీ వారికి యివ్వడంలేదు. ఆ విధంగా కాకుండా ఆల్ పార్టీ కమిటీలను వేయండి. కాంగ్రెసు, టి.డి.పి, కమ్యూనిస్ట్ , బి.జె.పి మరియు తదితర పార్టీలకు సంబంధించిన అందరితో కమిటీ వేసి, ఆ కమిటీ వారు డిసైడ్ చేసినట్లయితే బాగుంటుంది.

నిజంగా త్రెట్ పర్సెప్షన్‌లో ఎవరికి , ఏ గ్రామంలో అవసరం అయితే, అక్కడ ఎందరు వుంటే అందరికీ సమానంగా రక్షణ యివ్వండి. లేకపోతే ఒకరికి అన్యాయం చేసినట్లవుతుంది. లేకపోతే ఎవరు దాడులకు గురి అవుతున్నారో వారికి రక్షణ యిప్పించండి. ఆ విధంగా న్యాయం చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. మంత్రి గారూ, Please rise above the party lines. ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలమయితే , ఈ రాష్ట్రానికి సంబంధించిన అందరినీ చాలా తప్పులు పడతారు. ప్రభుత్వాన్ని తప్పు పడతారు. మొత్తం రాష్ట్రాన్ని, మొత్తం ప్రపంచం అంతా తప్పు పడుతుంది.

దయచేసి యిటువంటి విషయాలలో ఫ్యాక్షనిస్ట్ ఏరియాలకు సంబంధించిన పోలీసు స్టేషన్స్‌లో తప్పనిసరిగా ఒక ఎఫెక్టివ్ పోలీసు ఆఫీసరును పోస్టు చేయవలసిన అవసరం వుంది. ముఖ్యంగా పర్టిక్యులర్‌గా ఈ పోలీసు ఆఫీసరు పరిధిలో , కేవలం 2 కి.మీ. పరిధిలో ఇంత అన్యాయం జరిగితే, అతనిని సస్పెండు చేయవలసిన కనీస బాధ్యత మీది. దయచేసి అలా మీ బాధ్యతను మీరు నిర్వహించలేదన్న మాట రాకుండా కార్యక్రమం చేస్తూ, సి.బి.ఐ. ఎంక్వయిరీ వేస్తూ, త్రెట్ వున్న ప్రతి జిల్లాలోనూ, ఎస్.పి.కి, కలెక్టరుకూ అడ్వైజ్ చేసే విధంగా ఆల్ పార్టీ కమిటీని వేయమని ప్రత్యేకంగా మిమ్ములను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- గౌరవ రాజశేఖర్ రెడ్డి గారు కొన్ని స్పెసిఫిక్ ఇష్యూలను రైజ్ చేశారు. వారు ఏ విధంగా ఆందోళన చెందుతున్నారో అదే విధంగా ప్రభుత్వం కూడా నిజంగా ఈ రోజు జరిగిన ఈ సమస్యపై చాలా సీరియస్‌గా వుంది. ఫ్యాక్షనిజం అన్నది నిజంగా ఎక్కడా వుండ కూడదని ప్రభుత్వ ఉద్దేశ్యం. ఇందు మూలంగా చాలా డ్యామేజ్ జరిగింది.

ప్రపంచ వ్యాప్తంగా చాలా మార్పులు వస్తున్నాయి. స్టేట్‌లో చాలా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాము. కొన్ని ప్రాంతాలలో అది సాధ్యం కావడం లేదు. అందుకు గాను అనేక రకాల యిబ్బందులు వున్నాయి. వాటిని పరిష్కరించడమే ప్రభుత్వోద్దేశ్యం . దానిని జనరలైజ్ చేయకుండా ఎన్నో గ్రామాలలో వర్కౌట్ చేయించాము.

కడప అంటే కడప జిల్లాలోనే ఫ్యాక్షనిజం వున్నట్లు, కర్నూలు అంటే కర్నూలు జిల్లాలోనే ఫ్యాక్షనిజం వున్నట్లు అనడం చాలా పొరపాటు. కొన్ని ప్రాంతాలలో, కొన్ని గ్రామాలలోనే యిలాంటి సమస్య వుందని తేలిన తరువాత, ప్రజలలో అవేర్‌నెస్ కలుగజేయడానికి, అక్కడ అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేకంగా చేపట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను.

వారు నాలుగైదు ముఖ్యమయిన విషయాలు అడిగారు. సి.ఐ. గురించి ఎవరూ యాక్షను తీసుకోవడం లేదనీ, యాక్షను తీసుకోవలసిందిగానూ వారు కోరడం జరిగింది. సి.బి.ఐ. ఎంక్వయిరీ వేయాలనీ, అలాగే ఆల్ పార్టీ కమిటీస్‌ని వేయాలని, అలాగే గుడ్ ఆఫీసర్స్‌ని పోస్ట్ చేయాలని సజెషన్ యిచ్చారు. ఇక్కడ మాత్రం డి.ఎస్.పి. స్థాయి వరకు , లేక మొత్తం ఎన్‌టైర్ స్టేట్‌కు సంబంధించిన ఆఫీసర్లను వేయడం జరుగుతోంది . లోకల్‌గా లాస్ట్ వన్ ఇయర్ నుంచి అక్కడ సర్వీస్ చేసిన వారిని వేయడం లేదు. ఆ పాలసీని పెట్టడం జరిగింది. అది మంచి ఫలితాలిస్తున్నది. ఆ విధంగా మేగ్జిమమ్ ఎప్పుడూ లేని విధంగా ఇతర ప్రాంతాల నుంచి డైరెక్టుగా డిఎస్‌పి లను వేశాము. ఇంతకు ముందు నక్సల్స్ ఏరియాలలో మాత్రమే ఈ విధంగా వేయడం జరిగేది. ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. వారు చెప్పినట్లు, మిగతా సిబ్బంది చాలా సంవత్సరాలుగా పాతుకుపోయారు. టోటల్‌గా నేను రెవ్యూ చేయిస్తున్నాను. ఎవరు ఎన్ని సంవత్సరాలుగా ఏ ప్రాంతంలో ఉంటున్నారో వారందరినీ అక్కడ నుండి తీసి వేయడానికి అవకాశం ఉండాలని, తప్పని సరిగా వెంటనే ఈ విధానాన్ని అమలు చేస్తున్నాను. వ్యక్తిగతంగా కూడా ఇలాంటి ఎక్సర్‌సైజ్ చేయడం జరుగుతోందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

మ.1.10
అదే విధంగా యాక్షన్ ఎగెనెస్టు సి.ఐ. అని వారు కోరారు. ఒక వ్యక్తి పొరపాటు చేసినట్లయితే కనీసం పొరపాటు అనేది ఎమోషనల్‌గా ఒక సంఘటన జరిగితే వెంటనే యాక్షన్ తీసుకోవడం మొదలు పెట్టడం కూడా బాగుండదు. వారికి నేను ప్రామిస్ చేస్తున్నాను You name any senior most I.P.S. Officer in the State, we will definitely get it enquired by him. ఇతని పాత్ర ఏమాత్రం ఉన్నా సరే తప్పనిసరిగా యాక్షన్ తీసుకుంటాము దాంట్లో ఏమాత్రం స్పేర్ చేయమని చెప్పి తమరి ద్వారా తెలియచేస్తున్నాను. టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ కూడా నేను పెట్టిస్తున్నాను. వెంటనే ఎంక్వైరీ కూడా స్టార్ట్ చేయిస్తామని మీద్వారా తెలియచేస్తున్నాను. ఒక ప్రత్యేక సంఘటన గురించి సిబిఐ ఎంక్వైరీ అడుగుతున్నారు, దానికి కేంద్ర ప్రభుత్వానికి రాయడం ఫ్యాక్షన్ దానికి వాళ్లు ఎంతవరకు ఒప్పుకుంటారు? కావాలంటే సిబిసిఐడి మన దగ్గర ఉన్నది ఎన్నో సందర్భాలలో వారు చాలా పర్ఫెక్టుగా, ఫర్మ్‌గా వాళ్లు రికమెండేషన్ చేశారు. ఆ విధంగా మనం చేసుకోడానికి అవకాశం ఉన్నది. లేదా సమ్‌అదర్ ఏజన్సీ ద్వారా చేయిద్దామన్నా మాకు ఏమి అభ్యంతరం లేదు. ఫ్యాక్షన్సు జరగడానికి కారణాలు ఏమిటి? ఏమి చేస్తే బాగుంటుంది? ఎబౌవ్ పాలిటిక్స్‌తో మనకు కొన్ని సలహాలు ఇవ్వడానికి కూడా టర్మ్స్ అండ్ రిఫరెన్సులో అది కూడా పెట్టడానికి మాకు అభ్యంతరం లేదు. దానికి కూడా పిరియడ్ పెట్టి ఎంక్వైరీ వేయించడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని నేను తెలియచేస్తున్నాను. ఆల్ పార్టీ కమిటీస్‌కు మేము ఇప్పటికి కూడా సిద్ధంగా ఉన్నాము, జిల్లాలో కమిటీస్ వేద్దాము డిస్కస్ చేయమని చెప్పండి. కాకపోతే అందరు కూర్చొని నీపార్టీకి 5గురు గన్‌మెన్‌లు, నాపార్టీకి 5 గురు గన్‌మెన్‌లు అంటే ఇది మాత్రం బాగుండదని నేను తెలియచేస్తున్నాను. ఆ పాజ్‌బులిటీస్ కూడా ఉన్నాయి ఎందుకంటే ఫ్యాక్షని స్టులు ఎప్పుడు కూడా ఒకపార్టీలో ఉండరు. ఈ పార్టీలో ఇవ్వకపోతే ఆ పార్టీలోకి పోతారు. వాళ్లకి పార్టీ సిద్ధాంతం, ప్రజా సంక్షేమం ఇవి ఏవీ పట్టవు ఈ యొక్క ఫ్యాక్షనిష్టులు ఎలాగైనాసరే డబ్బు దోచుకోవడం తమయొక్క అధికారాన్ని చెలాయించడం ఆ విధమైనటువంటి ధోరణిలో పోతూవుంటారు తప్పా కనుక అలాంటి వ్యక్తులు ఇంకొక రకంగా మనం వెళ్లడం బాగుండదు. కావాలంటే I will supply you the list. ఏ జిల్లాలో ఎవరికి గన్‌మెన్‌లు ఇచ్చారు? ఎప్పుడు ఇచ్చారు ఇక్కడ ఇవ్వడం పొరపాటు అని పాయింట్‌అవుట్ చేయమనండి , ఏ సందర్భంలో ఇచ్చారు ఇన్‌క్లూడింగ్ రీజన్సుతో సహా మీకు కావాలంటే ఇవ్వడానికి ఎలాంటి ఇబ్బంది లేదు. We do not want to provide gunmen to the anti-social elements. మీరు అందరు ఒప్పుకుంటే దానికి ఎలాంటి అభ్యంతరం లేదు. వాళ్లు ఏమి చేస్తారు అంటే ఈ గన్‌మెన్‌లను తీసుకొని పోయి సోషల్ స్టేటస్‌కు పోయి ఇంకా 4గురు కాంట్రాక్టర్సును బెదిరించడమో లేకపోతే దౌర్జన్యాలు చేయడానికి ఉపయోగిస్తారు. చాలా సందర్భాలలో మన దృష్టికి వచ్చాయని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. సాధ్యమైనంతవరకు గన్‌మెన్‌లను తగ్గించడానికి ప్రయత్నం చేశాము ఆ విధంగా చేపట్టడం కూడా జరుగుతోంది అని రాజశేఖరరెడ్డిగారికి తెలియచేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, స్పెసిఫిక్‌గా జవాబు ఇవ్వడం లేదు. సస్పెషన్ విషయానికి ప్రభుత్వం ఒప్పుకోకపోతే వారు ఏమి చేసినట్లు?

SRI T.DEVENDER GOUD: We have very good, honest and efficient Officers in the State. Just అతను పొరపాటు చేసి వుంటాడని మనకు ఒక డౌట్ . మాకు వచ్చిన రిపోర్టులో లేదని తెలుస్తుంది. వెంటనే అతను స్పాట్‌కు వెళ్లిపోయి హాస్పటలైజ్ చేశారు . ఇతను ఇంపార్షియల్‌గా ఉన్నాడు. అతనిపైన వీళ్లు కంప్లైంటు చేశారు, వాళ్లు కంప్లై ంట్ చేశారు చాలా స్ట్రిక్టుగా ఉన్నాడు ప్రతి దానికి మామీదనే కేసులు పెడుతున్నారు అని చెప్పి, ఆ విధంగా బోత్ సైడ్స్ నుంచి కూడా అతని పైన కంప్లైంటు పెట్టారు. సో యుమస్ట్ దింక్ ఎబౌట్ ఇట్. గట్టిగా ఉన్నటువంటి అధికారిని ఒక సంఘటన ఉంది కదా అని ఒక రకంగా ఇక్కడ డిబేట్ జరుగుతోంది కదా అని ఒక్కడినే సస్పెండ్ చేస్తే ఏమి అవుతుందని చెప్పి మనం ఆ విధంగా వుంటే బాగుండదు. We must think about it. We will appoint any good officer either at the rank of I.G. or above

that rank ఆఫీసర్‌తోటి అయినా సరే నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. ఆ విధంగా చేద్దాము. అతని పొరపాటు వుంటే మాత్రం తప్పనిసరిగా అతని మీద యాక్షన్ తీసుకొంటాము చెప్పి తమ ద్వారా తెలియచేస్తున్నాను.

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

డా.ఎం .వి.మైసూరారెడ్డి: అధ్యక్షా, వారు చెప్పిన దాంట్లో ఏకీభవించడం లేదని చెప్పడం లేదు. సీనియర్ ఆఫీసర్ మంచి వారినే వేయమనండి వారి మీద నమ్మకం వున్నది కాదనడం లేదు. కాకపోతే ఈ సంఘటనకు బాధ్యుడు అనుమానాలకు తావిస్తున్నారు. ముందు సాంబిరెడ్డి వర్గాన్ని డిజ్‌ఆర్మ్ చేసి, వాళ్ల మీద ఒత్తిడి తెచ్చి రెయిడ్స్ చేశారు అవి అన్నీ పక్షపాతంగా చేశారని మేము చెబుతున్నాము. అగ్రికల్చర్ పంపు సెట్సు లో రెండు వర్గాల మీద కేసు పెట్టామని అంటున్నారు. నేను అడుగుతున్నాను, ఒక వర్గం మీద 5 కేసులు బనాయించారు. బ్రహ్మారెడ్డి వర్గం మీద పంపు సెట్లు అన్నీ పోతే ఒక్కటే కేసు బనాయించారు. అంటే దాంట్లో ఏమి వుంది అయిన వారికి ఆకుల్లో కాని వారికి కంచాల్లో అనే దానికి చాలా ఈజీగా పెడతారు. ఈ సంఘటన పోలీస్ స్టేషన్‌కు కిలో మీటర్ న్నర పరిధిలో జరుగుతా వుంటే సి.ఐ. బ్రహ్మారెడ్డి ఇంటికి వెళ్లి వస్తున్నాడు. ఈ సంఘటన జరగడానికి రెండు రోజులు ముందు కూడా ఆయన ఇంటికి వెళ్లి వచ్చాడు. వాహనాన్ని అద్దెకు తీసుకున్నారు అంత పెద్ద ఎత్తున ప్లానింగ్ జరుగుతావుంటే పోలీస్ యంత్రాంగం ఫైల్ అయినది. కనీసం ఇతన్ని సస్పెండ్ చేస్తే అక్కడ వారికి మోరల్ ధైర్యం కల్పించినట్లు అవుతుంది. నిష్పక్షపాతంగా ఇన్‌వెస్టిగేషన్ జరుగుతుందనే దానికి అవకాశం ఉంటుంది . కాబట్టి అతన్ని సస్పెండు చేయండి, ఐ.జి.తో దర్యాప్తు చేయించండి తరువాత అతని మీద లేకపోతే సస్పెండ్ ఎత్తి వేయండి తప్పువుంటే దారిపట్టుకొని పోతాడు. సస్పెండ్ చేసే దానికి ఏమిటండీ, ఈజ్ ఇట్ పనిష్‌మెంటు, బిగ్ పనిష్‌మెంటు . రెండు రోజులు ముందు బ్రహ్మారెడ్డి ఇంటికి పోయి వచ్చాడని మేము అందరం చెబుతున్నాము. వీళ్లని డిజ్‌ఆర్మ్ చేసినాడు, వీళ్లకి సెక్యూరిటి ప్రవైడ్ చేశారా? ఫలానా రోజున వాయిదాకు వెళతారంటే సి.ఐ. పని ఏమిటండీ? వాళ్లకి రక్షణ కల్పించవలసిన బాధ్యత ఖచ్చితంగా సి.ఐ.కి ఉంటుంది. అది డెరిలక్షన్ ఆఫ్ ది డ్యూటీ కదా? లేదా? ఏదో ఒక కారణం ఉండాలి కదా? కల్పించలేదు అంటే ఒక కారణం ఉండాలి కదా? తెలుగుదేశం పార్టీ వాళ్లు కాబట్టి బయపడి కల్పించలేదా? కాంగ్రెస్ వాళ్లకి కల్పించలేదు ఏదైనా ఉండాలి. లేదా సంఘటనకు ఇంకొక విధంగా నైనా లొంగిపోయి వుండాలి. ఒత్తాస్ కల్పిం చాలి. ఇక్కడ క్లియర్‌గా కనపడుతుంది సి.ఐ. పక్షపాత ధోరణిలో వ్యవహరిస్తున్నాడు. కాంగ్రెస్ వారిని డిజ్‌ఆర్మ్ చేయడం, వారికి రక్షణ కల్పించడంలో సెక్యూరిటీ కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారు. సంఘటన జరిగినప్పుడు ఆయన దృష్టికి వచ్చినా ఆ సంఘటనప్పుటు ఆయన లేటు చేసినందువల్ల ముద్దాయిలు తప్పించుకొని పారిపోయారు. మీరు అతన్ని సస్పెండు చేయకపోతే ప్రభుత్వం వారు ఒత్తాసు పలికినట్లు అవుతుంది. కాబట్టి ఖచ్చితంగా సస్పెండ్ చేయండి. ఐ. జి. చేత దర్యాప్తు జరిపించండి కాదనడం లేదు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, నేను ఇంతకు ముందు కూడా చెప్పాను. బోత్ సైడ్స్ ఇతను స్ట్రిక్ట్‌గా ఉంటున్నాడని చెప్పారు. గౌరవ శాసన సభ్యులు తెలియచేసినట్టు ఇతని యొక్క ఇన్‌వాల్వుమెంటు ఎక్కడ ఉన్నా ఐ.జి.తో ఎంక్వైరీ చేయిస్తాను. ఇఫ్ మెంబర్సు వాంటెడ్ పొరపాటు చేశారని మీరు ఖచ్చితంగా చెబుతున్నారు. కావాలంటే అతన్ని వెంటనే అక్కడ నుంచి షిఫ్టు చేస్తాము. సోదట్ అతనియొక్క ఇన్‌ఫ్లూయన్సు ఉండకుండా వుయివిల్ షిఫ్టు ఇమీడియట్లీ ఖచ్చితంగా ఐ.జి.తో ఎంక్వైరీ చేయిస్తాము. If the Members want, we will shift him immediately whether his involvement is there or not.

శ్రీ కె.జానారెడ్డి (చలకుర్తి) : అధ్యక్షా, ఇప్పుడు ఫ్యాక్షన్స్ నిర్మూలించడం మా ఉద్దేశ్యం అని ప్రభుత్వం చెబుతావున్నది చాలా సంతోషం . కాని ఫ్యాక్షన్ నిర్మూలించే దానికి సరైనటువంటి పాత్ర వహిస్తు న్నారా లేదా అనేటటువంటి దానికి ఇదే నిదర్శనం .ఫ్యాక్షన్ నిర్మూలించడం అంటే రెండు పార్టీలకు, రెండు గ్రూపులకు, రెండు వర్గాలకు సరైనటువంటి ట్రీట్‌మెంటు

ఇవ్వాలి. కాని సమానమైటువంటి ట్రీట్‌మెంటు ఇవ్వకుండా ఒక్కొకరికి ఒక ఇన్‌షియేషన్ కల్గించడంలోనే ఇది జరిగింది . నేను స్వయంగా మాచెర్ల ప్రాంతం అంతా నిన్న రెండు మూడు గంటలు తిరిగితే ఆ ప్రాంత ప్రజలు, ఆ ప్రాంతంయొక్క వివిధ గ్రూపులు ఆలోచనా పరులు అందరు కూడా సి.ఐ.యొక్క ఇన్‌షియోషన్ గత సంవత్సరంగా అతను వ్యవహరించిన తీరు ఈ హత్యలకు నిదర్శనం అని చెప్పి సర్వత్రా చెబుతున్నారు. ఇది ప్రభుత్వం యొక్క పక్షపాతం . శాంతి భద్రతలు విఫలం అయిన దానికి రేపు ప్రొద్దున ప్రభుత్వం మీద నింద వస్తుందని మీకు తెలియచేస్తున్నాను. లక్ష్మారెడ్డి ఈ గ్రూపుకు లీడరు. డిఐజికి, ఎస్.పికి గత 15 రోజులు, నెల, రెండు నెలల క్రితం వరకు సిఐ ప్రవర్తన గురించి పలుమార్లు విజ్ఞ ప్తి చేశారు. ఇతన్ని ఇక్కడ నుంచి షిఫ్టు చేయండి లేకుంటే ఇతన్ని కంట్రోల్ చేయండి లేకపోతే ఈ గ్రామంలో పరిణామాలు జరగబోయే ప్రమాదం వుందని చెప్పి అనేకసార్లు విజ్ఞప్తి చేశారు. అటువంటి సంఘటన మీకు సాక్ష్యం కాదా?

మ.1.20

అదే మీకు ఒక నివేదిక కదా? ఈ విషయంలో మీరు చర్య తీసుకోకుంటే, ఫ్యాక్షన్ ఉన్న ప్రాంతాల్లో సక్రమంగా విధులు నిర్వర్తించని అధికారులపై ప్రభుత్వం కఠిన చర్య తీసుకోకుంటే, వారిని డిస్మిస్ చేయకుంటే, సస్పెండ్ చేయకుంటే, సరైన యాక్షన్ తీసుకోకుంటే రాష్ట్రంలోని ఫ్యాక్షన్ ప్రాంతాల్లో పనిచేసే మిగిలిన పోలీసు అధికారులకు తమ విధులను సక్రమంగా నిర్వర్తించకపోవటానికి ఇదొక నిదర్శనమౌతుంది. ఇతర ఫ్యాక్షనిజం ప్రాంతాల్లో పనిచేసే అధికారులు సక్రమంగా పనిచేయటానికి, ఫ్యాక్షనిజంపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకుంటుందని ప్రజలు నమ్మటానికి, ప్రభుత్వానికి పక్షపాత ధోరణి లేదనే నమ్మకం కల్గించటానికి మీరు వెంటనే ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్‌చేయవలసిన అవసరం ఉన్నది. ఆవిధంగా చేసి మీరు ప్రభుత్వం చాలా సక్రమంగా పనిచేస్తోందనే విశ్వాసం ప్రజలకు కలుగచేయండి. ఆవిధంగాచేసి ఇటువంటి పరిస్థితులు భవిష్యత్తులో రాకుండా చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: ఏ అధికారినిగాని, ఏ వ్యక్తినిగాని ఈ కేసునుండి తప్పించటానికి మేము ప్రయత్నం చేయటంలేదు, చేయవలసిన అవసరం లేదు. కాకపోతే పరిపాలనాపరంగా మనమేదైనా యాక్షన్ తీసుకునేప్పుడు there must be minimum justification. జానారెడ్డిగారు, మిగిలినవారు కొందరు సి.ఐ. ప్రవర్తన బాగోలేదన్నారు. ఏదైనా ఒక స్పెసిఫిక్ ఇన్సిడెంట్‌లో సి.ఐ. పొరపాటు చేశాడని చెప్పినట్లయితే దానిపై మనం తప్పనిసరిగా యాక్ట్ చేయవచ్చు. రెండు గ్రూపులున్నచోట ఒక గ్రూపుపై యాక్షన్ తీసుకోమని ఇంకొక గ్రూపువారు కంప్లైంట్ ఇస్తారు. ఆవిధంగా యాక్షన్ తీసుకున్నట్లయితే వారు కూడా ఆ గ్రూపుపై కంప్లైంట్ ఇస్తారు. ఈవిధంగా చేస్తూ పోతుంటే ఒక ఆఫీసు పనిచేయటమే కష్టమౌతుంది. ఒక వ్యక్తిని సస్పెండ్ చేసేప్పుడు, ఈ విషయంలో నిజంగా ఏమాత్రం పొరపాటు ఉన్నప్పటికీ, ఢ్రీ రీజీజూజూ జీఝుర్ఝుఛీజ్ఞ్ఞుజూడటజీజీజ్ఞ జిజీరఝు. అదేవిధంగా ఒక మంచి సీనియర్ ఐ.జి.ని రేపే విచారణ నిమిత్తం వేస్తాము. ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి ఇతనివల్ల ఏమాత్రం పొరపాటు జరిగినా ఖచ్చితంగా యాక్షన్ తీసుకుంటామని హౌస్‌కు ఎస్యూరెన్స్ ఇస్తున్నాను.

DR. Y.S. RAJASEKHAR REDDY: Dereliction of duty ఇక్కడ జరిగిందన్నది నిర్వివాదాంశం. సాంబిరెడ్డి మరియు ఇతర వ్యక్తులు కండిషనల్ బెయిల్‌పై ఉన్నందున ప్రతి శనివారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సంతకం పెట్టవలసిన అవసరం ఉన్నది. They were supposed to go every Saturday to the police station and sign in the register. వారు పోలీస్ స్టేషన్‌కు వచ్చేప్పుడు తమ ప్రాణాలకు ఇబ్బంది ఉందని, తమకు సెక్యూరిటి ఇవ్వమని వారు అడిగినా సెక్యూరిటీ ఇవ్వలేదు. పోలీస్ స్టేషన్‌కు ఒకటిన్నర కిలోమీటరు దూరంలోనే మర్డర్ జరిగింది. అయినప్పటికీ ఒక్కరిని కూడా అరెస్ట్ చేయలేదు. ఇంతకంటే ఏమికావాలి? ఈ కేసులో ప్రైమాఫేసీ కూడా చాలా క్లియర్‌గా ఉన్నది. M.L.A.'s own son is the Accused No.1. పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డ్యూటీస్ సక్రమంగా చేశాడని మీరు అనుకుంటున్నారా? Suspension is the minimum thing you can do. ఇది కూడా మీరు చూడకుండా తెలుగుదేశం పార్టీకి చెందినవారిని ఈవిధంగా, ఇంత

ఇర్రెగ్యులర్‌గా సపోర్ట్ చేస్తే పోలీసు అధికారులకు we will pat on their back అనే మెసేజ్ పోతుంది. కనీసం ఫ్యాక్షన్ ఏరియాస్‌లోనైనా వారి డ్యూటీస్ సక్రమంగా చేయకపోతే, తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకపోతే అంతకంటే పాపం మరొకటి ఉండదు.

తెలుగుదేశం పార్టీవారికి ఎస్కార్ట్ ఇస్తారు. వారు ఎక్కడకు పోవాలన్నా పోలీస్ ప్రొటెక్షన్ ఉంటుంది. వేరే వారికి మాత్రం పరిస్థితి వేరుగా ఉంది, అన్యాయంగా ఉంది. బ్రహ్మారెడ్డిగారికి ఎస్కార్ట్ ఇచ్చారు. ఎమ్.ఎల్.ఎ. సన్‌కు ఎస్కార్ట్ ఇచ్చారు. అదే ఊరులో, అదే గ్రామంలో ఉంటున్న ఇవతలి ఫ్యాక్షనిస్ట్‌కు మాత్రం ఎస్కార్ట్ ఇవ్వరు. ఇది చాలా తప్పు. అడ్మినిస్ట్రేషన్ సక్రమంగా నడుపుకోవాలంటే please rise above the party lines. మిగిలిన డిపార్ట్‌మెంట్స్ అన్నింటికంటే పోలీస్ డిపార్ట్‌మెంట్ ప్రత్యేకమైన డిపార్ట్‌మెంట్. మీరు impartialగా వ్యవహరించకుంటే this will send very, very wrong signals. దయచేసి rise above the party politics. ఎట్టి పరిస్థితుల్లో ఫ్యాక్షన్ ఏరియాస్‌లో ఉన్న పోలీసు అధికారులు సక్రమంగా విధులు నిర్వహించేట్లు చూడాలి, dereliction of dutiesకు వారు పాల్పడకూడదు. కాంగ్రెస్‌పార్టీ వారు తప్పు చేసినా, తెలుగుదేశంపార్టీవారు తప్పుచేసినా అధికారులు వారి డ్యూటీలు వారు సక్రమంగా చేయనట్లయితే we will take action on them అనే మెసేజ్ పంపుతారా? దయచేసి ఈ విషయం చెప్పండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: ఈ ఫ్యాక్షన్ ఏరియాస్‌లో పనిచేసే అధికారులు చాలా ఒత్తిడికి గురవుతూ ఉంటారు. Because of politicalisation అనేక సమస్యలు వారికి వస్తూంటాయి. ఈనాడు మీవద్ద కొంత సమాచారం ఉన్నది. కొంతమంది చెప్పిన సమాచారాన్ని మీరు బేస్ చేసుకుని మాట్లాడుతున్నారు. అతనిపై నావద్ద కూడా రిపోర్ట్స్ ఉన్నాయి. ఒక అధికారిని ఇమ్మీడియెట్‌గా సస్పెండ్ చేస్తే అది ఇతర ప్రాంతాల్లోని అధికారులకు ఒక మెసేజ్ ఇచ్చినట్లు అవుతుంది. ఒక సంఘటన జరిగినతే ఆ సంఘటన చిన్నదైనా, పెద్దదైనా వెంటనే సస్పెన్షన్‌కు గురౌతామనే భావన అధికారులలో కలుగుతుంది. It is very difficult to function in these cases. ఒక సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వైయిరీ చేపిస్తాము, ఇమ్మీడియెట్‌గా ఎంక్వయిరీ చేపిస్తాము. అక్కడి అధికారిని కూడా ఇమ్మీడియెట్‌గా షిఫ్ట్ చేస్తాము. ఎంక్వయిరీ రిపోర్ట్‌లో ఏది తేలితే దాని ప్రకారం యాక్షన్ తీసుకోవటానికి సిద్ధంగా ఉన్నాము. We will immediately act on it. ఇది చాలా సీరియస్ ఎలిగేషన్. ఫ్యాక్షన్‌ను కంట్రోల్ చేయాల్సిన అధికారులు ఫ్యాక్షన్‌లో తలదూర్చారంటే వదిలేది లేదు. ఇందులో ఏమాత్రం పొరపాటు జరిగినా we will definitely quote it as an example to others that we are not going to spare them. Whether you ask it or not we are going to enquire into it and will find out whether his involvement is there or not. డెఫినెట్‌గా ఎంక్వైయిరీలో చిన్న పొరపాటు జరిగినా, అధికారుల ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందని తెలిసినా maximum punishment ఇచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

DR.Y.S.RAJASEKHARA REDDY: Please look at the callous attitude of the Government. ఎట్లా క్యాజువల్‌గా, లెక్కలేకుండా మాట్లాడుతున్నారో చూడండి. ఇది చాలా చిన్న ఎఫైర్ అంటున్నారు. 7గురు చనిపోతే, ప్రాణాలు కోల్పోతే, వారిని తెలుగుదేశం హతకులు బలిగొంటే ఇది చాలా చిన్న విషయంగా కనపడుతోంది. ఇది ఎట్లా సమర్థనీయం. చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఇది. ఇంత ఇబ్బందికరమైన పరిస్థితులు అక్కడ ఉంటే, ఇంతటి ఘాతుకం అక్కడ జరిగితే, దానిపై ప్రభుత్వం ఈవిధంగా మాట్లాడటం, చర్య తీసుకోనని అనటం, dereliction of duty స్పష్టంగా కన్పిస్తున్నా దానిని పట్టించుకోకపోవటం న్యాయమా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: గౌరవసభ్యులకు బహుశా మా మాటల్ని అర్థంచేసుకోవటంలో, వినటంలో చిన్న సమస్య ఏమైనా వచ్చి ఉండవచ్చు. నేను ఇది చిన్న విషయం అని అనలేదు. ప్రతి చిన్న విషయానికి అందరూ అడుగుతుంటారు, because, as

a Home Minister I know, రూలింగ్‌పార్టీనుండి కూడా మేగ్జిమమ్ ప్రెజర్స్ వస్తూంటాయి. ఫలానా ఎస్.ఐ.ను, సి.ఐ.ను వేయండనే ప్రెజర్స్ బిల్డప్ అవుతూంటాయి. ఇది చిన్న విషయమని అనటంలేదు. ఇది చాలా ఘోరమైన విషయమని మొదటినుండి చెబుతూనే ఉన్నాను. హంతకులను పట్టుకోవటం కోసం స్పెషల్ టీమ్స్ అన్నీ ఫామ్ చేశాము. పట్టుకున్నవారికి రివార్డ్స్ కూడా ఎనౌన్స్ చేశాము. I asked them to publish their photos also. We have taken immediate action on that day itself. మరొక విషయం ఏమంటే పొలిటికల్‌గా కూడా మేము వారిపై యాక్షన్ తీసకున్నాము. ఈ సంఘటన జరిగిందని తెలియగానే మా అధ్యక్షులు ఇమ్మీడియెట్‌గా పార్టీనుండి సస్పెండ్ చేయటం జరిగింది. ఐ.జి., డి.ఐ.జి., ఎస్.పి.లను అక్కడే క్యాంప్ వేసి నిందితులను అరెస్ట్ చేయమని చెప్పటం జరిగింది. దీనిని అండర్‌మైన్ చేయటంగాని, చిన్న విషయంగా కొట్టిపారేయటంగాని చేయటంలేదని తెలియచేస్తున్నాను.

మ.1-30

డా.ఎం .వి.మైసూరా రెడ్డిః స్పీకర్ మేడమ్, మంత్రి గారు అన్ని బాగానే చెప్పారు కానీ, అసలు విషయానికి వచ్చేసరికి పక్కకు తప్పకుంటున్నారు. వాళ్లు ప్రతి శనివారం మెజిస్ట్రేట్ కోర్టుకు వెళ్లాలన్న సంగతి తెలుసు. ఇంటి నుండి కోర్టుకు మళ్లీ కోర్టు నుండి ఇంటికీ వాళ్లు సురక్షితంగా వెళ్లడానికి ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పమనండి. వారికి రక్షణ ఇవ్వవచ్చు కదా. కనీసం ఒక్క పోలీసునైనా రక్షణగా ఇచ్చివుంటే ఏడు మంది చనిపోకుండా వుండే అవకాశముండేది కదా అన్నదే మా ఆవేదన. అసలు ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాటి మాటికి ఆ బ్రహ్మారెడ్డి గారి ఇంటికి వెళ్లవలసిన అవసరమేమిటి? అంతకు రెండు రోజుల ముందు ఆ బ్రహ్మారెడ్డి గారి ఇంటికి ఎందుకు వెళ్లవలసి వచ్చింది? వెళ్లి ఏమి మంతనాలు ఆడారు? అసలు ఇంత జరిగినా ఆ పోలీసు అధికారి మీద మీరు ఎందుకు యాక్షన్ తీసుకోలేకపోతున్నారు? ఎందుకు సస్పెండ్ చేయడం లేదు. బాధితులు, అక్కడి ప్రజలు అందరు కూడా ఆ సీఐ ప్రవర్తన గురించి అనుమానాస్పదంగా చెబుతూనే ఉన్నారు. ఆ సీఐని సస్పెండ్ చేయమని డిమాండ్ చేస్తున్నారు.టీవీలో కూడా మిమ్మల్ని చాలా మంది అడిగారు. మీరు కూడా యాక్షన్ తీసుకుంటానని చెప్పడం జరిగింది. మీ పోలీసు అధికారులు పక్షపాతంగా వ్యవహరించారని అందరికీ తెలుస్తున్నది. ప్రైమాఫేసీ ఉంది కాబట్టి ఆ సీఐని ఇమ్మీడియట్‌గా సస్పెండ్ చేయండి.ఎంక్వయిరీ చేయించండి. దాని మీద యాక్షన్ తీసుకోండి. ఈవెన్ వుయ్ ఆర్ యాక్సెప్టింగ్ దట్ సస్పెన్షన్ ఆల్సో.

శ్రీ కె.జానారెడ్డిః అధ్యక్షా, వారు చెప్పేదానిలో ఒక విషయం గమనించాలి. అంతకుముందు బ్రహ్మారెడ్డి గారికి అనేకసార్లు సెక్యూరిటీ ఇచ్చారు. కాని వీరికి ఇవ్వలేదు. కండిషనల్ బెయిల్ కూడా మాచర్ల పోలీసు స్టేషన్‌లో కాకుండా దుర్గి పోలీసు స్టేషన్‌లో సంతకం చేయాలన్న షరతు మీద ఇచ్చారు. మాచర్ల పోలీసు స్టేషన్లోనే సంతకం పెట్టే షరతుపై ఇచ్చివుంటే బాగుండేది. అలా కాకుండా వెల్దుర్తి దాటి ఈ దుర్గి పోలీసు స్టేషన్‌కు వచ్చి సంతకం పెట్టవలసివున్న విషయం ప్రత్యర్థులకు తెలుసు. పైగా సెక్యూరిటీ కూడా లేదని తెలుసు. సెక్యూరిటీ కోసం డీజీపీకి, ఎస్పీకి పలుమార్లు విజ్ఞప్తి చేసుకున్నప్పటికీ ఫలితం శూన్యం . ఇవన్నీ చూస్తుంటే, ఆ సీఐ ప్రవర్తన, అతని పద్ధతి, అతను వ్యవహరించిన తీరు మొదలైనవన్నీ చూస్తే అతన్ని అనుమానించవలసి వస్తుంది. ఈ పరిణామానికి, ఘోరకలికి కారణం అతనే అనిపిస్తుంది. ఇవన్నీ గమనిస్తే ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించలేదనడానికి తార్కాణాలుగా కనబడతాయి. ప్రభుత్వం ఇప్పటికయినా తాత్సారం చేయకుండా ఆ సీఐ మీద చర్య తీసుకోవాలి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః ఈ ఫ్యాక్షనిస్టులకు సంబంధించిన కేసులు ఎన్నో ఉన్నాయి. అలాంటి ఫ్యాక్షనిస్టులందరికీ సెక్యూరిటీ ఇవ్వాలంటే మా ప్రభుత్వానికే కాదు ఏ ప్రభుత్వానికైనా సాధ్యమయ్యే పని కాదు. ఎందుకంటే ఎంటైర్ స్టేట్‌లో ఎంతోమంది ఫ్యాక్షనిస్టులున్నారు. వారందరూ సెక్యూరిటీ కావాలంటున్నారు. ఆ విధంగా అందరికీ సెక్యూరిటీ అరేంజ్ చేసినట్లయితే మనకున్న పోలీసులు సరిపోరు. ఈ విధంగా ఫ్యాక్షనిస్టులందరికీ గన్‌మెన్లను ఇవ్వాలంటే ఒక్కొకరికి సంవత్సరానికి లక్షరూపాయలు ఖర్చు అవుతుంది. కాబట్టి అది సాధ్యం అయ్యే పనికాదు.ఏ ప్రభుత్వానికైనా అదిసాధ్యం కాని పని కాబట్టి గౌ.సభ్యులు దయచేసి అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా వాళ్లు సెక్యూరిటీ అడిగినట్లు మా రికార్డులలో సమాచారం లేదు. ఇకపోతే వాళ్లు ఏ

పోలీసు స్టేషన్లో సంతకం పెట్టాలన్నది పోలీసులు డిసైడ్ చేసింది కాదు. కోర్టు డైరెక్షన్ ప్రకారం జరిగిందే తప్ప అందులో పోలీసులు చేసింది ఏమీ లేదు.

డా.ఎమ్. వి. మైసూరా రెడ్డిః మరి అవతలి వాళ్లకు ఇచ్చారు కదా? వీళ్లకెందుకు ఇవ్వలేదు?

శ్రీటి.దేవేందర్ గౌడ్ః గౌ.సభ్యులు మైసూరా రెడ్డి గారు గతంలో హోం మంత్రిగా పని చేశారు. వారికి మనకున్న పోలీసు స్ట్రెంగ్త్ ఎంత, ఎంతమంది ఫ్యాక్షనిస్టులున్నారు, ఎంతమంది సెక్యూరిటీ కోరుకుంటున్నారు అన్న విషయాలు తెలియనివి కావు. ఆ విధంగా అడిగిన వారందరికీ ప్రభుత్వం సెక్యూరిటీ కల్పించడం ఇంపాజిబుల్.ఖచ్చితంగా నేను ఈ హౌస్‌కు అస్యూరెన్స్ ఇస్తున్నాను. ఈ సంఘటనకు కారకులైన అధికారి ఎవరైనా సరే రెండు రోజుల్లో ఒక ఐజీతో ఎంక్వైరీ చేయించి, అతని మీద తగిన చర్య తీసుకొంటాం . ఒక ఐ.జి.ను ఇమ్మీడియేట్‌గా పంపించి ఎంక్వైరీ చేయిస్తాం . ఆ ఐ.జీ పేరు కూడా మీరే సూచించండి. మీరు చెప్పినటువంటి ఐ.జితోనే ఎంక్వయిరీ చేయిస్తాను. ఎంక్వయిరీలో నిజానిజాలు తేలిన తరువాత ఆ అధికారి మీద యాక్షన్ తీసుకుంటాం .అంతే కాదు అతన్ని ప్రస్తుత బాధ్యతల నుండి తక్షణమే తప్పించి డీఐజీకి రిపోర్ట్ చేయమని కూడా ఆదేశిస్తాం . ఈ సంఘటనలో ఆ అధికారి(సిఐ) పాత్ర వున్నట్లు తేలితే వెంటనే సస్పెండ్ చేస్తాం, అంతకుముందే అతన్ని ఇమ్మీడియేట్‌గా షిఫ్ట్ చేయడానికి చర్యలు తీసుకుంటాం . అతనికి ఎటువంటి బాధ్యతలు అప్పజెప్పకుండా డిఐజి కి రిపోర్టు చేయమని చెబుతాం .

డా.ఎం .వి.మైసూరా రెడ్డిః మేడమ్ స్పీకర్, వాళ్లు సెక్యూరిటీ కోసం అడగలేదనడం సబబు కాదు. ఎందుకంటే వాళ్లు ఎన్నిసార్లు సెక్యూరిటీ కోసం మొర పెట్టుకున్నా అవి రికార్డులలోకి రావు. మనకు రిపోర్టులు కూడా రావు.ఎందుకంటే ఇందులో పార్టిజాన్ యాటిట్యూడ్ ఉంది.

శ్రీటి.దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, ఇందులో పొలిటికల్‌గా ఆలోచన చేస్తే వాళ్లు ఈ పార్టీ నుండి ఆ పార్టీకి, ఆ పార్టీ నుండి ఈ పార్టీకి మారుతూ వచ్చారు.1994 ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీకి సపోర్ట్ చేశారు. మండల ఎలక్షన్లలో మళ్లీ మారిపోయారు. ఈ విధంగా ఎప్పుడూ ఒకే పార్టీ అఫీలియేషన్‌తో లేరు.వాళ్లకు వాళ్లకు కుటుంబ తగాదాలు, గ్రూపు తగాదాలున్నాయి.ఈ గ్రూపులు, కుటుంబ తగాదాల మధ్య వాళ్ల పార్టీ అఫీలియేషన్స్ కూడా మారుతూ వచ్చాయి. వాళ్ల వాళ్ల కుటుంబ తగాదాలు, గ్రూపు తగాదాల మూలంగా జరిగిన దానికిడిబేట్ అయిన దాని ప్రకారం యాక్షన్ తీసుకున్నారని భావిస్తారు. అడ్మినిస్ట్రేషన్‌లో డీమోరలైజేషన్ ఉండకూడదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆనెస్టీ ఆఫీసర్ పేరును మీరే సూచించండి. ఆయనతో ఎంక్వయిరీ జరిపించి ఖచ్చితంగా అతను దోషి అని తెలిస్తే తప్పకుండా సస్పెండ్ చేయడమే కాదు కఠినమైన యాక్షన్ తీసుకుంటాము అధ్యక్షా.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఇక్కడ ఒకటి గమనించాలి. అక్యూజ్డ్ నెంబర్ ఒకటి తెలుగుదేశం శాసనసభ్యురాలి సొంత పుత్రుడు. మరి తమ పార్టీ శాసనసభ్యురాలి సొంత పుత్రుడే మొదటి ముద్దాయి అయినప్పుడు ఎందుకు చర్య తీసుకోవడం లేదు? ముఖ్యమంత్రి గారేమో ఏ పార్టీ వారైనప్పటికీ ఎవరైనా తప్పు చేస్తే వదిలే ప్రసక్తి లేదని పదే పదే చెబుతుంటారు. జన్మభూమి వంటి కార్యక్రమాలలో ప్రభుత్వోద్యోగులు చిన్న చిన్నతప్పులు చేసినప్పుడు అప్పటికప్పుడు ఆన్ ది స్పాట్ ఎంతమందిని సస్పెండ్ చేయలేదు? వి.ఏ.ఓలు, టీచర్లు, మొదలైన చిన్న ఉద్యోగులను సైతం వదిలిపెట్టకుండా ఆన్ ది స్పాట్ సస్పెండ్ చేసినప్పుడు ఇందులో డెరిలిక్షన్ ఆఫ్ డ్యూటీ చాలా క్లియర్‌గా కనబడుతున్నప్పటికీ మీరు యాక్షన్ తీసుకోవడానికి ఎందుకు వెనుకంజ వేస్తున్నారు? కారణం ఇందులో మీ పార్టీ శాసన సభ్యురాలి సొంత కొడుకే మొదటి ముద్దాయి కాబట్టి చనిపోయింది కాంగ్రెస్ పార్టీ వాళ్లు కాబట్టి మీరు చర్య తీసుకోలేకపోతున్నారు.

ము 1.40

విఏఓలను, అంతకంటె చిన్న ఉద్యోగులను, టీచర్లను ఈవిధంగా ముఖ్యమంత్రిగారు ఎంతమందిని సస్పెండ్ చేయలేదు? డెరిలిక్షన్ ఆఫ్ డ్యూటీకి పాల్పలడిన పోలీసు అధికారి, తన బాధ్యతను తాను నిర్వర్తించడంలో ఈ అధికారి పూర్తిగా విఫలం అయ్యారు, చాలా దారుణం జరిగిందని చెబుతున్నాం, పోలీసు స్టేషన్‌కు ఒకటిన్నర కిలోమీటర్ల దూరంలో ఇంత దారుణ మారణ కాండ జరిగింది. What exactly the message you are sending to the State? రాష్ట్ర మొత్తానికి ఇటువంటి మెస్సేజ్‌ను పంపిస్తారా? దయచేసి ఒకసారి ఆలోచించండి. మీ గుండె మీద చేయి వేసుకుని ఆలోచించండి, మీ ఇంపార్షియాలిటీ ఏమిటో చూపించండి. ఏదేమైనా, ఏమి చేసినా తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలియజేయండని అధికారులకు చెబుతారా? ఇది చాలా తప్పు, ప్లీజ్ రీకన్సిడర్ . ఏదో కొంత తప్పు జరిగిన తర్వాత, మేము అధికారులనుగాని, వీళ్లనుగాని, వాళ్లను గాని ఎవ్వరినీ ఉపేక్షించబోమని రాష్ట్రానికి మెస్సేజ్ పంపండి, అడ్మినిస్ట్రేషన్‌కు ఇది చాలా అవసరం .

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః మేడమ్, మళ్లీ సాయంత్రం హౌస్ వుందా?

మేడమ్ స్పీకర్ః ఈ విషయం మీద డిస్కషన్ పూర్తి అయిన తర్వాత హౌస్ ఎడ్జోర్న్ అవుతుంది, తర్వాత సాయంత్రం నాలుగు గంటలకు హౌస్ తిరిగి ప్రారంభం అవుతుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, నేను రిపీటెడ్‌గా చెబుతున్నాను. ఎందుకంటె జస్టిస్ అంతటా వుండాలి. మనం అడ్మినిస్ట్రేషన్ చక్కగా నడుపుకోవాలి. అయితే ఎక్కడా కూడా డీమోరలైజేషన్ వుండకూడదు. దానికి ఒక పద్ధతి పెట్టాం, మీకు మామీద నమ్మకం లేకుంటే ఎలా? మీరు కూడా (కాంగ్రెస్ పార్టీ వారి నుద్దేశించి)గతంలో అధికారంలో వున్నారు You name any officer. I will appoint him. ఏదో ఒకటి వెంటనే చేసేయండి, పర్పస్ తీరిపోతుందని మీరు అనుకుంటే ఎలా? For the sake of the debate or for the satisfaction of the House, పోలీసు అధికారిని సస్పెండ్ చేయండి, రేపే యాక్షన్ తీసుకోండి అనడం ధర్మం కాదు. నేను కచ్చితంగా చెబుతున్నాను, immediately today itself I will appoint an IG - an honest IG. ఇమ్మీడియేట్‌గా ప్రొసీడ్ అవ్వమని ఆయనకు చెబుతాను. ఎక్కడైనా ఏమాత్రం పొరపాటు జరిగినా, ఆయన ఇచ్చే రిపోర్టును బేస్ చేసుకుని కఠిన చర్యలు తీసుకుంటాం, అంత లోపల ఆ పోలీసు అధికారిని అక్కడ నుంచి షిఫ్ట్ చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేసున్నాను.

SRI ASSADUDDIN OWAISI: Madam, I am on point of order.

MADAM SPEAKER: Let him complete.

SRI ASADUDDIN OWAISI: Home Minister has just now said, 'he will appoint honest IG'. Will he give the list of honest and dis-honest officers?

శ్రీ టి .దేవేందర్‌గౌడ్ః నేను గౌరవ సభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను, దయచేసి పరిస్థితిని కొంత అర్థం చేసుకోండి. ఈవిషయానికి సంబంధించి మేము కచ్చితంగా ఇంపార్షియల్‌గా వుంటాం . ఇది ప్రభుత్వ ప్రిస్టేజీకి సంబంధించిన విషయం . ఫ్యాక్షన్‌ను కంట్రోలు చేయవలసిన అధికారి ఎవరైనా సరే ఆవిధంగా చేయకుండా దానికి ఒత్తాసు పలికినట్లు ఏమాత్రం తెలిసినా అతనిపై కచ్చితంగా ఫర్మ్ యాక్షన్ తీసుకుంటాం, అతన్ని సస్పెండ్ చేయడమే కాదు సర్వీసు రూల్స్ ప్రకారం మాగ్జిమమ్ ఎంతవరకు యాక్షన్ తీసుకోవడానికి ప్రొవిజన్స్ వున్నాయో, అంతవరకు యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డిః అధ్యక్షా, ఇది చాలా దారుణమైన విషయం . ఎన్నో రకాలుగా మేము కోరినా, ఎన్నో విధాలుగా మేము ప్రాధేయపడినా, రాష్ట్రం మొత్తానికి మీరు ప్రాపర్ మెస్సేజ్ పంపవలసిన అవసరం వుందని చెప్పినా ప్రభుత్వం ప్రిస్టేజీకి పోతోంది. మేము పట్టిన కుందేలుకు మూడే కాళ్లనే ధోరణితో వ్యవహరిస్తోంది. అక్కడ ఏడు మర్డర్స్ జరిగాయి, శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి, ఇంకా అనేక రకాలుగా ప్రజలు ఇబ్బంది పడతారు. ఫ్యాక్షన్స్ ఏరియాల్లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయి. వీటన్నింటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసివుంటుంది. కావున ఇటువంటి ప్రభుత్వ ఆలోచన విధానానికి, వారి వ్యవహార శైలికి నిరసనగా మేము ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం .

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

SRI ASSADUDDIN OWAISI: Madam Speaker, we have demanded a CBI enquiry or atleast suspension of the CI. Home Minister has not agreed to our request. As a protest our Party will stage a walk-out.

(Then MIM members staged walk-out.)

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, గౌరవ హోంమంత్రిగారికి అనేక విషయాలు తెలుసు . నేను ఒక్కటే ఒకటి ఆయనను కోరుతున్నాను. అయ్యా, మీరు పదవిలో వుండే సి.ఐ.ను, పోలీసు అధికారులను ఏదైనా నేరం చేసుంటే వారి మీద చర్యలు తీసుకుంటామంటున్నారు, సి.ఐ. ను అదే కుర్చీలోనే కూర్చోబెట్టి నీ ఫైర్ కింద మన్ను వుంది తీస్తామంటే అది సాధ్యమయ్యే పని కాదు. పదవిలో వుండే అధికారుల పట్ల చర్యలు తీసుకునే విషయంలో వెనక్కుపోవడం వల్ల అది ప్రభుత్వ పారదర్శకతకు సవాలుగా వుంటుందని మీద్వారా మనవి చేస్తున్నాను. ''రౌడీయిజం'' అనే దాన్ని పార్లమెంటరీ చేసేశారు. ఎవరు రౌడీయో, ఎవరు రౌడీ కాదో తెలుసుకోవడానికి ప్రయత్నం చేయండి. అధ్యక్షా, హోం మంత్రిగారు ప్రాపర్‌గా సమాధానం చెప్పనందుకు, సంఘటన జరగడానికి బాధ్యులైన పోలీసు అధికారిని సస్పెండ్ చేయనందుకు నిరసన తెలియజేస్తూ, సిపిఐ-ఎం పార్టీ తరపున మేము ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం .

(అనంతరం సిపిఐ-ఎం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

MADAM SPEAKER: 304 matters and also the matters relating to Calling Attention are postponed.

Now, the House is adjourned to meet again at 4.00 PM today.

(The House then adjourned at 1.46 PM to meet again at 4.00 PM)

----

**(The House re-assembled at 4-00 PM
with the Hon'ble Deputy Speaker in the Chair)**

## చట్టబద్ధ తీర్మానం

## 2000, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల(సవరణ) ఆర్డినెన్సును నిరాకరిస్తూ

MR. DEPUTY SPEAKER: Now Statutory Resolution. I request Sri N. Raghuveera Reddy to move the Resolution.

SRI N. RAGHUVEERA REDDY: Sir, I beg to move:

"That this House dis-approves the Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 2000 (A.P.Ordinance No.13 of 2000) promulgated by the Governor on 22nd November, 2000."

MR. DEPUTY SPEAKER: Motion moved.

Now, the Hon'ble Minister for Co-operation will move the motion for taking into consideration the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2001 (LA.Bill No.1 of 2001).

## ప్రభుత్వ బిల్లు

## 1. 2001, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 1/2001)

SRI CHIKKALA RAMACHANDRA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2001 be taken into consideration."

MR. DEPUTY SPEAKER: Motion moved.

Now discussion on the Bill.

శ్రీ ఆర్.పాపారావు (సిరిసిల్ల) : అధ్యక్షా, ఆర్డినెన్సు 13 ద్వారా బిల్ మూవ్ చేయబడింది. కోపరేటివ్ సెక్టార్‌లో 64యాక్టు ప్రకారంగా సబ్‌సెక్షన్-3 -12 ఎలో It was initially incorporated that the transfer of assets and liabilities shall be made only within a period of one year from 1996 and the said period has been extended from time to time to four years. The said period of four years expired by 26-9-2000. కోపరేటివ్ సెక్టారులో స్పిన్నింగ్ మిల్స్, షుగర్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇవి ఖాయిలా పడడానికి ఎవరు బాధ్యులు? ఖాయిలా పడడం, వీటి అసెట్సును అమ్మడం, కంపెనీలకు అప్పచెప్పడం, పాత సామాను క్రింద విడి భాగాలు అమ్మడం మొదలైనవి ఈ బిల్ యొక్క ఉద్దేశ్యంగా కనపడుతుంది. కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ దాదాపు రు.40కోట్ల పబ్లిక్ షేర్స్, ఫార్మర్స్‌తో, కోపరేటివ్ సొసైటీ షేర్లతో , గవర్నమెంట్ యొక్క సహకారంతో ఏర్పాటు చేయబడ్డది. అది గత ఐదారు సంవత్సరాల నుంచి అధికారుల యొక్క దుర్వినియోగం వల్ల, ప్రభుత్వం యొక్క అలసత్వం వల్ల, దాని మీద ఎలాంటి చర్య తీసుకోకుండా ఉండడం వల్ల ఆ స్పిన్నింగ్ మిల్ మూతపడ్డది. దానిని అమ్మడానికి ప్రయత్నం జరుగుతుందని, ఆ విషయం సంబంధించిన మంత్రిగారికి, కమీషనర్‌గారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఈ మధ్యనే నేను, గౌరవ కేంద్ర మంత్రిగారు, శ్రీ విద్యాసాగర్‌రావుగారు కలిసి స్పిన్నింగ్ మిల్‌ను విజిట్ చేయడం జరిగింది. అందులో ఏర్పాటు చేయబడ్డ మెషినరీ జపాన్ నుండి ఇంపోర్టు చేసుకున్నటువంటిది, చాలా అధునాతనమైనది. అది ఎందుకు ఖాయిలా పడిందనేది ఒకసారి ఆలోచిస్తే, ప్రభుత్వంచే ఎమ్‌డిగా నియమించబడిన అధికారి కారణము. ఆ ప్రాంతం యొక్క రైతులు 20 వేల ఎకరాలలో కాటన్ పండిస్తారు. సిరిసిల్లలో పండించిన పంటను గుంటూరులో అమ్మటం, గుంటూరు నుండి స్పిన్నింగ్ మిల్‌కు పత్తి తేవడం మొదలైన సమస్యలున్నాయి. ఇతర నిధులను ఎమ్‌డి దుర్వినియోగం చేశాడు. దీనిపై ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోకుండా దానిని మూసివేయడం జరిగింది. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్‌లో మిగతా స్పిన్నింగ్ మిల్స్ కోపరేటివ్‌లలో ఏర్పాటు చేయబడ్డ వాటికి కూడా ఇదే పరిస్థితి దాపురించింది. గిట్టుబాటు ధర మిల్స్ ద్వారా చెల్లించకుండా ఉండడం వల్ల స్పిన్నింగ్ మిల్స్, షుగర్ మిల్స్ మూతపడ్డాయి. దీనికి కారణం ప్రభుత్వం యొక్క చేతకాని తనమా? అధికారుల అలసత్వమా? లేక వారియొక్క అవినీతా? అనేది పట్టించుకోకపోవడం వల్ల స్పిన్నింగ్ మిల్స్ మూతపడే పరిస్థితి వచ్చింది. మరల వీటిని విడదీసి అమ్మడం కాని, ప్రయివేటైజేషన్ కాకుండా చూడాలి. ఇంతవరకు స్పిన్నింగ్ మిల్స్‌లో పనిచేసిన కార్మికులు ఆకలి చావులు చచ్చే పరిస్థితి వచ్చింది. స్పిన్నింగ్ మిల్‌పై ఆధారపడిన వీవర్స్ సిరిసిల్ల టౌన్‌లో చాలమంది ఉన్నారు. సిరిసిల్లలో 450మంది ఆత్మహత్య చేసుకున్నారు. స్పిన్నింగ్ మిల్‌కోసం రైతు పండించిన కాటన్‌కు గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల, దానిని రైతులు బయట అమ్ముకోలేక పది, ఇరవై మంది కాటన్ ఉత్పత్తిదారులు పత్తి పండించి, రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయం గురించి ఎన్నోసార్లు జౌళి శాఖామంత్రిగారికి సిరిసిల్లను విజిట్ చేయమని చెప్పాను. అక్కడి పరిస్థితిని అధ్యయనం చేయమని, వీవర్స్ యొక్క, చేనేత కార్మికుల, పవర్‌లూమ్ కార్మికుల యొక్క

పరిస్థితిని అంచనా వేయమని, వారు ఎందువల్ల ఆత్మహత్య చేసుకున్నారనేది కూడా తెలుస్తుంది. ప్రభుత్వ సహాయం లేదు. ఎందుకు స్పిన్నింగ్ మిల్ మూతపడిందని స్వయంగా ఎన్నోసార్లు కోరడం జరిగింది. కాని వారికెందుకో దయ రాలేదు. సిరిసిల్లకు రావడానికి 15, 16 నెలల నుంచి సమయం లేకపోవడం వల్ల రాలేదు. అక్కడ ఉత్పత్తి అయిన దానికి సరైన ధర లేకపోవడం, యార్న్‌ను బోంబే, షోలాపూర్ నుంచి తెప్పించుకునే పరిస్థితి ఉంది. సిరిసిల్లలో రు.40కోట్లతో ఏర్పాటు చేసి, యార్న్ షోలాపూర్, బోంబే నుంచి తెప్పిం చుకునే దుర్గతి పట్టింది.
సా. 4.10

ప్రభుత్వం యొక్క పట్టింపు లేకపోవడం వల్ల అధికారుల చర్యలు ఏమీ లేకపోవడం వల్ల కనీసం పాలకవర్గం, అన్అఫిషియల్ పాలకవర్గం ఏర్పాటుచేసి వారి కనుసన్నలలో దానిని నడిపిస్తే అది లాభాల బాటలో పయనించే పరిస్థితి వంటుంది . ఇప్పటికైనా దానికి పాలకవర్గాన్ని ఏర్పాటుచేయాలి .

శ్రీ పి . చంద్రశేఖర్ : బిల్లులో సెక్షన్ 12 – ఎ . ను ఎమెండు చేస్తున్నాము . ఇదివరకు ఆస్థులను ట్రన్సుఫర్‌చేయడానికి టైమ్ లిమిట్ పెట్టుకున్నాము . 'As long as assets are not transferred' అంతవరకు మాట్లాడాలి . So that we will be able to save the time of the House.

శ్రీ ఆర్ .పాపారావు : గౌరవ మంత్రిగారు చెప్పినట్లుగా సంవత్సరం సంవత్సరం దానిని పొడిగించడానికి బదులు ఎంతకాలం అయినా దానిపై చర్య తీసుకునే విధంగా దీనిని ఎమెండు చేస్తున్న సంగతి నాకు తెలుసు . కాని ఎందుకు ఖాయిలా పడ్డది అనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది . చేనేత కార్మికులకు సంబంధించిన సమస్య . ఈరోజు స్పోర్ట్సు మీద రెండు గంటలు వేస్టు చేశారు . చేనేత కార్మికులు ఆకలిచావులు చస్తే, వారి గురించి మాట్లాడవద్దు అంటున్నారు . ఇందులో మాట్లాడితే డిమండ్సులో మాట్లాడమంటారు . అందులో మాట్లాడితే ఇందులో మాట్లాడమంటారు . దయచేసి, వీటిపై సమగ్రంగా పరిశీలించాలి . ఎందుకు ఖాయిలా పడుతున్నాయి? ఈవిధంగా బిల్స్ పెట్టుకుంటూ, పొడిగించుకుంటూ పోతున్నారు . కాబట్టి హౌసు కమిటి ద్వారా వీటిని సరిదిద్దేపరిస్థితిని కల్పించాలని కోరుచున్నాను .

శ్రీ జి .అప్పల సూర్యనారాయణ : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ సొసైటీస్ ఏక్టు 1964 కు చేస్తున్న ఎమెండ్‌మెంటును నేను పూర్తిగా మద్దతును తెలియచేస్తున్నాను . క్లాజు వన్‌లో – The words 'to transfer its assets or its assets and liabilities, in whole or part' are being substituted in place of the words 'to transfer its assets and liabilities'. సబ్‌స్టిట్యూట్‌చేయడం వల్ల ఫ్లెగ్జిబిలిటి బాగా పెరుగుతుంది . దీనివల్ల ప్రభుత్వానికి ఎక్క డ అయినా ఇండస్ట్రీ ఆస్థులను అమ్మేటప్పుడు మంచి రేటు వస్తుంది అనే ఉద్దేశ్యంతో ఈ క్లాజును ఎమెండు చేయడం జరుగుతున్నది . దీనిని పూర్తిస్థాయిలో అందరుకూడా సపోర్టు చేయాలని నా భావన . అదే సందర్భ ంలో it is stated that sub-section (3) shall be omitted. కోపరేటివ్ సొసైటీ యొక్క ప్రాపర్టీస్‌గాని, షుగర్ ఫ్యాక్టరీ గాని, స్పిన్నింగు మిల్లు అసెట్స్‌గాని ట్రాన్సుఫర్ చేయడానికి, ఇదివరకు వన్ ఇయర్ పెట్టాము . పరిస్థితి ఎట్లా వుందంటె, ఎవరికి అయినా అమ్మాలన్నా, ఎసెట్స్‌ను ట్రాన్సుఫర్ చేయాలన్నా, ఎవరు అయినా ముందుకు రాకపోతే, కాలం అయిన తరువాత అవుట్ డేటెడ్ అవుతుంది అనే ఉద్దేశ్యంతో – రెండు,మూడు, నాలుగు సంవత్సరాలు పెంచుతున్నాము . అయినా ఎవరూ రావడం లేదు . కాబట్టి, ఈనాడు ప్రభుత్వం అమ్మేటప్పుడు ఆ క్లాజును ఎమెండుమెంటు చేయడం వల్ల ఎవరు అయినా వచ్చి కొంటె, ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా వుంటుంది – ఎటువంటి అవినీతిగాని వుండదు . ఈనాడు ఈ రెండు ఎమెండుమెంట్లు చాలా చక్కగా వున్నాయి అని ఈ సందర్భగా మనవిచేస్తున్నాను . కొద్దిగా రెండు

నిముషాలు టైమ్ ఇవ్వాలి. పూర్వాపరాలు కూడా ఆలోచించాలి. కోపరేటివ్ మూవ్మెంటు అనేది చాలా మంచి కాన్సెప్టు. కోపరేటివ్గాని, పబ్లిక్ అండర్టేకింగ్సుగాని తీసుకునేటప్పుడు, దీనివల్ల ముఖ్యంగా, రైతాంగానికి, వినియోగదారులకు, ఇతరులకు ఉపాధి కలుగుతుందనే ఉద్దేశ్యంతో పెట్టాము. అయితే కాలానుగుణంగా మార్పులు రావడం వల్ల కొన్నిటిలో ఓవర్ ఎంప్లాయిమెంటు అయింది. ఏదైనా చేస్తామని పోతే ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ ఏక్టు వుంది. ఆ ఏక్టు ప్రకారం ఎవరిని కూడా కట్ చేయలేము. అటువంటి పరిస్థితుల్లో ఎవరు అయినా ముందుకు వస్తే, వారిని తీయడానికి అవకాశం లేదు. గతంలో షుగర్ ఫ్యాక్టరీ కోసం అని శ్రీ ఎం. బాగారెడ్డి కమిషన్ వేశారు. వారు రిపోర్టు సబ్మిట్చేశారు. బాంబే వెళ్లాము. అక్కడ కోపరేటివ్ మూమెంటు చూడడం జరిగింది. మేము కూడా బాంబేలో – మహారాష్ట్రలో అనేక ప్రాంతాలలో తిరిగాము. విషయాలు అర్థం అయ్యాయి. పూర్వాపరాలు, అది ఇంప్లిమెంటేషన్ చేసేటప్పుడు చర్యలు తీసుకుంటారు కాబట్టి, కొద్దిగ ఇంటర్డక్షన్ ఇస్తున్నాను. కొద్దిగా టైమ్కావాలి. మేము చీరాల వెళ్లాము. అక్కడ క్యాపిటల్ షార్టేజి వుంది. ఇంటరెస్టు కూడా పేచేయడం చాలా కష్టంగా వుంది. This concept has been outdated. అనేటటువంటిది వుండదు. దేశంలో కొన్నాళ్లు క్యాపిటలిజం, కమ్యూనిజం, సోషలిస్టిక్ ప్యాటర్న్ ఆఫ్ సొసైటీ అనే కాన్సెప్టు గురించి ఆలోచన చేశాము. ఏదో ఒకటి లేకపోవడం వల్ల ఇండస్ట్రీగాని, కోపరేటివ్ మూమెంటుగాని, పబ్లిక్ అండర్టేకింగ్సుగాని దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం చాలా చక్కగా ఆలోచన చేసి, ఒక మంచి డైరెక్షన్ తీసుకున్నది. దీని వల్ల వారికి ప్రయోజనాలు ఎలా సమకూరుతాయని, ఐడియలిస్టిక్ ఎప్రోచ్ ఏర్పాటుచేయడం జరిగింది. దాని వల్ల ఇండస్ట్రీస్ సర్వైవ్ అవుతాయి అనే అభిప్రాయానికి వచ్చిందని మనవి చేస్తున్నాను. ఇందులో అభ్యంతరం చెప్పవలసినది ఏమీ లేదు. ఎన్ని సంవత్సరాలు అయినా అమ్మవచ్చు అని వుంటె, ఈ ట్రాన్సుఫర్ అనేది పార్షియల్గాని, పూర్తిగాగాని, అమ్మడానికి అవకాశం వుంది. కాబట్టి, అవసరాన్నిబట్టి, అమ్మవచ్చు. కాబట్టి, అభ్యంతరం తెలుపాల్సిన అవసరం లేదు. మీరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు: ఈ బిల్లు గురించి శ్రీ అప్పల సూర్యనారాయణ, శ్రీ పాపారావుగారు మాట్లాడారు. ఇది చాలా చిన్న బిల్లు. ఆం. ప్ర. కోపరేటివ్ ఏక్టు 1964లోని సెక్షన్ 12 – ఎ. లో ఖాయిలా పడిన కోపరేటివ్ స్పిన్నింగా మిల్లులుగాని, షుగర్ ఫ్యాక్టరీలుగాని, అసెట్స్, లయబిలిటీస్గాని, ఎవరు అయినా, ఇతర సంఘాలకుగాని, కంపెనిలకు గాని, పరమ్స్కు గాని బదిలిచేయడానికి వీలు కల్పించడానికి ఈ ఎమెండుమెంటును పెట్టడం జరిగింది. 12 .ఎ – 1996 సెప్టెంబరు 28 నుంచి ఒక సంవత్సరం లోగా మాత్రమే బదిలి జరుగాలని పెట్టడం జరిగింది. తరువాత, నాలుగు సంవత్సరాలకు పొడిగించాము. సెప్టెంటరు 26వ 2000 నాటికి ముగిసింది. నాలుగు సంవత్సరాలలో కూడా స్పిన్నింగు మిల్లులు, షుగర్ ఫ్యాక్టరీల ఆస్థులను, లయబిలిటిస్ను ట్రాన్సుఫర్ ను పూర్తి చేయలేకపోయాము. కాబట్టి కొంత టైమ్ పడుతుంది. 12 – ఎ. సబ్సెక్షన్ 3 ను తీసివేయాలని, ప్రభుత్వం నిర్ణయించింది. తరువాత 12 – ఎ. వన్ను కూడా ఎమెండు చేయాలని కూడా ప్రభుత్వం భావించింది. ఆస్థులను విడివిడిగాగాని, పూర్తిగాగాని అమ్మడానికి, బదిలీచేయడానికి సబ్సెక్షన్ 1 ని సవరణ చేస్తూ బిల్లు పెట్టాము. ఈ రెండు ఎమెండుమెట్లను తేవడం జరిగింది. అమ్మడానికి, ట్రాన్సుఫర్చేయడానికి వీలు కల్పిస్తూ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. కాబట్టి, గౌరవసభ్యులు దీనిని ఏకగ్రీవంగా ఆమోధించాలని కోరుతున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ (ఇందుర్తి): నేను ఎక్కువ కాలం తీసుకోకుండా టెక్నికల్ క్లారిఫికేషన్ అడుగుతున్నాను. బిల్లు ఎక్సుపైర్ 26 .9 .2000న అయింది. 22 నవంబరు న ఇంట్రడ్యూస్చేయడం జరిగింది. వన్ మంత్ 4 డేస్ లాప్స్ అయింది. దీనిని కూడా మెన్షన్చేశారు. పేరా రెండులో it is stated, 'It shall be deemed to have come into force with effect on and from the 27th September, 2000.'
సా.4.20

రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అనేది లేదు. ఈ మధ్య కాలంలో 1 నెలా, 4 రోజుల పీరియెడ్‌ను ఎట్లా జస్టిఫై చేస్తారు? రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ అనే మాట ఎక్కడా లేదు. మరొకటి. గతంలో కూడా మునిసిపల్‌కు సంబంధించిన బిల్లు ఈ రకంగా వచ్చినప్పుడు అధ్యక్షుల వారు సలహాలు ఇప్పించారు. వారి లీడర్ నుంచి చివాట్లు వచ్చాయి. అయినా ప్రభుత్వం తన ధోరణి ని మార్చుకోలేదు. దీనికి బాధ్యులెవరు? కమిషన్స్, ఒమిషన్స్‌కు జరిగిన దానికి బాధ్యులెవరు? మంత్రిగారు బాధ్యత తీసుకుంటారా? సంబంధిత అధికారుల మీద చర్య తీసుకుంటారా? ఈ అమెండ్‌మెంట్ అంత అవసరం అనిపించలేదు. In place of the words, "to ransfer its assets and liabilities", the words, "to transfer its assets or its assets and liabilities, in whole or part" shall be substituted అన్నారు. ప్రభుత్వం ఈ హౌస్ నుండి బ్లాంక్ చెక్ తీసుకోవాలని అనుకుంటున్నది. అసెట్స్ అమ్మాలంటే, అసెట్స్ వాల్యూ 15,20 సంవత్సరాల క్రితం రు. 10 ఉందనుకుంటే, అది ఇప్పుడు రు. 2 వేలు అయింది. రు. 2 వేలు ఖరీదు చేసే ప్రాపర్టీ వాల్యూ రు. 2 లక్షల నుండి రు. 3 లక్షల వరకూ అవుతుంది. ఫ్యాక్టరీలు నడవకపోవచ్చు, లేబర్‌కు జీతభత్యాలు లేకపోవచ్చు, అధికారుల మిస్‌ఎప్రాప్రియేషన్ కావచ్చు, ఇతరత్రా కారణాలు ఉండవచ్చు, ఏవయినా కానీ అసెట్స్ వాల్యూ మాత్రం తప్పకుండా పెరుగుతోంది. సందేహం లేదు. ఈ అసెట్స్ పెరిగిన దానికి ఎవరిది పెరుగుతుంది? గవర్నమెంట్‌కు, అమ్మేవారికి పెరుగుతుంది. The very concept of the co-operative movement is each for all and all for each. ప్రాపర్టీ వాల్యూ పెరిగిన తరువాత – టెన్ ఫోల్డ్స్ పెరిగిన తరువాత, పెరిగిన వాల్యూతో, షేర్ క్యాపిటల్ కట్టిన సభ్యులకు వాటా ధనం ఇస్తున్నారా? రైతులకు, కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్, షుగర్ ఫ్యాక్టరీస్‌కు కానీ, చేనేత కార్మికులకు కానీ ఏదయినా లాభం ఉందా? మా వద్ద అంతర్గాం స్పిన్నింగ్ మిల్లు ఉంది. రామగుండంలో ఉంది. ఇండో–ధర్మన్ రీప్యాట్రియేషన్ ప్రాజెక్ట్. మా ప్రభుత్వం ఉన్నప్పుడు కానీ, ఏ ప్రభుత్వం ఉన్నా కానీ, ప్రభుత్వంతో సంబంధం లేదు, సంబంధం ఏమంటే, ప్రజాధనం దుర్వినియోగం చెయ్యడానికి ఎందుకు అవకాశం ఇవ్వాలి? అప్పులు లేకుండా ఆస్థులు కొనాలంటే ఎవరయినా ముందుకు వస్తారు. అప్పుల క్రింద ఆస్థులను అమ్ముకోడానికి, ప్రజా ధనం దుర్వినియోగం చెయ్యడానికి, అమ్ముకునే అధికారం ప్రభుత్వం తీసుకోవడం వల్ల రైతులకు, చేనేత కార్మికులకు అన్యాయం జరుగుతోంది. ఈ అమెండ్‌మెంట్ మంచిది కాదు.

శ్రీ వి. వరదరామారావు: అధ్యక్షా, స్పిన్నింగ్ మిల్స్, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ యొక్క ప్రాపర్టీస్ సేఫ్‌గార్డ్ చెయ్యడానికి, వాటిని డిస్పోజ్ చేసి, ఆ డబ్బును సొసైటీ లోన్స్ రీపే చెయ్యడానికి ఉపయోగిస్తాము అని అన్నారు. దీనిల ఖండసారి షుగర్ ఫ్యాక్టరీస్ ఉన్నాయా, లేవా? మా జిల్లాలో కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ద్వారా చాలా ఫ్యాక్టరీస్‌కు ఫైనాన్స్ చేశారు. ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ ద్వారా కూడా ఫైనాన్స్ చేశారు. డిఫంక్ట్ అయి, కేసుల వరకూ వెళ్లి, డి.ఆర్ ఎటాచ్ చేసిన తరువాత కూడా వాటిని ఆక్షన్ వెయ్యలేదు. సేల్ చెయ్యలేదు. 12 (ఎ) క్రింద సబ్ సెక్షన్ (3) క్రింద సేఫ్ గార్డ్ చేసి ఉంచలేదు. కానీ అక్కడ గల మేనేజిమెంట్ కమిటీ వారు అనాథరైజ్డ్‌గా డిస్పోజ్ చేసి, ఆ డబ్బును స్వాహా చేశారు. ఇయర్స్ టు గెదర్ అట్లాగే ఉండిపోతున్నది కనుక ఈ బిల్లు ద్వారా చర్య తీసుకుని, ఆ డబ్బును రీపే చేస్తారా? ఖండసారి ఫ్యాక్టరీస్ కూడా ఈ చట్టం క్రిందకు వస్తాయా, లేదా? క్లారిఫికేషన్ ఇవ్వాలి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: ఎదుకు ఇంత అన్‌రెస్ట్ ఉంది? గవర్నమెంట్ ఎందుకు ఇంత తాపత్రయపడుతున్నది. ఇటువంటి పరిస్థితి వస్తే, 3, 4 సంవత్సరాల నుంచీ అమ్మడానికి ప్రయత్నం చేశారట. అమ్మలేకపోయారట. ఎందుకు ఈ ఇబ్బంది వచ్చింది? సంవత్సరమో, ఆరు నెలలో టైం తీసుకుంటే అర్థం ంది కానీ మొతం సబ్ సెక్షన్ (3) నే తీసివేయడం, ఎప్పుడు పడితే అప్పుడు, అమ్ముకోవడం ఏమిటి? దీనికి హౌస్‌ను విశ్వాసంలోకి తీసుకోనవసరం లేదు, ప్రజలకు జవాబుదారీగా ఉండనవసరం లేదు అనే పరిస్థితికి వస్తే ఎట్లా? శాఖలు ఏవయినా, ప్రభుత్వ ఆస్థులు అమ్ముకోడానికే మంత్రులకు అధికారం ఇచ్చారా ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వ రాజ్యాంగము? సెంటర్‌లో డిస్‌ఇన్వెస్టిమెంట్ పోర్ట్‌ఫోలియో ఇచ్చారు. ఇక్కడ మంత్రులకు ఆ అధికారం ఇచ్చారా? అమ్ముకోవడమేనా? ఇంకో పని లేదా? ఇది చాలా అన్యాయం. ప్రైవెటైజేషన్‌కు మేము వ్యతిరేకులం కాదు. అయితే ఈ తెలుగుదేశం ప్రభుత్వం ద్వంద్వ ప్రమాణాలను పాటిస్తున్నది. అనంతపూర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ గారు ప్రారంభించిన మొదటి కోఆపరేటివ్

స్పిన్నింగ్ మిల్లు గుంతకల్‌లో ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా దానిని రివైవ్ చెయ్యడానికి ప్రయత్నం చేసి, ఢిల్లీ నుంచి రు. 5 కోట్లు తెస్తే, వెంటనే ఎలక్షన్స్ రావడం, తరువాత ఈ ప్రభుత్వం ఇవ్వకపోవడం జరిగింది.

( తెలుగుదేశం పార్టీ నుండి అభ్యంతరాలు)

ముఖ్యమంత్రిగా రామారావుగారు ఉండగా చెప్పారు. చంద్రబాబు నాయుడు గారు చెప్పారు. వీరంతా అపోజిషన్‌లో ఉండగా అన్నారు. జయరాం గారు, అంతా అన్నారు. ' జోలె పట్టుకుని, బిక్షం అడుక్కుని అయినా తెరవవలసిందే' అని ఉద్యమాలు చేశారు. అది మరచిపోయి, అమ్ముకోడానికి, ఈ విధంగా బ్లాంక్ చెక్ తీసుకోవడం సమంజసం కాదు. ప్రజాస్వామ్యంలో ఇది తప్పు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఉపన్యాసం చెబుతున్నారు. క్లారిఫికేషన్ ఉంటే అడగండి.

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డిః ఉపన్యాసం కాదు. మొత్తం డిజాల్వ్ కావాలని రెజల్యూషన్ మూవ్ చెయ్యడమైంది. ఇది అప్రజాస్వామికం. ప్రజలు వోట్లు వేసింది ఆస్థులు అమ్మకోడానికి కాదు. పునరాలోచించండి. కాదంటే, ఎక్స్‌ప్లెయిన్ చెయ్యమనండి. ఏ పరిస్థితులలో అమ్మవలసి వస్తోందో చెప్పమనండి. ఉన్న ఆస్థులు అమ్ముకోడానికి, బ్లాంక్ చెక్ అడుగుతున్నట్లు ఉంది. దీనిని మేము వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ఈ చట్టానికి సంబంధించి ప్రయివేటు రంగంతో పాటు, పబ్లిక్ రంగంతో పాటు, కోఆపరేటివ్ రంగం కూడా ప్రధానమైన రంగం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ నోముల నర్సింహయ్యః క్లారిఫికేషన్ కాదు అసలు అర్థం కాక చచ్చిపోతున్నాను. ఒక సంవత్సరం సరిపోలేదు అమ్ముకోడానికి. సంవత్సరానికి సంవత్సరం టైం ఎక్స్‌టెండ్ చేస్తూ, ప్రాపర్టీస్ డిస్పోజ్ చేసి, సహకార రంగం సిక్ అయిన దానిని చూడాలి అని అర్థం. చెప్పిన వివరణను బట్టి చూస్తే, ఆ విధంగా కాకుండా మొత్తం టోకున అమ్మాలని చూస్తున్నారు. బంగారు గుడ్లు పెట్టే బాతుని ఒక్క రోజే కోస్తే పోతుంది అనే రకంగా ప్రభుత్వ ఆలోచన ఉంది. సిక్ అయితే అమ్మి వేయడానికి టైం లిమిట్ లేదు. ఎప్పుడు, ఏ రకమైన కల వస్తే, ఆ రకంగా 'బర్కాస్ బిర్యానీ' అనే విధంగా సహకార రంగం పట్ల వ్యవహరించడం వల్ల మిగిలేది ఏమీ ఉండదు. సిక్ అయిన వాటిని అమ్ముతున్నారు. సరే. కొన్ని డ్యూస్‌ను క్లియర్ చేస్తున్నారు కానీ కార్మికుల బాగోగుల విషయం మాత్రం చూడడం లేదు. ఎందుకు? కార్మికులు ఎక్కడకు పోయినా మనకేమిటి అనుకునే పరిస్థితి. ఈ విధానం పూర్తిగా ప్రజా వ్యతిరేకం, ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు వంటిది. ఒకవైపున సహకార రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ అంటున్నారు. సహకార రంగానికి సంబంధించిన ప్రాపర్టీస్‌ను డిస్పోజ్ చెయ్యడానికి ఈ రకంగా ప్రత్యేకంగా చట్టం చెయ్యడాన్ని వ్యతిరేకిస్తున్నాను.
సా. 4.30

శ్రీ చిక్కాల రామచంద్ర రావు:- అధ్యక్షా, గడ్డన్న గారు ఆర్డినెన్సు గురించి మాట్లాడుతూ దీని ఎఫెక్టు ఎప్పటి నుంచి అమలులోకి వస్తుంది అన్నారు. ఈ ఆర్డినెన్సు 27-9-2000 నుంచి అమలులోకి వచ్చింది. ఈ బిల్లు చట్టం అయినప్పటి నుంచి అదే తేదీ నుంచి అమలులోకి రాబడుతుంది. అదే కాకుండా ఈ యొక్క స్పిన్నింగ్ మిల్స్, షుగర్ ఫ్యాక్టరీస్ చాలామటుకు సిక్ యూనిట్స్‌గా మారి ప్రైవేటైజ్ చేస్తున్నారు అన్నారు. స్పిన్నింగ్ మిల్స్, షుగర్ ఫ్యాక్టరీస్ కూడా ఏ ఉద్దేశ్యంతో పెట్టామో ఆ ఉద్దేశ్యం

నెరవేరలేదు కాబట్టి కో ఆపరేటివ్ రంగంలో నష్టాలు వస్తున్నాయి. అందుకని ఇవన్నీ నష్టాలలో వస్తున్నాయి, వర్కింగ్ క్యాపిటల్ కూడా రాకుండా ఫ్యాక్టరీలు మూత పడుతున్నాయి, లాకౌట్‌లు జరుగుతున్నాయి, ప్రభుత్వం అనేక కోట్ల రూపాయలు షేర్ క్యాపిటల్ ఇచ్చినా కూడా ఫలితాలు రావడం లేదు. కాబట్టి తప్పనిసరిగా ప్రైవేటైజ్ చేయడం జరుగుతోంది అని గౌరవ సభ్యులకు తమరి ద్వారా మనవి చేస్తున్నాను. అందుచేత ఈ యొక్క బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: Now, the question is:

"That this House dis-approves the Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 2000 (A.P.Ordinance No.13 of 2000) promulgated by the Governor on 22nd November, 2000."

(Pause)

The motion was negatived and the Resolution was lost.

MR DEPUTY SPEAKER: The question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2001 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES**

MR. DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Clause 1 - Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 2 and 3, Clause 1 - Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2 and 3, Clause 1 - Enacting Formula and Long Title were added to the Bill.

MR. DEPUTY SPEAKER: I shall now request the Minister for Co-operation to move the Motion for passing the Bill.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– ఆస్థులను అమ్ముకుంటే ఫర్వాలేదు. మిమ్ములను మీరు అమ్ముకుంటున్నారు. జాగ్రత్త.

SRI CHIKKALA RAMA CHANDRA RAO; Sir, I beg to move:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill,2001 be passed."

MR. DEPUTY SPEAKER: Motion moved.

The question is:

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2001 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

## చట్టబద్ధ తీర్మానము
## 2. 2000, క్రిమినల్ ప్రక్రియా నియమావళి (ఆంధ్రప్రదేశ్ సవరణ) ఆర్డినెన్సు

DR. M.V.MYSOORA REDDY: Sir, I beg to move:

"That this House dis-approves the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Ordinance,2000 (A.P. Ordinance No.14 of 2000) promulgated by the Governor on 2nd December,2000."

MR. DEPUTY SPEAKER: Resolution moved.Now, the Hon'ble Minister for Home will move the motion for taking into consideration the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill,2001 be taken into consideration.

## ప్రభుత్వ బిల్లు
## 2. 2001, క్రిమినల్ ప్రక్రియా నియమావళి (ఆంధ్ర ప్రదేశ్ సవరణ) బిల్లు (ఎల్.ఎ. బిల్లు 7/2001)

SRI T. DEVENDER GOUD: Sir, I beg to move:

"That the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill,2001 be taken into consideration."

(Pause)

MR. DEPUTY SPEAKER: Motion moved.

SRI T.DEVENDER GOUD: I request Dr. Mysoora Reddy to withdraw the Resolution.

MR. DEPUTY SPEAKER: Not now. After discussion, he may be requested. Now discussion on the Bill.

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డి:- నేను బ్రీఫ్‌గా స్టాట్యూటరీ రిజల్యూషన్ గురించి చెబుతాను. ఎందుకంటే మంత్రి గారు నన్ను విత్‌డ్రా చేసుకోమన్నారు. తరువాత జీవన్ రెడ్డి గారు బిల్ పైన మాట్లాడతారు. మంత్రి గారు రిజల్యూషన్ విత్‌డ్రా చేసుకోమన్నారు. అయితే మంత్రి గారికి ఒక కండిషన్ పెడుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, generally both Statutory Resolution and the discussion on the Bill will be taken up jointly. There is a reason for it. Now, if it is not taken jointly, it generates some complications, because what he is saying is going on record.

MR. DEPUTY SPEAKER: Both are being taken up jointly.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- బిఫోర్ దట్ ఆల్సో చేయవచ్చు. The amendment says, "either in person or through the medium of electronic video linkage" ఈ ఎమెండ్‌మెంట్‌లో మంత్రి గారు వీడియో ద్వారా అయినా చేయవచ్చు అని అన్నారు. కాని నేను అడుగుతున్నాను. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో, ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులలో మొత్తం అన్ని చోట్లా వీడియోలు పెట్టే దశలో లేనప్పుడు డిస్క్రిమినేషన్ వస్తుంది. మీకు తెలుసు. మీరు గ్రామాలకు వెళ్లినప్పుడు ఎక్కడైనా కరెంటు అనేది ముఖ్యం. 9 గంటలు కరెంటు కోత ఉన్నప్పుడు బాగా ప్రోసీడింగ్స్ జరిగేప్పుడు కరెంటు పోతే అక్కడ ముద్దాయి లేనట్లు అవుతుంది టెక్నికల్‌గా. ముద్దాయి లేనప్పుడు విచారించకూడదు. ముద్దాయి ఉండవలసిన అవసరం ఉంటుంది. దీనిలో ఇవన్నీ టెక్నికల్‌గా చాలా ఉన్నాయి. ఆర్థిక పరిస్థితి కాని, టెక్నికల్‌గా కాని ఆలోచన చేయవలసిన పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకుని మంత్రి గారు ఈ బిల్లును సెలక్టు కమిటీకో లేక సబ్ కమిటీ వేసి మెంబర్స్‌కు స్టడీ చేయడానికి అవకాశం ఇవ్వడం ప్రమాల్గమేట్ చేసి ఉండవచ్చు. ఆర్డినెన్సును ఎక్కడా స్టడీ చేయకూడదు అనేది లేదు. కాబట్టి జాయింట్ సెలక్టు కమిటీకి పంపిస్తారా, లేకపోతే మంత్రివర్యులే ఏమైనా ఇస్తున్నారా? వారు జాయింట్ సెలక్టు కమిటీకి పంపిస్తాను అంటే నేను రిజల్యూషన్ విత్‌డ్రా చేసుకుంటాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా ప్రమాదకరమైన ఎమెండుమెంటు. మిత్రులు మైసూరా రెడ్డి గారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మాత్రం వివరించడం జరిగింది. సెక్షన్ 167 సబ్ క్లాజ్-2 - నేరం ఆరోపింపబడి నిందితుడు నిర్బంధంలో ఉన్న సమయంలో కనీసం 15 రోజులలో తప్పకుండా విచారణ చేస్తున్నటువంటి న్యాయస్థానం ముందు ప్రత్యక్షంగా హాజరు పరచే విధంగా ఇది ఉంది. అదే నిర్బంధంలో లేని నిందితుడు కేసు వాయిదా కోసం ఏ విధమైనఆంక్షలు లేవు. ఏదైతే జైలులో మగ్గుతున్న నిందితుడు కనీసం 15 రోజులలో ఏ విధంగా అయితే కోర్టు ముందు హాజరు పరచే విధంగా ఈ 167 (2) లో ఆంక్షలు ఉన్నాయో అదే జామీను మీద ఉన్న వాడికి లేవు. దాని అర్థం మనం ఏ పరిస్థితిలో ఈ సెక్షన్ 167 సబ్ క్లాజ్ 2 రూపొందించడం జరిగిందో దానిని మంత్రి గారు క్షుణ్ణంగా పరిశీలించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని చెప్పక తప్పదు. జామీను పొందకుండా తమ వ్యక్తిగత స్వేచ్ఛ అరికట్టబడి జైలులో మగ్గుతున్న నిందితులు ఏ పరిస్థితుల్లో కూడా అంటే వారు అక్కడ మానసిక, శారీరక పరిస్థితి ఏ విధంగా ఉన్నదో అన్నది తెలుసుకోవడం కోసం 15 రోజులలో మ్యాజిస్ట్రేట్ ముందు హాజరుపరచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని చెప్పడానికి మరొకసారి ప్రయత్నం చేస్తున్నాను. వేలాది మంది నిందితులు నేరారోపణ స్థాయిలో జైలులో మగ్గుతున్నారు. దానికి వివిధ కారణాలు ఉన్నాయి. ప్రాపర్ సెక్యూరిటీ కల్పించలేకపోవడం కావచ్చు. లేక సరైన సమయంలో విట్‌నెస్ ప్రొడ్యూస్ చేయలేక పోవడం కావచ్చు. న్యాయ స్థానాల కొరత కావచ్చు. న్యాయ స్థానాలలో సమయం సరిపోకపోవడంతో కేసులు వాయిదా పడడం అన్నది సాధారణంగా జరుగుతూ ఉంటుంది. ఆ పరిస్థితిలో సత్వరమే న్యాయం చేకూర్చడానికి డిస్పోజల్స్ త్వరగా చేయడానికి చర్యలు చేపట్టడానికి ఆలోచన చేయాలి. అంతే కాదు వ్యక్తిగత స్వేచ్ఛ అరికట్టబడి జైలులో మగ్గుతున్న నిందితుల మానసిక, శారీరక పరిస్థితులను ప్రత్యక్షంగా న్యాయస్థానం పరీక్షించే, పరిశీలించే అవకాశాన్ని, పరిస్థితిని మీరు వీడియో కాన్ఫరెన్సు ద్వారా మీరు పరిశీలిస్తారు అన్నప్పుడు అది సాధ్యం అయ్యే పని కాదు.
సా.4.40

నిందితుడు పోలీసుల ద్వారా అరెస్ట్ చేయబడిన తరువాత సెషన్స్ కోర్టుకు వచ్చే కేసులలో 90 రోజులలో ఛార్జ్‌షీట్ ఫైల్ చేయబడాలి. లేకపోతే అతడు జామీను పొందే అవకాశం వుంటుంది. మెజిస్ట్రేట్ కోర్టుకు వచ్చే కేసులలో 60 రోజుల్లో ఛార్జ్‌షీట్ ఫైల్ చేయబడాలి. లేనట్లయితే నిందితుడు ఆటోమేటిక్‌గా జామీను పొందే అవకాశం వుంటుంది. ఒకసారి ఛార్జ్ షీట్ ఫైల్ చేయబడిన తరువాత నెక్స్ట్ ప్రాసెస్ అనేది ఫ్రేమింగ్ ఆఫ్ ఛార్జెస్. ఛార్జెస్ ఫ్రేమ్ చేయబడిన తరువాత నెక్స్ట్ ప్రాసెస్ ఏమంటే ఎవిడెన్స్‌ను ప్రొడ్యూస్ చేయడం . నెక్స్ట్ ప్రాసెస్ ఏమంటే విట్‌నెస్‌ను కోర్టు ముందు హాజరుపరచి కేసు విచారణను చేపట్టడం . కేసు విచారణ చేసే సమయంలో ఈ ఎమెండ్‌మెంట్‌ను తీసుకువస్తామని అంటున్నారు. కేసు విచారణ చేయని సమయాన్ని

ఒకసారి పరిశీలించండి. కేవలం ఛార్జ్‌షీట్ ఫైల్ చేయకముందు మాత్రమే అతడు కేసు విచారణను ఎదుర్కొనే సమయం రెండు, మూడు మాసాలు వుంటుంది. ఛార్జ్ షీట్ ఒకసారి ఫైల్ చేస్తే నిందితుడిని కోర్టులో హాజరుపర్చవలసిన ఆవశ్యకత వుంటుంది. ఒకసారి ఛార్జ్‌షీట్ ఫైల్ చేస్తే , ఛార్జెస్ ఫ్రేమ్ చేయడానికి నిందితుని ప్రెజెన్స్ అవసరం వుంటుంది. విట్‌నెస్‌ను ఎగ్జామిన్ చేసే సమయంలో నిందితుడి ప్రెజెన్స్ అవసరం వుంది. మీరు ఈ విధంగా వ్యక్తి స్వేచ్ఛను అరికట్టి , జైళ్లలో మగ్గుతున్న వేలాదిమంది నిందితులను గురించి చట్టంలో మార్పు తెస్తే లాభదాయకం కాదు. ఇప్పటికే సంవత్సరాలు గడుస్తున్నాయి. సుప్రీం కోర్టు కూడా ఈ అంశం అబ్జర్వ్ చేసింది. ఏ పరిస్థితుల్లో అయినా మూడు సంవత్సరాలకు మించి కేసు విచారణను పూర్తి చేయకపోతే కొన్ని స్థాయిల కేసులకు సంబంధించి నేరాలను ఉపసంహరించి , నేరస్థులను వదలివేసే విధంగాను, మరికొన్ని స్థాయిల కేసులకు సంబంధించి జామీను మీద, సెక్యూరిటీ లేకుండా వొదిలేవిధంగా చేయాలనే అంశాన్ని సుప్రీంకోర్టు అబ్జర్వ్ చేయడం జరిగింది. కేసుల సత్వర పరిష్కారం కోసం , సత్వరంగా విచారణ పూర్తి చేయడం కోసం చర్యలు చేపట్టింది. పుండు ఒక చోట వుంటే మందు మరొక చోట వేస్తే ఎలా తగ్గుతుంది? గతంలో న్యాయశాఖా మంత్రి గారికి న్యాయస్థానాల ఏర్పాటు విషయం చర్చకు వచ్చినప్పుడు చెప్పాము. ఈనాడు నిందితులకు సంబంధించి కోర్టులలో సమయం సరిపోక, పోలీసులు సరియగు సమయంలో విట్‌నెస్‌ను ప్రొడ్యూస్ చేయలేక జాప్యం జరుగుతోంది. అందువల్ల జైళ్ల స్థాయిని పెంచండి. నిందితులను సెంట్రల్ జైళ్లలో మాత్రమే నిర్బంధించాలనే ఆలోచన సరి అయినది కాదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: స్పీకర్ సర్, జీవన్‌రెడ్డి గారు బాగా చదువుకున్న వ్యక్తి. లాయర్ కూడా. అధ్యక్షా, ఇది వెరీ, వెరీ, వెరీ సింపుల్ ఎమెండ్‌మెంట్. సెక్షన్ నం.167కి సంబంధించి ఇప్పుడున్న పరిస్థితుల్లో No Magistrate shall authorise detention in any custody under this section unless the accused is produced before him. That is what the Section says. We are not altering any single word. 'No Magistrate shall authorise detention in any custody under this section unless the accused is produced before him' will continue as it is either in the prison or through the media of electronic linkage. This is the only amendment we are bringing. All media linkage in prison as it is ఎలక్ట్రానిక్ లింకేజ్ ద్వారా ప్రొడ్యూస్ చేయడం అనేది యాక్ట్‌లో లేదు కాబట్టి , చట్టం చేసే సమయంలో ఎలక్ట్రానిక్ మీడియా సంగతి తెలియదు గనుక, ఇప్పుడు ఆ ఫెసిలిటీ వచ్చింది కనుక దాన్ని వాడుకోవచ్చునని యాక్ట్‌లో పెడుతున్నాము తప్ప మరొకటి కాదు. దానికి, ఇంకొకదానికి సంబంధం లేదు. మీరు యింకో దారికి పోతున్నారు. ఫర్ ది బెనిఫిట్ ఆఫ్ ది హౌస్ నేను క్లారిఫై చేయదలచుకొని చెప్పాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: గౌరవ హోం శాఖ మంత్రిగారు కూడా బాగా చదువుకున్న వారు, అనుభవం వున్న వారు. మేము వారిని గౌరవిస్తాము అధ్యక్షా. వారికి చాలా సింపుల్ సెంటెన్స్ లాగా కనబడుతుంది. అది ఎంత ప్రమాదకరమైనదో ఒకసారి ఆలోచన చేయాలి. Section 167 applies only to the persons who are in remand. For those who are in judicial custody or those who are not in judicial custody or those who are on bail this does not apply to them. ఎవరయితే జామీను పైన వున్నారో, వారికి 15 రోజుల్లో కోర్టుకు హాజరయ్యే విధంగా , కేసు వాయిదా 15 రోజులకు మించకుండా వుండడానికి ఎటువంటి ఆస్కారం లేదు. జ్యుడిషియల్ కస్టడీలో, జైళ్లలో వుండే నిందితులకు మాత్రమే ఈ సెక్షన్ 167(2) అప్లయ్ అవుతుంది. వారిని కోర్టు ముందు హాజరుపరచే విధంగా ఎందుకు ప్రవేశపెట్టారో ఆలోచించండి. సెక్షన్ 167(2) విషయం ఒక్కసారి ఆలోచించండి. కేవలం నేరము ఆరోపింపబడి, జైళ్లలో నిర్బంధించబడిన, వ్యక్తిగత స్వేచ్ఛ అరికట్టబడిన నిందితుల మానసిక, శారీరక పరిస్థితులను న్యాయస్థానం ప్రత్యక్షంగా పరిశీలించడానికి, పరీక్షించడానికి అవకాశం కల్పించడానికి మాత్రమే ఈ సెక్షన్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. మీడియా ద్వారా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీరి స్థితిగతులను గమనించడానికి అవకాశం వుందా అనేది హోంమంత్రిగారే చెప్పాలి. జైళ్లలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే సమయంలో నిందితుడు పోలీసుల అధీనంలో వుంటాడు. అతని భావాలు, బాధలు మెజిస్ట్రేట్‌తో చెప్పుకునే అవకాశం , స్వేచ్ఛ అతనికి వుండదు. ఒకసారి నిందితుడు కోర్టులో హాజరుపరచబడితే అతను పోలీసు కస్టడీ నుండి బయటకు వస్తాడు. జైళ్ల పరిస్థితులు, తన పరిస్థితులు

అతడు మెజిస్ట్రేట్‌కు చెప్పుకునే అవకాశం ఏర్పడుతుంది. మీరు వాస్తవాలు గ్రహించకుండా, బలం వుంది కాబట్టి చేస్తామని, సింపుల్ సెంటెన్స్ అనీ అంటే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: త్వరగా ముగించండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, తప్పకుండా సెక్యూరిటీ ప్రాబ్లం వుంటుంది . నేను కాదనడం లేదు. సెక్యూరిటీ సమస్యను తగ్గించడం కోసం జైళ్ల పరిధిని పెంచాలి. జిల్లా స్థాయిలో విచారణ చేయబడే నిందితులను వరంగల్, రాజమండ్రి, వైజాగ్ సెంట్రల్ జైళ్లలో పెడుతున్నారు. జిల్లాలో వుండే జైళ్ల స్థాయిని పెంచి, నిందితులను జిల్లా కేంద్రంలో వుండే జైళ్లలో వుంచి, సంబంధిత న్యాయస్థానాలకు తరలించే ఏర్పాటు చేయగలిగితే ఎస్కార్ట్ సమస్య తొలగిపోతుంది. అంతేకాకుండా అదనపు న్యాయస్థానాలను నెలకొల్పండి. అందువల్ల సత్వర న్యాయపరిష్కారం లభిస్తుంది. జస్టిస్ యట్ ది డోర్ స్టెప్స్ అంటున్నారు. ప్రభుత్వ,ం సత్వర న్యాయ పరిష్కారానికి కట్టుబడి వుందని చెబుతున్నారు. అందువల్ల అదనపు న్యాయస్థానాలను నెలకొల్పే ఆలోచన చేయండి. కానీ మీరు ఆ విధంగా ఆలోచన చేయకుండా వున్నారు. ప్రతి 15 రోజులకు నిందితులను కోర్టు ముందు హాజరుపరుస్తే కూడా విచారణ చేయబడడం లేదు. ఇక నిందితుడు జైలులోనే వుంటే మెజిస్ట్రేట్‌కు ఎప్పుడు దయ కలుగుతుంది? ఛార్జ్ షీట్ ఫైల్ చేయబడిన తరువాత ఏ పరిస్థితుల్లో కూడా నిందితుడనేవాడు తప్పకుండా కోర్టు ముందు హాజరుపరచబడాలి. ఛార్జ్ షీట్ ఫైల్ చేయబడి, ఛార్జెస్ ఫ్రేమ్ అయిన తరువాత , డేట్ ఆఫ్ హియరింగ్, విచారణకొరకు పోస్ట్ చేయబడే విధంగా పరిగణించబడాలి. మీరు ఎందుకు ఈ ఎమెండ్‌మెంట్ తెస్తున్నారు? విజన్ 2020, యిన్‌ఫర్మేషన్ టెక్నాలజీ అని పదేపదే అంటున్నారు. కలెక్టరేట్స్‌తో నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లలో ఎంతవరకు మీరు సఫలీకృతం అయినారు? ఆశించిన ఫలితాలు సాధించారా? వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ వల్ల అనుకున్న ఫలితాలు అందించలేకపోయినాము. మీ దగ్గర యిన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. Under infrastructure you are not prepared to spend as much money as possible.

ఈ యొక్క ఎమెండ్‌మెంట్ ఏదయితే వుందో, అది నిందితుని వ్యక్తిగత స్వేచ్ఛను శాశ్వతంగా హరించివేసే ప్రమాదకరమైనది. రాష్ట్రంలోని జైళ్లలో సంవత్సరాల తరబడి మగ్గుతున్న వారి సమస్యగా భావిస్తూ, కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించడమే కాకుండా డిజ్అప్రూవ్ చేస్తూ రిజొల్యూషన్ కూడా మూవ్ చేయడం జరిగింది. గౌరవపాలక పక్ష సభ్యులు కూడా డిజ్అప్రూవ్ చేయడంలో సహకరించి, జైళ్లలో మగ్గుతున్న నిందితుల స్వేచ్ఛను కాపాడాలని కోరుతున్నాము.

సా.4.50

SRI ASADUDDIN OWAISI: Mr. Deputy Speaker, Sir, this bill deals with amendments to sub-section 2(b) of Section 167 of the Cr.P.C. I stand to speak against the amendment for the simple reason that what is the ethos behind Section 167 and Section 309 of Cr.P.C. The reason behind is that the accused can go to the Court. If he has got any grievance he can bring it to the notice of the Magistrate and he can consult his lawyer. At the same time, the accused will be in free environment to decide what should be the next course of legal process. Whereas now, by amending the Section 167 of the Cr.P.C linking it to electronic vedio that thing of a free environment will not be there. What I would like to know from the Hon'ble Home Minister is that what is the difference between simple imprisonment and rigorous imprisonment. That you have to understand. There is difference among a person who is convicted for simple imprisonment, under-trial and a person who is convicted for rigorous imprisonment. Tomorrow, if the accused is harassed and any unlawful thing takes place against the accused in the jail what guarantees are there and what steps are there for the accused to bring to the notice of the Court? If an under-trial is put under pressure can he bring that to the notice of the Magistrate? By having vedio linkage in the court the accused will be under pressure and he cannot say anything against the jail authorities. He will have to abide by whatever pressure applied on him. Therefore, I am against the technology of vedio linkage. You have to see that merely because technology is there you cannot use it. You have to look into the principles of law and other relate things. The Government contention that they do not have the facility of escort is not correct and logical one. They can utilize the service of the C.R.P.F as escort. What are they doing? They are merely

eating and sleeping in the quarters. What is your A.P.S.P doing? You can utilize them also. Your amendment is there. Okay. It is not unconstitutional. But, it is against the principles of natural justice. You can ask the C.R.P.F or A.P.S.P to provide escort service. By saying that because this facility is there it can be rightly used is a wrong thing. In exceptional circumstances - for eg., you have curfew in the City and law and order problem is there in the City or dharna is going on in the City then, this facility can be used but not under normal circumstances. What I perceive or rather fear is that by applying the present methodology thereby denying the accused his rightful right to present his case or to meet lawyer in free environment will be curbed. That is why, I am against the amendment.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, నిందితుల రిమాండ్‌ను ఎక్స్‌టెండ్ చేసే విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా నిందుతులను మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచేందుకుగాను ఈ అమెండ్‌మెంట్ బిల్లును తీసుకొని వచ్చారు. చెప్పడానికి ఇది సింపుల్ బిల్లే. కాని ఇందాక మిత్రులు మైసూరారెడ్డిగారు చెప్పారు, ఇప్పటికే కోర్టుల్లో సరైన పవర్ సప్లయ్ లేకపోవడం, తగిన ఎక్విప్‌మెంట్ లేకపోవడం మొదలైన సదుపాయాల గురించి కూడ మనం ఆలోచించుకోవాలి. What cost we are going to bear?.మీరు చేస్తున్నటువంటి చర్య వెల్ డెవలప్డ్ కంట్రీస్‌ల్లో ఇంప్లిమెంట్ అవుతుంది కాని ఇక్కడ కష్టం . స్పీడీ జస్టిస్ కోసం ముందుకు పోవడం మంచిదే. ఎందుకంటే Justice delayed is justice denied.అంతవరకు కాదనడానికి వీల్లేదు. కాని కేవలం ఆ సాకుతో ప్రతిసారి రిమాండ్ ఎక్స్‌టెండ్ కోసం , పోలీసు ఫోర్స్‌ను సమకూర్చలేకపోతున్నాం అనే మాటను చెప్పవద్దు. ఎక్కడయితే సెక్యూరిటీ ఇవ్వడానికి ఇబ్బంది ఉందో అక్కడ ఖైదీలను తీసుకొనిరావడానికి మనం సంచార న్యాయస్థానాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఈ మధ్యనే హైదరాబాద్‌లో జరిగినటువంటి సంఘటనలు జరగడానికి ఎక్కడయితే అవకాశం ఉందో అక్కడ అటువంటి వాటిని నివారించడానికి గాను సంచార న్యాయస్థానాల ద్వారా విచారణ జరిపితే న్యాయం జరుగుతుంది. కాబట్టి ఈ విషయం ఆలోచించకుండా......... చెప్పుకోవడానికి బాగానే ఉంటుంది. మీకు తెలుసు క్షణాల్లో భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్రైవింగ్ లైసెన్సు వస్తుందని. ఆ విషయం బయట చెప్పుకోవడానికి పనికి వస్తుంది. అదే విధంగా ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మేము స్పీడీ జస్టిస్ అందిస్తున్నామని చెప్పి దాని వల్ల బయట వారిని ఆకర్షించవచ్చు అనుకొంటే అది పొరపాటు. చెప్పుకోవడానికి బాగుంటుంది, చూసుకోవడానికి ఏడ్వ వలసి వస్తుంది. మీకు తెలుసు, ఇప్పటికే కోర్టుల్లో ఏపిపిఓలు లేరు, సరైన ఎక్విప్‌మెంట్ లేదు, స్టెనోలకు సంబంధించి కంప్యూటర్స్ లేకపోవడం, సరైన లైబ్రేరి లేకపోవడం వల్ల కూడ జస్టిస్ డిలే అవుతున్నది. కాబట్టి ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిందితుల రిమాండ్‌ను ఎక్స్‌టెండ్ చేసే విషయంలో అనేక లోపాలున్నాయి. వాటిని ఆలోచించలేదు. నేను మీ ద్వారా చివరగా మనవి చేసేదేమిటంటే, ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యం మంచిదే కాని, ఇంప్లిమెంటేషన్‌లో ఎన్నో ఇబ్బందులున్నాయి. ఇందాక మిత్రుడు ఓవైసీగారు చెప్పారు–నిందితుడు కోర్టుకు వచ్చి, మేజిస్ట్రేట్ ముందు హాజరై, ధైర్యంగా చెప్పుకొనే విధంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అంటే ఒక స్క్రీన్ ద్వారా జైలు అధికారుల ముందు నిలబడి చెప్పుకోగల్గుతాడా? అందుకోసమని ఆ రకమైన అప్రెహెన్షన్ ఉంది. అంతేకాకుండా ఒక్కొక్కసారి ఎమికస్‌క్యూరీ ద్వారా కూడ కేసుల్ని డిఫెండ్ చేసుకొనే అవకాశం ఉంది. ఎవరికి ఎఫిషన్సీ ఉంది, ఎవరు ఏ రకంగా డిఫెండ్ చేసుకొంటున్నారు అని తెలుసుకోవడానికి అవకాశం ఉంది. It is a constitutional right. తనకు తాను డిఫెండ్ చేసుకొంటూ, తాను నేరస్థుడిని కాను అని చెప్పుకోనే అవకాశం స్వయంగా మేజిస్ట్రేట్ ముందు హాజరయినపుడే ఉంటుంది. కాని ఈ స్క్రీన్ ద్వారా ఆ అవకాశం ఉండదు. అది ఆఖరికి ఎలా ఉంటుంది అంటే పంజరంలో పసిపాపను ఉంచినట్లుగా ఉంటుంది. దానిని మీరు గమనించలేదు. ఉద్దేశ్యాల గురించి బాగానే చెప్పారు. కాని ఇంప్లిమెంటేషన్‌లో అనేక ఇబ్బందులుంటాయి. వాటిని కూడ ఆలోచించాలని చెప్పి, కాబట్టి బిల్లులో తీసుకొని రావలసిన తగిన మార్పుల గురించి డిస్కస్ చేసిన తరువాత తిరిగి బిల్లును తీసుకొని వస్తే బాగుంటుందని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. జయరామ్ (సింగనమల) : అధ్యక్షా, హోమ్ మినిస్టర్‌గారు ప్రవేశపెట్టినవంటి అమెండ్‌మెంట్ బిల్లును నేను సమర్థిస్తున్నాను. నేరం చేసిన తరువాత వ్యక్తిని అరెస్టు చేసి, మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు జైలులో ఉంచడం జరుగుతుంది.

బేయిల్ ఇవ్వడాన్ని కంటే ముందే 15 రోజులకు ఒకసారి నిందితులను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలి. ఈ నిబంధనకు మనం ఈ రోజు అమెండ్‌మెంట్ తీసుకొని వస్తున్నాం . అధ్యక్షా, కోర్టులో యక్యూజ్డ్ యొక్క ప్రజెన్స్ రెండు సమయాల్లో చాల అవసరం . ఒకటి, ఛార్జెస్ ఫ్రేమ్ చేసేటప్పుడు, రెండవది, ఎవిడెన్స్‌ను తీసుకొనేటప్పుడు. ఎందుకంటే అక్కడ ఉన్నటువంటి సాక్షులను విచారించేటప్పుడు యక్యూజ్డ్ ఎదుట జరగాలనే నియమం ఉంది. అలా తీసుకోవడం కూడ సముచితం . కాబట్టి ఈ రెండు సమయాల్లో యక్యూజ్డ్ తప్పకుండా ఉండాలి. మిగతా సమయాల్లో 15 రోజులకు ఒకసారి నిందితుడిని మేజిస్ట్రేట్‌ముందు ప్రొడ్యూస్ చేస్తూ ఉంటే, అవసరాన్ని బట్టి రిమాండ్ ఎక్స్‌టెండ్ అవుతుంది.

సా.5.00

అప్పుడు ప్రిజనర్ కండిషన్ మేజిస్ట్రేట్ చూడటానికి అవకాశం ఉంటుందని మిత్రులు చెబుతున్నారు. దానికి అవకాశం ఉంది. కస్టడీ అనేది రెండు రకాలు, పోలీసు కస్టడీ, జుడీషియల్ కస్టడీ. పోలీసు కస్టడీలో పోలీసుల అధీనంలో ఉంటారు, జుడిషియల్ కస్టడీలో మేజిస్ట్రేట్ ఆర్డరు లేకుండా మూవ్‌మెంటు ఉండదు. ఇప్పుడు చాలా మంది చెబుతున్నారు, ఎక్యూజ్డ్ యొక్క పరిస్థితి బాగా లేనపుడు మేజిస్ట్రేట్‌కి చెప్పుకునే అవకాశం లేదని. ఏ జైలునైనా, మేజిస్ట్రేటు ఇన్స్‌పెక్ట్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఒకవేళ ఇలాంటి ప్రమాదాలు జరుగుతాయనుకుంటే ఆ కండిషను కూడా ఇందులో పెడితే మంచిది. ఇన్ని రోజుల కొకసారి జైలు తనిఖీ చేసి, అక్కడి వారి ఆరోగ్య పరిస్థితులను చూడవచ్చునని చెప్పడంలో తప్పు లేదు. ఆ విధంగా చేయవచ్చు.

ఖర్చు గురించి చెబుతున్నారు. కంపేరిటివ్ ఖర్చు గురించి అంటున్నారు. ఇక్కడ ఒక పాయింటు. ఏదైనా నేరం జరుగుతోందని పోలీసు స్టేషనుకు ఇన్ఫర్మేషను వస్తే, పంపించడానికి పోలీసు స్టేషనులో తగినంతమంది పోలీసులు లేకపోతే, అక్కడ ప్రమాదం జరిగిపోతుంది. దానికంటే, తర్వాత ఎక్యూజ్డ్‌ను కోర్టుకు తీసుకుపోవడం కంటే – ముందుగానే నేరం జరగకుండా ఆపగలగడం చాలా ముఖ్యం. మనం ఆలోచిస్తే, పోలీసులకు కేవలం ఇటువంటి వారిని కోర్టుకు తీసుకువెళ్లడం ఒక్కటే డ్యూటీ కాదని, వేరేవి కూడా ఉన్నాయని తెలుసుకోవాలి. ఎప్పుడైనా ఒక నేరం జరిగితే, పోలీసు స్టేషనుకు ఫోను చేస్తే, అక్కడ పోలీసులు తగినంతమంది లేకపోతే, పక్క పోలీసు స్టేషను నుండి తెప్పించుకునే లోపల జరగవలసింది జరిగిపోతుంది. అది ప్రమాదకరమైనది, ఘోరమైనది కావచ్చు. కాని ఈ పరిస్థితుల వల్ల నేరాన్ని అరికట్ట డానికి అవకాశం ఉంటుంది. ఇది మనం ఆలోచించాలి. ఇపుడు చెబుతున్న విధానం ఏమిటంటే ఎక్యూజ్డ్‌ను వ్యక్తిగతంగా హాజరు పరచడానికి అబ్జెక్షను ఉంటే ఆ విధంగా వ్యక్తిగతంగా కాకుండా ఎలక్ట్రానిక్ మీడియం ద్వారా హాజరు పరచాలని. ఇప్పుడిప్పుడు చాలా మంది చెబుతున్నట్లు గానూ, న్యూస్‌పేపర్సులో చూస్తున్నట్లు గానూ, నేరాలు చేసే టెక్నిక్కు ఎక్కువవుతున్నాయి. ఎక్యూజ్డ్‌ను ఒకచోటుకు తీసుకువెడుతున్నపుడు రైవల్ గ్రూప్సు వారు మధ్యలో ఆటంకం కల్పించడానికి అవకాశం ఉంటుంది. ఆ సమయంలో మన దగ్గర పోలీసుల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. అప్పుడు ఆ ప్రమాదాన్ని అరికట్టే పరిస్థితి ఉండదు. కాబట్టి ఆ ప్రమాదాన్ని తప్పించడానికి ఈ విధానం బాగుంటుందని నా అభిప్రాయం. ప్రభుత్వం ఇవన్నీ ఆలోచించే ఉంటుందని నేను అనుకుంటున్నాను. అయితే ప్రభుత్వం తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటని ఆలోచిస్తే, ఖైదీల యొక్క మానసిక, శారీరక స్థితిగతులు బాగా ఉంచాలి. దీనిలో అనుమానం లేదు. దీనిని ప్రభుత్వం ఆలోచించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని నేను సభాముఖంగా తెలుపుతున్నాను. ఇది కేవలం ఎక్యూజ్డ్‌ను ప్రొడ్యూస్ చేసే విధానమే కాబట్టి మిత్రులు భయపడే ప్రమాదం ఏదీ ఉండదని నా అభిప్రాయం. కాబట్టి దీనిని నేను సమర్థిస్తున్నాను. మరొకసారి కోరేది, ఎక్యూజ్డ్ జైలులో ఉన్నపుడు వారి పరిస్థితి గురించి తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా హోం మినిస్టరు గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, సిఆర్‌పిసి 1973 సెక్షన్ 167 కి ఒక చిన్న ఎమెండ్‌మెంటును జత చేస్తున్నాము. ఇంతకు ముందు చెప్పినట్లుగా, ఆల్‌రెడీ ఎవరైనా ఒక వ్యక్తిని ప్రొడ్యూస్ చేయాలనేదానికి ఏమీ మార్చకుండా, అదే విధంగా ప్రొడ్యూస్ చేయడానికి ఉంచి, ఈ యొక్క ఎలక్ట్రానిక్ మీడియా లింకేజీ ద్వారా ప్రొడ్యూస్ చేయడానికి కూడా అదనంగా ఒక అవకాశం కల్పిస్తున్నాము. It is an additional facility తప్ప ఉన్నదానిని, సెక్షనును ఆల్టర్ చేయలేదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, దీనికి ప్రధానమైన కారణం, ఈ రోజున్న టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావాలని. టెక్నాలజీ కూడా కాస్ట్‌లీ కాదు. It is a very cheap technology. ఆ టెక్నాలజీని అందుబాటు లోకి తెస్తే, అందు మూలంగా సత్వరంగా కేసులు పరిష్కారం చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. కాస్టు కూడా మిగులుతుంది. రిస్కు ఉండదు. ప్రిజన్ నుంచి ఒక వ్యక్తిని కోర్టు వరకూ తెస్తూ వుంటే, మధ్యలో తప్పిపోవడం, లేక పారిపోవడం వంటివి వుంటున్నాయి. అదే విధంగా costwise చూస్తే as on today వెయ్యి మంది కానిస్టేబుల్సుకి పని పెడుతున్నాం. పెట్టినప్పటికీ పర్సంటేజీ చూస్తే 57 నుంచి 60 శాతం డిమాండును మీట్ కాలేకపోతున్నాం. కనుక ఈ సమస్య యొక్క పరిష్కారానికి వీడియో లింకేజీ ఉపయోగపడుతుంది.

సహజంగా ఒక న్యూ టెక్నాలజీని చూడకుండా వుంటే అనుమానాలు చాలా వస్తాయి. చేసిన పొరబాటల్లా ముందుగా గౌరవ సభ్యులకు చూపించకపోవడం. గౌరవ సభ్యులకు, ముఖ్యంగా అపోజిషన్ మెంబర్సుకు ముందుగా చూపించి ఉంటే, ఇంతకంటే మంచి పని చేసినవాళ్లెవరూ లేరని చెప్పి వుండేవారు. ఆ అవకాశం లేకపోయింది. Even High Court వారికి రాశాము because High Court concurrence ఉంటే తప్ప ఇది మనం చేయడానికి లేదు. వాళ్లకు ఫెసిలిటీ క్రియేట్ చేస్తున్నాము. గౌరవ చీఫ్ జస్టిస్ గారు, అందరూ కూడా, because it is totally new technology కనుక ఏ విధంగా ఉంటుందని వారందరూ చూశారు. చూసిన తర్వాతనే, జనరల్‌గా పర్మిషను ఇచ్చినపుడు, అండర్ ట్రయల్ ప్రిజనర్సు కోసం ఈ ఫెసిలిటీని క్రియేట్ చేస్తున్నాము. అందుబాటులో ఉంటే, Court can use it. ఏ విధంగా వాడుకుంటారో వారు అడిగేక, చీఫ్ జస్టిస్ గారు while giving permission- పెట్టడానికి అవకాశం ఉన్నపుడు మెన్షన్ కూడా చేశారు. Even trial కోసం ఆలోచన చేయండని చెప్పారు. Sytstem is such a good one and such a beautiful one- మనకు ఈ విధంగా హాల్‌లో స్క్రీన్ పెట్టి, ప్రిజనర్‌ను తీసుకువచ్చి, ఓపెన్ కోర్టులో ప్రజెంట్ చేస్తారు.

జీవన్‌రెడ్డి గారు, ఓవైసీ గారు ప్రిజనర్‌ను ఫిజికల్‌గా చూడకపోతే ఎట్లా తెలుస్తుందని అడిగారు. ఒక రూమ్ కంప్లీట్‌గా జైలులో సెపరేట్‌గా పెట్టిస్తాము. ఆ రూములో ఎన్‌టైర్ కెమెరాలో చెక్ చేసుకోవచ్చు. అక్కడ ఎవరూ ఉండరు. ఒక్క ప్రిజనర్ మాత్రమే నిలబడతాడు. ఏం చెప్పుకోగలడో అది చెప్పుకుంటాడు. Anything cross-verification చేసుకోవచ్చు. సిస్టం ఎట్లా పని చేస్తోందో కావాలంటే గౌరవ శాసనసభ్యులు చూడవచ్చు. ప్రస్తుతం 800 కేసులకు వాడుతున్నారు.
సా.5.10

జనవరి 24వ తేదీన దీనిని ఇంట్రడ్యూజ్ చేశాము. అదే నెలలో వితిన్ సిక్స్‌డేస్‌లో 180 మంది ఈ ఫెసిలిటీని వాడారు. ఫిబ్రవరిలో 805 మంది వరకూ వాడారు. మార్చ్ 12వ తేదీ వరకూ 309 మంది వాడామని అన్నారు. నియర్‌లీ 800 నుండి 900 మంది వరకూ వాడారు. హైదరాబాదు పట్టణంలో మాత్రమే ఈ అవకాశం ఉంది. ఈ సంవత్సరం మిగతా డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో కూడా వాడాలనే ఆలోచన మాకు ఉంది. వారందరికి ఎక్స్‌టెండ్ చేయాలనే ఆలోచన ఉంది. దాని మూలంగా, ఎక్కువ మందికి ఈ అవకాశాన్ని వాడుకునే అవకాశం ఏర్పడుతుంది. ఏ ప్రిజనర్స్ దీనిని వాడుకున్నారో వారిని మేము అడిగాము. వారంతా చాలా సంతోషంగా ఉన్నారు. ఆనందంగానే చెప్పారు. ఉదయం తీసుకువెళ్లి కోర్టులో పెట్టి ఎప్పుడో సమయం వచ్చిన తరువాత వరకూ ఉండి నానా ఇబ్బందులను ఎదుర్కొనేవారమని, కానీ ఈనాడు అరగంటలో వస్తున్నారు, రిమాండ్ ఎక్స్‌టెన్షన్ అన్నీ కూడా వెంటనే జరుగుతోందని అంటున్నారు. ఫుల్ స్క్రీన్ లోపల రూమ్‌లోకి మనిషి వస్తూ ఉంటే మొత్తం చూపుతూ ఉన్నారు. మాట్లాడుతూ

ఉన్నారు. ఓపెన్‌గానే మాట్లాడుతూ ఉన్నారు. ఫ్రీగా మాట్లాడడానికి అవకాశం ఉంది. ఇది చాలా మంచి సిస్టం . దీనికి మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చి చూస్తూ ఉన్నారు. వారు వారి రాష్ట్రాలలో కూడా ఈ సిస్టంని ఇంట్రడ్యూజ్ చేయాలని అనుకుంటున్నారు. ఆ విధంగా ఇది బాగా పాప్యులర్ అయ్యింది. వేరే వారి నుండి డిమాండ్ ఉంది. మాకున్న జడ్జస్ నుండి కానివ్వండీ, జైలర్స్ నుండి కానివ్వండి తమ వద్ద పెట్టాలని త్వరగా పెట్టాలని ఆ విధంగా ప్రెషర్ బిల్డప్ అవుతోంది. మావద్ద ఉన్న డబ్బు పొజిషన్ చూడాలి. ప్రిజన్ డెవలప్‌మెంట్ బోర్డ్‌ని కూడా శాసనసభలో త్వరగా తేబోతున్నాము. దానికి సంబంధించి బోర్డ్‌కి కొంత పవర్ ఇవ్వబోతున్నాము. ఫైనాన్షియల్ పవర్స్ ఇవ్వబోతున్నాము. అప్పుడు కొంచెం ఫ్లెక్సిబిలిటి మాకు వస్తుంది. ఇతర ప్రాంతాలలో కూడా ఇది ప్రవేశపెట్టాలని ప్రభుత్వ ఆలోచన. గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డిగారు చెప్పినట్లు, ఒకవేళ ఒక వ్యక్తి వీడియో లింకేజ్ నాకు అవసరం లేదు అంటే, స్ట్రెయిట్ అవే నార్మల్ కోర్ట్‌లో ఎప్పుడూ తీసుకువెళ్లేటట్లుగా, అంటే ఈ రోజు ఉన్న ఫెసిలిటీ ప్రకారంగా వెళ్లడానికి అవకాశం ఇస్తున్నాము. We are not barring it. As it is whatever facility is available in prison today, it wil continue. This is only an additional facility. I am repeating this. It is only an additional facility for the judiciary as well as the accused. ఆ విధంగా ఒక అడిషినల్ ఫెసిలిటిని క్రియేట్ చేయడానికి మాత్రమే పెట్టడం జరిగిందని తమ ద్వారా వారికి తెలియచెస్తున్నాను. టెక్నాలజీ మాకు అందుబాటులోకి వచ్చింది కాబట్టి, దానిని వాడుకునెలా చేస్తున్నాము. దీని మూలంగా టైమ్ కూడా కలిసి వస్తుంది. కాస్ట్ ఫ్యాక్టర్ కూడా చాలా తక్కువ. కాబట్టి పర్ పర్సన్ ఎంత అవుతుందనేది వర్కవుట్ చేస్తున్నాము. దీనికి లక్షల రూపాయలు కావడం లేదు. Even there are people who are coming forward in privater sector. ప్రైవేట్ సెక్టార్ వారు ముందుకు వచ్చి మేము సిస్టంని మెయిన్‌టైన్ చేస్తాము, రెంట్ ఇవ్వండని అంటే అదే రెంటల్ బేసెస్‌లో మేము ఎరెక్ట్ చేయించాము. ఆ విధంగా ఇంకా తక్కువ ధరకు చేస్తే, పెద్ద ఎత్తున చేస్తే, చీపెస్ట్ చీప్ రు.40,000 నుండి 70,000ల వరకూ అతి తక్కువ ధరకు ఈ సిస్టంని ఆపరేట్ చేస్తామని అంటున్నారు, వారే మెయిన్‌టైన్ చేయడానికి అవకాశం ఉంది. దీని మూలంగా, పెద్ద ఎక్స్‌పెండిచర్ లేకుండా, చాలా తక్కువ ధరతో ఇది వన్ ఆఫ్‌ది బెస్ట్ సిస్టంఅనీ, వనం ఇంట్రడ్యూజ్ చేసిన వారమవుతామని తెలియచేస్తున్నాను. ఆసియాలోనే, ఈ దేశంలోనే పెట్టాము. Everybody is following it. We are getting lot of enquiries. We wanted to introduce that system. ఆ విధంగా వస్తుంది. I am very proud to introduce this system for the first time in the entire country- అని చెప్పి తమ ద్వారా గౌరవ శాసనసభ్యులకు తెలియచేస్తున్నాను. Kindly approve this one. దీని మూలంగా, మనందరికి మంచి పేరు వస్తుంది. జీవన్‌రెడ్డిగారు, ఓవైసీగారు వస్తామంటే రేపంటేరేపే కోర్ట్‌కయినా, జైలుకయినా వెళ్లి చూద్దామంటే చూసొద్దాము. Whichever facility you want to see, wherever you want to go and whichever jail is nearer, you please tell me. నేను తీసుకువెళతాను, అక్కడ వారిని ఒకసారి చూడమనండి, చూసిన తరువాత, లేటరాన్ మాట్లాడుదాము.....

శ్రీ పి. కిష్టారెడ్డిః సిఆర్‌పిసి ఈ రోజు వచ్చింది కాదు. త్రి డికేడ్స్ నుండి యావత్ భారతదేశంలో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 165 ఉంది. రోజు రోజుకూ అవసరాలు పెరుగుతూ ఉన్నాయి. పోలీసుల అవసరం పెరిగిపోతుంది, కాబట్టి మేం పోలీసులను అరేంజ్ చేయడం లేదు. అందుకని వీడియో లింకేజ్ ద్వారా అక్యూజ్డ్‌ని చూపిస్తామని చెప్పడం అంటే ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పకతప్పదు. నేను ఒక లాయర్‌గా చెబుతున్నాను. ఇన్ని సంవత్సరాలలో ఎన్ని కేసులు జరిగినా, అక్యూజ్డ్ సేఫ్‌గా లేని ఈ ప్రభుత్వంలో ఇటువంటి సవరణ తెచ్చి , కాళీగా మెజిస్ట్రేట్ ముందు బొమ్మలు చూపించడం, వెనకెమో పోలీసులు జైలులో నిలబడతారు. నువ్వు ఏదీ చూపినా నిన్ను తంతామనే భయం పెడతారు. యోధానుయోధులు, ఆ నాడు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌ని తయారుచేసి సెక్షన్ 165ని పొందుపరచారు. ఒక వ్యక్తి ఎవరయితే నేరుస్తుడు ఉంటాడో అతను 15 రోజులకు ఒకసారి మెజిస్ట్రేట్ ముందు ఇల్లీగల్ డిటెన్షన్ ఉండకుండా చేయాలనే ఉద్ధేశ్యం, సదుద్ధేశ్యం . లా మినిస్టర్‌గారుచెప్పారు, నవ్వుతున్నారు. "Justice delayed is justice denied." తమరికి బాగా తెలుసు. లా మినిస్టంగారు గతంలో ఇదే అసెంబ్లీలో చెప్పారు. "Justice hurried is justice buried." ఈ నెపంతో మాకు పోలీసుల అవసరం రాష్ట్రంలో ఉంది, వారి సేవలు అవసరంఅని అన్నారు. రికార్డ్‌లో ఉంది. వారి స్టేట్‌మెంట్ రికార్డ్‌లో ఉంది. వీరి అవసరం ఎంతో ఉందిఅని ఇందులో ఎంతో మంది ప్రిజనర్స్‌కి ఇదే పాయింట్ మీద ట్రయల్ డిలే చేయడానికి అవకాశం ఉంది. ఛార్జెస్ ఫ్రేమ్ చేసిన తరువాత ట్రయల్‌కి ఆర్డర్ ఇవ్వాలి.

తప్పకుండా అది ప్రొడ్యూజ్ చేయాలని చెప్పారు. కాని దీనిలో సదుద్దేశ్యం లేదు. ప్రతీ రిమాండ్ సమయంలోనూ మాకు సిబ్బంది లేదు, ఆ సెక్షన్ లేదు కాబట్టి మేము వీడియో లింకేజ్ ద్వారా అక్యూజ్డ్‌ని చూపిస్తాములని ఈ విధంగా ప్రొలాంగ్ చేస్తూ, సంవత్సరాల తరబడి ట్రయల్‌ని ప్రొలాంగ్ చేయడానికి ఈ సవరణ ద్వారా వీలు కల్పిస్తుంది. కాబట్టి దీనికి మేము సిరియస్‌గా ప్రొటెస్ట్ చేస్తున్నాము. టెక్నాలజీ ఇదేనికి ఇచ్చారు. టు ప్రివెంట్‌ది క్రైమ్స్, కమీషన్ ఆఫ్ అఫెన్సెస్ అది లేకుండా, ఖాళీ బొమ్మ చూపిస్తాము, ఎక్స్‌ప్లనేషన్ లేకుండా చూపిస్తాములనే ఉద్దేశ్యం ఈ సవరణ ద్వారా ఉంది. ఈ సవరణ జరగకుండా ఉండాలని మా పార్టీ ప్రొటెస్ట్ చేస్తుంది. 300 సంవత్సరాల నుండి క్రిమినల్ ప్రొసీడ్జర్ కోడ్ ఉంది. అప్పుడు నిపుణులు చేశారు. దానినే కంటిన్యూ చేయాలని, ఈ సవరణను ప్రొటెస్ట్ చేస్తున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) : హోమ్ మినిస్టర్‌గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును సమర్థిస్తున్నాను. నాకు ఒక్కటే అనిపిస్తుంది ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసినాసరే, అది బాగా లేదని చెప్పడం ప్రధాన ప్రతిపక్షమయిన కాంగ్రెస్‌పార్టీవారి ఉద్ధేశ్యంలా కనిపిస్తుంది. ఇది మంచి బిల్లు. దీనిని వ్యతిరేకిస్తున్నారంటే, ప్రతీ దానికి వారు వ్యతిరేకతను చూపడం బాధ్యతగా స్వీకరించారని నేను అనుకుంటున్నాను. ఇది దురదృష్టకరము. ఈ బిల్లును ప్రవేశపెట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంతో మందితో ఈ కార్యక్రమాన్ని జరిపించారు. చాలా మంది ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ, ఎప్పుడయినా పవర్ కట్ అయిన సంధర్భాల్లో ఇచ్చారా, అటువంటి సంఘటనలు ఎప్పుడయినా తటస్థించాయాఅని డిగారు. మిగతా రాష్ట్రాలవారు ఇది చూసి తామూ పెట్టుకోవాలని అన్నారు. ఇది చాలా మంచి బిల్లు. ఈనాడు ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టిన తరువాత, ఎంతో ముందు చూపుతో ఎన్నో మంచి కార్యక్రమాలను చేపడుతున్నారు. ఈనాటి ఈ కార్యక్రమమే దానికి ప్రధానమయిన ఉద్దేశ్యమని చెబుతున్నాను. ఇందులో ఏమయినా ఇబ్బందులు ఉంటే వాటిని సరిచేసుకుని ముందుకువెళ్లే అవకాశం ఉంది. ఈ కార్యక్రమాన్ని చాలా రోజుల నుండి చేస్తున్నారు. కాబట్టి ఏమయినా ఇబ్బందులను ఎదుర్కున్నారా? దీనిని మెరుగుపరచడానికి, అధిగమించడానికి ఏమయినా చర్యలు తీసుకుంటారా తెలపమనండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డిః చట్టంలో ఏ సవరణలు ప్రతిపాదించినా అది చట్టంయొక్క ప్రధానోద్ధేశ్యాలకు విఘాతం కలగకుండా చేపట్టే విధంగా అవకాశం ఉంది. గౌరవ మంత్రిగారు సవరణ చేపట్టేముందుగా, సెక్షన్ 167 ,క్లాజ్ 2 ప్రధానోద్ధేశ్యాలను పరిశీలించడానికి ఒక సెలెక్ట్ కమిటి ముందు దీనిని నివేదించమనండి. ఒకవైపు నిందితుల ఇష్టానికి అనుగుణంగా, వారు అంగీకరిస్తేనే ఇది ఉపయోగించడం జరుగుతుందని అన్నారు. కాని ఆ విధమయిన ఆప్షన్ దీనిలో లేదు.
సా.5.20

మీరు ఆ అమెండ్‌మెంట్‌ను తీసుకురండి. మీకు తెలియంది కాదు. ఇప్పటికే జైళ్లలో మగ్గుతున్న అండర్ ట్రయల్ ప్రిజనర్స్, జైళ్లలో చేస్తున్న టార్చర్స్‌ను భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ పరిస్థితులలో జైళ్లలో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించి, అంతా ట్రాన్స్‌పరెంట్‌గా జరిగిందని అంటే వారికి ఏ విధంగా న్యాయం జరుగుతుంది? దయచేసి మీరు వాస్తవాలను గ్రహించండి. సెక్షన్ 167 ప్రధానోద్దేశ్యం ఏమిటో చూడండి. జైళ్లలో మగ్గుతున్న నిందితుడిని ఏ పరిస్థితులలో కూడా 15 రోజుల కంటె మించి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచకుండా వుండకూడదనే భావనతో ఈ సెక్షన్‌ను రూపొందించడం జరిగింది.

బెయిల్‌పై వున్న వారికి 15 రోజులు అనే రెస్ట్రిక్షన్ లేదు. దయచేసి ఈ వ్యత్యాసాన్ని మీరు గమనించండి. దాని మీద ఆలోచన చేయండి. ఒకసారి ఛార్జ్‌షీట్ ఫైల్ చేయబడ్డ తరువాత నెక్స్ట్ డేటాఫ్ కమెన్స్‌మెంట్ ఏది వున్నా కాని, అది ట్రయల్ వరకు పోస్ట్ చేయబడుతుంది. ఒకసారి కేసు ట్రయల్‌కు పోస్ట్ చేయబడ్డ తరువాత విట్‌నెసెస్‌ను తీసుకురావాలంటే, వారు తప్పకుండా రావాలి. మీకు వుండేది కేవలం 3 మాసాల వ్యవధి. దయచేసి మీరు తొందర పడకుండా, నిందితుడి యొక్క ఆప్షన్ మేరకు మాత్రమే ఇది అమలు చేయబడుతుందని గౌరవ మంత్రిగారు ఏదైతే చెప్పారో, ఆ విధంగా మీరు సవరణను చేపట్టండి. కాబట్టి

మీరు దీనిని సెలక్ట్ కమిటీకి పంపించండి. జైళ్లలో నిందితులు సంతోషంగా అంగీకరిస్తారని అంటున్నారు. వారితో మాట్లాడి, వారి ఆలోచనను పరిగణనలోకి తీసుకుని చట్టానికి సవరణ చేస్తే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఆయన మాట్లాడతారు. The Minister is noting down the points and he will satisfy every Member.

శ్రీ టి.జీవన్ రెడ్డి : నేను మినిస్టర్‌గారి సూచననే ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి (నందికొట్కూరు) : అధ్యక్షా, గౌరవ హోమ్ మంత్రిగారు ఈ రోజు ఈ బిల్లు ప్రవేశపెడుతూ, అక్యూజ్డ్‌ని, ప్రాసెక్యూషన్‌ను ఫెసిలిటేట్ చేయడానికే ఈ ఎలక్ట్రానిక్ మీడియాను ఉపయోగించుకోవడం జరుగుతుందని చెబుతున్నారు. ఇది మంచిదే కాని ఇక్కడ ఒక చిన్న సజెషన్ ఇవ్వదలచుకున్నాను.

కేసుకూ, కేసుకూ చాలా తేడా వుంటుంది. అక్యూజ్డ్‌కూ అక్యూజ్డ్‌కూ చాలా తేడా వుంటుంది. అన్ని కేసులలో అందరు అక్యూజ్డ్ ఒకే విధంగా వుండే అవకాశాలు వుండవు. ఎలక్ట్రానిక్ మీడియాను ఉపయోగించుకునే విషయంలో 'డిస్క్రెషన్ ఆఫ్ ది కోర్ట్' వుండాలి కాని, 'డిస్క్రెషన్ ఆఫ్ ది ప్రాసెక్యూషన్' వుండకూడదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే, అక్యూజ్డ్ తన మూవ్‌మెంట్‌కు ప్రమాదంగా వుండో, లేకపోతే, తాను పోయే పరిస్థితి లేకపోయినపుడో, అప్పుడు ప్రాసెక్యూషన్‌కు అపీల్ చేసుకుని, డైరక్ట్‌గా కోర్టుకు వెళ్లడాన్ని ఎవాయిడ్ చేసుకుని, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అపియర్ కావడానికి అవకాశం వుంటుంది కాని, పూర్తిగా 'డిస్క్రెషన్ ఆఫ్ ది ప్రాసెక్యూషన్' అనేటపుడు మాత్రం ఇక్కడ ప్రమాదం జరిగే పరిస్థితి వుంటుంది.
ఎందుకంటే, కొంతవరకూ న్యాయం జరిగే పరిస్థితి వుండదు. తరువాత చాలా ఇంపార్టెంట్ విషయం ఏమిటంటే, ఇప్పుడు చాలా కేసులలో అక్యూజ్డ్ ఎవరైతే వున్నారో, వారిపై విట్‌నెసెస్ కంప్లయింట్ చేసి వుండవచ్చు. అటువంటి వారు ఆ సందర్భాలలో ఐడెంటిఫికేషన్ పెరేడ్ కండక్ట్ చేసినపుడు ఏ రకంగా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అక్యూజ్డ్‌ను ఐడెంటిఫై చేయగలుగుతారు, ఐడెంటిఫికేషన్ పెరేడ్‌ను ఏ విధంగా కండక్ట్ చేయగలుగుతారు? పర్సనల్‌గా కోర్టులో మెజిస్ట్రేట్ ముందు జరిగే ఐడెంటిఫికేషన్ పెరేడ్‌లో పర్సన్‌ను గుర్తు పట్టడానికి అవకాశం వుంటుంది. ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఐడెంటిఫై చేసుకోడానకి, ఐడెంటిఫికేషన్ పెరేడ్‌ను కండక్ట్ చేసుకోడానికి చాలా అవకాశాలు వుండకపోవచ్చు. అందులో కొంతవరకూ కన్‌ఫ్యూజన్ వుండడానికి అవకాశం వుంటుంది.

ఫ్యూర్‌గా ఎలక్ట్రానిక్ మీడియాను ఉపయోగించుకునేటపుడు ప్రాసెక్యూషన్ మాత్రమే డిస్క్రెషన్‌లో వుంచకుండా, అక్యూజ్డ్‌కు కూడా ఒక ఛాన్స్ ఇస్తే, ఆప్షన్ అక్యూజ్డ్‌కు ఇచ్చి, జుడిషియరీకి అపీల్ చేసుకుని, జుడిషియరీ ఆర్డర్ వేస్తే, అప్పుడు ఈ ఎలక్ట్రానిక్ మీడియాను ఉపయోగించుకునేలా వుండాలని ఒక చిన్న సూచన ఇస్తున్నాను.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : స్పీకర్ సర్, నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే, ఒకసారి టోటల్‌గా సెక్షన్ 167ను చూడమనండి. సెక్షన్ 167లో, "Procedure without investigation cannot be completed in twenty four hours." అందులో ఏముందంటే, " Whenever any person is arrested and detained in custody, and it appears that the investigation cannot be completed within a period of twenty four hours fixed by Section 57, and there are grounds for believing that the accusation or information is well-founded, the Officer incharge of the police station or the police officer making the investigation if he is not below the rank of Sub Inspector shall forthwith transmit to the nearest judicial Magistrate a copy of the entries in the diary hereinafter prescribed relating to the case, and shall at the same time forward the accused to such Magistrate. " "The Magistrate to whom the accused person is forwarded under this section may, whether he has or has not jurisdiction to try the case, from time to time authorise the detention of the

accused in such custody as such Magistrate thinks fit, for a term not exceeding fifteen days in the whole." అంటే, పోలీస్ స్టేషన్‌నుంచి మెజిస్ట్రేట్ దగ్గరకు పంపిస్తారు. మళ్లీ దీంట్లో (ఎ) వుంది, (1), (2) వుంది. (ఎ)లో (బి) వుంది. ఆ (బి) కు అమెండ్‌మెంట్ తీసుకొచ్చారు. "No Magistrate shall authorise detention in any custody under this section unless the accused is produced before him. " అంటే, మెజిస్ట్రేట్ ముందర అక్యూజ్డ్‌ను ప్రొడ్యూస్ చేయాలని సెక్షన్ 167 (2)(బి) లో వుంది. మంత్రిగారు చెప్పారు, హై టెక్నాలజీని తక్కువ రేటుకే ఉపయోగించుకుంటున్నాము అంటున్నారు, చాలా బాగుంది. జైళ్లను ప్రైవటైజ్ చేసినపుడు ప్రైవేట్ ఆపరేటర్స్‌ను పెట్టుకోవచ్చునని అంటున్నారు, నేను కాదని అనడంలేదు. The object is laudable. నేను ఒకటే సూటిగా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను Why the framers have introduced the Section 167 (2) (b)? Please explain. 167(2)(బి)ను ఎందుకు ఫ్రేమర్స్ ఇంట్రడ్యూస్ చేసారో మీరు చెప్పండి. దాని ఉద్దేశ్యమేమిటో చెప్పిన తరువాత టెక్నాలజీకి పోదాము.

I am asking as to why the framers have introduced the Section 167 (2) (b)? Let him explain. తెలుగులో అర్థం చెప్పాలంటే, 15 రోజులకు ఒకసారి మెజిస్ట్రేట్ దగ్గరకు తీసుకువెళ్లాలి. No Magistrate shall authorise detention in any custody under this Section unless the accused is produced before him. Please let him explain for what purpose they have put this sub section? అది లేకుండా పోతే ఇక్కడ అసలు దాని అవసరమే లేదు. అసలు ఆ రోజు దీనిని ఎందుకు ఇంట్రడ్యూస్ చేసారో అది చెప్పమనండి. అది ఎక్స్‌ప్లెయిన్ చేస్తే, ఈ ఫెసిలిటీ ఎందుకు ఉపయోగించుకుంటారో తెలుస్తుంది. అందుకే దీనికి డిబేట్ అవసరం, సెలక్ట్ కమిటీకి పంపించండి, స్టడీ చేద్దామని చెబుతున్నాను. చిన్న అమెండ్‌మెంట్, చిన్న అమెండ్‌మెంట్ అని తొందర పడుతున్నారు. హై టెక్నాలజీ అంటే మోజుగా వున్నట్లుంది.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చాలా మంది మాట్లాడారు. అచ్చన్నాయుడుగారు, జీవన్ రెడ్డిగారు, బైరెడ్డి రాజశేఖర రెడ్డిగారు, కిష్టారెడ్డిగారూ మాట్లాడారు. ఇంచుమించుగా ఈ సిస్టమ్‌ను అర్థం చేసుకోగలిగిన వారి విషయంలో పరవాలేదు. బహుశ, సిస్టమ్ తెలియదు కనుక, సిస్టమ్ ఏ విధంగా ఫంక్షన్ అవుతుందో తెలియదు కనుక ఇక్కడ కొంత కన్‌ఫ్యూజ్ అవుతున్నారు.

ఇక్కడ ఒకసారి ఆలోచన చేస్తే, , అసలు సెక్షన్‌ను ఎందుకు ఇంట్రడ్యూస్ చేసారు, కాన్‌స్టిట్యూషన్ మేకర్స్ యొక్క ఉద్దేశ్యం ఏమిటి అనేదాంట్లోకి వెళ్లడం లేదు. This Section is a very good Section. ఆ సెక్షన్ వుండాల్సిన సెక్షన్, వుంటున్న సెక్షన్.

DR.M.V.MYSOORA REDDY: When you are bringing a legislation for an amendment, you must explain for what purpose the framers have put that sub section?

SRI T.DEVENDER GOUD: I am not disputing. At any cost, I am not interfering into the Section. నేను ఒకటే అంటున్నాను. మీకు అడిషనల్‌గా ఒక ఫెసిలిటీ ఇస్తున్నాను. ఈ ఫెసిలిటీస్‌ను వాడుకుంటే వాడుకోవచ్చు, వాడుకోకపోతే, వాడుకోకపోవచ్చు. వీడియో లింకేజ్ ఫెసిలిటీని వాడుకోవడానికి అవకాశం ఇస్తున్నాము. నువ్వు ట్రైన్‌లో వెళ్లడానికి, కారులో వెళ్లడానికి, బస్సులో వెళ్లడానికి, ఎడ్లబండిలో వెళ్లడానికి ఫెసిలిటీస్ వున్నాయి. మేము ప్లెయిన్ ఇస్తున్నాము. ప్లెయిన్‌లో కూడా పోవచ్చు. వాడుకుంటే వాడుకో, లేకపోతే లేదు. నాకు ఇదే పద్ధతి వుంది, 300 సంవత్సరాల క్రితం ఈ యాక్ట్ ఫ్రేమర్స్ బాగా ఆలోచన చేసారంటే, 300 సంవత్సరాల క్రితం వీడియో వస్తుందని ఊహించలేదు.
సా.5.30

300 సంవత్సరాల క్రితం వీడియో వస్తుందని వారు ఊహించలేదు. ఈ ఎలక్ట్రానిక్ మీడియా కూడా వారు ఊహించలేదు. ఈనాడు కరెంట్ పోతే ఎలా చేస్తారని అంటే, అసెంబ్లీ నడుస్తోంది, వీడియో కెమెరాలు పెట్టారు, కరెంటు పోతె

వీడియోకెమెరాలుపెట్టినందున మనందరం అసెంబ్లీ ప్రొసీడింగ్స్ ఏమయినా మానేస్తున్నామా? మనం ఎక్కడున్నా ఆలోచన చేయాలి. It is only a facility that we are creating. One more instrument we are giving to them. జ్యుడీషియరీని వాడుకుంటారు. అక్యూజ్డ్ నేను నీకే చెప్పదలచుకున్నానని అంటే, It is for the Judge ఆయన అతన్ని నా వద్దకు, కోర్టుకి తీసుకురండని అంటే immediately, they will order him to produce before him.. There is no necessity at all, we will be creating unnecessary confusion if we add that one. ఒకవేళ వారు ఇటువంటి ప్రొవిషన్ ఉందని అంటే, జీవన్‌రెడ్డిగారు అన్నట్లుగా, ఆప్షనల్ ప్రొవిషన్స్‌మనం ఇంట్రడ్యూజ్ చేయడం మొదలుపెడితే, ఒరిజినల్ సెక్షన్ లోపల మనం ఇంటర్‌ఫేయిర్ అయినట్లు అవుతుంది. కాబట్టి we are not at all interfering in the section at all. నాకు అక్కడ లేదు. మీరు ఇన్ అడీషన్ ఇన్ పర్సన్‌ని ప్రొడ్యూజ్ చేసుకోవడానికి ఈ సెక్షన్ అలౌ చేస్తుంది. ఇన్‌పర్సన్‌తోబాటు ఒకవేళ తెలుపుకుంటే, వీడియోలో చేసుకోవడానికి అవకాశం ఇస్తున్నాము. ఇది కూడా వాడుకుంటేనేఅని అంటున్నాము. ఆక్ట్‌లో ప్రొవిజన్ లేనందువల్ల అడిషనల్ ఫెసిలిటి మేము పెడుతున్నాముతప్ప మరొకటి కాదు. We are not at all interfering into the secion. మేము సెక్షన్‌ని క్వశ్చన్ చేయడం లేదు సెక్షన్‌ని ఆల్టర్ చేయడం లేదు. సెక్షన్‌ని ఏ మాత్రమూ ముట్టుకోవడం లేదు. Video linkage వాడుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాము తప్ప మరొకటి కాదు.

డా. యం .వి.మైసూరారెడ్డి: అడిషనల్ ఫెసిలిటి గురించి క్వశ్చన్ చేయడం లేదు. టెక్నాలజీని క్వశ్చన్ చేయడం లేదు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో అమెండ్‌మెంట్ తేవడం గురించి అంటున్నాము. సెక్షన్ 167 (2)బి ఉద్దెశ్యం ఏమిటి? 15 రోజులకు ఒకసారి మెజిస్ట్రేట్ వద్దకు తీసుకురమ్మని పెట్టారు. ఎందుకు పెట్టారు. ఇంత పెద్ద సెక్షన్‌కి అమెండ్‌మెంట్ తీసుకువస్తున్నారంటే, ఎందుకనేది తెలియకపోతే ఎలా? He must know as to why the section has been introduced. Let him explain to us. ఈ శాసనసభ గురించి చెప్పారు. ఇంతకుముందు టెక్నాలజీ ఉపయోగించుకొనేవారమని అన్నారు. శాసనసభ అంతా ప్రజలకు సంబంధించింది. ప్రజలకు తెలియాలి. వారి ప్రివిలేజ్ గురించి నేను చెప్పవలసిన అవసరం లేదు. ప్రింట్ మీడియా ద్వారా, రేడియో ద్వారా, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలుసుకుంటున్నారు. వారికి జవాబ్‌దారీ మనమే. కరెక్ట్‌గా ఏమి జరుగుతుందనేది వారూ తెలుసుకోవాలి. కాబట్టి తెలుసుకోవలసిన అవసరం ఉంది. వారంతా కళ్లతో చూస్తున్నారు. ఇక్కడ ఈ సెక్షన్ ఉద్దేశ్యం ఏమిటి? దీనికి జవాబు చెప్పమనండి. టెక్నాలజీ ఏమి చేస్తున్నారో చెప్పమనండి Let the Law Minister explain as to why the section was introduced.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, through you, I want to make a submission. My submission does not have any thing to do with the debate or the merits of the debate. But every thing has to be in accordance with the rules.

I draw your attention to page 923 of Kaul and Shakdhar. " No Member can speak more than once on any motion even if he had a new amendment to move or the time allotted for the debate has been extended, unless specifically provided for in the rules or permitted by the Chair.

A second speech by a Member, allowed through over-sight has to be expunged from the debates. " కొంచెం టీడియస్ రిపిటేషన్ అవుతుందేమో అనేది నా భావన. 100 సంవత్సరాల క్రింద ఎలక్ట్రిసిటి, టెలిఫోన్, కార్ ఇవేమీ లేవు. ఇప్పుడన్నీ వచ్చిన తరువాత , 100 సంవత్సరాల క్రిందట మా ముత్తాతలు ఉండేవారు, కాబట్టి మేమూ ఆ పరిస్థితుల్లో ఉండాలనే భావన వచ్చేటట్లు ఉంటే అది చాలా ఇబ్బంది. దయచేసి మా హక్కులు కూడా కాపాడమని చెబుతున్నాను. Please save us from tidious repetitions.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: రిపిటేషన్ చేయాలని ఎవరికీ ఉండదు. మంత్రిగారు చెప్పవలసిన దానికి సూటిగా సమాధానం చెప్పకుండా ప్రశ్నకు జవాబు దాటవేస్తున్నారు. మేము ఏమి చేస్తాము. చట్టానికి సవరణ సూచిస్తున్నారు. అసలు చట్టంయొక్క ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి? సెక్షన్ 167 (2)బి ప్రధాన ఉద్దేశ్యాలకు విఘాతం కలగకుండా సవరణ చేయమనండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్‌: మేము ఎక్కడ సెక్షన్ చేంజ్ చేసామో చెప్పమనండి. I am putting a question to you. మేము సెక్షన్‌ని ఎక్కడా ఆల్టర్ చేసాము? ఇప్పుడున్న ఫెసిలిటి దెబ్బతినడానికి ఎక్కడయినా అవకాశం ఉందా? Then I will agree. అది చెప్పండి.

SRI T.JEEVAN REDDY: The amendment means. అదనంగా ఆడ్ చేయడం వల్ల సెక్షన్‌లో ఉన్నదానికి మార్పు వస్తుంది. ప్రత్యక్షంగా నిందితుడిని కోర్ట్‌లో హాజరుపరచవలసినదానికి బదులు విడియో మీడియా ద్వారాఅని అంటున్నారు.

MR.DEPUTY SPEAKER: He has made it very clear. The section is not being altered. అది అలాగే ఉంటుంది. An additional facility is being provided.

SRI T.JEEVAN REDDY: Additional facility to whom?

శ్రీ పి. చంద్రశేఖరరెడ్డి: జీవన్‌రెడ్డిగారు, కిష్టారెడ్డిగారు మేమంతా ప్రాక్టీస్ చేసినవారమే. ఏ అక్యూజ్డ్ అయినా మెజిస్ట్రేట్ వద్దకు వెళ్లిన తరువాత అసలు ఈ విషయంలో నేను సొంతంగా చెప్పదలచుకున్నదేమంటే, మెజిస్ట్రేట్ ఛాంబర్స్‌లో మాట్లాడాలనుకుంటారు ఒకోసారి ఇప్పుడు వీడియో లింకేజ్ ద్వారా అక్యూజ్డ్ జైలులో ఉండి మాట్లాడుతున్నాడు. అక్యూజ్డ్ జైలులో ఉంటున్నాడు. మెజిస్ట్రేట్ కోర్ట్‌లో ఉంటున్నారు. అక్యూజ్డ్ చెప్పలేకపోతాడేమో అనేదానికి మాహోమ్ మినిస్టర్‌గారు చెప్పారు. రూమ్‌లో ఎవరుంటారో అంటే రూమ్ మొత్తం కావాలంటే ఇక్కడి నుండే చూసుకోవచ్చు. అక్కడ కూడా అక్యూజ్డ్ బయట ఉండి చెప్పదలచుకుంటే, తాను పర్సనల్‌గా కోర్ట్‌కి రావాలని అనుకున్నాను అంటే, జడ్జ్ ఆ ఫైల్‌లో ప్రొడ్యూజ్ హిమ్ టుమారో ఇన్ పర్సన్‌అని వ్రాసుకోడానికి అవకాశం ఉంది. అక్యూజ్డ్ హక్కుకి ఎక్కడా భంగం వాటిల్లదు. మరుసటి రోజు కోర్ట్‌కి వెళ్లే ఆస్కారం ఉంది. అక్కడ కూడా మెజిస్ట్రేట్ దగ్గర చెప్పుకోవచ్చు. 24 గంటల లోపల అక్యూజ్డ్‌లో మనసు మార్పు వస్తుంది, లేకపోతే అధికారులు చేశారనేది ఎక్కడా లేదు. వెరీ క్లియర్ సింపుల్ అడిషనల్ ఫెసిలిటి ఎందుకంటే చాలా మంది ప్రాక్టీస్డ్ లాయర్స్ ఉన్నారు. వారికంతా తెలుసు. కోర్ట్‌కి తీసుకువెళ్లిన అక్యూజ్డ్‌ని అటెండెన్స్ కోసం మాత్రమే తీసుకువెళ్లవచ్చు. ఇంకొకరిని ట్రయల్ కోసం తీసుకువెళ్లవచ్చు. అటెండెన్స్ కోసం అక్యూజ్డ్ వెళితే అరగంటలో కేస్ అవుతుంది. కాని ట్రయల్ కోసం వచ్చిన అక్యూజ్డ్ అయిదు గంటల వరకూ ఉంటారు. నేను ప్రాక్టీస్ చేసేటప్పుడు చూశాను. అక్యూజ్డ్ బేడీలు వేసుకొని అక్కడ కూర్చుంటే జనమంతా ఆయన్ని జూలో జంతువును చూసినట్లు చూస్తారు. తలవంచుకుని కూర్చుంటాడు. ఇన్‌సల్ట్‌గా ఫీల్ అవుతుంటారు. ఈ రోజు we are saving the accused from the insult. అతని గౌరవానికి భంగం కలగకుండా కాపాడుతున్నాము. ఒక్కోసారి వాహనం లేకపోతే అక్యూజ్డ్‌ని బస్సులో తీసుకువెళితే, బస్ స్టాండ్ నుండి కోర్ట్ వరకూ బేడీలు వేసి నడిపించుకు వెళుతున్నారు.

సా.5.40

దానికి సంతోషపడాలి. వాళ్లు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. నాకు ఒకటి గుర్తుకు వస్తున్నది.

سورج کی روشنی کو دیکھنا اپنے آپ کو اندھا کر لینا ہے۔ روشنی کے بارے میں، میں جاننا چاہتا ہوں آپ روشنی میں کیا لائے ہیں

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, నేను చెప్పాను. It is nothing but providing facilities to the accused. 1400 మంది ఈ ఫెసిలిటీస్‌ని వాడుకున్నారు. That information I have. నేను కూడా ఇంటరాక్ట్ అయిన తరువాత ఒక పది మందో, ఐదు మందో దీని మూలంగా యిబ్బందిగా వుందనో, ఫెసిలిటీస్ బాగాలేవనో అన్నారు. మిగిలినవారు, They are so happy. ఎంత బావుందంటున్నారంటే, మాకు టైము సేవ్ అవుతున్నది. వాళ్లకు రిమాండ్ ఎక్స్‌టెన్షన్‌కు గాను ఒక అరగంటో, 10 నిమిషాలో మాత్రమే సరిపోతున్నది. ఎక్కడా యిబ్బంది లేదు. That is a facility. అదనంగా యాడ్ చేశాము. గౌరవ శాసన సభ్యులకు నేను చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నది ఒకటే. మేము ఏ సెక్షనును ఆల్టర్ చేయలేదు. ఎక్కడా దాని ఉద్దేశ్యాన్ని మార్చలేదు. ఎడిషినాలిటీస్‌ను తీసుకు రాలేదు. ఉన్నదాంట్లో ఎలాటి మార్పులూ చేర్పులూ చేయకుండా, వీడియో లింకేజ్ ఫెసిలిటీని కూడా పెట్టడం జరిగింది. కావాలంటే ఒకసారి మళ్లీ రిపీట్ చేస్తాను. "either in person or through the medium of electronic video linkage" అన్న సింగిల్ సెన్‌టెన్స్ తప్ప ఇంకోటి కాదని తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: There is a difference between simple imprisonment and rigorous imprisonment. There is a difference between the two.

SRI T. DEVENDER GOUD: We are not going into depth at all. ఐ.పి.సి.లోగానీ యిందులో వున్న సెక్షన్‌లో గానీ ఎక్కడా మేము ఆల్టర్ చేయలేదు. రిగరస్ ఇంప్రిజన్‌మెంటా, సింపుల్ ఇంప్రిజన్‌మెంటా అన్నది, ఆ సెక్షనులోకి పోదలచుకోలేదు. ఒక ఫెసిలిటీ మాత్రం యిచ్చాము. If the judiciary wants, it can use that facility. లేదంటే, మాకు అక్కరలేదని, ఓన్లీ కంపల్సరీ ఇన్ పర్సన్ చూడదలచు కున్నాను అని వారు అంటే, He will be produced before the Magistrate. There is no other option. Definitely he will be produced before the Magistrate. It is very clear.

డా.ఎమ్.వి.మైసురా రెడ్డి :- పాయింటాఫ్ ఆర్డరండీ.

డెప్యూటీ స్పీకర్ :- పాయింటాఫ్ ఆర్డరంటే రూల్ కోట్ చేయాలి.

డా. ఎమ్.వి.మైసురా రెడ్డి :- బిల్‌ను గురించే నండీ. మంత్రి గారు ఏమంటున్నారో గానీ, నేను బిల్ గురించి చెపుతున్నాను. మీరు ప్రొసీజరును రెక్టిఫై చేయవలసిన అవసరం వుంది. రికార్డులలోకి ఈ విధంగా పోవడం అంత మంచి సంప్రదాయం, పద్ధతి కాదని చెప్పడానికే నేను చెప్పడం జరుగుతోంది. మంత్రి గారు సవరణను గూర్చి చదువుతూ ఎమెండ్‌మెంట్ చేయలేదు, యాడ్ చేసాను అంటున్నారు. అది కూడా సింపుల్ యాడింగ్ అంటున్నారు. మీరు ఒక్కమారు ఈ బిల్ చూడండి. It says, 'A Bill further to amend the Code of Criminal Procedure, 1973 in its application to the State of Andhra Pradesh' ఎమెండ్‌మెంట్ ఆయన చేయలేదంటున్నారు. ఇది రికార్డులోకి పోవడం సాంప్రదాయం కాదు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, మైసురా రెడ్డి గారు డాక్టరో, లాయరో నాకు తెలియదు. చిన్న టెక్నికాలిటీని పట్టుకుని ఇది Adding itself is a small amendment. కాదా? I am not altering ఇన్‌టెన్షల్‌గా కాని మరోలా గానీ సెక్షన్‌లో ఎక్కడా మార్పు లు తీసుకు రాలేదని తెలుపుతున్నాను. I will give one example. When I was the Revenue Minister రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌ను కంప్యూటరైజ్ చేశాము. కంప్యూటర్స్‌ను కొన్నాము. The system is now functioning very well. అప్పుడు మైసురా రెడ్డిగారు ఇక్కడ లేరు. అయినా యిప్పుడు వారికి అనుమానం వచ్చినట్లుగా , ఆనాడు అక్కడ

వ్యక్తికి అనుమానం వచ్చింది. ఆయన రిజిస్ట్రేషన్ అన్నది మాన్యుయల్‌గా రాయాలి గానీ, యిక్కడ ఎక్కడా కూడా కంప్యూటరనే పదం లేదు. కనుక we cannot use the Computer అన్నారుట. అప్పుడెప్పుడో తయారు చేసిన రిజిస్ట్రేషన్ యాక్టుకు కంప్యూటర్ సంగతి, టైప్‌రైటర్ సంగతి, పెన్ సంగతి తెలియదు. అలాంటప్పుడు ఆ యాక్ట్ తయారు చేయబడింది. Then we had to bring amendment. "Using with Computer" అనే పదాలు వాడవలసి వచ్చింది. This video linkage is the latest technology. ఇది లేటెస్ట్‌గా వచ్చిన టెక్నాలజీ. ఏడెనిమిది సంవత్సరాల నుంచి వచ్చిన టెక్నాలజీ. దీనిని వాడుకోవడానికి పెట్టాము గానీ వేరొకటి కాదని తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: The Minister is saying that he is using the latest technology. My suggestion is that he could establish a small court in the Jail itself.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, జైళ్లలో ఉన్నవారిని కోర్టుకు తీసుకు పోవడానికి, తీసుకు రావడానికి యిబ్బంది. కనుక దానిని రెడ్యూస్ చేయడానికి గాను యింతకు ముందు ప్రతి శనివారం మెజిస్ట్రేట్స్ కోర్టుల నుండి జైళ్లకు వెళ్లి విచారణ చేసేవారు. ఇప్పుడు ఈ పద్ధతి చూస్తే అంతకన్నా త్వరగా అయ్యేది. మరి, ఆ సిస్టమును ఎలిమినేట్ చేస్తున్నారా? ఈ సిస్టం ఇండియాలోనే లేదు. ప్రపంచంలో ఇంకెక్కడయినా లేకపోయినా మీరు పెట్టండని చెపుతున్నాను. అయితే మీరు మమ్ములను కన్విన్స్ చేయవలసిందిగా కోరుతున్నాను. నేరస్థుని కోర్టుకు తీసుకు రావడంలో వున్న యిబ్బంది మూలంగా, మీరు ఆ మనిషిని తెచ్చి వీడియో ముందు పోజు యిచ్చి చూపెట్టవచ్చు. అది వేరు. ఆ రకంగా ఏమైనా వుందా లేదా? రెండు మూడు సమావేశాల తరువాత ఫిజికల్ అపియరెన్స్ కోర్టులో కావాలన్న సిస్టమ్‌ను మీరు ఏమైనా ప్రాజెక్ట్ చేస్తారా? ఇలాంటి అనుమానాలను మీరు క్లియర్ చేయాలని నేను అడుగుతున్నాను. దీనిని రెడ్యూస్ చేయడం కోసం, డ్యూరేషన్, ట్రాన్స్‌పోర్టేషన్, పోలీసుల సేఫ్టీలన్నింటినీ రెడ్యూస్ చేయడం కోసం జైలు వారు కేసులు కండక్ట్ చేసే వారు. ఇపుడు ఆ పద్ధతి వుందో లేదో చెప్పాలి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి :- నాది లాస్ట్ క్లారిఫికేషనండి. మంత్రిగారు యిప్పుడే చెప్పారు, only adding one sentence viz., either in person or through the medium of electronic video linkage. సరే, ఈ డిస్క్రిషన్ కోర్టుకు యిచ్చారా? పోలీసులకా, అక్యూజ్డ్‌కా? ఎవరికిచ్చారు? అక్యూజ్డ్‌కు యిస్తే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అలా అని మీరెక్కడా చెప్పలేదు. అలాంటప్పుడు యిది హ్యూమన్ రైట్స్‌ని హరించడం అవుతుంది. ఇది మీకు బాగా తెలుసు. మీరు పోలీసుల ప్రవర్తన గూర్చి నిన్న చెప్పారు. He went on record. ప్రక్కన గన్ పట్టుకుని ' నాకు ఏమీ జరగలేదు ' అని చెప్పమని టార్చర్ చేసే ప్రమాదం వుంది. కాబట్టి దయచేసి, మీరు డిస్క్రిమినేషన్‌ను అక్యూజ్డ్‌కు యిస్తున్నట్లుగా చేర్చమని చెపుతున్నాను. మీరు ఓరల్‌గానూ చెప్పడం లేదు, ఇందులో చేర్చడమూ లేదు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, ఒవైసీ గారు, ఇంద్రసేనా రెడ్డి గారూ, రఘువీరారెడ్డి గారు, అడిగినట్లు కోర్టులో పెట్టవచ్చు, పెడుతున్నాము. ఆల్‌రెడీ చెర్లపల్లిలో మేము ఒక జైలును ఏర్పాటు చేశాము. అక్కడే కోర్టు హాలును కూడా పెట్టాము. ఇవి పెట్టేందుకు గాను జైళ్లలో కొత్త రూము వసతి వుండాలని అనుకుంటున్నాము. అందుకోసం ప్రత్యేకంగా కోర్ట్ హాలును ఔట్‌గేట్ ప్రక్కన పెడుతున్నాము. కాకపోతే జడ్జిగారక్కడికి రావాల్సివుంటుంది. అందుకు హైకోర్ట్ వారు ఒప్పుకోవాలి. అక్కడికి శనివారం గానీ, మరో రోజు గానీ వాళ్ల ఇష్టం వచ్చిన రోజు వెళ్ల వచ్చు. అది కోర్ట్ వారి, జైలు వారి యిష్టం . ఇందులో మాకెటువంటి హక్కులేదు. ఆ విధంగా వారు కేసు డిస్పోజ్ చేయడానికి అవకాశం వుంది. అక్కడెక్కడా మన ఇంటర్ఫియరెన్సు లేదు. రఘువీరారెడ్డి గారు ఈ డిస్క్రిమినేషన్ ఎవరికి వుందని అడుగుతున్నారు. It is not a discrimination. దానిని నేను క్లియర్ చేస్తున్నాను. It is a facility for the Court. It is a facility for the accused. వారు వాడుకోవచ్చు. ఆ విధంగా వారు చేయడానికి , జడ్జి గారు జైలుకు వెళ్లి అక్కడే తయారు చేయడానికి , డిస్పోజ్ చేయడానికి, ట్రాప్ చేయడానికి గానీ యివేవీ

అడ్డం రావు.   ఈ ఫెసిలిటీ వుంది . దానిని వారు వాడుకుంటే వాడుకుంటారు లేకపోతే లేదు. We are not going to insist. Who am I to insist the Court to use this facility? It is only the facility provided to the Court. It is for the Magistrate to utilise the facility.

MR. DEPUTY SPEAKER: The question is:

"That this House dis-approves the Andhra Pradesh Co-operative Societies (Amendment) Ordinance, 2000 (A.P. Ordinance No. 13 of 2000) promulgated by the Governor on 22nd November, 2000."

(Pause)

The motion was negatived and the resolution was lost.

MR. DEPUTY SPEAKER: The question is:

"That the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2001 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

CLAUSES

MR. DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Claues 2 and 3, Clause 1 - Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 2 and 3, Clause 1 - Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2 and 3, Clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

MR. DEPUTY SPEAKER: I shall now request the Minister for Home to move the Motion for passing the Bill.

SRI T. DEVENDER GOUD: Sir, I beg to move:

"That the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2001 be passed.

MR. DEPUTY SPEAKER: Motion moved.

The question is:

"That the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2001 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

## 3. 2001, ఆంధ్రప్రదేశ్ బోర్‌స్టల్ పాఠశాలల(సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు 8/2001)

MR. DEPUTY SPEAKER: Now, the Minister for Home will move the Motion for taking into consideration the Andhra Pradesh Borstal Schools (Amendment) Bill, 2001 (L.A.Bill No. 8 of 2001).

SRI T. DEVENDER GOUD: Sir, I beg to move:

"That the Andhra Pradesh Borstal Schools (Amendment) Bill, 2001 be taken into consideration."

MR. DEPUTY SPEAKER: Motion moved.

Now discussion on the Bill.

సా.5.50

శ్రీ బొమ్మ వెంకటేశ్వర్:అధ్యక్షా, ఈ బిల్లులో కొన్ని technical flaws ఉన్నాయి. 21 సంవత్సరముల తరువాత కన్‌విక్షన్ ఇచ్చిన వాళ్లను 23 సంవత్సరముల దాకా బోర్‌స్టల్ స్కూలో పెట్టాలని ఈ ప్రభుత్వం యొక్క ఆలోచన. దానిని ఎమెండ్‌మెంటు చేసి 21 సంవత్సరాల తరువాత 2 సంవత్సరాలు కంపల్‌సరీ చేయాలని ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యం . The very name itself indicates that it is a Borstal School and not a Jail. This school is different from jail. In this school correctional and reformative things will be taught. జైలు అట్మాస్ఫియర్ ఉండకుండా రిఫార్మటరీ కరక్షనల్ యాటిట్యూడ్ ఉండాలని ఉద్దేశ్యంతోటి ఈ బోర్‌స్టల్ స్కూల్ అని చెప్పారు. ఇందులో మైనర్స్‌కే అవకాశం ఉంటుంది. 21 సంవత్సరములు నిండిన తరువాత మేజర్ అవుతాడు, మేజర్ అయిన తరువాత బోర్‌స్టల్ స్కూల్‌లో అడ్మిట్ చేయకూడదు. He must be treated on par with other criminals or other citizens who attained the majority. బోర్‌స్టల్ స్కూల్‌లో అడ్మిషన్ ఇవ్వాలంటేనే మైనర్సుకు ఇవ్వవలసి ఉంటుంది. ఇందులో మోడర్న కాన్‌సెప్టు ప్రకారం 18 సంవత్సరములకు ఓటింగ్ హక్కు ఇస్తున్నాము.21 సంవత్సరాల వరకు బోర్‌స్టల్ స్కూలులో పెట్టడం వల్ల వీళ్లు అందరు హార్డన్ క్రిమినల్సు అవుతారు. బోర్‌స్టల్ స్కూల్ యొక్క వాతావరణం చెడకొట్టే అవకాశం వున్నది. నేను మీద్వారా చిన్న సలహా చెబుతున్నాను. "Minimum two years or on attaining the age of 21 years whichever is less"
అని పెట్టుకొంటే బాగుంటుంది ఏమో. వీళ్లు ఏమిమంటున్నారు అంటే 21 సంవత్సరాలు పూర్తి అయిన వాళ్లను బోర్‌స్టల్ స్కూల్లో అడ్మిట్ చేసి 23 సంవత్సరాలు దాకా పెట్టే ఉద్దేశ్యం ఉన్నది. Equality before the law and principles of natural justice ఎగనెస్టుగా ఉంటుంది. దయచేసి వారిని ఆలోచించమని చెప్పండి ఈ బోర్‌స్టల్ స్కూల్సు ఎస్టాబ్లిష్ చేసిందానికి The very purpose is going to be defeated otherwise there is nothing wrong in the introduction of this amendment. **కాని** 21 సంవత్సరాలు పూర్తి అయిన వాళ్లను బోర్‌స్టల్ స్కూల్లో పెట్టి తరువాత 2 సంవత్సరాలు కంపల్‌సరిగా పెట్టాలంటే హార్డన్ క్రిమినల్స్ అయి బోర్‌స్టల్ స్కూలుయొక్క వాతావరణం చెడకొట్టే అవకాశం ఉంటుంది. నాకు సందేహం ఉంది కాబట్టి 21 సంవత్సరాలు పూర్తి అయిన వాళ్లను తీసుకొనిపోయి అక్కడ పెట్టడం మంచిది కాదు అని నేను ప్రభుత్వానికి చెబుతున్నాను. బోర్‌స్టల్ స్కూలు అంటేనే జ్ట్ జీట్చ టఖిజొాజూ జౌట ట్చజౌటర్జ్బుజ్ౕ. అక్కడ ఉన్న వాళ్లకి జీవితంలో దొరికే అవకాశాలు వారికి నేర్పి హార్డ్ క్రిమినల్సు కాకుండా చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉండాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు ఎక్స్‌ప్లయిన్ చేసిన తరువాత మేము చెబుతాము.

డెప్యూటీ స్పీకర్: రిప్లయిలో చెబుతారు అండీ. .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, వారు ఎక్స్ప్లయిన్ చేసిన తరువాత నేను మాట్లాడతాను.

MR. DEPUTY SPEAKER: The matter has already been circulated to you. మధ్యలో ఎట్లా ఎక్స్ప్లయిన్ చేస్తారు?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, అట్లా కదండీ, బిల్లు ఇంటర్ డ్యూస్ చేసినప్పుడు ఆ బిల్లుయొక్క ఉద్దేశ్యాలు చెబుతారు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఇట్ ఈజ్ వెరీ స్మాల్ ఎమెండుమెంటు, ఈ బోర్‌స్టల్ స్కూలు లోపల నార్మల్‌గా 16 నుంచి 21 సంవత్సరాల బాల నేరస్తులను పెడుతూవుంటారు. అది మనందరకి తెలుసు, 1925 యాక్ట్‌లో 2 ప్రవిజన్సు కాంట్రడిక్టరీగా ఉన్నాయి. 21 సంవత్సరాల లోపల ఉన్న పిల్లలను ఇక్కడ పెట్టాలని యాక్ట్ చెబుతావున్నది. మినిమమ్ 2 సంవత్సరాలు మ్యాగ్జిమమ్ 5 సంవత్సరాలు ఇంప్రజన్‌మెంటు ఉన్న వాళ్లను తీసుకొని రావాలి అని యాక్ట్‌లో పెట్టారు. కొన్ని కేసుల్లో మనకు ఎటువంటి సిట్యువేషన్ వచ్చింది అంటే 21 సంవత్సరాలు పూర్తి చేసుకొని సపోజ్ 20 సంవత్సరాల 11 మాసాల15 రోజులకు అతను కన్‌విక్ట్ అయినట్టుగా జడ్జిమెంటు వస్తుంది. జడ్జిమెంటు రాగానే వెంటనే అతన్ని అక్కడకు మార్చాలి. ఆ యొక్క స్కూలుకి వెళ్లడానికి అతనికి ఎల్జిబులిటీ ఉంటుంది. కాని ప్రొసీజర్ ప్రకారం గవర్నమెంటు మస్టు ఆర్డర్ ఇట్. దానికి జైలర్ వాళ్లు అందరు కలసి జడ్జిమెంటు వచ్చింది కనుక ఇతన్ని అక్కడకు పంపడానికి నాకు ఆర్డరు ఇవ్వండని ప్రభుత్వం దగ్గరకు వస్తారు. ఇది సెక్రటేరియట్‌కు వస్తుంది అక్కడ ఫైల్సు నడిచే విషయం అందరికి తెలుసు అక్కడ 2,3 నెలలు పడుతుంది. ఇంత లోపల జ్బి తీజీజూజూ ఛ్ఛ ఛిటౌఒఱఃజీజ 21 ఝ్టటఒ అప్పుడు ఇటువంటి సిట్యువేషన్‌లో ఈ యొక్క 21 సంవత్సరాలు ఎట్లా మీరు ఓవర్‌కమ్ చేస్తారు అనేది ఒక సమస్య వచ్చినప్పుడు దెన్ కోర్టు వారు అందరు అబ్జర్వేషన్ చేశారు. సెక్షన్ ఛేంజి చేసుకుంటే సరిపోతుందని అన్నారు. అప్పుడు మేము ఒక సెక్షన్‌లో 21 సంవత్సరాల రెండు నెలలు ఒకవేళ వచ్చివేస్తే ఆ రెండు నెలలు కాలం అతడు ఉండడానికి తప్పా ఇంకొకటి ఉండకుండా, ఈ యొక్క ambiguity ని రెండు సెక్షన్సులో తొలగించడానికి చేసినటువంటి ఒక చిన్న ఎమెండుమెంటు తప్ప ఇంకొకటి కాదు చెప్పి తెలియచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, బోర్‌స్టల్ స్కూల్లో ఉండేటటువంటి ప్రాబ్లమ్‌స్‌ని సాల్వు చేయడం కొరకు ఈ ఎమెండుమెంటు తెచ్చామని చెప్పారు బాగానే ఉన్నది. ఈ రోజు బేసిక్‌గా స్కూల్సులో అక్కడ ఉండేటటువంటి వ్యవస్థను ఒకసారి ఆలోచన చేసినట్లయితే .......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: అది మీరు డిమాండ్‌లో మాట్లాడండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మీకు బాగా తెలుసు, ఎప్పుడైనా ఒక బిల్లు తీసుకొనివచ్చినప్పుడు ఆ బిల్లుకు సంబంధించినటువంటి మంచి చెడులు కూడా మనం మాట్లాడుకుంటాము. ఈ రోజు ఈ స్కూలుకు సంబంధించినటువంటి మనం చెప్పుకుంటున్నాము. దాంట్లో ఏమి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: దానికి సంబంధం లేదు. నో కన్సర్న్డ్

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, కన్సరండ్ కాకపోతే ఎట్లా అండీ

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: స్కూలుకు సంబంధించిన ఆ ప్రొసీజర్ టెక్నికల్ తప్పు, స్కూల్సు పరిస్థితి కాదు కదా? స్కూల్సు పరిస్థితి అయితే యువిల్ డిస్కస్ ఆన్ డిమాండ్స్.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈ స్కూలుకు సంబందించిన ఎమెండుమెంటు అడ్మినిస్ట్రేటివ్ పాయింట్ ఆఫ్‌వ్యూలో తీసుకొనివస్తే బాగానే వున్నది ఫర్వాలేదు.
సా.6.00

బేసికల్‌గా అక్కడ ఉన్నటువంటి మిగిలిన సమస్యలను కూడా పరిష్కరించవలసిన అవసరం ఉన్నది. అక్కడి స్టూడెంట్స్ రోజూ గోడలు దూకి బయటకు వెళ్లిపోవటానికి మనవారే అవకాశం కల్పిస్తున్నారు. బయటకు, అక్కడకు రెగ్యులర్‌గా కమ్యూనికేషన్ డెవలప్ అవుతోంది. నా కాన్‌స్టిట్యుయెన్సీలో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. అక్కడ ఉన్న వార్డెన్‌లే ఈ రకమైన పరిస్థితులను ప్రోత్సహిస్తున్నారు. ఈ హాస్టల్స్ పెట్టటానికి వెనుకగల ముఖ్య ఉద్దేశ్యం ఏమంటే నేరంచేసిన చిన్నపిల్లలు ఈ హాస్టల్స్ నుండి బయటకు వచ్చేసరికి వారి నేరప్రవృత్తిని మానుకునేట్లు చేయాలనే కాన్‌సెప్ట్‌తో వీటిని ఏర్పాటుచేయటం జరిగింది. పెద్దవారిని ఈ జైళ్లలోకి పంపిస్తే వారి ఫోర్స్‌తో పిల్లలు బాగుపడకపోగా ఇంకా చెడిపోతారు అనే ఉద్దేశ్యంతో ఈ హాస్టల్స్ వీరికి సపరేట్‌గా ఏర్పాటుచేశారు. అయితే అక్కడ నిజానికి ఆ రకమైన వాతావరణం లేదు. మా వద్ద ఉన్నటువంటి హాస్టల్స్ మంత్రిగారు విజిట్ చేశారు. అక్కడ ఉన్నటువంటి వార్డెన్ పిల్లలను హెరాస్ చేస్తునాడు. హాస్టల్స్‌లోకి వచ్చిన పిల్లలను బయటకు పంపి క్రైమ్స్ చేపించకుండా చూడాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అప్పుడే పిల్లలను సక్రమమైన మార్గంలో ముందుకుతీసుకువెళ్లటానికి అవకాశం ఉంటుంది.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, చిన్న పిల్లలు నేరం చేసినప్పుడు, జువనైల్ ట్రయల్స్ జరిగినప్పుడు, వారిలో మానసిక పరివర్తన తీసుకురావాలనే ఉద్దేశ్యంతో వీటిని ఏర్పాటుచేశారు. చిన్నపిల్లలను తీసుకెళ్లి పెద్దవారి జైళ్లలో వేశారంటే వారి తప్పుడు ఆలోచనలు వీరికి కూడా వస్తాయనే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా వీరి కోసం జువనైల్ హోమ్స్ ఏర్పాటుచేశారు. పెద్దవారికి శిక్ష వేసినప్పుడు వారి మానసిక స్థితి వేరేరకంగా ఉంటుంది కాబట్టి వారిని వేరే విధంగా ట్రీట్ చేస్తారు. ఈ బిల్లుకు సంబంధించి వయసు మీరిన వారిని, వయసు ఎక్కువగా ఉన్నవారిని పిల్లలతో కలిపి ఈ స్కూల్స్‌లో పెట్టడంవలన కొన్ని disadvantages వచ్చే ప్రమాదం ఉన్నది. ఈవిధంగా సవరణ తీసుకురావటంవల్ల ఎందుకొరకు ఈ జువెనైల్ హోమ్స్ ఏర్పాటుచేశారో ఆ ఉద్దేశ్యం దెబ్బతినే ప్రమాదం ఉన్నది. ఒక చిన్న సమస్యను అధిగమించడం కోసం ఈ రకమైన మార్పు చేసినచో భవిష్యత్తులో ఏమి జరుగుతుందో ఆలోచించుకోవలసిన అవసరం ఉన్నది. ఇది చిన్న ఎమెండ్‌మెంట్, కాదని అనటంలేదు. పెద్దవారిని తీసుకువచ్చి చిన్న పిల్లలవద్ద పెట్టినట్లయితే నష్టం వస్తుంది. ఈ ఎమెండ్‌మెంట్‌కు సంబంధించి మంత్రిగారు మరొకసారి ఆలోచిస్తే బాగుంటుంది.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: నరసింహయ్యగారు కరెక్ట్‌గా చెప్పారు. కాకపోతే చిన్నపిల్లలను, పెద్దవారిని ఒక పీరియడ్ దాటిన తరువాత క్లబ్ చేస్తారేమోనని వారికి అనుమానం. న్యాయం అనేది సమానంగా ఉండాలి. మన డిలే వలన, మన ప్రొసీజరల్ ప్రాబ్లమ్స్‌వల్ల వారికి అన్యాయం జరగకూడదు. ఈవిధంగా జరగడం చాలా అరుదు. ఎవరికో, ఎప్పుడో ఇది జరుగుతుంది. అందరికీ ఈవిధంగా జరగదు. 21 – 23 సంవత్సరాల్లో తప్పనిసరిగా శిక్షపూర్తవ్వాలి. మనకుండే సమస్యలవల్ల 15 రోజులు డిలే అయితే ఆ 15 రోజులే ఎక్స్‌టెన్షన్ ఇస్తాము. ఒక నెల డిలే అయితే ఆ నెల మాత్రమే ఎక్స్‌టెన్షన్ ఇస్తాము. అంతేతప్ప మరొక్క రోజు కూడా వారిని అక్కడే అట్టిపెట్టము. డిలే పీరియడ్ ఎంతవరకు ఉంటే అంతవరకు మాత్రమే ఎక్స్‌టెన్షన్ ఇస్తాము. we have taken that care. ఆవిధంగానే చేస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అక్కడ ఉన్న ఫెసిలిటీస్ గురించి చెప్పండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అవన్నీ డిమాండ్స్‌లో మాట్లాడుకుందాం.

MR. DEPUTY SPEAKER: The question is:

'That the Andhra Pradesh Borstal Schools (Amendment) Bill, 2001 be taken into consideration.'

(Pause)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES**

MR. DEPUTY SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to clause 2 and clause 1 Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That clause 2 and clause 1 Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 2 and Clause 1 Enactinhg Formula and Long Title were added to the Bill.

MR. DEPUTY SPEAKER: I shall now request the Minister for Home to move the Motion for passing the BIl.

SRI T. DEVENDER GOUD: Sir, I beg to move:

"That the Andhra Pradesh Borstal Schools (Amendment) Bill, 2001 be passed."

MR. DEPUTY SPEAKER: Motion moved.

The question is:

"That the Andhra Pradesh Borstal Schools (Amendment) Bill, 2001 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

## ప్రకటన

## బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

MR. DEPUTY SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up for consideration in the evening sitting of 13th March, 2001 and the amendment to the Bills will be received upto 1.00 PM on 13th March, 2001:

1) The Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta (Amendment) Bill, 2000; and
2) The Andhra Pradesh Co-operative Spinning Mills (Regulation) (Amendment) Bill,2001.

## 2001 – 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)
## గ్రాంట్ల కొరకు అభ్యర్థన
## వ్యవసాయం మరియు తదితర అభ్యర్థనలపై చర్చ (కొనసాగింపు)

SRI V. SOBHANADRESWARA RAO: Sir, actually when the Demands were moved two days back, one of the Honourable Members sought some clarifications which I would like to clarify now. In our Agricultural Demand, the amount proposed for agriculture is Rs.37562.96 crores. దానిపైన వారు వివరణ అడిగారు. ఞ జీట ఛొటట్భుఛ్టి. హార్టికల్చర్‌కు సంబంధించి రూ.70,56,11,000 పెట్టటం జరిగింది. ఇందులో ప్లాన్ క్రింద రూ.61,65,31,000 మరియు నాన్‌ప్లాన్ క్రింద రూ.8,90,80,000 పెట్టటం జరిగింది.

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి) : అధ్యక్షా, there is no culture without agriculture. Agriculture is our way of life. మన నాగరికత వ్యవసాయంతో మొదలైనది. సుమారు 70% మంది వ్యవసాయమే జీవనాధారంగా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 99% మందికి వ్యవసాయం తప్ప వేరే వృత్తి లేదనేది నిర్వివాదాంశం. అటువంటి వ్యవసాయాన్ని ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది.
సా.6-10

వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తమ కిడ్నీలను అమ్ముకునే స్థాయికి దిగజారారు. కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర దొరకడం లేదని వాపోతున్న తరుణంలో ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపుల గురించి ఇప్పుడే గౌ.వ్యవసాయ శాఖామాత్యుల వారు వివరణ కూడా ఇవ్వడం జరిగింది.ఆర్థిక శాఖామాత్యులు రాష్ట్రం యొక్క బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ వ్యవసాయానికి 372.14 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని చెప్పడం జరిగింది. వ్యవసాయ శాఖ వారు ఇచ్చిన డిమాండ్ పుస్తకంలో రు.372.13 కోట్లు అని చెప్పడం జరిగింది. ఆ రోజు సభలో వ్యవసాయ శాఖ డిమాండ్లను మూవ్ చేసినపుడు వ్యవసాయ శాఖామాత్యులు లేనందువల్ల వారి తరపున హోం శాఖామాత్యుల వారు ప్రతిపాదించడం జరిగింది.వారు ఆ రోజున రు.375.63 కోట్లు అని ప్రతిపాదించడం జరిగింది.దాని మీద నేను ఆ రోజు క్లారిఫికేషన్ అడగడం జరిగింది.ఆర్థిక శాఖామాత్యుల వారు పేర్కొన్న అగ్రికల్చర్ డిమాండ్లలో మీరు ముద్రించిన సంఖ్యతో సరితూగింది. కాని హౌస్‌లో మూవ్ చేసినది మాత్రం దాదాపు మూడున్నర కోట్లు ఎక్కువగా మూవ్ చేస్తున్నారని, దానిలో ఏది కరెక్టని, మేము దేనిని బేస్ చేసుకుని మాట్లాడాలని అడగడం జరిగింది.దానికి సంబంధించిన వివరణను ఇప్పుడే ఆర్థిక శాఖామాత్యులు ఇవ్వడం జరిగినందుకు చాల సంతోషం .

గత సంవత్సరపు బడ్జెట్‌తో ఈ సంవత్సరపు బడ్జెట్‌తో పోల్చుకుంటే ఈ సంవత్సరం 25 కోట్ల రూపాయలు తక్కువగా కేటాయించడం జరిగింది. ఒకవైపు వ్యవసాయ శాఖకు కేటాయిస్తున్న బడ్జెటే తక్కువగా ఉందనుకుంటే ఆ కేటాయించిన తక్కువ బడ్జెట్‌ను కూడా పూర్తిగా ఖర్చుపెట్టలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని చెప్పడానికి చాలా చింతిస్తున్నాను.ఈ కేటాయింపులు ఇలావుంటే మన ఆర్థిక శాఖామాత్యుల వారు చెప్పినట్లు మన యాన్యువల్ ప్లాన్ రు.8991 కోట్లని, అందులో రు.8429 కోట్లు అప్పు తీసుకువస్తేనే మనం అనుకున్న ప్రణాళిక ప్రకారం అమలు చేయగలుగుతామని లేకపోతే మా చేత కాదని వారు స్పష్టంగా చెప్పడం జరిగింది. అంటే మన దగ్గరున్న డబ్బు కేవలం రు.562 కోట్లుమాత్రమే, మరి మీరు కేటాయించిన ఈ రు.372.13 కోట్లు ఈ రు.562 కోట్లలో ఉందా లేకపోతే ప్రపంచ బ్యాంకు ఇస్తుందా, లేకఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఇస్తుందా లేకఏదైనా ఎక్స్‌టర్నల్ ఏజెన్సీ నుండి డబ్బు తీసుకువద్దామనే ఆలోచనలో ఉన్నారా అని అడుగుతున్నాను.మన బడ్జెట్ ఎలా ఉందంటే చెప్పుకొని మురువ, చూసుకొని ఏడవ అనే స్థితిలో ఉంది. ఇక్కడ మీకు ఒక ఉదాహరణ చెప్పదలచుకున్నాను. చాలా రోజుల తరువాత కలుసుకున్న ఇద్దరు పెద్ద మనుషులు ఒకరినొకరు పలకరించుకుంటూ ఏమి చేస్తున్నావని ఒక పెద్ద మనిషినడిగితే ఇంకొక పెద్ద మనిషి వ్యవసాయం చేసుకుంటూ చాలా హాయిగా ఉన్నానని చెప్పగా ఎన్ని అరకలున్నాయని మళ్లీ ప్రశ్నించగా దానికి రెండో వ్యక్తి నాది, నా దొరది కలిపి వంద అరకల వ్యవసాయమని ఠకీమని చెప్పాడట.అందులో నీవి ఎన్ని అరకలని అడిగితే దొడ్లో వున్న ఎద్దు లేస్తే, పోయింది దొరికితే, అత్తవారింటి వద్ద నుండి ఎద్దును తోలుకొస్తే, షావుకారు ఎద్దు కొనుగోలుకు ఇస్తానన్న డబ్బు ఇస్తే నావి రెండరకలవుతాయి అన్నాడట. అంటే అతనికి ఏమీ లేదని అర్థం . ఆ విధంగా మన బడ్జెట్ మీద మన ఆర్థిక శాఖామాత్యుల వారు కూడా బయట నుండి వస్తేనే చేస్తామనే పరిస్థితి ఈ అరకల వ్యవసాయం లాగానే ఉందని చెప్పడానికి నేను సిగ్గుపడుతున్నాను.దానికి ఉదాహరణగా మనం 1999-2000 సంవత్సరానికి దాదాపు రు.372.89 కోట్లు ఈ అసెంబ్లీ నుండి మంజూరు తీసుకుంటే ఖర్చు పెట్టింది మాత్రం రు.249.59లేఅంటే దాదాపుగా రు.123 కోట్లు మిగులు చూపించారు.వ్యవసాయానికి మనకున్న కేటాయింపులే తక్కువ అనుకుంటే ఆ తక్కువ కేటాయింపులను కూడా పూర్తిగా ఖర్చు పెట్టలేని స్థితిలో ఈ ప్రభుత్వముంది. గతంలో మాదిరి కాకుండా కనీసం ఈ సంవత్సరంలో నైనా అసెంబ్లీ ఆమోదం పొందిన మొత్తం పూర్తిగా ఖర్చు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధి చెందడం కోసం ఎలాంటి కార్యక్రమాలు తీసుకోకపోయినా మేమేదో చేస్తామని రైతులను మభ్యపెట్టడానికి 1996 జూన్‌లో ఒక శ్వేత పత్రాన్ని, 1998 లో వ్యవసాయ ప్రణాళిక పేరుతో ఇంకొక పత్రాన్ని ముద్రించింది.1999 నవంబర్‌లో వర్కింగ్ పేపర్ అని ఇచ్చారు.అదేమాదిరిగా 2000 జూన్‌లో వ్యవసాయ విధానం అనే ఇంకొక పత్రాన్ని ముద్రించడం జరిగింది.ఈమధ్య అంటే 2001లో ఒక ఊహా పత్రం అంటే తప్పు అవుతుందేమో..... వ్యూహా పత్రాన్ని రిలీజ్ చేశారు.ఈ పత్రాలను రిలీజ్ చేసేటప్పుడు గౌ.ముఖ్యమంత్రి గారు చెప్పిన ప్రధాన అంశమేమంటే ఈ ఆంధ్ర రాష్ట్రంలో చిన్న భూకమతాలు పనికి రావు, వ్యవసాయం గిట్టుబాటు కాదు, కార్పోరేట్ అగ్రికల్చర్ ఒక్కటే దీనికి విముక్తి అని సెలవిచ్చారు.మన ప్రభుత్వం ఏ డైరెక్షన్‌లో పోతోందో నాకు అర్థం కావడం లేదు.ఈ రాష్ట్రంలో 1,06,300 భూకమతాలున్నాయి. దానిలో స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ భూకమతాలు85,620 ఉన్నాయి. స్మాల్ అంటే 3 ఎకరాల లోపు, మార్జినల్ అంటే ఎకరం లోపు ఉన్న రైతులన్నమాట.ఈ భూకమతాలు ఆయా కుటుంబాల జీవనాధారానికే సరిపోతాయి. వ్యవసాయం ఈనాడు గిట్టుబాటు కాకుండా పోయిందంటే ప్రభుత్వ విధానాల వల్లనే. కాని ఈ వ్యవసాయాన్ని ఆ కుటుంబాల నుండి తప్పించి వేలు, వందల ఎకరాలు ఒక కంపెనీకి కాంట్రాక్ట్ బేసిస్ మీద ఇస్తే ఈ కుటుంబాలకు జీవనాధారం ఏమవుతుంది? దాదాపు 70 శాతం పైగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న మన రాష్ట్రంలో ఈ కాంట్రాక్టు పద్ధతికి స్వస్తి చెబితే బాగుంటుంది.కేవలం మూడు శాతం ప్రజలు వ్యవసాయం మీదా ఆధారపడి జీవిస్తున్న అమెరికా లాంటి దేశాలో చేస్తున్న కార్పోరేట్ అగ్రికల్చర్ మన దేశంలో చేస్తే ఏం ప్రయోజనముంటుంది?ఈ కార్పోరేట్ అగ్రికల్చర్ గురించి ముఖ్యమంత్రి గారు మరీ మరీచెబుతున్నారు. ఈ రోజు కుప్పం నియోజకవర్గంలో ఇజ్రేలీ టెక్నాలజీతో అభి వృద్ధి చేస్తున్న పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రవేశపెడతామని చెప్పడం జరిగింది.ఈనాడు కుప్పంలో ఏమి జరుగుతోందో చూసుకోమని కోరుతున్నాను.బి.ఎస్.సి. అనే కంపెనీకి 200 ఎకరాలు కుప్పంలో కేటాయిస్తే వారు 170 ఎకరాలు అభివృద్ధి చేయడం జరిగింది.

దాదాపు 12 కోట్ల రూపాయలు దాని కొరకు ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది.ఈ కంపనీకి సంవత్సరానికి దాదాపు ఒక కోటి రూపాయల చొప్పున కేవలం కన్సల్టెన్సీ ఫీ క్రింద మూడు సంవత్సరాల పాటు చెల్లించడం జరిగింది.

సా 6.20

మిగతా డబ్బును భూమి అభివృద్ధికి గాని, బోర్లు వేయడానికి గాని, స్ప్రింక్లర్స్ ఏర్పాటు చేసి డ్రిప్ ఇరిగేషన్ పెట్టడానికి వాడారు. ఒక్కొక్క ఎకరానికి దాదాపు రూ. 4.8లక్షలు ఖర్చు పెట్టిన వాళ్లు మేము వ్యవసాయాన్ని అభివృద్ధి చేశామని చెప్పుకుంటే, ఆ వ్యవసాయం ఏమైనా గిట్టుబాటు అవుతుందా? అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఈరోజు ఒక సాధారణ రైతు కష్టపడి వ్యవసాయం చేస్తూ, ఎకరానికి రూ.15వేలు, 20వేలు పెట్టుబడిగా పెట్టి బ్రతుకుతున్నాడు. ఎకరానికి రూ. 4.8 లక్షలు ఖర్చు పెట్టి అది విజయవంతం అయిందని దాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతామని చెబుతున్నారు. ఈనాడు కుప్పంలో జరుగుతున్న వ్యవసాయం గురించి రైతులను మభ్యపెట్టారు. ఎకరానికి రూ.40వేలు, 50వేలు ఇస్తామని చెప్పి రైతులతో తెల్ల కాగితాల మీద సంతకాలు పెట్టించుకుని అగ్రిమెంటు కూడా చేతికివ్వకుండా కాంట్రాక్ట్ బేసిస్ మీద అక్కడ వ్యవసాయం జరుగుతోంది. కాని రైతులకు ఎకరానికి సంవత్సరానికి రూ. 3వేలు కూడా ముట్టడం లేదు. ఈ కుప్పం నియోజకవర్గంలో రైతు చాలా ఎక్స్ప్లాయిట్ చేయబడ్డాడు. ఈ కాంట్రాక్ట్ వ్యవసాయాన్ని ఒక పైలట్ ప్రాజెక్టుగా కుప్పం నియోజకవర్గంలో టేకప్ చేసి దాన్ని తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా చేయబోతున్నామని ముఖ్యమంత్రిగారు వ్యూహపత్రంలో పేర్కొనడం జరిగింది.

ఈనాడు ఇజ్రాయిల్‌లో వున్న వ్యవసాయ పద్ధతి ఒకసారి చూసినట్లయితే, ఇజ్రాయిల్‌లో వ్యవసాయం కోఆపరేటివ్ సెక్టారులో చాలా గొప్పగా జరుగుతోంది. ఆ దేశంలో కోఆపరేటివ్ సెక్టారులో వుండే కీబడ్స్ ద్వారా ఒక ఊర్లో వున్న కుటుంబాలు అన్నీ కూడా తమ భూకమతాలను ఒకే దగ్గరికి చేర్చి, ఒకే దగ్గర పండించుకుని, వండుకుని తింటున్నారు, సమానంగా పంటను పంపకం చేసుకునే పరిస్థితి వుంది. పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు డబ్బులు అవసరమైతే ఆ సొసైటీల నుంచే తీసుకుంటారు. ఇంట్లో ఏ కార్యం అయినా అవసరమైన డబ్బులు కీబడ్స్ నుంచే తీసుకుంటారు. ఆ దేశంలో వ్యవసాయానికి సంబంధించి కోఆపరేటివ్ వ్యవస్థ బాగా పని చేస్తుంటే, అలాంటి దేశానికే కాంట్రాక్ట్ బేసిస్ మీద వ్యవసాయాన్ని ఇవ్వడం మనం అవివేకం అని మనవి చేస్తున్నాను. చిన్న భూకమతాలుండే రైతులను కాపాడడానికి కార్పోరేట్ అగ్రికల్చర్ అనుకూలంగా లేదు. చిన్న రైతులకు కావలసిన రుణ సదుపాయం, విత్తనాలు, పెస్టిసైడ్స్ ఇచ్చి, మార్కెట్ వ్యవస్థను అభివృద్ధి పరచి, పండించిన పంటను గిట్టుబాటు ధరలకు అమ్ముకునే విధంగా ప్రభుత్వం సహాయం చేస్తే రైతులకు అంతకంటె మేలు మరొకటి అవసరం లేదు .

ఈ వ్యూహ పత్రం రిలీజ్ చేసినపుడు మరొక ప్రధానాంశం చెప్పారు. అయ్యా, మా విజన్-2020లో రూ.22 కోట్లుండే ఈ వ్యవసాయ జిడిపి ను మేము రూ.92వేల కోట్లకు తీసుక పోతున్నామన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న అభివృద్ధిని చూస్తే 2020వరకు అవసరం లేదు, 2010 వరకే దాన్ని సాధించి తీరుతాం అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అధ్యక్షా, ఇక్కడ ఒక విషయాన్ని తప్పకుండా చెప్పాలి. 2020 వరకు ఏదైతే రూ.92వేల కోట్ల జిడిపి ను మనం సాధించగలుగుతామంటున్నామో, అది సాధించడానికి మన వ్యవసాయంలో గ్రోత్ రేట్ 5.7శాతం వుండాలి, ఆవిధంగా కాకుండా అది పది సంవత్సరాల ముందే వస్తుందనుకున్నపుడు మన వ్యవసాయంలో గ్రోత్ రేట్ 11.4శాతం వుంటేనే దాన్ని సాధించగలుగాతాం, లేకుంటే సాధించలేము. 1998-99, 99-2000 సంవత్సరాలకు సంబంధించి పండిన పంటల లెక్కలను ఒకసారి చూస్తే మన వ్యవసాయ గ్రోత్ రేట్ పాజిటివ్‌గా లేదు. అది మైనస్‌లో పోతోంది, అది కూడా -8.7 శాతంలో మనం పోతున్నాం . ఇటువంటి సందర్భంలో, అధిక జిడిపి ను సాధిస్తామని చెప్పడం కేవలం ఊహ తప్ప మరొకటి కాదు. వాస్తవాలను గ్రహించి అందుకు అనుగుణంగా కార్యక్రమాలను చేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఇక గిట్టుబాటు ధరల విషయానికి వస్తే, రైతులకు కనీస మద్దతు ధర కూడా లభించడం లేదు, ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ వాళ్లు తప్పిదం చేశారు, ఆనాడు పి.వి .నర్సింహరావుగారు ప్రధానమంత్రిగా వున్నపుడు గాట్ అగ్రిమెంటు మీద, డంకెల్ ప్రపోజల్స్ మీద ఆయన సంతకం పెట్టారు, ఆవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంతకం పెట్టడం వల్లే రైతులకు ఈనాడు గిట్టుబాటు ధరలు, మద్దతు ధరలు లభించడం లేదని చెప్పడం జరుగుతోంది . 1989-94 కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు జానారెడ్డిగారు వ్యవసాయశాఖామాత్యులుగా వున్నారు. ఈనాడు ట్రెజరీ బెంచెస్‌లో వున్న వారిలో చాలామంది ఆనాడు సభలో వున్నారు, ఆనాడు జానారెడ్డిగారు ఈ హౌస్‌లో ఒక రెజల్యూషన్ మూవ్ చేయడం జరిగింది. డంకెల్స్ ప్రతిపాదనలు, గాట్ అగ్రిమెంట్ లు మన రైతుల యొక్క హక్కులకు భంగం చేస్తాయి, మన రైతులు నష్ట పోతారు, మన రైతుల్లో చాలామంది నిరక్షరాస్యులున్నారు, బాగా అభివృద్ధి చెందిన దేశాల్లో వుండే రైతులతో మన రైతులు కంపీట్ చేయలేరు, దీనిమీద సంతకం పెట్టకూడదని ఆయన ఆరోజు చెప్పారు. ఆనాడు మీరు(తెలుగుదేశం పార్టీ) ప్రతిపక్షంలో వున్నారు. విద్యాధర్‌రావుగారు మాట్లాడిన మాటలు ఈ పుస్తకంలో వున్నాయి(తన దగ్గర వున్న పుస్తకాన్ని చూపిస్తూ). ఇక్కడ అధికారంలో వుండే కాంగ్రెస్ పార్టీ, ఆనాడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పటికీ, ఈవిధంగా చేయడం తప్పు తప్పు అని చెప్పడం జరిగింది. పి.వి. నర్సింహారావు గారి ప్రభుత్వం నీటి మీద సంతకం చేయడం వల్ల ఈనాడు రైతుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని వారు అంటున్నదానికి సంబంధించి నేను ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. 1999 అక్టోబర్-నవంబర్ ప్రాంతంలో ఎన్‌డిఏ గవర్నమెంటు కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. ఆనాడు పి.వి. నర్సింహరావుగారి ప్రభుత్వం గాట్, డంకెల్ ప్రతిపాదనలపైన సంతకాలు పెట్టినా కూడా, వ్యవసాయానికి, ఇతర రంగాల వస్తువులకు గాని మొత్తం 1429 వస్తువుల పైన 2003 సంవత్సరం వరకు మనకు క్వాంటిటేటివ్ రీస్ట్రిక్షన్ వుండేది. బిజెపి ప్రధానపక్షంగా వుండి, తెలుగుదేశం పార్టీ సహాయంతో కేంద్రంలో మనుగడ సాగిస్తున్న ఎన్‌డిఏ ప్రభుత్వానికి చెందిన కామర్స్ మినిస్టర్ మురసోలి మారన్‌గారు 1999, డిసెంబర్‌లో అమెరికాకు పోయి 2003 సంవత్సరం వరకు క్వాంటిటేటివ్ రీస్ట్రిక్షన్స్ వున్నపుడు వాటిని తొలగించడానికి ఆయన సంతకం పెట్టిరావడం ఎంత వరకు న్యాయమని అడుగుతున్నాను. వారు ఆవిధంగా సంతకం పెట్టిన తర్వాత ఫ్లడ్స్ గేట్స్‌లాగా మన మార్కెట్ గేట్లు ఓపెన్ అయ్యాయి, ఏప్రిల్ నుంచి ఏ వస్తువును కూడా కాదనలేని పరిస్థితి వచ్చింది. విదేశాల నుంచి ఆహార ధాన్యాలు ఎంత వచ్చినా ఈరోజు అభ్యంతరం చెప్పలేని పరిస్థితి వుంది. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు చేసివుంటే, 1999లో 1429 వస్తువులకు సంబంధించి క్వాంటిటేటివ్ రీస్ట్రిక్షన్స్ ఎత్తేయడానికి మురసోలి మారన్‌గారు సంతకం చేసినపుడు మీరెందుకు ఊరుకున్నారు? అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం వుండవచ్చు, ఆ తర్వాత మరొక కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావచ్చు . ఏది చేసినా రైతులకు అది ఉపయోగకరంగా వుంటుందా, లేదా అనే విషయంపై మీరు బయటికి రావలసివుంది. మీరు ఆ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకరావలసి వుంది.

శ్రీ కె . హరిబాబు (విశాఖపట్నం) : అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ డంకెల్ ప్రతిపాదనలమీద, గాట్ ఒప్పందం మీద సంతకం పెట్టినపుడు క్వాంటిటేటివ్ రీస్ట్రిక్షన్స్‌ను మేము దశల వారీగా తీసేస్తామని చెబుతూ కాంగ్రెస్ పార్టీ ఆనాడు సంతకం పెట్టిందా లేదా? రెండవదేమంటే, ఇబ్బడిముబ్బడిగా విదేశీ వస్తువులు వస్తున్నాయి, దానివల్ల నష్టపోతున్నాం అని అనుకున్నపుడు, అగ్రిమెంటుపై సంతకం చేసే సందర్భంలో , క్వాంటిటేటివ్ రీస్ట్రిక్షన్స్‌ను ఎత్తివేసే పరిస్థితి వస్తున్నపుడు, ఇతర దేశాల నుంచి వస్తువులు ఇబ్బడిముబ్బడిగా వచ్చి పడతాయనే విషయం కాంగ్రెస్ పార్టీకి తెలియదా?
సా. 6.30

మూడవ విషయం ఏమంటే మేము సంతకం పెడితే పెట్టాము, మేము తప్పుచేశాము, క్రొత్తగా వచ్చిన ప్రభుత్వం ఈ సంతకాన్ని ఉపసంహరించుకుని ఒప్పందాన్ని కేన్సిల్ చేసుకోవచ్చు కదా అని చెబుతున్నారు. ప్రభుత్వాలు మారినప్పటికీ అంతర్జాతీయ ఒప్పందాలకు కంటిన్యుటీ ఉంచవలసిన బాధ్యత మనందరిపైన ఉందనే విషయం గౌరవసభ్యులకు తెలియదా?

డా. జి. చిన్నారెడ్డి: ఆ విషయం ఇంకా నేను చెబుతూనే ఉన్నాను. 2003 వరకు ఎందుకు లిబరలైజ్ చేశారంటే భారతదేశంలో ఉండే రైతు అంతర్జాతీయ ప్రమాణాలు అందుకోవటానికి ఒక నాలుగైదు సంవత్సరాలు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే ఆవిధంగా చేయటం జరిగింది. 4 సంవత్సరాలు ఈ క్వాంటిటేటివ్ రెస్ట్రిక్షన్స్ ఉండాలని మొదట అనుకుంటే మీరు ఇప్పుడు ఎందుకు వీటిని తీసివేయటానికి సంతకం పెట్టారు? అంతర్జాతీయ ఒప్పందం స్క్రాచ్ చేయకూడదనుకుంటే కనీసం ఈ క్వాంటిటేటివ్ రెస్ట్రిక్షన్స్ మరొక 5, 10 సంవత్సరాలు పెంచటానికి మనం ప్రయత్నం చేయాలి. లేకపోతే ఈనాడు మన దేశంలోకి వచ్చే దిగుమతులపై దిగుమతి సుంకాలు వేయటానికి ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉన్నది. అధ్యక్షా, ఈనాడు అమెరికావంటి అభివృద్ధి చెందిన దేశం కూడా తమ దేశంలో ఉండే రైతులను కాపాడుకోవటం కోసం చెక్కరపై 244%, గ్రౌండ్‌నట్‌పైన 173%, మిల్క్ మరియు మిల్క్ ప్రొడక్ట్స్‌పై 82% ఇంపోర్ట్ టారిఫ్ వేస్తున్నారు. జపాన్‌లో వీట్ ప్రొడక్ట్స్‌పై 388%, బార్లీపై 361% ఇంపోర్ట్ టారిఫ్ ఉన్నది. కెనడావంటి దేశంలో కూడా బట్టర్, బట్టర్‌తో తయారయ్యే ఏ వస్తువులు తమ దేశంలోకి దిగుమతి అయినా వాటిపై 360%, క్రోడిగుడ్లుపై 236% ఇంపోర్ట్ టారిఫ్ వేస్తున్నారు. యూరప్‌లో కూడా మాంసంపై 213%, వీట్ ప్రొడక్ట్స్‌పె 167% ఇంపోర్ట్ టారిఫ్ విధిస్తున్నారు. కాని మన దేశంలో మన ప్రభుత్వం మన రైతులయొక్క ఇంట్రెస్ట్ కాపడటానికి ఎందుకు ఇంపోర్ట్ టారిఫ్ విధించలేకపోతోందో నాకు అర్థంకావటంలేదు. భారతదేశంలో, మరీ ముఖ్యంగా మన రాష్ట్రంలో ఉండే మరొక విచిత్రమైన పరిస్థితి ఏమంటే రైతుకు ఇచ్చే సబ్సిడీలు తగ్గించటం. సబ్సిడీలు బాగా తగ్గిపోయాయి. ఫెర్టిలైజర్స్‌పై సబ్సిడీ తీసివేశాము, డీజిల్ ధర పెంచాము, ఎలక్ట్రిసిటి ఛార్జీలు పెంచాము, విత్తనాల ధరలు ప్రతి సంవత్సరం పెరిగిపోతున్నాయి, కూలి రేట్లు పెరిగిపోతున్నాయి. వ్యవసాయరంగంలో ప్రతిదానికీ ఈనాడు రేట్లు ఈనాడు బాగా పెరిగిపోయాయి. రైతు ఉత్పత్తి చేసిన ధాన్యానికి గిట్టుబాటు ధర రాసందున, వ్యవసాయం గిట్టుబాటుకానందున రైతు వ్యవసాయం చాలించి ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడు. మిగిలిన దేశాల్లో రైతులకు ఇస్తున్న సబ్సిడీలతో పోలిస్తే జపాన్‌లో 72%, కొలంబియాలో 54%, సౌత్‌కొరియాలో 61%, యూరప్‌లో 37%, చైనాలో 34%, పాకిస్తాన్‌లో 25%, అమెరికాలో 28.8% సబ్సిడీలు ఇవ్వటం జరుగుతోంది. భారతదేశంలో మనం ఇస్తున్న సబ్సిడి మాత్రం కేవం 3% కంటే ఎక్కువ లేదు. ఇంపోర్ట్ టారిఫ్ మనం విధించలేకుండా ఉన్నాము, రైతుకు సబ్సిడి ఇవ్వలేకుండా ఉన్నాము. భారతదేశంలోని రైతుకు ఈనాడు వ్యవసాయం చేయటం చాలా కష్టసాధ్యంగా ఉన్నది. రైతును కాపాడటానికి, రక్షించటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకురావాలి. అప్పుడే రైతు వ్యవసాయం చేయటానికి వీలవుతుంది.

బడ్జెట్ కేటాయింపులను ఒకసారి పరిశీలించాలి. మేము అధికారపక్షంలో ఉన్నప్పుడు అశోక గజపతిరాజుగారు ప్రతిపక్షంలో ఉండి ప్రతి సంవత్సరం బడ్జెట్‌పై మట్లాడుతూ ఒక విషయం మనవిచేసేవారు. అటవీశాఖకు సంబంధించి ప్రపంచబ్యాంక్‌నుండి అప్పు, హాస్టల్ బిల్డింగ్స్ కట్టటానికి ప్రపంచబ్యాంక్‌నుండి లోను తెచ్చి కార్యక్రమాలు చేపడుతున్నారు, మీ సొంత డబ్బుతో చేపడుతున్న కార్యక్రమాలు ఏమైనా ఉన్నాయా అని ప్రతిసారి ప్రశ్నించేవారు. నిజంగా ఆనాడు ఆ ప్రశ్నకు సమాధానం చెప్పాలంటే కష్టంగా ఉండేది. ఆనాడు 75% సొంత డబ్బుంటే 25% ఇతర దేశాలనుండి, సంస్థలనుండి అప్పు తెచ్చేవారము. కాని ఈనాడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 10 శాతం మాత్రమే మన సొంత నిధులు, మిగిలిన 90% ఇతర దేశాలపైన ఆధారపడ్డాము. ఈ బడ్జెట్‌ను చూసి అశోక గజపతిరాజుగారు ఏమి సమాధానం చెబుతారో? వారు ఫైనాన్స్ మినిస్టర్‌గానే ఉండి ఉంటే బాగుండేది. మనం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాము. మన సొంత రెవెన్యూస్ పెంచుకోకపోతే చాలా ఇబ్బందులుపడతాము. మనం తీసుకువచ్చే అప్పులు సద్వినియోగం చేసుకోవాలి, ప్రొడక్టివ్ ఇన్‌వెస్ట్‌మెంట్ ఉండాలి. ముఖ్యంగా వ్యవసాయం, వ్యవసాయానుబంధంగా ఉన్న నీటిపారుదలశాఖ, విద్యుత్‌శాఖ మొదలైన వాటిపై ఖర్చుపెడితే వ్యవసాయోత్పత్తి పెరిగి తద్వారా జి.డి.పి. పెరుగుతుంది. వ్యవసాయానికి ప్రధానమైన అనుబంధరంగం నీటిపారుదల రంగం. దీనిని ఎంతగా నిర్లక్ష్యం చేశారో ఒకసారి లెక్కలు చెబుతాను. మనకు 20 సంవత్సరాల క్రితం, అనగా 1980-81లో కాలువల ద్వారా ఇరిగేట్ అయ్యే పొలాల విస్తీర్ణం 16.93 లక్షల హెక్టార్లు . ఇది 20 సంవత్సరాల్లో 22.8 లక్షల హెక్టార్లకు పెరిగింది. చెఱువుల క్రింద ఇరిగేట్ అయ్యే పొలాలు 1980-81లో సుమారు 9 లక్షల హెక్టార్లు ఉండేవి. 1999-2000 నాటి ఈ సంఖ్య సమారు 1.9 లక్షల హెక్టార్లకు

పడిపోయింది. తెలుగుదేశం ప్రభుత్వంవారు వ్యవసాయసాగులో పెద్దయెత్తున అభివృద్ధి సాధించామని చెబుతున్నారు, ఎన్నో లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం కల్పించామని చెబుతున్నారు. వాస్తవ పరిస్థితులు ఒకసారి పెరిగిన సంఖ్యలు చూస్తే అర్థమౌతాయి. 1980-81 సమయంలో బోరు బావుల క్రింద 1.48 లక్షల హెక్టార్లు ఇరిగేట్ అయ్యేది. 20 సంవత్సరాల్లో ఈ సంఖ్య 14.42 లక్షల హెక్టార్లకు పెరిగింది. అంటే రైతు సొంతగా బోర్లు వేసుకుని వాటి ద్వారా సుమారు 13 లక్షల హెక్టార్లకు నీరు తీసుకునే ప్రయత్నం చేస్తున్నాడన్నమాట. బావుల క్రింద 1980-81 సంవత్సరంలో 6.29 లక్షల హెక్టార్లు ఇరిగేట్ అవ్వగా 20 సంవత్సరాల తరువాత ఆ సంఖ్య 11.53 లక్షల హెక్టార్లుగా పెరిగింది.
సా. 6.40

(డా. ఎం .వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

రైతు కష్టపడి తవ్వుకున్న బావుల ద్వారా ఈనాడు దాదాపు 15 లక్షల హెక్టార్ల భూమికి నీటిపారుదల సౌకర్యం కల్పించబడింది. ప్రభుత్వ విషయానికి వచ్చినప్పుడు కాలువల ద్వారా నీటిపారుదల సౌకర్యం 5 లక్షల హెక్టార్లకు మాత్రమే పెరిగింది. చెరువుల ద్వారా సేద్యం చేసే భూమి 26 లక్షల హెక్టార్లకు తగ్గింది. మొత్తంమీద చూసినట్లయితే ప్రభుత్వం ద్వారా అదనంగా నీటిపారుదల సౌకర్యం 3 లక్షల హెక్టార్లకు మించలేదు. రైతు స్వయంగా కష్టపడి బావుల ద్వారా నీటిపారుదల సౌకర్యం కల్పించిన భూమి 15 లక్షల హెక్టార్స్ . ప్రభుత్వం యిప్పటికైనా రైతులు తవ్వుకున్న భూములకు ఉచితంగా కానీ, సబ్సిడీకి కానీ విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిందిగా కోరుతున్నాను.

చైర్మన్: ఇప్పటికి అరగంట దాటింది. త్వరగా ముగించండి.

డా .జి. చిన్నారెడ్డి: చాలామంది రైతులు విద్యుత్ కనెక్షన్స్ కొరకు ఎదురు చూస్తున్నారు. కరెంట్ ధర కూడా పెరిగింది. మెట్టప్రాంతపు రైతులకు సబ్సిడీకి లేదా ఉచితంగా కరెంట్ సరఫరా చేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

( బెల్)

వ్యవసాయశాఖామాత్యులు సాయిల్ టెస్టింగ్ గురించి అనేక పర్యాయాలు చెబుతూ వుంటారు. రైతు పంట వేయకమునుపే భూసార పరీక్ష చేయించుకొని, దానికి అనుగుణంగా వుండే పంట వేసుకుంటే ఫలితం బాగుంటుందని వారు చాలాసార్లు చెబుతూ వుంటారు. అది చాలా చక్కటి సూచన. కానీ మన రాష్ట్రంలో అవి ఏ పరిస్థితిలో వున్నాయో తెలుసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. 1998 కంటే మునుపు మన రాష్ట్రంలో కేవలం 23 భూసార పరీక్షా కేంద్రాలు వుండేవి. 1998లో ఎగ్రికల్చరల్ మార్కెట్ కమిటీలలో వుండే డబ్బు ఆధారంగా దాదాపు 54 సాయిల్ టెస్టింగ్ లేబరేటరీస్‌ను క్రొత్తగా ఓపెన్ చేయడం జరిగింది. మొత్తం కలిపి 77 సాయిల్ టెస్టింగ్ లేబరేటరీస్ ఈ రాష్ట్రంలో పనిచేయవలసి వుండగా ఎన్ని పని చేస్తున్నాయి అని ప్రభుత్వాన్ని తమ ద్వారా అడుగుతున్నాను. కనీసం మొదట వున్న 23 లేబరేటరీస్ కూడా పనిచేసే పరిస్థితి లేదు. చాలామంది రైతులు చెబుతున్నారు '' పోయిన సంవత్సరం మా భూముల నుండి సాయిల్ సేకరించి లేబరేటరీలో యిస్తే , సంవత్సరం దాటినా శాంపుల్‌ను టెస్ట్ చేసి భూమి గుణం చెప్పే పరిస్థితిలో లేరు '' అని. జిల్లా కేంద్రాలలోను యితరత్రా వుండే సాయిల్ టెస్టింగ్ లేబరేటరీస్ పని తీరు ఎలా వుందో గమనించవలసిందిగా కోరుతున్నాను.

వ్యవసాయానికి సంబంధించి విత్తనం అతిముఖ్యమైన యిన్‌పుట్. కానీ కల్తీ విత్తనాల వ్యాపారం జోరుగా సాగుతున్నా అరికట్టలేని పరిస్థితి వుంది. ప్రభుత్వం దగ్గర దాదాపు 41 సీడ్ ఫార్మ్స్ ఎగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్ మెయిన్‌టెయిన్ చేసేవి

వుండేవి.  అందులో 14 సీడ్ ఫార్మ్సును ఎగ్రికల్చరల్ డిపార్ట్‌మెంట్ వారు తాము మెయిన్‌టెయిన్ చేయలేమనే వుద్దేశంతో కమర్షియల్ ఆర్గనైజేషన్స్‌కు అప్పచెప్పడం జరిగింది.  27 సీడ్ ఫార్మ్స్ మాత్రమే ప్రస్థుతం డిపార్ట్‌మెంట్ దగ్గర వున్నాయి.  పోయిన సంవత్సరం అనంతపురం, చిత్తూరు, రాయలసీమ జిల్లాలలో గ్రౌండ్‌నట్ సీడ్‌ను పెద్ద ఎత్తున  ప్రొక్యూర్ చేసి రైతులకు యివ్వగలిగినట్లుగా ప్రభుత్వం చెబుతోంది.  ముఖ్యమంత్రిగారు కూడా యిదే విషయం చెబుతూ వుంటారు.  కానీ పరిస్థితి ఏమంటే, ఆనాడు మార్కెట్‌లో దొరికిన  గ్రౌండ్‌నట్ సీడ్‌ను ప్రొక్యూర్ చేసి, వెయ్యి రూపాయలకు డిపార్ట్‌మెంట్ తరఫున కొని, సీడ్‌ను శుద్ధి చేసి , రు. 2000 ధర పెట్టి , అందులో కేంద్రం యిచ్చిన డబ్బుతో రు. 500 సబ్సిడీ యిచ్చి , వెయ్యి రూపాయలకు కొన్న సీడ్‌ను రు. 1500 కి  అమ్మడం జరిగింది.  ఈ ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది.  అనంతపురం జిల్లాలో బడ్ నెక్రోసిస్ వ్యాధి వచ్చి  పంట దెబ్బ తినడం జరిగింది.  జెయల్ 24 అనే గుజరాత్  వెరైటీ సీడ్ వేయడం వల్ల మన రాష్ట్రంలో  ఈ వ్యాధి ప్రబలింది.  జెయల్ 24 వెరైటీ  బడ్ నెక్రోసిస్‌కు ససెప్టిబుల్  అని తెలిసి, శాస్త్రవేత్తలు వార్న్ చేసినప్పటికీ ఖాతరు చేయకుండా అనంతపురం జిల్లాలో ఆ వెరైటీ సీడ్‌ను సప్లయ్ చేయడం వల్ల , బడ్ నెక్రోసిస్ వ్యాధి వచ్చి రైతులు పంట నష్టపోవడం జరిగింది.

శ్రీ నిమ్మల కిష్టప్ప:  అధ్యక్షా, జెయల్ 24 వెరైటీ సీడ్ అనంతపురం జిల్లాలో గత 15, 20 సంవత్సరాలుగా వాడుతున్నారు.  రైతులకు మంచి ఫలసాయం వచ్చింది.  శాస్త్రవేత్తలు ఈ విత్తనం వాడవద్దని చెప్పలేదు.  గత 15, 20 సంవత్సరాలుగా వాడుతున్నా ఈ సంవత్సరం మాత్రమే బడ్ నెక్రోసిస్ వ్యాధి వచ్చింది.  అవాస్తవాలతో రైతులను పక్కదారి పట్టించవద్దని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

డా. జి. చిన్నారెడ్డి:  గౌరవ మంత్రివర్యులు ఏ శాస్త్రవేత్త కూడా చెప్పలేదని చెప్పారు.  డాక్టర్  యం . వి. రావు, ఫార్మర్ వైస్ ఛాన్సలర్, ఆంధ్రప్రదేశ్ ఎగ్రికల్చరల్ యునివర్సిటీ, ఆ ప్రాంతంలో పర్యటించిన తరువాతే చెప్పారు.  జెయల్ 24 వెరైటీ బడ్ నెక్రోసిస్ వ్యాధికి ససెప్టబుల్ అని వారు చెప్పడం జరిగింది.  అనంతపురం జిల్లాలో ఈ వెరైటీ సీడ్ వల్ల గ్రౌండ్‌నట్ దెబ్బతినలేదు, బాగా పంట వచ్చిందని చెబుతున్నారు, చాలా సంతో షం .  కానీ ఈ వ్యాధి ప్రబలిందని, ఆదరాబాదరాగా  రు. 8.5 కోట్ల విలువ గల మోనో క్రోటోఫాస్‌ను సప్లయ్ చేశారు.  రైతులకు మోనో క్రోటోఫాస్ సరఫరా చేస్తే  అదే మందు త్రాగి ఎంతమంది రైతులు చనిపోయారో గౌరవ మంత్రిగారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను.  రు. 8.5 కోట్ల విలువగల మోనో క్రోటోఫాస్‌ను సరఫరా చేయగా ఆయా కంపెనీలకు ప్రభుత్వం రు. 3 కోట్లు మాత్రమే పే చేసింది.   ఇంకా రు. 5. 5 కోట్లు ప్రభుత్వం బ కాయి వుందని మనవి చేస్తున్నాను.  నేను వాస్తవాలు చెబుతున్నాను తప్ప వక్రీకరించడం లేదు.  భవిష్యత్తులో అయినా యిటువంటి పొరబాట్లు జరగకుండా  వుండాలని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

ఛైర్మన్: త్వరగా కంక్లూడ్ చేయండి.  ఆల్‌రెడీ 40 నిముషాలు అయిపోయింది.

డా. జి. చిన్నారెడ్డి:  మరో ముఖ్యమైన విషయం, ఈనాడు రైతుకు గిట్టుబాటు ధర రావడం లేదు.  రైతుకు కనీస మద్దతు ధర రావడం లేదని ప్రతిపక్షాల వారే కాకుండా పాలకపక్ష సభ్యులు కూడా చెబుతూ వారు కూడా ఈ విషయంలో ప్రతిపక్ష పాత్ర వహిస్తున్నారు.  యఫ్‌సిఐ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం  55 లక్షల టన్నుల బియ్యాన్ని లెవీగా  సేకరిస్తూ వుంది.  ఈ సంవత్సరం కరీఫ్‌లో  దాదాపు 41 లక్షల టన్నుల బియ్యం లెవీగా సేకరించడం జరిగింది.  ఇంకా వారి కోటా ప్రకారం 14 లక్షల టన్నుల బియ్యాన్ని లెవీగా సేకరించవలసిన అవసరం వుంది.  కానీ రాబోయే రబీ సీజన్‌లో వరి పంట పెద్ద ఎత్తున రాబోతోంది.  అందువల్ల లెవీ ధాన్య సేకరణను పెంచాలని మన ముఖ్యమంత్రి కోరుతూ వుండగా  మొన్న కేంద్రంలో  ప్రతిపాదించిన బడ్జెట్‌లో  యఫ్‌సిఐ భవిష్యత్తులో ఎటువంటి ప్రొక్యూర్‌మెంట్ చేయదని, రాష్ట్ర ప్రభుత్వాలు సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్స్ ద్వారా ప్రొక్యూర్ చేసుకోవాలని చెప్పడం జరిగింది.  ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యిందుకు సిద్ధం కావాలి.  ఖరీఫ్ పంటకు సంబంధించే యఫ్‌సిఐ పూర్తిగా ప్రొక్యూర్ చేయలేకపోయింది. యఫ్‌సిఐ బియ్యం ప్రొక్యూర్ చేయడమే కాకుండా, యఫ్‌సిఐ, రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న  ఒప్పందం

ప్రకారం 10 లక్షల టన్నుల ధాన్యాన్ని కూడా సేకరించవలసి వుంటుంది. అంటే 10 లక్షల టన్నుల ధాన్యంలో రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షల టన్నులు సేకరిస్తే , యఫ్‌సిఐ 3 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయవలసి వుంటుంది. 7 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనవలసిన రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ ద్వారా, మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 55 వేల టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనడం జరిగింది. యఫ్‌సిఐ విషయానికి వస్తే 3 లక్షల టన్నుల ధాన్యం కొనవలసి వుండగా , కొనుగోళ్లు 43 వేల టన్నులకు మించలేదు. యఫ్‌సిఐ, రాష్ట్ర ప్రభుత్వం రెండూ కలిసి లక్ష టన్నుల ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయలేకపోయాయి. విధిలేని పరిస్థితిలో రైతులు సూపర్‌ఫైన్ వెరైటీ ధాన్యాన్ని రు. 540 కంటే తక్కువ ధరకు బస్తా చొప్పున మార్కెట్లో అమ్మడం జరిగింది. ఖరీఫ్ పరిస్థితి ఈ మాదిరిగా వుంటే ఇక రబీ పంట మార్కెట్‌లోకి వస్తే రైతు పరిస్థితి ఎంత దయనీయంగా వుంటుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ప్రతి రోజు పేపర్లలో చదువుతున్నాము. చైనా నుండి సూపర్ ఫైన్ వెరైటీ బియ్యం వస్తున్నాయి. కిలో ఆరు రూపాయలకే అవి దొరుకుతున్నాయనే విషయం తెలిసి రైతులు, మిల్లర్లు గుండెలు బాదుకుంటున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే పొగాకుకు ధర యివ్వలేక క్రాప్ హాలిడే ప్రకటించింది. ధర యివ్వలేక మిర్చికి క్రాప్ హాలిడే యిచ్చారు. రబీ పంట మార్కెట్‌కు వస్తే , వచ్చే సంవత్సరం ఖరీఫ్ వరి వేసుకోవద్దని , వరి పంటకు క్రాప్ హాలిడే యిస్తున్నామని చెప్పే పరిస్థితి వుంది. ఇంకా కొంతకాలం పోతే రాష్ట్రప్రభుత్వం వ్యవసాయానికే హాలిడే యిస్తామని చెప్పే పరిస్థితి వుంది.
సా.6.50

అందుకని నేను కోరేది ఏమంటే రైతును ఆదుకోవడానికి ప్రయత్నం చేయాలి. ఈ రాష్ట్రం యొక్క ప్రధాన వృత్తి వ్యవసాయం. ఒకనాడు అన్నపూర్ణగా ఉండే ఆంధ్రప్రదేశ్ ఈనాడు కష్టాలలో ఉంది. అందుకని రైతులకు ఆత్మహత్యలు తప్పడం లేదు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. అలాంటి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావలసిన అవసరం ఉంది.

దాని తరువాత ఈనాడు మనం రుణ సదుపాయానికి వస్తే ఈ రాష్ట్రంలో కోఆపరేటివ్ బ్యాంకులు కాని, రూరల్ బ్యాంక్స్ కాని నేషనలైజ్ చేసిన బ్యాంకులు కాని, అన్ని కలుపుకుని రు. 6 వేల కోట్లకన్నా ఎక్కువ ఇవ్వలేకపోతున్నారు. కాని మనకు కావలసిన రుణ సహాయం దాదాపు రు.36 వేల కోట్లు అవసరం ఉంది అని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ఈ అవసరం పడుతున్న రుణ సదుపాయాన్ని ప్రభుత్వం తరఫున మనం ఇవ్వలేకపోతున్నాము. దానిని ప్రైవేట్ వ్యాపారస్థుల ద్వారా రైతులు తీసుకోవడం, పంటలు పండక , గిట్టుబాటు ధరలు రాక వడ్డీల పైన వడ్డీలు పెరిగి అప్పులు తీర్చలేక, అప్పు ఇచ్చిన వ్యక్తి ఈ రైతులను బాధపెడుతుంటే, ఆ బాధలను తట్టుకోలేక ఈ రోజు ఆత్మహత్యా ప్రయత్నానికి కారణం అవుతున్నది. అందుకని నేను కోరేది ఈ రుణ సహాయం కూడా రైతులకు అందే మాదిరిగా తప్పకుండా ప్రయత్నం చేయాలి.

ఇంకో విషయం ఏమంటే ఏదైతే శ్రీమతి ఇందిరాగాంధీ 1969 లో బ్యాంకులను జాతీయం చేసి బీదవాడు కూడా బ్యాంకు మెట్లు ఎక్కేలాగ, బీదవాడు కూడా అప్పు పొందే మాదిరిగా సహాయం చేసిందో అలాంటి బ్యాంకులను ఈ రోజు డీనేషనలైజ్ చేస్తున్నది. ప్రైవేట్‌పరం చేస్తున్న మాట చెప్పడం జరుగుతున్నది. ఇదే జరిగితే ఏదైతే రు. 4 వేల కోట్లు ఈనాడు గ్రామీణ బ్యాంకులు జాతీయం చేయబడిన బ్యాంకులు రుణం ఇస్తున్నాయో అవి పొందే అవకాశం లేదు. అందుకని నేను కోరేది ఈ బ్యాంకుల ప్రైవేటీకరణ కూడా వీలయినంత వరకు ఆపితేనే రైతుకు అప్పు దొరుకుతుంది. లేకపోతే కేవలం పెద్ద రైతులకు, పెద్ద భూస్వాములకు మాత్రమే రుణం పొందే అవకాశం ఉంటుంది. అందుకని ఈ ప్రభుత్వం ఎంతో జాగ్రత్తపడవలసిన అవసరం ఉంది అని కూడా మనవి చేస్తున్నాను.

నేను ఒక విషయం ఈ ప్రభుత్వానికి చెప్పక తప్పదు. ఇది ఎలా ఉంది అంటే నిద్రపోయేవాడిని లేపవచ్చు కాని నిద్ర నటిస్తున్న వారిని లేపడం కష్టం. అందుకని ఈ ప్రభుత్వం నిద్రపోవడం లేదు. నిద్ర నటిస్తున్నది. అలాంటి వారిని లేపడం చాలా

కష్టం అయిన పని. అందుకని ఈ సందర్భంగా కోరేది ప్రభుత్వం వ్యవసాయ శాఖకు ఉండే ప్రాధాన్యతను గుర్తించి తప్పకుండా రైతును ఆదుకోవడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

ఈనాటి వ్యవసాయ శాఖా మాత్యులు శోభనాద్రీశ్వర రావు గారు మేము ఆరోజు వ్యవసాయ ఇన్స్టిట్యూట్‌లో చదువుకుంటున్న సమయంలో 1977-78 లో నేను ఎమ్ఎస్సి లో ఉన్నాను. అప్పుడు వారు మొదటిసారిగా జనతాదళ్ పార్టీ నుంచి శాసన సభ్యునిగా గెలిచి వచ్చారు. వారు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అయినప్పటికీ అచ్చమైన రైతు మాదిరిగా పంచకట్టుకుని వస్తే మేము అందరమూ సంతోషపడేవారం. ఒక రైతుగా శాసన సభలో కాని, బయట కాని రైతుల సమస్యలు చాలా చక్కగా మాట్లాడుతుంటే సంతోషంగా ఉండేది. తరువాత పార్లమెంటులో కాని, బయట కాని ఎమ్‌పి అయినా కూడా రైతుల విషయంలో చాలా చక్కగా మాట్లాడేవారు. మరి ఈనాడు సహవాస దోషం ఉందేమో కాని ఈ ప్రభుత్వంలో మాత్రం రైతుల విషయం ఏ మాత్రం మాట్లాడడం లేదు. వారు మా జిల్లా ఇన్‌ఛార్జిగా కూడా ఉన్నారు. నేను వారికి ఆరోజే చెప్పాను. వారు మా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా రావడాం చాలా సంతోషం. ఎందుకంటే రైతు సమస్యలు తెలిసిన వ్యక్తి. మహబూబ్‌నగర్ జిల్లా బీద జిల్లా. పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడుతున్న జిల్లా. మా జిల్లాకు న్యాయం జరుగుతుంది అని అట్టడుగున ఉన్న రైతాంగాన్ని తప్పక ఆదుకుంటారని అనుకున్నాను. పూర్తిగా బాధ పడుతున్న వారికి మాత్రం తమకు ఉండే పూర్వ పటిమను చూపించలేకపోతున్నారు. పదవులు శాశ్వతం కాదు. రైతాంగం యొక్క ప్రధాన వృత్తి వ్యవసాయం. అలాంటి వ్యవసాయాన్ని మర్చిపోతే పుట్టగతులు ఉండవు. అలాంటి వ్యవసాయాన్ని కాపాడవలసిన బాధ్యత మన అందరి పైన ఉంది. వ్యవసాయ రంగాన్ని కాపాడండి. రైతులను కాపాడమని కాంగ్రెస్ పార్టీ తరఫున సవినయంగా మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

చైర్మన్:- సభను రేపు ఉదయం 8.30 గంటల వరకు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి 13.3.2001 మంగళవారం ఉదయం 8.30 గంటలకు సమావేశమగుటకు గాను సాయంత్రం 6.55 నిముషములకు వాయిదా పడినది)

----